ఈనాడు

హైదరాబాద్ 27-2-2018 మంగళవారం సిటీ సంపుటి 44 . సంచిక 198

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 5-00 పేజీలు 18+24 www.eenadu.net

Hyderabad, Visakhapatnam, Vijayawada, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi



Honda Motorcycle and Scooter India Pvt. Ltd., Registered Office: Commerical Complex II, Sector-49-50, Golf Course Extension Road, Gurugram - 122 018 (Haryana), India; **Website:** www.honda2wheelersindia.com; **Customer Care:** customercare@honda2wheelersindia.com

#T&C Applied. Finance Scheme available through select preferred financiers at their sole discretion. Rs. 5999 down payment subject to financier policy. Finance Scheme is for limited time period & financier can withdraw scheme any time without giving prior notice. For more details please contact your nearest Honda dealership. Product shown in the picture may vary from actual. Application of Combi Brake System on Honda Motorcycles upon engaging the foot pedal. Efficiency of braking depends upon the riding conditions and speed of the vehicle. **Conditions apply.

Also available:
Annual Maintenance Contract**
Road Side Assistance**
Engine Health Assurance**

Follow us on

Honda Exclusive Authorized Dealerships: HIMAYAT NAGAR: Autofin Honda - 27621010, 27623030, 9866549000; **NAMPALLY:** Autofin Honda - 23322235, 8008911000; **UPPAL:** Autofin Honda - 27206633, 9989129090; **M.G. ROAD:** Fortune Honda - 27570000, 9948888084; **MALKAJGIRI:** Fortune Honda - 27249166, 9948831000; **SAINIKPURI:** Fortune Honda - 27114200, 9948888085; **KUSHAIGUDA:** Fortune Honda - 65818112, 9948888051; **W.MARREDPALLY:** Fortune Honda - 29709044, 99488 88079; **KUKATPALLY:** JSP Honda - 9209066669, 9959251122/33; **MADINAGUDA:** JSP Honda - 40141133, 9959891133, 9959891144; **CHINTAL:** JSP Honda - 23084477, 9959891100; **BALKAMPET:** JSP Honda - 9959045592; **GANDIMAISAMMA:** Ojasvi Honda - 65999123; **SOMAJIGUDA:** Pratul Honda - 66732233, 7036532323; **ERRAGADDA:** Pratul Honda - 23801312, 9959532323; **MALAKPET:** Aadi Honda - 44178888/77/99, 9399999408; **LB NAGAR:** Aadi Honda - 30279300/01, 9399999401; **SANTOSH NAGAR:** Aadi Honda - 24534477, 8790249708; **VANSTHALIPURAM:** Aadi Honda - 9399999402; **TADBUND:** Raam Honda - 8886423131, 8886645072; **BALANAGAR:** Raam Honda - 9030055522; **TIRUMALAGIRI:** Raam Honda - 8886645043; **MEDCHAL:** Sowmya Honda - 9951044400; **TOLICHOWKI:** Orange Honda - 23563333, 23569091, 9160188880; **MASAB TANK:** Orange Honda - 66469999, 9052282345; **BAHADURPURA:** Maximus Honda - 7670820146/147/148/149, 9705806488; **IBRAHIMPATNAM:** Maximus Honda - 9246809999; **ATTAPUR:** Dwaraka Honda - 24011220/21, 8977001221; **SHAMSHABAD:** Dwaraka Honda - 9000633177; **KONDAPUR:** Vaishnavi Honda - 42102323, 9618277911; **GACHIBOWLI:** Vaishnavi Honda - 65512727, 8886604420; **VIKARABAD:** 8886720099; **HABSIGUDA:** Ride Honda - 65522299, 9885418834; **GHATESKAR:** Ride Honda - 9885014931; **KOMPALLY:** Raam Honda - 8886645046; **CHANDRAYANGUTTA:** Maximus Honda - 8501026666, 2446477; **NARSAPUR:** A1 Honda - 8790862875, 9440202875; **KOTHUR:** Sun Honda - 08548-256161, 9000245092; **TURKYAMJAL:** Sri Sai Honda - 08415-234848, 9391334848; **MEDAK RC PURAM:** Harmony Honda - 23180000, 9491025000; **SANGAREDDY:** VenkataSaai Honda - 9603655559, 9603755559; **GAJWEL:** VenkataSaai Honda - 9133925559, 9133965559, **SIDDIPET:** Harmony Honda - 9491025048; **ZAHEERABAD:** Harmony Honda - 9491025020; **SADASIVPET:** Sree Krishna Honda - 9885921659; **MEDAK:** Sri Venkateshwara Honda - 9032003412, 08452-221999; **NARSAPUR:** A1 Honda - 08458-286110, 9440202875.

For Bulk/Institutional enquiries, please write us at: institutionalsales@honda2wheelersindia.com


JK TYRE
TOTAL CONTROL
బహూకరించండి మీ వాహనానికి
JK టైర్ ఎక్స్చేంజ్ ఆఫర్.
మీ పాత కార్ మరియు టూ-వీలర్ టైర్లని ఎక్స్చేంజ్ చేసుకుని
ఆపై ప్రత్యేక డిస్కౌంట్స్# సరికొత్త JK టైర్లపై పొందండి#.
UNCONDITIONAL WARRANTY
JK TYRE TOTAL CONTROL
అంతేకాక, అన్‌కండిషనల్ వారంటీ* యొక్క
అదనపు ప్రయోజనం కూడా పొందండి.
#కారు టైర్లకై: రిమ్ సైజ్ - 12: 2 టైర్లు - ₹200 తగ్గింపు/4 టైర్లు - ₹400 తగ్గింపు, రిమ్ సైజ్ - 13 & 14: 2 టైర్లు - ₹250 తగ్గింపు/4 టైర్లు - ₹500 తగ్గింపు,
రిమ్ సైజ్ -15 & 16: 2 టైర్లు - ₹400 తగ్గింపు/4 టైర్లు - ₹800 తగ్గింపు, రిమ్ సైజ్ - 17 & ఆపై: 2 టైర్లు - ₹1500 తగ్గింపు/4 టైర్లు - ₹3000 తగ్గింపు. షరతులు మరియు నియమాలు వర్తిస్తాయి.
#మోటార్‌సైకిల్ టైర్లకై: 100/90 - 18 BLAZE BR 32TL - ₹100 తగ్గింపు, ఇతర మోటార్‌సైకిల్ టైర్లకై - ₹50 తగ్గింపు. స్కూటర్ టైర్లు - ₹30 తగ్గింపు. షరతులు మరియు నియమాలు వర్తిస్తాయి.
*కారు టైర్లు - 3 ఏళ్ల అన్‌కండిషనల్ వారంటీ. 50% వరకు ట్రెడ్ అరుగుదలపై వర్తిస్తుంది. | 2 వీలర్ టైర్స్ - 6 ఏళ్ల అన్‌కండిషనల్ వారంటీ. 80% వరకు ట్రెడ్ అరుగుదలపై అన్‌కండిషనల్ వారంటీ. షరతులు మరియు నియమాలు వర్తిస్తాయి.
www.jktyre.com | Follow us on: /JKTyre YouTube /JKTyreCorporate /jktyrecorporate /jktyrecorporate



ఈనాడు



హైదరాబాద్ 27-2-2018 మంగళవారం సిటీ సంపుటి 44 . సంచిక 198

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 5-00 పేజీలు 18+24 www.eenadu.net

Hyderabad, Visakhapatnam, Vijayawada, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi



కరీంనగర్‌లో రైతు సమన్వయ సమితుల ప్రాంతీయ అవగాహన సదస్సులో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్.. హాజరైన ప్రతినిధులు

రైతును ముంచారు

కాంగ్రెస్, భాజపాలే వారి దుస్థితికి కారణం.. జాతీయ పార్టీలపై ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్వజం

- దేశ రైతాంగం ఓపిక కోల్పోతోందని సీఎం వ్యాఖ్య
- 70 వేల టీఎంసీల నీటిలో వాడుకుంటున్నది 35 శాతమే
- రూ.24 లక్షల కోట్ల దేశ బడ్జెట్‌లో రైతుల కోసం రూ.2 లక్షలు కోట్లు కేటాయించలేరా అని ప్రశ్న
- రైతులకు రూ.5 లక్షల విలువైన ప్రమాద బీమా పథకం
- రైతు సమన్వయ సమితుల ప్రాంతీయ సదస్సులో కేసీఆర్
- వ్యవసాయానికి ఉపాధి హామీ అనుసంధానం చేయాలని తీర్మానం -2లో

'ఒక సందర్భం వస్తే ఈ దేశ రైతాంగం సహనం కోల్పోతుంది.. ఓపికలు నశిస్తున్నాయ్.. దేశంలో రైతుల తిరుగుబాటు వస్తే దేశ రైతాంగానికి రైతు సమన్వయ సమితులే నాయకత్వం వహిస్తాయని మనవి చేస్తున్నా.. ఈ దిశగా పోరాటానికి కూడా తెలంగాణ సంసిద్ధంగా ఉంటుంది'

'రెండు జాతీయ పార్టీలు చిల్లర రాజకీయాలు మానివేయాలి. జీడీపీలు.. జీఎస్టీల లెక్క చెబుతారు.. 40 ఏళ్ల కాలంలో అంతర్జాతీయ నదీ ఒప్పందాలు చేసుకోలేదు. రూ.24 లక్షల కోట్ల బడ్జెట్‌లో రైతుల కోసం రూ.2 లక్షల కోట్లు పెట్టలేరా... వాడు అధికారంలో ఉంటే ఇందిరాగాంధీ.. రాజీవ్‌గాంధీ పేర్లు.. వీడు అధికారంలో ఉంటే ముఖర్జీలు... ప్రసాద్‌ల పేర్లు పెట్టుడు'

'ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ప్రధానమంత్రి మోదీకి 20 సార్లు చెప్పిన.. లేఖలు రాసిన... అరుణ్‌జైట్లీ, రాధామోహన్‌సింగ్, అరవింద్ సుబ్రమణియన్‌కు చెప్పా.. చీమ చిటుక్కుమనడం లేదు.. వాళ్లకు ఇబ్బంది లేదు.. ఏందో సోది చెప్తరు... మనం ఇనాలే... ప్రాక్టికల్..రియాల్టీ చెప్తే వాళ్లు కదలరు'

- సీఎం కేసీఆర్

నీటిలో మునిగే
మరణం!

హోటల్‌లోని స్నానాల తొట్టిలో పడిపోయిన శ్రీదేవి

- ఆ వెంటనే అపస్మారక స్థితిలోకి...
- యూఏఈ ప్రభుత్వం వెల్లడి
- ఫోరెన్సిక్ నివేదికలో గుండెపోటు ప్రస్తావన లేకపోవటంపై సందేహాలు
- ప్రమాద కారణాలపై దుబాయ్ పోలీసుల దర్యాప్తు -14లో

దుబాయ్, ముంబయి: వెండి తెర అందాల జాబిల్లి శ్రీదేవి(54) మరణ ఉదంతం మలుపులు తిరుగుతోంది. గుండెపోటు వల్లే ఆమె మరణించిందని తొలిరోజు వార్తలు వెలువడిన విషయం తెలిసిందే. అయితే భారత సినీ తార ప్రమాదవశాత్తు స్నానాల తొట్టిలో మునిగిపోవటం వల్లే చనిపోయారని యూఏఈ ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన ఫోరెన్సిక్ నివేదిక పేర్కొంది. అయితే, అందులో గుండెపోటు ప్రస్థావనే లేకపోవటం గమనార్హం. శ్రీదేవి ప్రమాదానికి గురైన సమయంలో ఆమెకు సమీపంలోనే భర్త బోనీ కపూర్ కూడా ఉన్నారని తెలుస్తోంది. భౌతిక కాయాన్ని అప్పగించటంలో జాప్యం జరగటం, ప్రమాదానికి కారణమేమిటో తెలియాల్సి ఉందంటూ దుబాయ్ పోలీసులు ప్రకటించటం.. మృతిపై భిన్నాభిప్రాయాలకు తావిస్తోంది.



మునక నిజం.. మరి కారణం? -14లో



చేవెళ్లలో బస్సుయాత్ర వద్ద కాంగ్రెస్‌శ్రేణుల కోలాహలం



అభిమానులు బహూకరించిన గదతో పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

తెరాసను గద్దె దించడమే లక్ష్యం

- ఆ సత్తా కాంగ్రెస్‌కే ఉంది: కుంతియా
- అధికారంలోకి వస్తే రైతులకు రుణమాఫీ, నిరుద్యోగులకు భృతి
- టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి
- ప్రజాచైతన్య బస్సు యాత్ర ప్రారంభం -9లో

ఎంసెట్ అభ్యర్థికి ఈమెయిల్ ఖాతా తప్పనిసరి

- ఓఎంఆర్ పత్రం, ప్రాథమిక కీ పంపించేందుకు అవసరం
- మార్చి 4 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం
- భారీగా పెరిగిన రుసుములు
- పరీక్షలు పూర్తయిన 10 రోజుల్లోపు ర్యాంకుల విడుదల

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ ఎంసెట్ రాయాలంటే ఈసారి అభ్యర్థులకు ఈమెయిల్ చిరునామా తప్పనిసరి. ఆన్‌లైన్‌లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నందున పరీక్ష పూర్తయిన తర్వాత అభ్యర్థి నింపిన ఓఎంఆర్ పత్రం, ప్రాథమిక కీ, ఇతర సమాచారాన్ని పంపాలంటే ఈమెయిల్ అవసరం. దరఖాస్తుల్లో దాన్ని కచ్చితంగా పేర్కొనాల్సి ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ తుమ్మల పాపిరెడ్డి తెలిపారు. ఎంసెట్ కమిటీ సమావేశం సోమవారం జేఎన్‌టీయూహెచ్‌లో జరిగింది. ఈ సందర్భంగా పరీక్ష దరఖాస్తుల ప్రక్రియ కాల పట్టిక, రుసుములు తదితర అంశాలపై ఎంసెట్ ఉమ్మడి ప్రవేశ పరీక్షలు (సెట్) కమిటీ తుది నిర్ణయం తీసుకుంది. అనంతరం ఎంసెట్ ఛైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, కన్వీనర్ యాదయ్య, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షుడు లింబాద్రితో కలిసి పాపిరెడ్డి విలేకరులకు (మిగతా 2లో)

విక్రమార్కులకే టికెట్

- తెరాస అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయమే ప్రాతిపదిక
- దాని ఆధారంగా మార్కులు
- వాటిని బట్టే సమర్థత అంచనా
- పార్టీ అధిష్ఠానం నిర్ణయం
- ఏప్రిల్‌లో ముసాయిదా జాబితా ఖరారు

ఈనాడు - హైదరాబాద్



తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతల భవిష్యత్తును ప్రజాభిప్రాయ నివేదికలే నిర్దేశించనున్నారు. సర్వే ఫలితాలను విశ్లేషించడం ద్వారా వారి పనితీరును అంచనా వేసి, వచ్చే ఎన్నికల్లో సమర్థులకే టికెట్లు ఇవ్వాలని పార్టీ అధిష్ఠానం నిర్ణయించింది. గత మూడున్నరేళ్ల సర్వే నివేదికల ఆధారంగా ఇప్పటికే అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ఆరంభించింది.

తెరాస అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆది నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలతోపాటు..ఆయా నియోజకవర్గాల్లోని ఇతర నేతల పనితీరును తెలుసుకుంటూ వస్తున్నారు. నిఘా, పార్టీ వర్గాల సమాచారం ఆధారంగా వారి సమర్థతను అంచనా వేస్తున్నారు. సర్వేల ద్వారా మరింత సూక్ష్మ సమాచారం వస్తుందన్న అభిప్రాయంతో ఉన్న సీఎం.. ప్రతి మూడు నెలలకోసారి చొప్పున ఇప్పటివరకు 14 సర్వేలు చేయించారు. సర్వేలో భాగంగా మొదట్లో ప్రజాప్రతినిధుల పనితీరుపైనే ప్రశ్నావళి ఉండగా...క్రమేపీ అందులో ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, ఇతర అంశాలనూ జోడించారు. గత సంవత్సర కాలంగా నియోజకవర్గాల్లో ఎవరెవరికి ఎంత పేరు, ప్రతిష్ఠలు ఉన్నాయన్న అంశంపైనా జనాభిప్రాయాలను తెలుసుకున్నారు. సర్వే నివేదికలన్నింటినీ క్రోడీకరించి వచ్చే ఎన్నికల కోసం అభ్యర్థుల ముసాయిదా జాబితాను రూపొందించాలన్న ఆయన ఆలోచనలకు అనుగుణంగా ప్రస్తుతం జాబితా రూపకల్పన జరుగుతోంది.

50 శాతం దాటితే టికెట్ ఖాయమే

సర్వే నివేదికల్లో 50 శాతానికి పైగా మార్కులు వచ్చిన వారిని ఉత్తీర్ణులుగా పరిగణించి టికెట్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలిసింది. 35 శాతం నుంచి 50 శాతం వరకు మార్కులు వచ్చిన వారిని రెండో ప్రాధాన్య క్రమంలో చేర్చనున్నారు. అంతకంటే తక్కువ వస్తే టికెట్లు లభించడం అనుమానాస్పదమే.

సుదీర్ఘ కసరత్తు

ఈ కసరత్తు సుదీర్ఘంగా జరుగుతోంది. ఒక్కో అభ్యర్థిపై దాదాపు 150 పేజీలతో కూడిన నివేదికను తయారు చేస్తున్నారు. సర్వే సమాచారంతో పాటు..నిఘా వర్గాలు, పార్టీ వర్గాల సమాచారాన్నీ విశ్లేషించి..నెలాఖరు నాటికి నమూనా జాబితా రూపొందించి పార్టీ అధినేతకు సమర్పిస్తారు. ఆయన పరిశీలన అనంతరం వచ్చే ఎన్నికల కోసం ముసాయిదా జాబితాను ఖరారు చేసే వీలుంది.

ఇదీ సంగతి!



కోట్లల్లో అప్పు తీసుకునేప్పుడు ఇది తప్పనిసరి. తిరిగి చెల్లించేది ఉందో లేదో తెలుసుకోమన్నారు పై అధికారులు.

కల్యాణం.. వైభోగమే!

- అంగరంగ వైభవంగా.. ఆడంబరంగా జరగాలి
- పెళ్లిళ్లపై యువత అభిప్రాయం
- వ్యయాలన్నీ రూ.లక్షల్లోనే..
- యువకులకంటే యువతులకే ఖర్చుపై ఆసక్తి
- మ్యాట్రిమోని డాట్‌కామ్ సర్వేలో వెల్లడి



పెళ్లి మండపాలకు..

25.12 శాతం మంది మహిళలు పెళ్లి మండపాలకు రూ.2 లక్షల వరకు ఉండాలని పేర్కొనగా, 6.74 శాతం మంది మాత్రం రూ.2 లక్షల కంటే ఎక్కువ ఉండాలన్నారు. పురుషుల్లో 22.2శాతం మంది రూ.2 లక్షల వరకు, 5.81 శాతం మంది అంతకంటే ఎక్కువ ఖర్చుకు అంగీకరించారు.

ఈనాడు, హైదరాబాద్: దేశంలో జరిగే పెళ్ళిళ్లలో ఆడంబరాలకే ఎక్కువగా నిధులు వ్యయమవుతున్నాయని తేలింది. పురుషులకంటే ఎక్కువగా మహిళలే అధికశాతం ఖర్చులపై మక్కువ చూపుతున్నారని వెల్లడైంది. పెళ్లి అంగరంగ వైభవంగా జరగాలని వారు ఆకాంక్షిస్తున్నారు. ఎంత ఖర్చయినా సరే పెళ్లి ఘనంగా జరగాలని ఉత్తర భారతీయులు కోరుకుంటుండగా ఆ తర్వాతి స్థానాల్లో దక్షిణ, పశ్చిమ, తూర్పు ప్రాంతాల వారున్నారు. దేశంలోని పెళ్లిళ్ల ప్రణాళికపై మ్యాట్రిమోని డాట్ కామ్ యువతతో నిర్వహించిన సర్వేలో ఈ ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి. దేశంలో ప్రతి ఏటా కోటి ఇరవై లక్షలదాకా పెళ్లిళ్లు జరుగుతున్నాయి. వీటికి రూ.3 లక్షల కోట్ల మేరకు వెచ్చిస్తున్నట్లు వెల్లడైంది. పెళ్లి ఎలా చేసుకోవాలనుకుంటున్నారు.. ఎంత మేరకు ఖర్చు చేయాలనుకుంటున్నారు అనే విషయమై మ్యాట్రిమోని డాట్ కామ్ దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ సర్వే జరిపింది. ఇందులో 9,246 మంది పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించారు.

సగటు ఖర్చు రూ.10 - 20 లక్షలు

తమ పెళ్లి ఖర్చు రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలుగా ఉండాలని 20.6 శాతం మంది యువతులు భావిస్తున్నారు. 11.2 శాతం మంది యువకులు మాత్రమే ఈ ఖర్చుకు అంగీకరిస్తున్నారు. 6.1 శాతంమంది మహిళలు పెళ్లి ఖర్చుకు రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షల మేరకు వెచ్చించాలని సూచించగా, దీంతో మూడు శాతంమంది పురుషులు దీంతో ఏకీభవిస్తున్నారు.

నగలపై రూ.5 లక్షల ఖర్చు

దేశంలో జరిగే పెళ్లిళ్లలో (మిగతా 2లో)



ఇంటర్ వరకూ తెలుగు తప్పనిసరి

- వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు
- అత్యవసర ఆదేశం జారీ చేయనున్న ప్రభుత్వం -2లో

రైతును ముంచారు

ఈనాడు - కరీంనగర్

ఎవరో ఏదో అనుకుంటారని నేను భయపడను. 70 ఏళ్ల పాటు ఈ దేశాన్ని కాంగ్రెస్, భాజపా పాలించాయి. ఈ రెండు ప్రభుత్వాల అసమర్థ, అవివేక, తెలివిహీనమైన.. ప్రజా, రైతు వ్యతిరేక పాలనతోనే దేశవ్యాప్తంగా రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోపించారు. కరీంనగర్ అంబేడ్కర్ స్టేడియంలో సోమవారం ఏర్పాటు చేసిన ఉత్తర తెలంగాణలోని 17 జిల్లాల రైతు సమన్వయ సమితుల ప్రాంతీయ అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. 'ఏం దురవస్థ.. తెలివితక్కువ కాంగ్రెస్, భాజపా నాయకులు.. ప్రభుత్వాల వైఫల్యం కాదా ఇది.. ఈ రోజు ఇంకా పెద్ద పెద్ద డైలాగులు మాట్లాడున్నరు. ఎలక్షన్లు వచ్చినయంటే నువ్వు దొంగ వంటే.. నేను దొంగనంటూ.. ఆ బ్యాంక్ అప్పుడు ముంచింది. ఈడు ఇప్పుడు ముంచిండు. ఈ కథలు తప్ప వాస్తవంగా రైతులు, దేశంలోని సామాన్యుల గురించి ఆలోచించే పరిస్థితి లేదు.. కేంద్ర ప్రభుత్వ వైఖరిలో మార్పు రావాలి. విమర్శలు.. ప్రతి విమర్శలు మానుకోవాలి. నక్సలిజం వచ్చిపోయింది. ఇంకా ఏం రావాలి. కేంద్రం వెంటనే జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని రాష్ట్రంలో ఉత్తర తెలంగాణకు చెందిన 17 జిల్లాల రైతు సమన్వయ సమితిల ప్రాంతీయ సదుస్సు తీర్మానం చేస్తా ఉంది. దీనిని చప్పట్లతో అంతా ఆమోదించాలి. ఇది కూడా పట్టించుకోరు. ధాం.. ధూం డైలాగ్‌లతోనే చక్కెరొచ్చి పడిపోవాలే.. అది తప్ప వాస్తవాన్ని మాత్రం ఆలోచించరు. ఆచరించే పరిస్థితి లేదు. కచ్చితంగా కేంద్రంపై ఒత్తిడి పెంచాలే. రాష్ట్ర ఎంపీలు మార్చి 5 నుంచి జరిగే బడ్జెట్ సమావేశాల్లో రైతాంగం పక్షాన గట్టిగా పోరాటం చేయాలని కోరుతున్నా. లోక్‌సభ, రాజ్యసభల్లో గట్టిగా ప్రభుత్వాన్ని నిలదీయాలె.



సదస్సులో పాల్గొన్న వివిధ జిల్లాలకు చెందిన రైతు సమన్వయ సమితి సభ్యులు



ప్రసంగిస్తున్న కేసీఆర్ వేదికపై తుమ్మల నాగేశ్వరరావు, గుత్తా సుఖేందర్‌రెడ్డి, హరీశ్‌రావు, పోచారం, ఈటల, కడియం, మధుసూదనాచారి, బాల్కసుమన్, కవిత

'చైనా మన దేశం కన్నా రెండుంపావు రెట్లు భౌగోళికంగా పెద్దగా ఉంటుంది.. జనాభా ఎక్కువే.. అక్కడ ఎడారులు, పర్వతాలు ఉండటంతో సాగు భూములు మన కన్నా తక్కువ. అయినా పంటల్లో స్వావలంబన సాధించి ఎగుమతులు చేస్తోంది... అక్కడ రైతాంగాన్ని ప్రభుత్వం బ్రహ్మండంగా ఆదుకుంటోంది. మరి మన దేశానికేం ఖర్మ.. నదుల్లేకనా... భూముల్లేకనా.. కష్టపడి పని చేసే మనుషుల్లేకనా.. ఎందుకు రైతులు ఆత్మహత్యలు చేసుకునే దరిద్రం పట్టుకుంది..?'

'మన దేశం, మన రాష్ట్రంలోనూ బంగారం పండే నేలలున్నాయి. దేశవ్యాప్తంగా 40 కోట్ల ఎకరాలు, తెలంగాణలో 1.60 కోట్ల ఎకరాల పంట భూములున్నాయి. పడమర నుంచి తూర్పుకు ప్రవహించే గంగా, గోదావరి, కృష్ణా.. తూర్పు నుంచి పడమరకు ప్రవహించే నర్మద వంటి నదాలు... ఇతర దేశాల్లో పుట్టే నదుల నీటితో కలుపుకుంటే 70,000 టీఎంసీల పైచిలుకు నీటి లభ్యత దేశంలో ఉంది. మేమింత చేసినం.. అంత చేసినమని కాంగ్రెస్, భాజపా నేతలు ఈ రోజు మాట్లాడుతున్నారు. రెండు పార్టీలు దేశాన్ని, రైతుల సమస్యలను అర్థం చేసుకోవడంలో దారుణంగా విఫలమయ్యాయని ఓ రైతు బిడ్డగా నేను ఆరోపిస్తున్నా. 35 శాతం నీటినే దేశం వాడుకుంటోంది. 26, 27 వేల టీఎంసీల నీటినే వినియోగిస్తున్నాం'

'చాట్ల తవుడు పోసి కుక్కల కొట్లాట పెడుతున్నారు. గోదావరి నీటి పంపకానికి ఇప్పుడు ట్రైబ్యునల్ వేస్తారంట. ప్రధానమంత్రి గడ్డి కోస్తున్నారా... దీనికి ఓ యంత్రాంగం ఏర్పాటు చేయలేరా.. చైనాలో యాంగ్జీ నది నుంచి 1400 కిలోమీటర్ల దూరం మంగోలియా సరిహద్దు వరకు నీళ్లు తీసుకెళుతున్నారు. 70 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో ఎప్పుడైనా ఆ ఆలోచన చేశారా. ఇప్పుడు గోదావరి–కావేరి అనుసంధానం అంటున్నారు.. కర్ణాటక ఎన్నికల కోసమే ఈ డ్రామా.. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది ఈ ఆలోచన ఎందుకు చేయలేదు.'

సమూహంగా కదిలితే ప్రభుత్వాలు కదులుతాయ్: రైతు సమన్వయ సమితి ప్రక్రియకు ఎందుకు శ్రీకారం చుట్టామో మీరు ఆలోచన చేయాలి. పెద్ద సమస్యపై యుద్ధం చేయాలంటే కోట్లాది ప్రజలకు.. లక్షలాది కుటుంబాలకు పటుతరమైన, అవసరమైన న్యాయం జరగాలంటే పద్ధతిగా పని చేయాలి. లేకపోతే ఈ ప్రయత్నం బూడిదలో పోసిన పన్నీరవుతుంది. బాధ్యులకు రెండు చేతులెత్తి నమస్కరిస్తున్నా.. ఇవి ఏవో ఆషామాషీ రాజకీయ పదవులు కావు. వ్యక్తిగా ఏం సాధించలేం. సమష్టిగా, సమూహంగా కదలితే ప్రభుత్వం.. రాజ్యాలే తలవంచుతాయ్. ఇందుకు యూరప్. రష్యా ఉదాహరణలు అవసరం లేదు. పదిహేనేళ్ల క్రితం ఇదే కరీంనగర్ గడ్డపై సింహగర్జన చేసి ఒక్కటై తెలంగాణ తెచ్చుకున్నామో అదే ప్రబల నిదర్శనం. అలానే ఈ రోజు రైతాంగాన్ని పూర్తి స్థాయిలో ఆదుకునేందుకు, అన్ని రకాలుగా పైకి తేవడం ఏబ్రహ్మ పదార్థం కాదు. మనం చాలా దారుణమైన పరిస్థితుల్లో ఉన్నాం. ప్రభుత్వం కూడా అంతే. ఏం సక్కదనం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు ఏ జిల్లా వాళ్లు ఏం తింటారంటే లెక్కలు లేవు. మన చరిత్రపై ఇప్పుడు యూనివర్శిటీ వాళ్లు బుక్కులు ప్రింట్ చేశారు. ఉదాహరణకు మనం అయిదు గ్రాములు ఉప్పు తినాలి. 20 గ్రాములు తింటున్నాం. అందుకే మనకు రేషం ఎక్కువ. దీంతో బీపీ ఎక్కువవుతోంది. రోగాలు వస్తున్నాయ్. బంగారు తెలంగాణ కావాలంటే పాడి, పంట సమృద్ధిగా ఉండాలె. మూడు కోట్ల ప్రజలు మూడు పుటలా తిని కంటి నిండా నిద్రపోతే అదే బంగారు తెలంగాణకు తొలిమెట్టు. ఆ తర్వాతే లక్షాధికారులు, ఐటీలు, పరిశ్రమలు. రైతులు అప్పుల్లేకుండా ఉండాలే. రైతులు బిచ్చమెత్తుకునే పరిస్థితి ఉండకూడదనే రైతు సమితుల కార్యాచరణ మొదలుపెట్టినం. కాంగ్రెసోళ్లు దీంతో స్థానిక సంస్థలు నిర్వీర్యమవుతాయని విమర్శలు చేస్తున్నరు. పంచాయతీలు పనులకు రైతులకు ఏం సంబంధం... అది నిరాధారమైన ఆరోపణ. కాళేశ్వరం, పాలమూరు, సీతారామ పథకాలు పూర్తయితే రోహిణి కార్తెలోనే నార్లు పోసుకునే పరిస్థితి వస్తది. భారతదేశ చరిత్రలో ఏ దేశం ఖర్చుపెట్టనంతగా ప్రాజెక్టుల కోసం ఈ ఏడాది బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నాం. రాష్ట్రంలో 23 లక్షల పంపు సెట్లు ఉన్నాయి. భూగర్భ జలాలతో పంటలు పండించుకుంటున్నాం. తెలంగాణ వస్తే మీకు కరెంటు ఉండదని ఒకడు కర్ర పట్టుకొని చెప్పిండు. మీరు సన్యాసులవుతరన్నడు. వాడే సన్నాసైండు. 24 గంటలు కరెంటు ఇచ్చుకున్నాం. ఇక ముందు ఇచ్చుకుంటాం..

దాతలకు సన్మానం: ఖమ్మం, రాజన్న సిరిసిల్ల జిల్లా రైతు సమన్వయ సారథులు నల్లమల వెంకటేశ్వరరావు, గడ్డం నర్సయ్యలతో పాటు పలువురు రైతులు గ్రామాలు.. మండల కేంద్రాల్లో నిర్మించే రైతు వేదికలకు భూములు దానం చేశారు. వీరందరినీ కేసీఆర్ సన్మానించారు. సీఎం కేసీఆర్, శాసనసభాపతి మధుసూదనాచారి, మంత్రులు ఈటల రాజేందర్, హరీశ్‌రావు, తుమ్మల నాగేశ్వరావు, పోచారం శ్రీనివాసరెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల ఛైర్మన్లు తాము పంట సాయం వదులుకుంటున్నామని ప్రకటించారు. సమావేశంలో కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమురంభీం, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సిద్దిపేట జిల్లాలకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీబీల అధ్యక్షులు, కార్పొరేషన్ల ఛైర్మన్లు పాల్గొన్నారు.

గుత్తా సుఖేందర్ రెడ్డి నాయకత్వంలో పూర్తిస్థాయి శిక్షణ

రైతు సమన్వయ సమితులు శ్రద్ధగా పని చేయాలి. ఈ సమితులకు హైదరాబాద్‌లోని ఎన్ఐఆర్‌డీలో మరోసారి రైసస ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి నాయకత్వంలో పూర్తిస్థాయి శిక్షణ ఇస్తాం. ఈ సమితులు గ్రామంలో పండిన పంటను ఎప్పుడు మార్కెట్‌కు తీసుకుపోవాలి...అక్కడ ధర ఎలా నిర్ణయించాలో తెలుస్తాయ్. ఎవడైనా కల్తీ విత్తనాలు తేవాలంటే గజ్జున వణికి చావాలి. రైతు సమన్వయ సమితులకు రూ.1000 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం మద్దతుగా నిలుస్తుంది. ప్రతి నియోజకవర్గంలో ఆహారశుద్ధి పరిశ్రమలు నెలకొల్పుతాం. శీతల గిడ్డంగులు, గోదాముల సంఖ్య మరింతగా పెంచుతాం.'

ప్రమాద బీమా.. 1/70 రైతులు...

ప్రశ్నోత్తరాల సమయంలో రైతులడిగిన పలు ప్రశ్నలకు ముఖ్యమంత్రి కేసీఆర్ సమాధానమిచ్చారు. ఈ క్రమంలో రైతులు ప్రమాదవశాత్తూ మరణించినా...సహజ మరణం చెందినా రూ.5 లక్షల బీమా పరిహారం చెల్లిస్తామని ప్రకటించారు. ఈ బడ్జెట్‌లోనే నిధులు కేటాయిస్తామన్నారు. 1/70 చట్టం పరిధిలోని గిరిజనేతర రైతులు కలెక్టర్లకు దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి అర్హులైన వారికి పంట పెట్టుబడి పథకం వర్తింపజేస్తామన్నారు. కౌలు రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ పెట్టుబడి మద్దతు ఇవ్వబోమని.. 97 శాతం రైతులు వ్యవసాయం చేస్తున్నారని.. కౌలు అనేది రైతుకు.. కౌలుదారుని మధ్య ఒప్పందం అని... దానిలో జోక్యం చేసుకోబోమన్నారు.. కౌలుదారీ చట్టం ప్రమాదకరంగా ఉందని.. దానిని అంగీకరిస్తే రైతుల భూమి కౌలుదారులకు వెళుతుందన్నారు. సాగు, నీటి సమస్యలపై అడిగిన ప్రశ్నలకు మంత్రులు హరీశ్‌రావు, పోచారం శ్రీనివాసరెడ్డి సమాధానాలిచ్చారు. జగిత్యాల జిల్లా బండలింగాపూర్‌కు చెందిన రైతు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ దేశానికి ప్రధానమంత్రి కావాలని... గతంలో పంటలకు మద్దతు ధర కావాలని నక్సలైట్లు సంఘాలు పెట్టారని.. ఇప్పుడు సీఎం పెట్టారనడంతో కేసీఆర్ జోక్యం చేసుకుని మాట్లాడారు. నాకు.. మోదీకి పంచాయతీ పెడుతున్నారని... నక్సల్స్‌తో సంబంధం పెడుతున్నారని నవ్వడంతో సభలో నవ్వులు పూశాయి..

ఇంటర్ వరకూ తెలుగు తప్పనిసరి

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ వరకూ పాఠశాలలు, కళాశాలల్లో తెలుగును తప్పనిసరి పాఠ్యాంశంగా చేస్తూ త్వరలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయనుంది. 2018-19వ విద్యాసంవత్సరం నుంచి తెలుగును ప్రథమ భాషగా అమలు చేయనుంది. అమలు చేయని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవడానికి ఆర్డినెన్స్ అవకాశం కల్పిస్తోంది. మార్చి 12వ తేదీ నుంచి శాసనసభ సమావేశాల్లో దీనికి వీలుగా చట్టం తీసుకురావాలని భావించినా అంతకుముందే ఆర్డినెన్స్ జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సీబీఎస్ఈ పాఠశాలల్లో విద్యాసంవత్సరం మార్చి 25నే ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆ నిర్ణయం తీసుకుంది. 2018-19లో మొదటి సంవత్సరం, రెండో సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇది తప్పనిసరి. మైనారిటీ విద్యాసంస్థలపట్ల ఎలాంటి వైఖరి ఉండాలనే అంశాన్ని సర్కారు చర్చిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన బడులు, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ పాఠశాలలు, అన్ని ఇంటర్మీడియట్ కాలేజీల్లో తెలుగు పాఠ్యాంశాన్ని తప్పనిసరి చేస్తూ ఆర్డినెన్స్ వారంలో జారీ అవుతుందని ఉన్నతాధికారి ఒకరు స్పష్టం చేశారు.

'అడ్మిట్ కార్డులు' తప్పనిసరిగా ఇవ్వాల్సిందే!

దిల్లీ: ఏ కారణం చేత కూడా పాఠశాలల 10, 12వ తరగతుల విద్యార్థుల 'అడ్మిట్ కార్డు'లను ఇవ్వకుండా ఆపేయరాదని సీబీఎస్ఈ విస్పష్ట హెచ్చరిక చేసింది. ముందస్తు పరీక్షల్లో పనితీరు బాగాలేదనో....లేదా మరో కారణంగానో వారికి అడ్మిట్ కార్డులు జారీ చేయకుండా నిలిపేయరాదని పునరుద్ఘాటించింది. పాఠశాలస్థాయిలో బోర్డు కంటే ముందు నిర్వహించే పరీక్షల్లో సరైన పనితీరు కనబరచనందుకు పరీక్షల సమయంలో అడ్మిట్ కార్డులను ఇవ్వని పలు దృష్టాంతాలు తమ దృష్టికి వచ్చినట్లు సీబీఎస్ఈ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది.

ప్రిన్సిపాల్ సంతకం లేకుండా ఇంటర్ పరీక్షలకు అనుమతి

ఈనాడు, హైదరాబాద్: ఇంటర్ విద్యార్థుల హాల్‌టికెట్లపై కళాశాలల ప్రిన్సిపాల్ సంతకం లేకుండా పరీక్షలు రాసేందుకు అనుమతించాలని ఇంటర్‌బోర్డు కార్యదర్శి అశోక్ ఆయా పరీక్షా కేంద్రాల ముఖ్య పర్యవేక్షణాధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. విద్యార్థులు tsbie.cgg.gov.in, exam.bie.telangana.gov.in, admit.tsbie.cgg.gov.in వెబ్‌సైట్ల నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. పరీక్షా కేంద్రం ఉన్న ప్రాంతాన్ని కచ్చితంగా గుర్తించేందుకు, దగ్గర దారి తెలుసుకునేందుకు ఇంటర్ బోర్డు ఓ యాప్ గత ఏడాదే అందుబాటులోకి తెచ్చిందన్నారు. tsbie exam center locator 2018 అనే యాప్‌ను గూగుల్ స్టోర్ ప్లే నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు.

ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షునిగా భుజంగరావు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) రాష్ట్ర అధ్యక్షునిగా రెండోసారి బి.భుజంగరావు ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా జి.సదానందం గౌడ్, ఆర్థిక కార్యదర్శిగా ఆర్.సుధాకర్‌రెడ్డిని రాష్ట్ర కార్యవర్గ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు భుజంగరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్టీయూ నిబంధనలకు విరుద్ధంగా సంఘ ఎన్నికలు జరిగాయని, న్యాయస్థానంలో సవాల్ చేస్తామని ఆ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు చందూరి రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దీనిపై భుజంగరావును వివరణ కోరగా ఆయనకు ఎస్టీయూ సభ్యత్వమే లేదన్నారు.

ముంగిలిపట్టు కొండల్లో చెలరేగిన మంటలు



చిత్తూరు జిల్లాలోని చంద్రగిరి-చిత్తూరు మార్గంలో ఉన్న కోదండరామాపురం గ్రామ సమీప శేషాచలం కొండలను ఆనుకుని ఉన్న ముంగిలిపట్టు కొండల్లో సోమవారం రాత్రి భారీగా మంటలు చెలరేగాయి. వీటి ప్రభావంతో వందల ఎకరాల్లో వృక్షాలు కాలిపోతున్నాయి. పెద్ద సంఖ్యలో అటవీ జంతువులు కూడా అగ్నికి ఆహుతవుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

–ఈనాడు, తిరుపతి

కల్యాణం.. వైభోగమే!

(మొదటి పేజీ తరువాయి)

ఆభరణాలకు రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల మేరకు ఖర్చు చేస్తామని 22.14 శాతం మంది యువతులు చెప్పారు. 13 శాతం మంది రూ.5 లక్షల కంటే ఎక్కువ వెచ్చిస్తామని, మరో 13.89 శాతం మంది రూ.10 లక్షల కంటే ఎక్కువగా నగలు కొంటామని వెల్లడించారు. యువకుల విషయానికి వస్తే రూ.5 లక్షల వరకు ఖర్చును 19.52 శాతం, రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల ఖర్చును 8.1 శాతం, రూ.10 లక్షలకంటే ఎక్కువ ఖర్చును 6 శాతం మంది మాత్రమే సమర్థిస్తున్నారు. నగలపై వెచ్చించే ఖర్చు ఉత్తర, దక్షిణ భారత దేశాల్లో ఒకేలా ఉండగా, మిగిలిన ప్రాంతాల్లో తక్కువగా ఉంది.

షడ్రుచుల విందు: పెళ్లిళ్లలో జరిగే విందులు రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల మేరకు వెచ్చించాలని 31.84 శాతం మంది యువతులు భావిస్తున్నారు రూ.5 లక్షల కంటే ఎక్కువ ఖర్చు ఉండాలని 7.87% మంది పేర్కొన్నారు. పురుషుల్లో 27 శాతం మంది రూ.5 లక్షల వరకు ఖర్చును, 6.20 లక్షల మంది రూ.5 లక్షల ఖర్చుకు అంగీకరిస్తున్నారు.

దుస్తులు..: పెళ్లి దుస్తులపై రూ.లక్ష కంటే ఎక్కువే వెచ్చిస్తామని 20.22 శాతం మంది యువతులు చెప్పారు. 40.67 శాతం మంది రూ.50 వేల నుంచి రూ.లక్ష ఉండాలన్నారు. పురుషుల్లో మాత్రం 15.24 శాతం మంది రూ.లక్ష కంటే ఎక్కువ వెచ్చిస్తామని చెప్పగా, 39.92 శాతం మంది రూ.50 వేల నుంచి రూ.లక్ష మధ్యలో ఖర్చు చేస్తామన్నారు.

పెళ్లి బడ్జెట్ ఇలా...

వ్యయం (రూ.లక్షల్లో)	యువతుల శాతం	యువకుల శాతం
10 నుంచి 20	20.68	11.24
20 నుంచి 40	6.11	3.01
50 కంటే ఎక్కువ	2.06	1.59

హనీమూన్‌కు...: పెళ్లి తర్వాత హనీమూన్ కోసం గోవావైపు అధికశాతం మొగ్గుచూపారు. కేరళ, సిమ్లా, మనాలి ఆ తర్వాత స్థానాల్లో ఉన్నాయి. విదేశాలైతే స్విట్జర్లాండ్, మాల్దీవులు, సింగపూర్‌లకు వరసగా ప్రాధాన్యమిచ్చారు. ఇందులో యువతీ యువకుల అభిప్రాయం ఒకేలా ఉండడం విశేషం.

ఫొటోగ్రఫీపైనా..: పెళ్లిళ్లను మధుర జ్ఞాపకాలుగా దాచే ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీలపై రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు వెచ్చిస్తామని 27.08 శాతం మంది మహిళలు చెప్పారు. 25.84 శాతం మంది పురుషులు దీనిని సమర్థించారు. 5.85 శాతం మంది మహిళలు, 5.70 శాతం మంది పురుషులు రూ.లక్షకు మించి వెచ్చించేందుకు సిద్ధమన్నారు.

ప్రణాళికదారులుండాలి..: పెళ్లిళ్లకు ప్రణాళికదారులను(ప్లానర్) నియమించుకోవడం ఇప్పుడు కొత్త సంప్రదాయంగా మారింది. దీనికి 40.31 శాతం పురుషులు, 36.21% మంది యువతులు మద్దతు ఇచ్చారు.

మధురానుభూతిగా మిగలాలనే...

జానకిరామన్, సీఈవో, మ్యాట్రిమోని డాట్‌కామ్

మనిషి జీవితంలో జరిగే అతిపెద్ద పండగ వివాహం. అది చిరస్మరణీయంగా ఉండాలని, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులందరి సమక్షంలో బాగా జరగాలని యువతీయువకులు భావిస్తున్నారు. అందుకోసం డబ్బును వెచ్చించేందుకు వెనుకాడటం లేదు. పెళ్లిళ్ల ప్రాధాన్యాన్ని ఈ సర్వే అవగతం చేసింది.

మే 10 నాటికి అనుబంధ గుర్తింపు

ప్రవేశాలు వద్దన్న 11 ఇంజినీరింగ్ కళాశాలలు

ఈనాడు, హైదరాబాద్ : వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి మే 10 నాటికి ఎంసెట్ కౌన్సెలింగ్‌లో ఏ ఇంజినీరింగ్ కళాశాలలు పాల్గొంటాయో తెలిపేందుకు అవసరమైన అనుబంధ గుర్తింపు జారీ చేస్తామని జేఎన్‌టీయూ ఉపకులపతి వేణుగోపాల్‌రెడ్డి స్పష్టంచేశారు. 11 కళాశాలలు వచ్చే విద్యాసవంవత్సరంలో ప్రవేశాల నుంచి మినహాయించాలని కోరాయన్నారు. విశ్వవిద్యాలయంలో సోమవారం ఎంసెట్ దరఖాస్తుల ప్రక్రియ వివరాల వెల్లడి సందర్భంగా విలేకర్లడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఏఐసీటీఈకి పంపిన సమగ్ర ప్రణాళిక ప్రకారం కొత్త కళాశాలలేమీ రావని, అందువల్ల సీట్ల సంఖ్య పెరగడానికి అవకాశం లేదన్నారు.

మహారాష్ట్ర వైన్ పరిశ్రమపై బేవరేజెస్ కార్పొరేషన్ అధ్యయనం

ఈనాడు, హైదరాబాద్ : మహారాష్ట్రలోని నాసిక్ వైన్ పరిశ్రమలపై తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ బృందం సోమవారం అధ్యయనం చేసింది. కార్పొరేషన్ ఛైర్మన్ దేవీప్రసాద్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం సూలా వైన్ సంస్థ పరిశ్రమలను సందర్శించింది. తెలంగాణలోనూ ఆ తరహా పరిశ్రమలను ఏర్పాటు చేయడాన్ని ప్రోత్సహిస్తామని దేవీప్రసాద్ తెలిపారు.

JLMECET NPDCL Sub-Engg. New Batch Starts on 01.3.2018 SAIMEDHA Koti, Hyd. 9494871234

ఫార్మాసిస్ట్ Gr-II LAB TECH ATTEND TODAY FREE CLASS @ 2PM Sri Ram STUDY CENTRE KLM Building, DSNR, Hyd 9550178283/9032848484

SSC-JE PAPER-II (Conventional) New Batch Starts on 28th Feb IACE DSNR & AMEERPET 9700077833

ఎంసెట్ అభ్యర్థికి ఈమెయిల్ ఖాతా తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)

వివరాలు వెల్లడించారు.

నార్మలైజేషన్ ద్వారా ర్యాంకుల నిర్ణయం

'ఒక్కో పరీక్షను రెండు మూడు రోజులు.. ఒక్కో రోజుకు రెండు విడతల్లో (ఉదయం, మధ్యాహ్నం) జరుపుతున్నందున ప్రశ్నపత్రాలు వేర్వేరుగా ఉంటాయి. అందువల్ల జాతీయస్థాయిలోని జేఈఈ, ఇతర పరీక్షలకు అవలంబిస్తున్న నార్మలైజేషన్ విధానం ద్వారా ర్యాంకులు నిర్ణయిస్తాం. అందుకు ఐఐటీ ఖరగ్‌పూర్ సీనియర్ ఆచార్యుడు రాజశేఖర్ సహకారం తీసుకుని కసరత్తు పూర్తి చేశాం. ఈసారి తెలుగు, ఆంగ్లంతోపాటు ఉర్దూ మాధ్యమంలో కూడా ప్రశ్నపత్రాలను రూపొందిస్తున్నాం. ఈసారి ఆన్‌లైన్ పరీక్షల వల్ల దరఖాస్తుల రుసుం 60-70 శాతం పెరిగింది. ఒక్కో అభ్యర్థికి సగటున రూ.600 వరకు ఖర్చవుతుందని అంచనా వేశాం. జాతీయ ప్రవేశ పరీక్షలతో పోల్చుకుంటే ఇక్కడ రుసుములు చాలా తక్కువే. పరీక్షలు పూర్తయిన తర్వాత అభ్యర్థి నింపిన ఓఎంఆర్ పత్రంతోపాటు ప్రాథమిక కీని ఈమెయిల్‌కు పంపిస్తాం. అనంతరం మూడు రోజులపాటు కీపై అభ్యంతరాలను స్వీకరిస్తాం. పరీక్ష ముగిసిన తర్వాత 7 నుంచి 10 రోజుల్లో ర్యాంకులు విడుదల చేస్తాం' అన్నారు.

ఎంసెట్‌కు ఏపీలో 4 నగరాలు

తెలంగాణ ఎంసెట్‌కు మొత్తం 14 ప్రాంతీయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో హైదరాబాద్ (అయిదు ప్రాంతీయ కేంద్రాలు), కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, నిజామాబాద్, వరంగల్ ఉండగా ఏపీలో విశాఖపట్టణం, విజయవాడ, కర్నూలు, తిరుపతిలలో ఏర్పాటు చేశారు. ఏపీలో ఈ నాలుగు నగరాల్లో పరీక్ష జరుగుతుంది.



వివరాలు వెల్లడిస్తున్న పాపిరెడ్డి. పక్కన యాదయ్య, వేణుగోపాల్‌రెడ్డి, లింబాద్రి

రుసుం రూ.500 నుంచి రూ.800

ఎంసెట్ దరఖాస్తు రుసుం భారీగా పెరిగింది. గత ఏడాది వరకు ఎస్, ఎస్టీ అభ్యర్థులకు రూ.250, ఇతరులకు రూ.500 ఉండగా ఈసారి అది వరుసగా రూ.400, రూ.800కు పెరిగింది. ఇంజినీరింగ్, అగ్రికల్చర్ పరీక్షలు రెండూ రాయాలనుకునే ఎస్సీ, ఎస్టీలకు రుసుములను రూ.800, ఇతరులకు రూ.1,600గా కమిటీ నిర్ణయించింది.

ఏపీ ఎంసెట్ ప్రకటన విడుదల

ఈనాడు, అమరావతి: ఏపీ ఎంసెట్-2018 ప్రకటన సోమవారం విడుదలైంది. ఈ నెల 28 నుంచి మార్చి 29వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఏపీఆన్‌లైన్, టీఎస్ ఆన్‌లైన్, క్రెడిట్, డెబిట్, నెట్ బ్యాంకింగ్ ద్వారా రూ.500 రుసుము చెల్లించాలి. ఇంజినీరింగ్, వ్యవసాయ రెండు విభాగాలకు కలిపి దరఖాస్తు చేస్తే రూ.వెయ్యి చెల్లించాల్సి ఉంటుంది. ఏప్రిల్ ఆరో తేదీ వరకు రూ.500, ఏప్రిల్ 11వరకు రూ.వెయ్యి, ఏప్రిల్ 16వరకు రూ.5వేలు, ఏప్రిల్ 21వరకు రూ.10 వేలు అపరాధ రుసుముతో దరఖాస్తు చేసుకోవచ్చు. www.sche.ap.gov.in/eamcet వెబ్‌సైట్‌లో ప్రవేశ పరీక్షకు సంబంధించిన రుసుమును చెల్లించాలి. విద్యార్థి ఇంటర్ ద్వితీయ సంవత్సరం హాల్‌టిక్కెట్ నంబరు, ఎస్ఎస్‌సీ ధ్రువీకరణపత్రం ప్రకారం పుట్టిన తేదీ, విద్యార్థి ఫోన్ నంబరు, ఈ-మెయిల్ ఐడీని తప్పనిసరిగా నమోదు చేయాలి.

ఎంసెట్ దరఖాస్తు ప్రక్రియ కాలపట్టిక

ఫిబ్రవరి 27:	ప్రకటన జారీ (28న పత్రికల్లో ప్రచురితమవుతుంది)
మార్చి 4– ఏప్రిల్ 4:	అపరాధ రుసుం లేకుండా దరఖాస్తుల సమర్పణ
ఏప్రిల్ 6–9 :	దరఖాస్తుల్లో తప్పుల సవరణకు అవకాశం
ఏప్రిల్ 5–11:	రూ.500 అపరాధ రుసుంతో దరఖాస్తుల సమర్పణ
ఏప్రిల్ 12–18:	రూ.1,000 ఆలస్య రుసుంతో సమర్పణకు గడువు
ఏప్రిల్ 19–24:	రూ.5 వేల అపరాధ రుసుంతో దరఖాస్తుకు అవకాశం
ఏప్రిల్ 25– 28:	రూ.10 వేల అపరాధ రుసుంతో దరఖాస్తు చేసుకోవచ్చు
ఏప్రిల్ 20– మే 1:	హాల్‌టికెట్ల డౌన్‌లోడ్‌కు అవకాశం
మే 2–3:	ఎంసెట్ అగ్రికల్చర్, ఫార్మసీకి పరీక్ష (ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 వరకు)

గ్రహం అనుగ్రహం

27–2–2018 మంగళవారం

శ్రీ హేవళంబి నామ సం॥రం॥ ఉత్తరాయణం
శిశిర రుతువు; ఫాల్గుణ మాసం; శుక్ల పక్షం
ద్వాదశి: మ. 12-52 తదుపరి త్రయోదశి
పుష్యమి నక్షత్రం: రా. 2-41 తదుపరి ఆశ్లేష
అమృత ఘడియలు: రా. 8-42 నుంచి 10-12 వరకు
వర్జ్యం: మ. 11-44 నుంచి 1-14 వరకు
దుర్ముహూర్తం: ఉ. 8-42 నుంచి 9-29 వరకు
తిరిగి రా. 10-57 నుంచి 11-47 వరకు
రాహుకాలం: మ. 3-00 నుంచి 4-30 వరకు
సూర్యోదయం: ఉ.6-24; సూర్యాస్తమయం: సా.6-00

వాతావరణం

ప్రాంతం	గరిష్ఠ	కనిష్ఠ
మహబూబ్‌నగర్	37.2	17.5
ఆదిలాబాద్	36.8	16.2
రామగుండం	36.2	16.2
నిజామాబాద్	36.0	19.0
సూర్యాపేట	35.0	24.0
ఖమ్మం	35.0	23.0
హన్మకొండ	35.0	16.0
తిరుపతి	34.6	17.4
కరీంనగర్	34.5	18.0
హైదరాబాద్	34.5	16.2

ఆధార్‌తో నకిలీలకు అడ్డుకట్ట

- దేశవ్యాప్తంగా 3కోట్ల బోగస్ రేషన్ కార్డుల ఏరివేశాం
- కేంద్ర పౌరసరఫరాల శాఖ సహాయ మంత్రి సీఆర్ చౌధురి వెల్లడి
- ఏఐ, ఎంఎల్, డీఎల్‌తో మెరుగైన పౌరసేవలు: మంత్రి కేటీఆర్
- ప్రారంభమైన జాతీయ ఈ-పరిపాలన సదస్సు



సదస్సులోభాగంగా ఈ-గవర్నెన్స్‌పై పుస్తకాలను విడుదల చేస్తున్న రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి, కేంద్ర సహాయ మంత్రి సీఆర్ చౌదరి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్. చిత్రంలో ఉన్నతాధికారులు


ఈనాడు, హైదరాబాద్: ఆధార్‌తో నకిలీలకు అడ్డుకట్ట పడుతోందని, రేషన్‌కార్డులను ఆధార్‌తో అనుసంధానించడం ద్వారా మూడుకోట్ల డూప్లికేట్ కార్డులను తొలగించామని కేంద్ర పౌరసరఫరాల శాఖ సహాయ మంత్రి సీఆర్ చౌధురి తెలిపారు. రెండు రోజులపాటు జరిగే 21వ జాతీయ ఈ-పరిపాలన సదస్సును సోమవారమిక్కడ తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, ఆధార్ సీఈవో అజయ్ భూషణ్ పాండే, తెలంగాణ సీఎస్ ఎస్కే జోషి, కేంద్ర ఐటీ కార్యదర్శి అజయ్ కుమార్ సాహ్నీ, పరిపాలన సంస్కరణల కార్యదర్శి కేవీ ఈపన్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పౌరసేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా అన్ని రంగాల్లోనూ నిర్ణీత గడువుతో కూడిన ఈ-పరిపాలన అమలు చేయాలన్నారు. మొబైల్ నెట్‌వర్క్ సరిగా లేకుంటే లక్ష్యం నెరవేరదని 1.10 లక్షల గ్రామాలను భారత్ బ్రాడ్‌బ్యాండ్ పరిధిలోకి తీసుకొచ్చామని వెల్లడించారు. ఈ-పరిపాలన ప్రాజెక్టులు సక్రమంగా అమలు చేయకుంటే ప్రయోజనం ఉండదన్నారు. ప్రజలకు పౌరసేవలు సులభంగా, సమర్థంగా అందించినపుడే ఈ-పరిపాలన లక్ష్యం నెరవేరుతుందని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. సత్వర సేవలకు మీసేవ 2.0 వర్షన్‌తో పాటు మొబైల్ పరిపాలన కోసం 180 సేవలను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తూ టీయాప్ ఫోలియోను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. కృత్రిమ మేథ, మిషన్ లెర్నింగ్, డీప్‌లెర్నింగ్ సాంకేతికతలతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. 86 ఏళ్ల తర్వాత తెలంగాణలో చేపట్టిన భూప్రక్షాళన 60 రోజుల్లోనే పూర్తి చేశామన్నారు. భూ రికార్డులకు ఆధార్‌ను అనుసంధానించి బినామీలను ఏరివేయనున్నట్లు ప్రకటించారు. బ్యూరోక్రాట్లు చివరకు ఆత్మలనూ ఆధార్ పరిధిలోకి తెచ్చారని ఛలోక్తి విసిరారు. మిషన్ భగీరథలో నీటిపైపులతోపాటు విద్యుత్తు, గ్యాస్‌లైన్లు వేయాలని భావించినా సాంకేతిక ఇబ్బందులు వస్తాయని విరమించుకున్నామన్నారు. టీ-ఫైబర్ కింద ఒక జీబీపీఎస్ సామర్థ్యం కలిగిన బ్రాడ్‌బ్యాండ్ అందిస్తామని చెప్పారు. ప్రజలకు ఆధార్‌తో దేశంలో ఎక్కడైనా పౌరసేవలు పొందేందుకు వీలవుతోందని ఆధార్ సీఈవో అజయ్ భూషణ్ పాండే తెలిపారు. వివిధ సందర్భాల్లో రోజూ 2 కోట్ల మంది ఆధార్ ధ్రువీకరణ జరుగుతోందని పేర్కొన్నారు. ఆధార్ సమాచారాన్ని మార్చడం సాధ్యం కాదని, దాని భద్రతపై ఆందోళన అక్కర్లేదన్నారు. ఈ-పరిపాలనలో తెలంగాణ నూతన ఆలోచనలతో ముందుకు వెళ్తోందని సీఎస్ ఎస్కే జోషి అన్నారు. భూరికార్డులు, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను కంప్యూటరీకరించినప్పటికీ వాటిని ఒకేగొడుగు కిందకు తీసుకురాలేకపోయామని అజయ్ కుమార్ సాహ్నీ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న మీసేవ 2.0 వర్షన్ కార్యక్రమం 'ప్రస్తుత ప్రాజెక్టుల్లో నూతన ఆవిష్కరణల' కేటగిరీలో సిల్వర్ అవార్డుకు ఎంపికైంది. కార్యక్రమంలో పరిపాలన సంస్కరణలశాఖ అదనపు కార్యదర్శి వసుధా మిశ్రా, తెలంగాణ ఐటీశాఖ కార్యదర్శి జయేశ్ రంజన్, ఏపీ ప్రభుత్వ ఐటీ సలహాదారు జె.సత్యనారాయణ పాల్గొన్నారు.

డిజిటలైజేషన్‌లో తెలుగు రాష్ట్రాలు భేష్

గన్‌ఫౌండ్రి, న్యూస్‌టుడే: రేషన్ సరుకుల సరఫరాకు సంబంధించిన డిజిటలైజేషన్ దేశవ్యాప్తంగా 82 శాతం అమలైతే.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వంద శాతం కావడం మంచి పరిణామమని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల సహాయ మంత్రి సీఆర్ చౌదరి అన్నారు. ఆధార్ కార్డును రేషన్‌కార్డులకు అనుసంధానం చేయడంతో నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. పేద ప్రజలకు చేయూతనందించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని వెల్లడించారు. సోమవారం భాజపా రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

తెలంగాణ ముదిరాజ్ కుల భవనం నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 కోట్లు మంజూరు చేసింది. రంగారెడ్డి జిల్లా గండిపేట కోకాపేట గ్రామంలో ఐదెకరాలు కేటాయించింది. ఈ స్థలంలో భవనం నిర్మించేందుకు బీసీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి బి.వెంకటేశం ఉత్తర్వులు జారీ చేశారు.





పాసు పుస్తకముంటే చాలు.. రిజర్వేషన్ !

- భూ విస్తీర్ణం ఎంతున్నా సరే..
- జయశంకర్ వర్సిటీ సిఫార్సు
- అర ఎకరం ఉన్నవారికి ఇవ్వాలని వ్యవసాయశాఖ యోచన
- 3 ఎకరాల భూమి ఉండాలనే పరిమితి రద్దు

ఈనాడు, హైదరాబాద్: వ్యవసాయ, ఉద్యాన, పశువైద్య డిగ్రీల కోర్సుల్లో రైతు కోటా కింద అన్నదాతల కుటుంబాల్లోని పిల్లలకు రిజర్వేషన్‌లో కీలక మార్పులు చేయాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాష్ట్ర వ్యవసాయశాఖకు సిఫార్సు చేసింది. ఈ మార్పులు ఉద్యాన, పశువైద్య విశ్వవిద్యాలయాలకు సైతం వర్తింపజేయాలని సూచించింది. విద్యార్థి పేరున లేదా అతని తల్లిదండ్రుల పేరుతో కనీసం 3 ఎకరాల వ్యవసాయ భూమితో పట్టాదారు పాసు పుస్తకం ఉంటేనే ఈ రిజర్వేషన్ కింద దశాబ్దాలుగా సీట్లు కేటాయిస్తున్నారు. దీనివల్ల భూమి చాలా తక్కువగా ఉన్న రైతుల పిల్లలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని 'ఈనాడు' గతంలో పలుమార్లు వెలుగులోకి తెచ్చింది. దీంతో జయశంకర్ వర్సిటీ అధికారులు స్పందించి ఇతర రాష్ట్రాల్లో ఈ కోటా ఎలా అమలవుతుందనే అంశంపై అధ్యయనం చేశారు. ఎక్కడా 3 ఎకరాల పరిమితి లేదని తేలింది. ఇటీవల జరిగిన వర్సిటీ విద్యామండలి సమావేశంలో దీనిపై లోతుగా చర్చించారు. రాష్ట్రంలోని మొత్తం 55.53 లక్షల కమతాల్లో 70 శాతం వరకూ 3 ఎకరాల్లోపు ఉన్న వారేనని తేలింది. దీనివల్ల ఇంతకాలం అమలు చేస్తున్న రైతు కోటా రిజర్వేషన్ ఈ 70శాతం కుటుంబాల విద్యార్థులకు అందడం లేదు. తెలంగాణలో కమతాల సగటు విస్తీర్ణం బాగా తగ్గుతోందని, కుటుంబాల్లో పంపకాల వల్ల ఒక్కొక్కరి పేరుతో చాలా తక్కువ భూమి ఉన్నవారే అధిక శాతం రైతులున్నట్లు వర్సిటీ తెలిపింది. ఈ నేపథ్యంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి రైతు కోటా రిజర్వేషన్ పొందడానికి భూ విస్తీర్ణం పరిమితిని పూర్తిగా రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఎంత భూమి ఉన్నా దానికి పట్టాదారు పాసుపుస్తకం ఉంటే చాలని దీని ఆధారంగానే రిజర్వేషన్ వర్తింపజేయడానికి అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ మండలి తీర్మానించింది. దీనిపై రాష్ట్ర వ్యవసాయశాఖ ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంది. భూ విస్తీర్ణం కనీసం అర ఎకరంగా నిర్ణయించాలని వ్యవసాయశాఖ తాజాగా యోచిస్తోంది. దీనివల్ల పేద రైతులంతా ఈ కోటా పరిధిలోకి వస్తారని అంచనా. అసైన్డ్ భూముల రైతుల పిల్లలకు సైతం వచ్చే విద్యా సంవత్సరం నుంచి రైతు కోటాలో సీటు ఇస్తారు. విద్యార్థి తాత, నానమ్మ, అమ్మమ్మ పేరుతో భూములుంటే ఈ కోటా వర్తింపజేయకూడదనే నిబంధన కొనసాగుతుందని, ఇంటర్ చదువుతున్న పిల్లల తల్లిదండ్రుల పేరుతోనే పట్టాదారు పాసు పుస్తకం ఉండాలని జయశంకర్ వర్సిటీ రిజిస్ట్రార్ సుధీర్‌కుమార్ 'ఈనాడు'కు చెప్పారు. ఈ పాసు పుస్తకం నకలు ప్రతిపై తహసీల్దార్ ధ్రువీకరణతో సంతకం తీసుకుని ప్రవేశాల సమయంలో దరఖాస్తుకు జతచేసి పంపిన వారికి రైతుకోటాలో సీట్లు ఇస్తామని తెలిపారు.

కేంద్ర నిధులు సకాలంలో విడుదల చేయాలి

రాష్ట్రానికి కేంద్ర వ్యవసాయశాఖ సూచన

ఈనాడు, హైదరాబాద్: కేంద్రం అమలు చేస్తున్న పథకాల నిధులు తమ నుంచి అందగానే వెంటనే ఉద్యానశాఖకు విడుదల చేయాలని కేంద్ర వ్యవసాయశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. నిధులు వెంటనే విడుదల చేయకపోతే పథకాలను సకాలంలో సక్రమంగా అమలు చేయడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఉద్యాన పంటల అభివృద్ధి పథకాలపై కేంద్ర వ్యవసాయశాఖ ఆడిట్ విభాగం నివేదికను పంపింది. పలు పథకాలకు నిధులు సకాలంలో విడుదల కావడం లేదని, ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన ఇందుకొక ఉదాహరణగా తెలిపింది. ఈ పథకం అమలుకు రాష్ట్ర ఉద్యానశాఖ రూపొందించిన 'మీ సేవ' యాప్ వల్ల రైతులకు పారదర్శకంగా సేవలు అందించడానికి అవకాశముందని ప్రశంసించినట్లు ఉద్యాన శాఖ సంచాలకుడు వెంకట్రాంరెడ్డి తెలిపారు.



పదేళ్లలో అత్యధిక ఉష్ణోగ్రత

- ఖమ్మంలో 35, ఆదిలాబాద్‌లో 37 డిగ్రీలు
- గత పదేళ్ల ఫిబ్రవరి నెలలో ఈసారే అత్యధికం
- వేసవి ప్రారంభానికి ముందే సెగలు

ఈనాడు, హైదరాబాద్: శీతాకాలం చివరి దశలోనే ఎండల సెగలు పెరుగుతున్నాయి. ఖమ్మం, ఆదిలాబాద్ పట్టణాల్లో ఫిబ్రవరి నెలకు సంబంధించి గత పదేళ్లలో ఈసారి ఉష్ణోగ్రత రికార్డు స్థాయిలో పెరిగింది. ఈ నెల 25న ఖమ్మంలో 35, ఆదిలాబాద్‌లో 37, భద్రాచలంలో 38 డిగ్రీల పగటి ఉష్ణోగ్రత నమోదైంది. ఖమ్మంలో గత పదేళ్లలో అత్యధికంగా 2016 ఫిబ్రవరి 5న 33.2 డిగ్రీల రికార్డు ఉండగా.. అది చెరిగిపోయి కొత్త రికార్డు నమోదైంది. ఆదిలాబాద్‌లో గతంలో 2017 ఫిబ్రవరి 22న 37.8 డిగ్రీల రికార్డు గత పదేళ్లలో అత్యధికంగా ఉండగా తాజాగా దానికి దగ్గరగా 37 డిగ్రీలు నమోదైంది. రాష్ట్రంలో పొడి వాతావరణం నెలకొంది. పగలు, రాత్రి ఉష్ణోగ్రతల నడుమ వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉంటోంది. రాత్రిపూట సాధారణంకన్నా 5 డిగ్రీల వరకూ తగ్గుతుండగా పగలు సాధారణంకన్నా 2 డిగ్రీలు అదనంగా పెరుగుతున్నాయి. సోమవారం తెల్లవారుజామున మెదక్‌లో అత్యల్పంగా 13 డిగ్రీలుంది. రంగారెడ్డి జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో 10 డిగ్రీల వరకూ రాత్రిపూట ఉష్ణోగ్రతలున్నట్లు రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సంస్థ తెలిపింది. వాతావరణంలో తేమ సాధారణంకన్నా 21 శాతం వరకూ తగ్గుతున్నందున పగటి ఉక్కపోత పెరుగుతోంది. ఆకాశం నిర్మలంగా ఉంటున్నందున సూర్యకిరణాలు నేరుగా భూమిని తాకుతున్నాయని వేడి క్రమంగా పెరుగుతున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.

అపరిష్కృత సమస్యలను పరిష్కరించిన ప్రధాని మోదీ

భారత్‌లోని బంగ్లాదేశ్ రాయబారి సయ్యద్ మౌజీమ్ అలీ వ్యాఖ్య

ఈనాడు, హైదరాబాద్: బంగ్లాదేశ్, భారత్ మధ్య దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ద్వైపాక్షిక చర్చలతో ప్రధాని నరేంద్రమోదీ పరిష్కరించారని భారత్‌లోని ఆ దేశ రాయబారి సయ్యద్ మౌజీమ్ అలీ తెలిపారు. వ్యూహాత్మక భాగస్వామ్యంలో పొరుగు దేశంతో బలమైన స్నేహపూర్వక సంబంధాలు అవసరమని పేర్కొన్నారు. సోమవారమిక్కడ ఆస్కిలో బంగ్లాదేశ్ అధికారుల కోసం ఏర్పాటు చేసిన పది రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సయ్యద్ మౌజీమ్ అలీ మాట్లాడుతూ.. తమ దేశంలోని కొన్ని తీవ్రవాద గ్రూపులు స్వలాభం కోసం రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. హైదరాబాద్ నగరం భారత్‌కు మేధో కేంద్రమని కితాబిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఆస్కి ఛైర్మన్ కె.పద్మనాభయ్య, ప్రొఫెసర్ నిర్మల్యా బాగ్చితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.



సింగరేణిలో భూగర్భ గనుల విస్తరణ

- 4 వేల మందికి ఉపాధి
- 6 బొగ్గు గనులకు నేడు ముఖ్యమంత్రి శంకుస్థాపన

గోదావరిఖని, న్యూస్‌టుడే: సింగరేణిలో కొత్తగా ఆరు భూగర్భ బొగ్గగనులకు ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం శంకుస్థాపన చేయనున్నారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ప్రగతి క్రీడా మైదానంలో ఆరు గనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆయన ఆవిష్కరించనున్నారు. సింగరేణిలో భూగర్భగనులు తగ్గుతున్న క్రమంలో భవిష్యత్తులో వాటి ప్రాధాన్యత దృష్ట్యా నాలుగేళ్ల కిందట తాను ఇచ్చిన హామీ మేరకు కొత్త గనుల ఏర్పాటుకు సీఎం చర్యలు తీసుకున్నారు. దీంతో 4 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. మొత్తంగా 123 మిలియన్ టన్నుల బొగ్గు అందుబాటులోకి రానుంది. మరో 20 ఏళ్ల వరకు ఈ గనుల జీవితకాలం కొనసాగనుంది.


ప్రశాంతంగా టీఆర్‌టీ

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్‌సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) సోమవారం నిర్వహించిన టీఆర్‌టీ ప్రశాంతంగా జరిగిందని కమిషన్ కార్యదర్శి వాణిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం నిర్వహించిన స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లిష్ సబ్జెక్టుకు 4557 మంది (66.9శాతం), మధ్యాహ్నం నిర్వహించిన స్కూల్ అసిస్టెంట్ గణితం, సోషల్ సబ్జెక్టులు ఇంగ్లిష్ మీడియం పోస్టులకు 3225 మంది (70.8శాతం) హాజరయ్యారని వెల్లడించారు. మంగళవారం ఉదయం కంప్యూటర్ ఆధారిత (సీబీఆర్‌టీ) పద్ధతిలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్‌సైన్స్ తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, తమిళ మీడియం పోస్టులకు, మధ్యాహ్నం భాషాపండితులు ఉర్దూ, మరాఠీ, హిందీ సబ్జెక్టులకు పరీక్షలు ఉంటాయని చెప్పారు.

అందరూ సీపీఎస్‌ను వ్యతిరేకించాలి

టీఎన్జీవోల సంఘం అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి

ఈనాడు-హైదరాబాద్ : రాష్ట్రంలో ప్రభుత్వోద్యోగులకు అమల్లో ఉన్న కొత్త పింఛను (సీపీఎస్) విధానాన్ని ఉద్యోగాల్లో నియమితులు కాదలచుకున్నవారు సైతం వ్యతిరేకించాలని టీఎన్జీవోల సంఘం అధ్యక్షుడు కారం రవీందర్ రెడ్డి సూచించారు. ఇంకా పాత పింఛను అమలవుతున్న వారు, పింఛనుదారులు, ఒప్పంద, పొరుగుసేవల ఉద్యోగులు..తదితర అన్ని వర్గాల వారి నుంచి ఒత్తిడి వచ్చినప్పుడే సీపీఎస్‌ను రద్దు చేయటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకొస్తాయన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగ సంఘాల నేతలతో సోమవారం ఇక్కడ టీఎన్జీవో భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ రద్దుతో సహా వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మార్చి 25న నిర్వహించ తలపెట్టిన సకల ఉద్యోగుల మహాసభను విజయవంతం చేయాలన్నారు. ఉద్యోగులకు కొత్త వేతనాలను సిఫార్సు చేసేందుకు ప్రభుత్వం వెంటనే పీఆర్‌సీని ఏర్పాటు చేయాలన్నారు.



ఈనాడు


దిగజారుతున్న ప్రమాణాలు

దేశంలో ప్రాథమిక చదువుల స్థాయిప్రమాణాలు నానాటికీ తీసికట్టు నాగంబొట్టు సామెతకు అద్దం పడుతున్నాయి. సుమారు ఏడువందల జిల్లాల్లోని లక్షా ఇరవైవేల పాఠశాలల్లో 25 లక్షల మంది విద్యార్థులనుంచి సమాచారం రాబట్టి జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్‌టీ) క్రోడీకరించిన అధ్యయన నివేదిక ప్రకారం- పునాదులు కదలబారుతున్నాయి. మూడో తరగతిలో 60 శాతానికిపైగా మార్కులు సాధించిన విద్యార్థుల్లో ఎక్కువమంది ఎనిమిదో తరగతికి వచ్చేసరికి చతికిలపడుతున్నారు. 3-8 తరగతులకు చెందిన పిల్లలు 70 శాతానికి మించి మార్కులు సాధించిన జిల్లాలు ప్రధానంగా రాజస్థాన్, కర్ణాటక, కేరళ, మహారాష్ట్రలకే పరిమితమయ్యాయి. దేశంలో, కనీసం 30 శాతం మార్కులైనా సాధించలేక ఆపసోపాలు పడుతున్న తొమ్మిది జిల్లాల్లో ఏడు ఉత్తర్ ప్రదేశ్‌కు చెందినవే. తక్కిన రెండూ అరుణాచల్ ప్రదేశ్, జమ్మూకశ్మీర్ లోనివి. దక్షిణాది రాష్ట్రాల్ని పరిశీలిస్తే తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల మందభాగ్యం ప్రస్ఫుటమవుతోంది. భాషల్లోను, గణితం, సైన్స్, సాంఘిక శాస్త్రాల్లోను తెలుగు విద్యార్థుల వెనకబాటుతనానికి బోధన సిబ్బంది కొరతే ముఖ్య కారణమని అధ్యయన వివరాలు ధ్రువీకరిస్తున్నాయి. పైతరగతులకు వెళ్లేకొద్దీ బెరుకు తగ్గి విద్యార్థులు ఆసక్తిగా అడిగే ప్రశ్నలకు ఓపిగ్గా వివరంగా సరైన సమాధానాలిచ్చే గురువులకు కరవు దాపురించడం, పునాదుల్ని గుల్లబారుస్తోందన్నది చేదు నిజం. బోధన సిబ్బంది పనిపోకడలు, అభ్యసన విధివిధానాలు, పాఠ్యాంశాల కూర్పు... అన్నింటా పెచ్చరిల్లుతున్న లోటుపాట్లు పోనుపోను ప్రమాణాలకు తూట్లు పొడుస్తున్నాయి. సత్వర దిద్దుబాటు చర్యల ఆవశ్యకతను ఉద్బోధిస్తున్న కీలక అధ్యయనాంశాలివి!

దేశవ్యాప్తంగా అయిదు లక్షలకుపైగా ఉపాధ్యాయ కొలువులు భర్తీకాకుండా ఖాళీగా పడిఉన్నట్లు గతంలో కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ అధికారిక గణాంకాలు వెల్లడించాయి. యూపీఏ జమానా లెక్కల ప్రకారం రమారమి పద్నాలుగున్నర లక్షల పాఠశాలల్లో నియమిత ఉపాధ్యాయుల్లో 20 శాతం, ఒప్పంద సిబ్బందిలో 45 శాతం వరకు శిక్షణ లేనివారే. వాస్తవానికి దేశంలో తగినన్ని విద్యార్హతలు, సరైన శిక్షణ లేని బోధన సిబ్బంది 11 లక్షల దాకా లెక్కతేలుతున్నారన్న కేంద్రమంత్రి ప్రకాశ్ జావడేకర్ నిర్ధారణ- మునుపటి పాలకుల అసత్య ప్రచారాన్ని ఎండగట్టేదే. భారీ ప్రచారార్భాటంతో యూపీఏ సర్కారు వండివార్చిన విద్యాహక్కు చట్టం 2015నాటికి 20 లక్షలమంది బోధన సిబ్బందికి శిక్షణ సమకూర్చాలని లక్షించింది. ఇప్పటికీ అయిదు లక్షల మంది ఉపాధ్యాయులే శిక్షణ పొందారంటున్న జావడేకర్, మరో 14 లక్షల మంది నైపుణ్యాలకు మెరుగులద్దే యత్నాల్లో ప్రభుత్వం నిమగ్నమైనట్లు చెబుతున్నారు. ఒకవైపు ఆ కృషి కొనసాగుతూనే 2019 విద్యా సంవత్సరం నుంచి ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్య ప్రణాళికలను సగానికి తగ్గించదలచామన్నది ఆయన తాజా ప్రకటన సారాంశం. ఒకటి నుంచి పన్నెండో తరగతి వరకు విద్యార్థులు ఏ మేరకు తెలిసిన పదతాలుతున్న కేంద్ర- సిలబస్ కుదింపులో శాస్త్రీయ పంథాను అనుసరించాల్సిన కర్తవ్యాన్ని ఏ దశలోనూ విస్మరించకూడదు. అయిదో తరగతి విద్యార్థులు రెండో తరగతి పుస్తకం సైతం చదవలేకపోతున్నట్లు 'ప్రథమ్' నివేదికలు స్పష్టీకరిస్తున్నాయి. దశాబ్ద కాలానికి పైగా ఎటువంటి మార్పులకూ నోచని పాఠ్యప్రణాళికల ప్రక్షాళనను చురుగ్గా పట్టాలకు ఎక్కించడంతోపాటు, కుదించిన పాఠ్యాంశాలు విద్యార్థులకు సక్రమంగా ఒంటపట్టేలా ప్రభుత్వమిప్పుడు సకల జాగ్రత్తలూ తీసుకోవాల్సి ఉంది.

దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందన్నది నిర్వివాదం. ఫిన్లాండ్, స్విట్జర్లాండ్, బెల్జియం, సింగపూర్, ఎస్తోనియా ప్రభృత దేశాలు ప్రపంచంలోనే అత్యుత్తమ స్థాయి ప్రాథమిక చదువుల అందించేందుకు చేస్తున్న ప్రణాళికాబద్ధ కృషే సుశిక్షిత మానవ వనరుల సృజనలో వాటిని అంతెత్తున నిలబెడుతున్నాయి. అందుకు విరుద్ధ రీతిలో, దేశీయంగా పిల్లల ఆలోచనలు రేకెత్తించే వారి అవగాహన స్థాయిని పెంపొందించే మౌలిక బాధ్యత ప్రాథమిక విద్యారంగ అజెండాలోంచే మాయమైపోవడం- ఎన్నో సమస్యలకు అంటుకట్టింది. బడిచదువుల్లో నాణ్యత ఎండమావై, దుర్బల పునాదులపై స్నాతకోత్తర పట్టభద్ర దశకు చేరినవారూ వివిధ పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూల్లో వరస వైఫల్యాలతో కుంగిపోవడం చూస్తున్నాం. ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలు కొరవడి 2030నాటికి విశ్వవ్యాప్తంగా అలముకొనే సుమారు 80 కోట్ల మంది యువజనుల్లో ఎక్కువమంది భారతీయులే ఉంటారన్న అంచనాలు ఇప్పటికే వెలువడుతున్నాయి. దేశంలో నేడు పరీక్షల వ్యవస్థే తప్పు విద్యావ్యవస్థ లేదన్న విమర్శల నేపథ్యంలో- మితిమీరుతున్న ఒత్తిడిని తట్టుకోలేక గంటకో విద్యార్థి బలవన్మరణానికి పాల్పడటం ఎవరినైనా కలచివేసేదే. విద్యార్థుల ఆత్మహత్యల్లో అత్యధికం నమోదవుతున్నది పశ్చిమ్ బంగ తరవాత తెలుగు గడ్డపైనే. పరీక్షలను ఒక వేడుకలా తలపోయాలేగాని జీవితానికి గడ్డు సవాలుగా భావించరాదని ప్రధాని మోదీ విద్యార్థులకు ఉద్బోధిస్తున్నారు. ఒత్తిడి కోరల నుంచి బాలపారుల్ని వెలికిలాగి, ప్రాథమిక దశలో వెలిగించిన వికాస దీపం అనంతర కాలంలో వారిని ప్రయోగశీలురు, విజ్ఞానఖనులుగా తీర్చిదిద్దే విస్తృత కార్యాచరణ నేటి అవసరం. సమధిక కేటాయింపులతో అత్యుత్తమ బోధన సిబ్బందిని, పకడ్బందీ ప్రాతిపదిక వ్యవస్థల్ని అందుబాటులోకి తీసుకొస్తేనే- రేపటితరం నైపుణ్యాలకు సానపట్టగల వీలుంటుంది. అటువంటి వాతావరణ పరికల్పనే, పురోగామి దేశాల సరసన భారత్‌ను ప్రతిష్ఠించగలుగుతుంది!

'బాసెల్' బిగింపులతో బ్యాంకింగ్ రంగం భద్రం



భారతదేశ బ్యాంకింగ్ చరిత్రలోనే అతిపెద్ద కుంభకోణం ప్రజలను, సమాచార సాధనాలను నివ్వెరపరచింది. వేలకోట్ల రూపాయలకు విస్తరించిన ఈ కుంభకోణం కేవలం ఒకే బ్యాంకు శాఖలో సంభవించడం నిజంగా దారుణం. ఈ సందర్భంగా మన బ్యాంకింగ్ వ్యవస్థ ఎంతవరకు భద్రం, సుస్థిరమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అసలు మన బ్యాంకులు పటిష్ఠమైన బాసెల్ ప్రమాణాలను పాటిస్తున్నాయా లేదా అన్నది పరిశీలించాల్సి ఉంది. మార్కెట్, మార్కెట్యేతర నష్టాల నుంచి బ్యాంకులకు ఎదురయ్యే ముప్పు రావచ్చు. వీటినుంచి బ్యాంకులను ఎలా కాపాడాలన్న అంశంపై అంతర్జాతీయ బ్యాంకులు, నియంత్రణ సంస్థలు చర్చలు జరిపాయి. ఆపైన స్విట్జర్లాండ్‌లోని బాసెల్ నుంచి కార్యకలాపాలు నిర్వహించే అంతర్జాతీయ లావాదేవీల పరిష్కార బ్యాంకుల (బీఐఎస్) ఆధ్వర్యంలోని ఒక సంఘం బ్యాంకుల కోసం కొన్ని ప్రమాణాలను రూపొందించింది. అవి బాసెల్ ప్రమాణాలుగా ప్రాచుర్యంలోకి వచ్చాయి. అంతర్జాతీయ ద్రవ్య వ్యవస్థలో 1970ల నాటి పెను సంక్షోభం నుంచి ఈ ప్రమాణాలు రూపుదిద్దుకున్నాయి. రెండో ప్రపంచ యుద్ధం తరవాత అన్ని దేశాలు కుదుర్చుకున్న బ్రెట్టన్ ఉడ్స్ ఒప్పందం 1970లలో కుప్పకూలి ద్రవ్య మారక విలువలు తీవ్ర హెచ్చుతగ్గులకు లోనయ్యాయి. ఫలితంగా ఆర్థికంగా దుర్బలమైన దేశాల నుంచి బలీయ దేశాలకు పెట్టుబడులు పెద్దయెత్తున తరలిపోయి, దేశదేశాల ఆర్థిక వ్యవస్థలు అతలాకుతలమయ్యాయి. ఈ అనిశ్చితి బ్యాంకింగ్ వ్యవస్థకూ పాకింది. ఈ గడ్డుస్థితిని అధిగమించడానికి 10 ప్రముఖ దేశాలు (జీ10) కలిసి 1974లో బాసెల్ సంఘాన్ని ఏర్పరచాయి. ఈ జీ10 కాలక్రమంలో జీ20గా విస్తరించింది. బ్యాంకుల వద్ద సముచిత పరిమాణంలో మూలధనం ఉండేట్లు చూస్తూ, తగు పర్యవేక్షణ ప్రమాణాలను రూపొందించడం ద్వారా ఆర్థిక వ్యవస్థకు సుస్థిరత చేకూర్చే బాధ్యతను బాసెల్ సంఘానికి అప్పగించారు.

భారత్‌లో అమలు తీరు

దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో 2010 నవంబరులో సమావేశమైన జీ20 దేశాలు బాసెల్ కమిటీ ప్రతిపాదించిన బాసెల్-3 ప్రమాణాలను ఆమోదించాయి. బ్యాంకులు తమ వాస్తవ స్థితిగతులను వెల్లడించాలని ఈ ప్రమాణాలు నిర్దేశిస్తున్నాయి. బ్యాంకుల్లో ద్రవ్య లభ్యత, సముచిత మూలధన స్థాయులు, ఇచ్చిన రుణాలకు ప్రతిగా తగు హామీలు, ఆస్తులు ఉన్నాయా అనే అంశాలకు బాసెల్-3 ప్రమాణాలు ప్రాధాన్యమిచ్చాయి. పరిస్థితులు బాగున్నప్పుడు మూలధనాన్ని పెంచుకుని ప్రతికూల కాలాన్ని అధిగమించాలని నిర్దేశిస్తున్నాయి. తాము ఇచ్చిన రుణాలకు నష్టభయం ఉంటే దాన్ని తట్టుకోవడానికి రుణ విలువలో నిర్ణీత మొత్తానికి సమానమైన మూలధనాన్ని (సొంత నిధులను) సిద్ధంగా ఉంచుకోవాలి. ఈ మూలధనం తేలిగ్గా ద్రవ్యరూపంలోకి మార్చుకోగలిగేలా ఉండాలి. నష్టం వచ్చినప్పుడు దాన్ని అధిగమించడానికి ఇలాంటి నిధులు అక్కరకొస్తాయని బాసెల్-3 ప్రమాణాల ఉద్దేశం. వీటిప్రకారం బ్యాంకుల ఈక్విటీ వాటాల రూపంలో ఉండాల్సిన మూలధన నిధులను రెండు శాతం నుంచి 4.5 శాతానికి పెంచారు. దీనికి తోడు మరి 2.5 శాతం నిధులను బఫర్ నిల్వల రూపంలో దగ్గర ఉంచుకోవాలి. ఇలా మొత్తంమీద బ్యాంకుల మూలధనంలో ఈక్విటీ శాతాన్ని రెండు నుంచి ఏడు శాతానికి పెంచారు. ఉత్తరోత్రా ఈ తరహా జాగ్రత్తలను మరింత కట్టుదిట్టం చేశారు.

రిజర్వు బ్యాంకు 2013 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి దశలవారీగా బాసెల్-3 ప్రమాణాలను అమలు చేస్తోంది. 2019 మార్చి 31వ తేదీకల్లా వీటిని పూర్తిగా అమలు చేయాల్సి ఉంటుంది. అప్పటికి అన్ని బ్యాంకులు 11.5 శాతం స్థూల పెట్టుబడి నిష్పత్తిని, ఎనిమిది శాతం కనీస కామన్ ఈక్విటీ నిష్పత్తిని అందుకోవలసి ఉంది. ఈ తేదీని వాయిదా వేయడానికి రిజర్వు బ్యాంకు, కేంద్ర ఆర్థిక శాఖ ప్రయత్నిస్తున్నాయి. ప్రభుత్వరంగ బ్యాంకులకు పారుబాకీలు పెరిగిపోవడం, వాటి చేతిలో ఉన్న ఆస్తుల విలువ క్షీణించడమే దీనికి కారణం. 2016 ఏప్రిల్‌లో లక్ష కోట్ల రూపాయలుగా ఉన్న ప్రభుత్వ బ్యాంకుల పారుబాకీలు 2017 డిసెంబరుకల్లా రూ.6.06 లక్షల కోట్లకు పెరిగాయి. దీన్ని తట్టుకోవాలంటే పెట్టుబడి నిష్పత్తిని పెంచక తప్పదు. పారుబాకీలను తగ్గించి పెట్టుబడి నిష్పత్తి పెంచాలంటే బ్యాంకులకు కొంతవ్యవధి కావాలని ప్రభుత్వం భావిస్తోంది. రిజర్వు బ్యాంకు ఇంతవరకు 21 ప్రభుత్వ బ్యాంకుల్లో ఆరింటిని సత్వ

ప్రమాణాలు గాలికి... కుంభకోణాలు పైపైకి

రమే పరిస్థితి చక్కదిద్దుకోవాలని ఆదేశించింది. బాసెల్-3 ప్రమాణాలను అందుకోవాలంటే భారత్ తీసుకోవలసిన చర్యలు ఇంకా చాలానే ఉన్నాయి. అందుకే పెట్టుబడి నిష్పత్తి అమలు తేదీని వాయిదా వేయాలని ప్రతిపాదన వచ్చింది.

పెద్దనోట్ల రద్దు, వస్తుసేవల పన్ను (జీఎస్‌టీ) ప్రకంపనల నుంచి భారత్ నెమ్మదిగా తేరుకొంటోంది. పన్ను రాబడి, డిజిటల్ లావాదేవీలు పెరగడంవల్ల ఆర్థిక వ్యవస్థ క్రమంగా వృద్ధిబాట పడుతోందని చెప్పొచ్చు. జన్ ధన్ యోజన కింద కోట్లాది మంది కొత్త ఖాతాలు తెరిచారు. ఆర్థికాభివృద్ధి రేటు పెరుగుతున్నకొద్దీ రుణాలకు గిరాకీ హెచ్చుతుంది. ఆ గిరాకీని తీర్చాలంటే బ్యాంకులకు హెచ్చు మూలధన నిధులు ఉండాలని బాసెల్-3 ప్రమాణాలు నిర్దేశిస్తున్నాయి. బ్యాంకులు రుణాలపై ఎక్కువ వడ్డీ వసూలు చేస్తే రుణ వితరణ తగ్గి ఆర్థికాభివృద్ధి రేటు మందగిస్తుంది. దీన్ని నివారించాలంటే ఆర్థిక ప్రగతికి, రుణ వితరణ వృద్ధికి మధ్య సమతూకం పాటించాల్సిందే. బ్యాంకులు తాము సేకరించే డిపాజిట్లను రుణంగా ఇవ్వడం ద్వారా ఆదాయం ఆర్జిస్తాయి. వ్యాపార పరిశ్రమలకు పెట్టుబడిగా, వ్యక్తులకు వినియోగ రుణాలుగా నిధులు సమకూరుస్తాయి. అప్పులు ఇవ్వడం పెరిగినకొద్దీ నష్టభయమూ అధికమవుతుంది. దీన్ని తట్టుకోవడానికి బ్యాంకులు అదనపు మూలధనం సమకూర్చుకోవాలని బాసెల్-3 ప్రమాణాలు నిర్దేశిస్తున్నాయి. ప్రస్తుతం భారత ప్రభుత్వరంగ బ్యాంకుల మొత్తం మూలధనం 3,500 కోట్ల డాలర్లు. బాసెల్-3 ప్రమాణాలను అందుకోవాలంటే అదనంగా 8,000 కోట్ల డాలర్ల మూలధనం అవసరమవుతుందని అంచనా. ఇటీవల కేంద్ర ప్రభుత్వం బ్యాంకులకు అదనపు మూలధనం సమకూర్చనున్నట్లు ప్రకటించడం స్వాగతించాల్సిన పరిణామమే! కానీ, పెట్టుబడులు పెంచుకోవడమంటే, బ్యాంకుల యాజమాన్య వాటా తగ్గించుకోవడమే. నిరర్థక ఆస్తులు పెరిగిపోయి బ్యాంకుల లాభదాయకత దెబ్బతిన్న సంగతి తెలిసిందే. వ్యవస్థాగతమైన లోపాలను సరిదిద్దుకోవలసిన అవసరాన్ని ఈ పరిస్థితి ముందుకుతెస్తోంది. బాసెల్-3 ప్రమాణాలను చేపట్టేముందు బ్యాంకుల లాభదాయకత పెంచడం ముఖ్యం. అదెలాగన్నదే ప్రశ్న!

మరోవైపు బాసెల్-3 ప్రమాణాలపై విమర్శలు వస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థ విజృంభిస్తున్నప్పుడు పెట్టుబడి నిల్వలను పెంచుకోవాలని అవి నిర్దేశించాల్సింది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు ఆర్థిక కుంగుబాటులో అదనపు పెట్టుబడులు సమకూర్చుకోవాలనడం వివేకమనిపించుకోదు. 2007-08 ఆర్థిక సంక్షోభం తరవాత నిద్రలేచి హడావుడి చర్యలకు ఉపక్రమించడం ఎంతవరకు ప్రయోజనకరం? బ్యాంకులు తాము కూడబెట్టిన పెట్టుబడి నిధులను ఎలాంటి సమయాల్లో బయటకు తీయాలనే అంశంపై స్పష్టత లేదు. బఫర్ నిధులు ఎంత కాలం సమీకరించాలి, ఏయే సమయాల్లో వాటిని నియోగించాలి అనే అంశాల మధ్య సమతూకం పాటించాలి. ఈ విషయంలో ప్రభుత్వం, రిజర్వు బ్యాంకు కలిసి మార్గదర్శక సూత్రాలను రూపొందించాలి. లేదంటే అవసరం లేనప్పుడు నిధులు పోగుచేసి, అవసరమైనప్పుడు వాటిని రుణంగా ఇవ్వకపోయే ప్రమాదం ఉంది. ఏ సమయం వరకు బఫర్ పెట్టుబడి నిల్వలు పోగుచేయాలి, వాటిని ఎప్పుడెప్పుడు విపణిలోకి వదలాలనే అంశాన్ని లాఘవంగా నిభాయించాలి. బ్యాంకింగ్ ప్రమాణాల ప్రకారం రుణాలు, డిపాజిట్ల మధ్య నిర్దిష్ట నిష్పత్తి పాటించాల్సి ఉంటుంది. కానీ, నేడు భారతీయ స్టేట్ బ్యాంక్ అనేక అనుబంధ బ్యాంకులను విలీనం చేసుకొని సముదాయ బ్యాంకుగా ఆవిర్భవించిన నేపథ్యంలో, ఈ నిష్పత్తిలో తేడాలు వస్తున్నాయి. దీనివల్ల రేపు ఏదైనా వ్యవస్థాగత నష్టం ఏర్పడితే ఎలా తట్టుకోవాలనే అంశంపై స్పష్టత లేకుండా పోయింది. బాసెల్-3 ప్రమాణాలను అనుసరించేటప్పుడు ఇలాంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.

బాసెల్ ప్రమాణాల అమలు వల్ల వివిధ బ్యాంకులపై పెరుగుతున్న ఒత్తిడి

బ్యాంకు	మూల ఈక్విటీ నిష్పత్తి అంచనా (శాతాల్లో)	దిగువ తెలిపిన మూల ఈక్విటీ నిష్పత్తికి కావలసిన పెట్టుబడి (రూ.కోట్లలో)	
		8 శాతం	9.5 శాతం
యాక్సిస్ బ్యాంక్	8.8	0	5,400
బ్యాంక్ ఆఫ్ ఇండియా	7.3	4,300	13,600
హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్	9.2	0	3,000
ఐసీఐసీఐ బ్యాంక్	7.6	5,900	26,100
ఐడీబీఐ బ్యాంక్	5.6	13,300	21,700
ఇండియన్ బ్యాంక్	9.3	0	600
ఇండియన్ ఓవర్సీస్	5.5	9,200	14,700
స్టేట్‌బ్యాంక్	8.0	0	45,200
సిండికేట్ బ్యాంక్	7.5	1,400	5,300
యూనియన్ బ్యాంక్	6.6	6,300	13,100
మొత్తం బ్యాంకింగ్ రంగం	–	69,100	2,55,000

అంధకారంలో ఆశాకిరణం

ఏదిఏమైనా ఉద్దేశపూర్వక ఎగవేతదారుల పనిపట్టడానికి బ్యాంకులు గట్టి చర్యలు తీసుకోవడం, వారి ఆస్తులను జప్తు చేసుకోవడం చూస్తుంటే భారతీయ బ్యాంకుల వ్యవహార శైలిలో మంచి మార్పు వస్తున్నట్లు స్పష్టమవుతోంది. 2016 మే నెలలో ఆమోదం పొందిన దివాలా చట్టం ఈ మార్పుకు మూలకారణం. దివాలా ప్రక్రియకు ఈ చట్టం నిర్దిష్ట చట్రాన్ని సమకూర్చింది. జాతీయ కంపెనీ న్యాయ ట్రైబ్యునల్ ఏర్పడి సమర్థ చర్యలు తీసుకోవడం ప్రారంభించింది. ఇది స్వాగతించాల్సిన పరిణామం. 2017-18 ఆర్థిక సర్వే ప్రకారం ఈ ట్రైబ్యునల్‌లో దాఖలైన 525 దివాలా పిటిషన్లలో 10 సంస్థల అర్జీలు పరిష్కారమయ్యాయి. 30 కంపెనీలు మూసివేత దశలో ఉన్నాయి. 36 కంపెనీల అభ్యర్థన మేరకు వాటిని మూసివేశారు. మిగతా పిటిషన్లపై విచారణ కొనసాగుతోంది. ఈ కంపెనీల నుంచి రూ.5,530 కోట్ల బకాయిలు రావలసి ఉంటే వాటిలో రూ.1,854 కోట్లు వసూలు చేశారు. బాసెల్-3 ప్రమాణాలు అమలులోకి వచ్చాక మన బ్యాంకింగ్ వ్యవస్థ స్థితిగతులు గణనీయంగా మెరుగుపడతాయి. దీర్ఘకాలంలో ఒడుదొడుకులను తట్టుకునే సామర్థ్యం వాటికి ఏర్పడుతుంది!

– డాక్టర్ మహేంద్రబాబు కురువ

స్వచ్ఛంద సేవకు సవాళ్లు



గంజివరపు శ్రీనివాస్

అందరికోసం కొందరు... కొందరికోసం అందరు అన్న భావనే సామాజిక వికాసానికి మూలాధారం. ప్రతి ఒక్కరి క్రియాశీల భాగస్వామ్యంతోనే సామాజికాభివృద్ధి సాధ్యపడుతుంది. ఇవాళ ప్రపంచ స్వచ్ఛంద సేవా సంస్థల (ఎన్జీఓ) దినోత్సవం. సామాజిక వికాస క్రమంలో స్వచ్ఛంద సంస్థల కృషి నిరుపమానం. ఎన్జీఓల కృషిని, సేవలను స్మరించుకుని మరెందరిలోనే స్ఫూర్తి నింపేందుకు ఐక్యరాజ్యసమితి, ఐరోపా సమాఖ్య, వివిధ దేశాల ప్రభుత్వాలు నేడు ప్రపంచవ్యాప్తంగా ఎన్జీఓల దినోత్సవం నిర్వహిస్తున్నాయి. వెనకబడిన వర్గాల, సమూహాల ఉద్ధరణ కోసం ప్రభుత్వాలకు సమాంతరంగా సేవలు అందిస్తూ- ఆర్థిక సామాజికాభివృద్ధిలో నిమగ్నమైన స్వచ్ఛంద సేవారంగం నేడు అనేక సవాళ్లు ఎదుర్కొంటోంది. ఇబ్బడిముబ్బడిగా ఎన్జీఓల సంఖ్య పెరిగిపోయింది. మరోవంక దాతృత్వం ముసుగులో నిధులను దొడ్డిదారిన సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు మళ్లించే ధోరణి కూడా విస్తరిస్తోంది. కొన్ని ఎన్జీవోల అక్రమాలను అడ్డుకోవడం ప్రభుత్వ యంత్రాంగానికీ సాధ్యపడటం లేదు. భారత్‌వంటి అధిక జనాభా కలిగిన దేశాల్లో నిరుపేదలకు చేదోడుగా నిలవడంలో స్వచ్ఛంద సంస్థల కృషి అమోఘం. అయితే రాజకీయ, అధికార ప్రభావాలతో చాలావరకు నిధులు కేవలం కొన్ని స్వచ్ఛంద సంస్థలకు మాత్రమే తరలుతున్న తీరు విమర్శలకు పాత్రమవుతోంది. మరోవంక ప్రజా వ్యతిరేక అంశాలపై జనసమూహంలో ఎన్జీఓలు సానుకూల మార్పు తీసుకువస్తున్న తీరు- అక్రమార్కులకు వణుకు పుట్టిస్తోంది. దేశం మొత్తంలోని స్వచ్ఛంద సేవా సంస్థలను ఏక ఛత్రం కిందకు తీసుకువచ్చి, వాటిని పటిష్ఠ నియంత్రణ వ్యవస్థ కనుసన్నల్లో ఉండేట్లు చూడాలన్న ప్రభుత్వ ప్రయత్నాలపై మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది.

పర్యవేక్షణ లోపాలు

అంతర్జాతీయంగా స్వచ్ఛంద సంస్థలు నిరుపమానమైన కృషి అందిస్తున్నాయి. ప్రపంచ దేశాల్లో కోటికిపైగా స్వచ్ఛంద సంస్థలు పని చేస్తున్నాయి. ఎన్జీఓలన్నింటినీ ఒక దేశంగా ఊహిస్తే- అది ప్రపంచంలోనే అత్యధిక సంపద ఉన్న అయిదో అతిపెద్ద దేశంగా లెక్క! ప్రపంచ జనాభాలో 32 శాతం మంది స్వచ్ఛందంగా విరాళాలు అందిస్తుండగా 24శాతం మంది ఏదో ఒకరకమైన స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో భాగస్వాములవుతున్నారు. ఆదాయం, లాభాపేక్ష లేకుండా సామాజిక ప్రగతికి సాయం అందించే సంస్థలకు చేదోడుగా నిలవాల్సిన అవసరాన్ని 1945లో 'సమితి' గుర్తించింది. మొత్తంగా ఎన్జీఓ రంగంలో మహిళలే నాలుగింట మూడొంతులు పని చేస్తుండగా- నాయకత్వం స్థానాల్లో మాత్రం అధికంగా పురుషులు ఉండటం గమనార్హం. అమెరికాలోని 1.4 లక్షల ఎన్జీఓలు సుమారు 11 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నాయని అంచనా. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం 140 కోట్ల మంది దాతలు ఎన్జీఓలకు విరాళాలు అందిస్తున్నారు. వీరి సంఖ్య 2030 నాటికి 250కోట్లకు చేరుతుందన్న మాట వినిపిస్తోంది.

భారత్ లాంటి విభిన్న సంస్కృతులు ఉన్న దేశాల్లో స్వచ్ఛంద సంస్థలు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నాయి. భూకంపాలు, తుపాన్లు, వరదలు వంటి ప్రకృతి విపత్తుల సమయంలో ప్రభుత్వ వ్యవస్థలకంటే ముందే అప్రమత్తమై బాధితులకు సేవలు అందించడంలో స్వచ్ఛంద సంస్థల శ్లాఘనీయమైన పాత్ర. అనేక ప్రాంతాల్లో నిరుపేదలకు విద్య, ఆరోగ్య వసతులు కల్పించడంలో స్వచ్ఛంద సంస్థలు విశేష కృషి చేస్తున్నాయి. దారిద్ర్యంలో మగ్గుతున్న చిన్నారులకు, అనాథలకు, వృద్ధులకు వసతి గృహాలు, తిండి బట్ట అందించడంలోనూ అవి ముందు నిలుస్తున్నాయి. అయితే అత్యధిక సంస్థలు విరాళాలమీద మాత్రమే ఆధారపడి కొనసాగుతుండటంతో అవి ఆశించిన స్థాయిలో సేవలు అందించలేకపోతున్నాయి. స్వచ్ఛంద సేవా సంస్థల నమోదు మొదలు వాటి పనితీరు వరకూ ప్రభుత్వ స్థాయిలో సహేతుక నియంత్రణ, పర్యవేక్షణ జాతీయ, రాష్ట్ర



నేడు ప్రపంచ ఎన్జీఓల దినోత్సవం

స్థాయుల్లో కొరవడుతోంది. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని గ్రామీణాభివృద్ధి, సామాజిక న్యాయం, గిరిజన సంక్షేమం, మహిళా, శిశు అభివృద్ధి, పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖలు ఏటా వేల సంఖ్యలో సంస్థలు నిర్వహించే కార్యక్రమాలకు నిధులు అందజేస్తున్నాయి. అయితే కింది స్థాయుల్లో ఈ నిధుల వినియోగంపై పర్యవేక్షణ ఉండటంలేదు. దీంతో కేటాయించిన లక్ష్యం కాకుండా ఇతర కార్యక్రమాలకు ఆ డబ్బు ఖర్చు అవుతున్న దురవస్థ నెలకొంది. దేశంలో దాదాపు 30 లక్షల స్వచ్ఛంద సంస్థలు నమోదై ఉన్నాయి. దేశంలో సగటున 400 మందికి ఓ సంస్థ చొప్పున పనిచేస్తోంది. ఏళ్ల తరబడి ప్రభుత్వ యంత్రాంగంలో పైయెత్తున అధికారులతో సత్సంబంధాలు నెరపుతూ నిధులు పొందుతున్న సంస్థల అక్రమాల మూలంగా నిజాయతీగా సేవలు అందిస్తున్న సంస్థలపైనా అనుమానపు మేఘాలు ముసురుకుంటున్నాయి. ఈ పరిణామాలవల్ల నిబద్ధంగా పనిచేస్తున్న సంస్థలు నిధులకు దూరమవుతున్నాయి. అక్రమాలకు పాల్పడుతున్న సంస్థలను నిషేధ జాబితాలో పెడుతున్నారు కానీ- వాటిని శిక్షించడం, సొమ్మును తిరిగి రాబట్టడం వంటి చర్యలు తీసుకోవడం లేదు. ఈ విషయంలో ఏడాది క్రితమే సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించింది. మరోవంక ఇబ్బడి ముబ్బడిగా విదేశీ విరాళాలు రాబడుతున్న రాజకీయ, మత, స్వచ్ఛంద సేవా సంస్థల ధోరణి వివాదాస్పదమవుతుంది. అన్ని సంస్థలూ విదేశీ విరాళాల స్వీకరణ నియంత్రణ చట్టం-1976 పరిధిలోకి వస్తున్నాయి. ఆ చట్ట నిబంధనలను ఉల్లంఘించాయి అన్న కారణంపై ఆరు నెలల క్రితం ఆరు వేల సంస్థలకు కేంద్రం హోంశాఖ నోటీసులు జారీచేసింది. దేశవ్యాప్తంగా స్వచ్ఛంద సంస్థలన్నిటినీ ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి, విదేశీ నిధుల వ్యయంపై నియంత్రణలతోపాటు వాటికి జవాబుదారీతనం మప్పేందుకు మోదీ ప్రభుత్వం ముందుకొచ్చింది. రెండేళ్ల క్రితం స్వచ్ఛంద సంస్థల నియంత్రణ బిల్లు-2016ను రూపొందించారు. దీన్ని నిరుడు మార్చిలో పార్లమెంటులో ప్రవేశపెట్టగా ఇప్పటికీ అది పెండింగులోనే ఉంది. ఆ బిల్లు ప్రకారం స్వచ్ఛంద సంస్థల నియంత్రణ, పర్యవేక్షణ కోసం జాతీయ స్థాయిలో ప్రత్యేక బోర్డు పనిచేస్తుంది. అలాగే కేంద్రం ప్రతి రాష్ట్రంలో ప్రాంతీయ బోర్డులు ఏర్పాటు చేస్తుంది. ఆ బిల్లుకు చట్టబద్ధత లభిస్తే స్వచ్ఛంద సంస్థల నమోదు, వాటి నిర్వహణపై పర్యవేక్షణ- బోర్డు పరిధిలోని అంశాలుగా మారతాయి. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలకోసం ప్రత్యేకంగా సంక్షేమ నిధి ఏర్పాటు చేసేందుకు, వివిధ ప్రభుత్వ శాఖలనుంచి సంక్షేమ కార్యక్రమాలకు మంజూరవుతున్న నిధుల వ్యయం జరుగుతున్న తీరుపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టేందుకు ప్రభుత్వానికి వెసులుబాటు కలుగుతుంది.

ప్రభుత్వాలకు ఆలంబనగా...

భారతీయ సమాజం మూలాల్లోనే స్వచ్ఛంద సేవ, పరోపకార గుణం అంతర్లీనంగా ప్రవహిస్తోంది. దేశ ప్రగతి క్రమంలో స్వచ్ఛంద సంస్థలు అసాధారణ కృషి చేస్తున్నాయి. సమస్యల్లో ఉన్నవారిని ఆదుకోవడమే కాకుండా సామాజికంగా, పర్యావరణపరంగా, హక్కులపరంగా దేశ పరిపాలన విధానంలో మార్పు తీసుకురావడంలో భారతీయ ఎన్‌జీఓలు తిరుగులేని కృషి చేశాయి. మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహం, వినోబాబావే భూదానోద్యమాలను దిగ్విజయంగా ముందుకు నడిపించడంలో స్వచ్ఛంద సంస్థలు అద్భుతమైన పాత్ర పోషించాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, విద్యాహక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, అటవీ హక్కుల చట్టం వంటి అత్యంత ప్రభావశీలమైన చట్టాల రూపకల్పనలోనూ స్వచ్ఛంద సంస్థల పాత్ర ఉంది. స్వాతంత్ర్యానికి ముందు 1860లో తీసుకువచ్చిన సొసైటీల నమోదు చట్టం పేరిటే నేటికీ దేశవ్యాప్తంగా స్వచ్ఛంద సంస్థలు, అనుబంధ సంఘాలు నమోదవుతున్నాయి. కొన్ని రాష్ట్రాలు చట్టంలో స్వల్ప మార్పులు తెచ్చాయి. అయినప్పటికీ వాటి స్వరూప స్వభావాల్లో గుణాత్మక మార్పులు రాలేదు. స్వచ్ఛంద సంస్థలకోసం ఉద్దేశించే కేంద్ర ప్రభుత్వ నిధులు, విదేశీ విరాళాలను ప్రభుత్వ అనుబంధ సంఘాలే చేజిక్కించుకునే పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితి మారాలి. దేశ సామాజిక, ఆర్థిక వికాసంలో ఎన్‌జీఓలకు క్రియాశీల పాత్ర కల్పించేందుకు ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలి. సాధ్యమైనంత సత్వరం స్వచ్ఛంద సంస్థల నిర్వహణ, విదేశీ విరాళాలకు సంబంధించిన వ్యవహారంలో లోటుపాట్లను సరిదిద్ది పటిష్ఠ నిబంధనలు తీసుకురావాలి.

శాంతి మంత్రం

భారతదేశం శాంతి పరిమళాలు వెదజల్లే పూలతోట వంటిది. ప్రపంచానికి ప్రశాంతతను ప్రబోధించడంలో భారతీయులే ముందుంటారు.

శాంతి సామరస్యాల్ని చాటే వేదమంత్రాలు పూర్వీకుల నుంచి మనకు వారసత్వంగా వచ్చాయి. ప్రాతఃస్మరణీయమైన ఆ వేదఘోష అందరి హృదయాల్లోనూ మారుమోగుతుంటుంది.

కామ క్రోధాల వంటి అరిషడ్వర్గాల నుంచి శమింపజేసేది శాంతం అని 'అమర కోశం' చెబుతుంది. సృష్టి మనుగడ కొనసాగాలంటే పంచభూతాల అనుగ్రహం కావాలి. వాటి ఆగ్రహం ప్రాణికోటికి ముప్పు తెస్తుంది. అందువల్ల పంచభూతాలూ శాంతించాలంటాయి యజుర్వేద మంత్రాలు. సూర్యచంద్రులు, ఇంద్రాది దేవతలు శాంతించాలని తైత్తిరీయోపనిషత్తు కోరుతుంది.

విష్ణువు శాంతాకారుడై, ఆదిశేషుడి మీద శయనించి ఉంటాడని వ్యాసమహర్షి వర్ణించాడు. పరమశివుణ్ని శివ స్తోత్రం 'శాంతుడు' అని సంబోధిస్తుంది.

జీవహింస తగదని ప్రవచించిన బుద్ధ భగవానుడు శాంతిమంత్రం జపించాడు. ఖండాంతరాలవారికీ ఆరాధనీయుడయ్యాడు. బుద్ధుడి బోధనలకు అశోక చక్రవర్తి ఎంతగానో ప్రభావితుడయ్యాడు. రణరంగంలో విజయుడైనప్పటికీ శాంతికాముకుడిగా మారి, బౌద్ధాన్ని ప్రపంచమంతటికీ పరిచయం చేశాడు. భారతీయుల ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయగలిగాడు.

తోటివారిని కష్టపెడితే శాంతి దూరమవుతుంది. అహింస వల్ల అనంత శాంతి సొంతమవుతుందని గాంధీ మహాత్ముడు గ్రహించారు. సత్యం, అహింసల్ని ఆయుధాలుగా చేసుకున్నారు. భారత స్వాతంత్ర్య పోరాట కాలంలో వాటిని ప్రయోగాత్మకంగా అమలుపరచారు. జాతిపితగా, శాంతి ప్రచారకులుగా పేరు గడించారు. దక్షిణాఫ్రికా దేశీయులైన నెల్సన్ మండేలా ఆయన చూపిన శాంతిమార్గంలో నడిచారు. బానిసత్వం నుంచి తన దేశాన్ని విముక్తం చేశారు. మువ్వన్నెల పతాకంలోని శ్వేతవర్ణం భారత శాంతిప్రియత్వాన్ని చాటుతుంది.

పూర్వం ప్రభువుల యుద్ధకాంక్ష కారణంగా ప్రజల్లో అశాంతి, అలజడి రేగాయి. ప్రతి ఒక్కరూ అభద్రతకు గురయ్యేవారు. యుద్ధానికి ప్రత్యామ్నాయంగా నాటి రుషులు అశ్వమేధ, రాజసూయ యాగాలకు రూపకల్పన చేశారు. యుద్ధాన్ని నిరోధించి, సమాజంలో శాంతిభద్రతల్ని కాపాడటమే వాటి పరమార్థం. సహజంగానే భారతీయులు సున్నిత మనస్కులు. దేవతారాధన కోసం మొక్కల నుంచి పూలు తుంచాలన్నా బాధపడతారు. శతకకర్త బద్దెన చాటినట్లు, అపకారికైనా ఉపకారం చేయడమే మిన్న. అప్పుడే శత్రుత్వం తొలగి, రెండు పక్షాల మధ్యనా మైత్రి కలుగుతుంది. ప్రపంచంలో శాంతిస్థాపనకు సంబంధించి, ఇంతకు మించిన మేలు మార్గం మరొకటి ఉండదు.



అంతర్యామి

మనిషి కోపం శత్రువుల్ని పెంచుతుంది. శాంతం రక్షణనిస్తుందని పెద్దల మాట. కోపం వల్ల విచక్షణా జ్ఞానం లోపిస్తుంది. ఫలితంగా, అయినవారు సైతం శత్రువులుగా కనిపిస్తారంటుంది భృగుమహర్షి చరిత్ర. ఆయన అరికాలిలో మూడో కన్నుతో జన్మించాడంటారు. ఒక రోజు తన రాకను గమనించలేదన్న కోపంతో బ్రహ్మ, మహేశ్వరులను శపిస్తాడు. విష్ణుమూర్తి హృదయంపై కాలితో తంతాడు. ఆ స్వామి శాంతసముద్రుడు. భృగువు పాదాలు నొక్కుతూనే, అరికాలిలోని కంటిని వేలితో పొడుస్తాడు. రుషి క్రోధం పూర్తిగా శమిస్తుంది. ప్రశాంతచిత్తుడై ఆయన, తన తప్పిదానికి క్షమాపణ చెప్పి వెళ్లిపోతాడు.

సత్వగుణ ప్రధానుడైన శ్రీరాముడు శాంతస్వరూపుడుగా వెలుగొందుతాడు. హిరణ్యకశిపుడి వధ కోసం ఉగ్రనరసింహ అవతారమెత్తిన విష్ణుమూర్తి- భక్తప్రహ్లాదుడి స్తోత్ర పఠనంతో తిరిగి శాంతరూపం ధరిస్తాడు.

స్వార్థం శత్రుత్వాన్ని పెంచుతుంది. అంతా తమకే సొంతం కాదని అందరూ గుర్తించాలి. స్వార్థబుద్ధి పూర్తిగా నశిస్తేనే, మనుషుల మధ్య సోదరభావం పెరుగుతుంది. అప్పుడే శాంతి కపోతం విశ్వమంతటా స్వేచ్ఛగా విహరిస్తుంది!

– జి.రామచంద్రరావు

సుఖీభవ

sukhi@eenadu.in

ఈనాడు

5 హైదరాబాద్, మంగళవారం, ఫిబ్రవరి 27, 2018

"నా బంగారు పాపకు జన్మనిచ్చిన తర్వాత నేను దాదాపుగా మృత్యువు ఒడిలోకి వెళ్లిపోయా!" సిజేరియన్ కాన్పు అనంతరం తలెత్తిన విపరీత ప్రభావానికి గురైన ప్రముఖ టెన్నిస్ క్రీడాకారిణి సెరెనా విలియమ్స్ ఇటీవల చేసిన వ్యాఖ్య ఇది. సిజేరియన్ ఆపరేషన్లు సహజ కాన్పులంత సహజమైన వ్యవహారంగా మారిపోయిన నేటి రోజుల్లో ఇలాంటి మాట కాస్త ఆశ్చర్యంగానే అనిపించొచ్చు. నొప్పుల భయంతోనో, ముహూర్తాల పేరుతోనో సిజేరియన్‌ను సులభమైన, తేలికైన మార్గంగా భావించేవారికిది విచిత్రంగానూ అనిపించొచ్చు. సిజేరియన్ అనేది అత్యవసర సమయంలో తల్లినీ బిడ్డను ఆదుకొనే అద్భుత వరమే తప్ప అనవసరంగా, ఎడాపెడా వాడే విధానం కాదు. ముఖ్యంగా దీంతోనూ పలు దుష్ప్రభావాలు తలెత్తే అవకాశముందనీ తెలుసుకొని ఉండటం అవసరం. అందుకే సిజేరియన్ల మూలంగా ముంచుకొచ్చే సమస్యలపై సమగ్ర కథనం అందిస్తోంది ఈవారం సుఖీభవ.



అమ్మతనానికి అద్భుతవరమే కానీ..

స్త్రీ జీవితంలో గర్భధారణ మరపురాని ఘట్టం. కాన్పు మరింత మధురమైన జ్ఞాపకం. నవమాసాలు కడుపులో పెరిగిన నలుసు కళ్ల ముందు కదలాడిన క్షణంలో అమ్మ ముఖంలో కనిపించే ఆనందాన్ని వర్ణించటానికి ఎన్ని మాటలైనా సరిపోవు. ఇంతటి అపురూపమైన అనుభవంలో ఎలాంటి అపశ్రుతి దొర్లినా తట్టుకోవటం కష్టం. ముఖ్యంగా కాన్పు కష్టమైతే తల్లి పడే బాధ వర్ణనాతీతం. బిడ్డ తల, శరీరం పెద్దగా ఉండి, తల్లి కటిభాగం నుంచి సురక్షితంగా బయటకు రాలేని పరిస్థితి తలెత్తటం.. బిడ్డ సైజు కంటే తల్లి కటిభాగం చిన్నగా ఉండటం.. తల్లికి గుర్రపువాతం (ప్రి ఎంక్లాంప్సియా) ఉన్నప్పుడు బిడ్డ పరిస్థితి ప్రమాదకరంగా మారటం.. ఇద్దరి కన్నా ఎక్కువమంది కవలలు పుట్టే అవకాశం ఉండటం.. వంటి పరిస్థితుల్లో కాన్పు కష్టమవుతుంది. ఇది తల్లికీ బిడ్డకూ ప్రమాదకరంగా పరిణమిస్తుంది. ఇలాంటి అనర్థాల నుంచి బయటపడేయటానికి అందుబాటులోకి వచ్చిందే సిజేరియన్ ఆపరేషన్. తల్లికి సమస్యలు రాకుండా, బిడ్డకు కష్టం కలగకుండా చూడటం కోసమే ఇవి మొదలయ్యాయి. వీటి రాకతో మాతా శిశు మరణాలు గణనీయంగా తగ్గిపోయాయనటంలో ఎలాంటి సందేహమూ లేదు. అయితే కుటుంబసభ్యుల ఒత్తిళ్లో, ముహూర్త సమయాలో.. కారణాలేవైనా గానీ ప్రస్తుతం సిజేరియన్ల సంఖ్య బాగా పెరిగింది. ఆసుపత్రుల లాభాపేక్ష కూడా ఇందుకు దోహదం చేస్తోందనే ఆరోపణలు వినిపిస్తుండటమూ తెలిసిందే. అవసరమైనప్పుడు, తప్పనిసరి పరిస్థితుల్లో సిజేరియన్ చేయటం ఎంత అవసరమో.. అనవసరంగా, ఎడాపెడా చేయకూడదన్నదీ అంతే అవసరం. మొత్తం కాన్పుల్లో సిజేరియన్ కాన్పులు 15% కన్నా మించకూడదని ప్రపంచ ఆరోగ్యసంస్థ సిఫారసు చేసింది కూడా.

డా॥ పి.బాలాంబ
రిటైర్డ్ ప్రొఫెసర్ (గైనకాలజీ)
ఉస్మానియా మెడికల్ కాలేజ్
హైదరాబాద్

ఎందుకు పెరుగుతున్నాయి?

ఒకప్పుడు సిజేరియన్ చేయటం చాలా తక్కువ. ఒకవేళ చేసినా తల్లి ప్రాణాలను కాపాడటానికే దీన్ని ప్రయత్నించేవారు. బిడ్డ లోపల మరణించినా కూడా ఎలాగోలా సహజ పద్ధతిలోనే బయటకు తీయటానికి ప్రయత్నించేవారు. అయితే అల్ట్రాసౌండ్ స్కానింగ్ పరీక్ష అందుబాటులోకి వచ్చాక పరిస్థితి గణనీయంగా మారిపోయింది. కడుపులో ఉండగానే బిడ్డ ఎలా ఉంది? సరిగా ఎదుగుతోందా? అవయవ లోపాలున్నాయా? అనేవి ముందే తెలుస్తున్నాయి. తల్లికి గుర్రపువాతం వంటి రక్తపోటు సమస్యలుంటే బిడ్డ లోపల ఎలా ఉందనేదీ స్పష్టంగా బయటపడుతోంది. అందువల్ల బిడ్డను కాపాడుకోవటానికి అవసరమైతే కాస్త ముందుగానే కాన్పయ్యేలా చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. పుట్టిన వెంటనే బిడ్డకు ఏదైనా సమస్య వస్తే కాపాడుకోవటానికి నియోనేటల్ సంరక్షణ సదుపాయాలూ బాగా పెరిగాయి. ఇవన్నీ ధైర్యంగా సిజేరియన్ ఆపరేషన్లు చేయటానికి ఆస్కారం కలిగిస్తున్నాయి. ప్రస్తుతం ఆలస్యంగా.. 30 ఏళ్ల తర్వాత పెళ్లి చేసుకునేవారి సంఖ్య బాగా పెరుగుతోంది. సంతానం కలగనివారికి ఐవీఎఫ్ వంటి అధునాతన చికిత్సలూ అందుబాటులోకి వస్తున్నాయి. దీంతో ఎంతోమంది 40 ఏళ్లు దాటిన తర్వాత కూడా తొలి సంతానాన్ని కంటున్నారు. ఇలా ఆలస్యంగా గర్భం ధరించేవారికి అధిక రక్తపోటు, మధుమేహం వంటివి ఉండొచ్చు. శారీరకంగానూ ఎన్నో మార్పులు తలెత్తొచ్చు. సాధారణంగా 21-29 ఏళ్ల మధ్యలో తొలి కాన్పు జరిగితే సమస్యలు తక్కువ. ఆ తర్వాత నుంచీ సమస్యలు పెరుగుతూ వస్తుంటాయి. 40 ఏళ్ల తర్వాత తొలిసారి గర్భం ధరిస్తే కాన్పు సమయంలో చాలా సమస్యలు తలెత్తొచ్చు. అందువల్ల బిడ్డను, తల్లిని కాపాడటానికి సిజేరియన్ చేయాల్సిన అవసరం పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆపరేషన్ అవసరమైతే తప్పకుండా చేయాల్సిందే. కాదనటానికి వీల్లేదు. అయితే ఫలానా సమయంలో బిడ్డ పుడితే భవిష్యత్తు బాగుంటుందనే నమ్మకాలతో, ముహూర్తాల పేరుతో సిజేరియన్ కోసం పట్టుబడుతున్నవారి సంఖ్య పెరుగుతోంది. కాన్పు నొప్పులకు భయపడి సిజేరియన్‌కు పట్టుబట్టటమూ (సిజేరియన్ ఆన్ డిమాండ్) ఎక్కువైంది. ఇలా అడగ్గానే సిజేరియన్ చేయాలా? మామూలు కాన్పుకు ప్రయత్నించొద్దా? అన్నది ఇప్పుడు డాక్టర్లకు నైతిక ప్రశ్నగానూ మారిపోయింది. ఇలాంటి సమయాల్లో అడగ్గానే సిజేరియన్ చేయటం కన్నా దీంతో తలెత్తే దుష్ప్రభావాల గురించి ముందుగానే గర్భిణికి, బంధువులకు వివరించి చెప్పటం మంచిది.

ముందే చేస్తే ముప్పు

మామూలుగా గర్భస్థ శిశువు 40 వారాల పాటు తల్లి కడుపులో ఉంటుంది. ఒకప్పుడు 37 వారాలు దాటితే నెలలు నిండినట్టుగానే (టర్మ్) భావించేవారు. అయితే ఇప్పుడు 39-41 వారాల సమయాన్ని టర్మ్‌గానూ.. 37-39 వారాలను ముందస్తు కాన్పు కాలంగానూ (అర్లీ టర్మ్) పరిగణిస్తున్నారు. ఇలా 37-39 వారాల సమయంలో పుట్టినవారిలోనూ నెలలు నిండకముందే పుట్టే పిల్లల్లో మాదిరి లక్షణాలే కనిపిస్తున్నాయి. కాబట్టి సిజేరియన్ కోసం ప్రయత్నించేవారు ఈ విషయాన్ని కూడా గుర్తించటం అవసరం.

బిడ్డకు ప్రమాదాలు

ముహూర్త సమయాలు చాలావరకు రాత్రి పూటో, తెల్లవారుజామునో ఉంటాయి. అప్పుడు డాక్టర్లు, నిపుణులు అందుబాటులో ఉండకపోవచ్చు. ఇదీ తల్లీ బిడ్డ ప్రాణాలకు ముప్పు తేవొచ్చు. రాత్రిపూట జరుగుతున్న కాన్పుల్లోనే మాతా శిశు మరణాలు ఎక్కువగా ఉంటున్న విషయాన్ని అంతా గుర్తించాలి. ఇదొక్కటే కాదు. ఇతరత్రా సమస్యలూ చాలానే ఉంటున్నాయి.



● శ్వాస సరిగా తీసుకోలేకపోవటం

సహజకాన్పులో గర్భసంచి కదలికలకు అనుగుణంగా బిడ్డ ఊపిరితిత్తులు కూడా సంకోచిస్తూ.. వ్యాకోచిస్తూ ఉంటాయి. దీంతో ఊపిరితిత్తులు బలపడి బాగా పనిచేస్తాయి. అయితే సిజేరియన్ కాన్పులో బిడ్డను వెంటనే బయటకు తీయటం వల్ల ఊపిరితిత్తులు అంత సమర్థంగా పనిచేయవు. దీంతో శ్వాస తీసుకోవటం కాస్త కష్టమవుతుంది (రెస్పిరేటరీ డిస్ట్రస్ సిండ్రోమ్).

● అనుబంధం కొరవడటం

సిజేరియన్ అయినా కూడా పుట్టిన వెంటనే వీలైనంత త్వరగా బిడ్డకు తల్లిపాలు పట్టాలి. కొందరు తల్లి బాగా నీరసంగా ఉందనో, మరే కారణాలతోనో రెండు మూడు రోజుల వరకూ పాలు పట్టరు. ఇది తల్లీబిడ్డల మధ్య అనుబంధం కొరవడటానికి దారితీస్తుంది. తల్లికి పాలు కూడా పడవు. దీంతో పోతపాలు పడుతుంటారు. ఫలితంగా ఇన్‌ఫెక్షన్ల వంటివీ ముంచుకొస్తాయి.

● ముందుగానే కాన్పు

గర్భం ధరించిన తర్వాత తొలిసారి చేసే స్కానింగ్ చాలా కీలకం. మంచి నిపుణులైన సోనాలజిస్టుతో తొలి 10 వారాల్లో పరీక్ష చేయిస్తే కాన్పయ్యే సమయాన్ని కచ్చితంగా అంచనా వేయొచ్చు. లేకపోతే సిజేరియన్ చేయించుకోవాలని అనుకునేవారు కాన్పు సమయానికి ముందుగానే ఆపరేషన్‌కు సిద్ధపడే అవకాశముంది. దీంతో గర్భం ధరించిన 39 వారాల్లోపు సిజేరియన్ చేస్తే నెలలు నిండకముందే పుట్టే పిల్లలకు వచ్చే సమస్యలన్నీ తలెత్తొచ్చు.

తొలికాన్పు సిజేరియన్ అయినా..

జననాంగ మార్గం నుంచి బిడ్డ బయటకు వచ్చే మార్గం సరిగా లేకపోవటం, బిడ్డ పొజిషన్ సరిగా లేకపోవటం, తల్లికి రక్తపోటు లేదా గ్లూకోజు స్థాయులు బాగా పెరిగిపోయి బిడ్డకు ప్రమాదం పొంచి ఉండటం, నెలలు నిండకముందే ఉమ్మనీరు బయటకు వెళ్లిపోవటం.. వంటి పరిస్థితుల్లో (నాన్ రికరెంట్ ఇండికేషన్) తప్పకుండా సిజేరియన్ చేయాల్సిందే. అయితే తర్వాతి కాన్పులో ఇలాంటి పరిస్థితులే ఉండాల్సిన అవసరం లేదు. అందువల్ల ఇతరత్రా సమస్యలేవీ లేకపోతే నిపుణుల సమక్షంలో సహజకాన్పు కోసం ప్రయత్నించొచ్చు. ఒకవేళ కుట్లు చీలటం వంటివి గమనిస్తే 15 నిమిషాల్లోనే సిజేరియన్ చేయాల్సి ఉంటుంది. దీంతో తీవ్రమైన సమస్యల బారినపడకుండా చూసుకోవచ్చు.

అనర్థాలు ఎన్నెన్నో

ప్రస్తుతం సిజేరియన్‌ను చాలామంది తేలికగానే తీసుకుంటున్నారు. ఒకట్రెండు రోజులు కోత నొప్పులు భరిస్తే చాలు.. తర్వాత అంతా కుదురుకుంటుందని భావిస్తున్నారు. నిజమే.. ఇప్పుడు మత్తుమందు ఇవ్వటం, ఆపరేషన్ సదుపాయాలు, ఐసీయూ ఏర్పాట్ల వంటివి బాగా మెరుగయ్యాయి. మంచి యాంటీబయోటిక్ మందులు వచ్చాయి. కాన్పు తర్వాత బిడ్డను చూసుకోవటానికి నియోనేటల్ ఇంటెన్సివ్ కేర్ విభాగాలు బాగా అభివృద్ధి అయ్యాయి. దీంతో చాలావరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండానే ఆపరేషన్ పూర్తి చేయటం సాధ్యమవుతోంది. అయితే ఆపరేషన్లు సవ్యంగా జరగానికి, తర్వాత ఏవైనా సమస్యలు తలెత్తితే బయటపడేయటానికే ఇలాంటి సదుపాయాలు ఉన్నాయనే సంగతిని అంతా తెలుసుకోవాలి. వీటిని ఆసరా చేసుకొని సిజేరియన్లతో ఎలాంటి ప్రమాదం ఉండదనే భావనను వదిలిపెట్టాలి. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా కొన్నిసార్లు అనర్థాలు తప్పవనే విషయాన్ని గుర్తించాలి.

1. మత్తుమందు దుష్ప్రభావాలు

ఆపరేషన్ సమయంలో మత్తుమందు ఇవ్వటంలో మంచి పురోగతి సాధించాం. ఏవైనా దుష్ప్రభావాలు తలెత్తినా తప్పించటంలో నైపుణ్యం సాధించాం. అయినా కూడా కొందరిలో మత్తుమందు విపరీత పరిణామాలకు దారితీయొచ్చు. ఇది తల్లి ప్రాణాలకే ముప్పు తేవొచ్చు. వెన్నెముకలోకి మత్తుమందు ఇచ్చినపుడు అది కొందరికి కిందివైపునకు కాకుండా పైభాగాలకూ వెళ్లొచ్చు. దీంతో శ్వాస తీసుకోవటం కష్టం కావొచ్చు. నూటికి 99 మందికి ఇలాంటి సమస్యలేవీ ఉండకపోవచ్చు గానీ కొందరిలో పెద్ద ప్రాణానికే ప్రమాదం తెచ్చిపెట్టొచ్చు.

2. రక్తం ఎక్కువగా పోవటం

మామూలు కాన్పులో 500 ఎం.ఎల్. రక్తం పోతే.. సిజేరియన్‌లో కనీసం 1500 ఎం.ఎల్. రక్తం పోతుంది. అప్పటికే రక్తహీనత గలవారికిది ప్రమాదకరంగా పరిణమించొచ్చు. వీరికి రక్తం ఎక్కించాల్సిన అవసరముంటుంది. ఇలా రక్తమార్పిడి మూలంగానూ తర్వాత కొన్ని సమస్యలు తలెత్తొచ్చు.

3. రక్తం గూడు కట్టటం

గర్భధారణ సమయంలో సహజంగానే రక్తం గడ్డకట్టటానికి తోడ్పడే ప్రోటీన్లు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయి. కాన్పు అనంతరం త్వరగా రక్తం గడ్డకట్టటానికివి తోడ్పడతాయి. ఒకరకంగా ఇది రక్తస్రావం మరీ ఎక్కువగా కాకుండా శరీరం ఏర్పరచుకున్న రక్షణ వ్యవస్థ. దీంతో చిక్కేంటంటే- రక్తం గూడు కట్టే ముప్పు పెరగటం. బాలింతల్లో రక్తం గూడు కట్టటానికి తోడ్పడే ప్రోటీన్ల స్థాయులు ఎక్కువగా ఉండటమే కాదు. కాన్పు తర్వాత ఒంట్లో ఎక్కువగా ఉన్న నీరంతా బయటకు వెళ్లిపోతుంది. దీంతో రక్తం చిక్కబడటం మొదలవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో అంతగా కదలకపోతే కాళ్లలో రక్తం గూడుకట్టే ప్రమాదం పెరుగుతుంది. ముఖ్యంగా ఊబకాయం, అధికబరువు గలవారికి ఈ ముప్పు ఎక్కువ. ఇలా రక్తనాళాల్లో ఏర్పడే రక్తం గడ్డలు అక్కడ్నుంచి ఊపిరితిత్తుల్లోకి వెళ్లిపోయి (పల్మనరీ ఎంబోలిజమ్) తీవ్ర సమస్యకూ దారితీయొచ్చు. ఇలాంటి రక్తం గడ్డలకు రక్తహీనత కూడా దోహదం చేయొచ్చు. అందువల్ల అవసరమైతే రక్తం గూడు కట్టకుండా ఉండటానికి కాన్పయ్యాక ముందుజాగ్రత్తగా ఇంజెక్షన్లు (థ్రాంబోప్రొఫైలాక్సిస్) కూడా ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఈ చికిత్స అన్నిచోట్లా అందుబాటులో లేకపోవటం, దీనిపై అవగాహన లేకపోవటం పెద్ద సమస్య.

4. ఇతర భాగాలు దెబ్బతినటం

కోత పెట్టే సమయంలో పొరపాటున మూత్రాశయం, పేగుల వంటివి చీరుకుపోయే ప్రమాదమూ ఉంది. ముఖ్యంగా చివరి నిమిషంలో అత్యవసరంగా ఆపరేషన్ చేయాల్సినవారికి ఇలాంటి ముప్పు ఎక్కువ. ఎక్కడో నొప్పులు మొదలై ఆసుపత్రికి వచ్చేసరికి చాలా సమయం పట్టటం వల్ల వీరిలో కాన్పు జరిగే భాగమంతా వాచిపోయి ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో సిజేరియన్ చేసేటప్పుడు మూత్రాశయం, పేగులకు గాయాలయ్యే అవకాశముంటుంది. దీన్ని వెంటనే గుర్తించి, మరమ్మతు చేయకపోతే రక్తస్రావం మూలంగా లోపల ఇన్‌ఫెక్షన్ తలెత్తొచ్చు. కొందరికి గర్భాశయం నుంచి ఇతర భాగాలకు మార్గం (ఫిస్ట్యులా) ఏర్పడొచ్చు. అలాగే సిజేరియన్ చేసేటప్పుడు బిడ్డకు కూడా పొరపాటున గాయాలయ్యే అవకాశముంది.

5. ఇన్‌ఫెక్షన్లు

కొందరికి కోత పెట్టిన చోట ఇన్‌ఫెక్షన్ తలెత్తొచ్చు. దీంతో జ్వరం, కడుపునొప్పి వంటివి బయలుదేరొచ్చు. చీము పడితే కోతను తిరిగి తెరచి బయటకు తీయాల్సి వస్తుంది. కొన్నిసార్లు ఇన్‌ఫెక్షన్ తీవ్రమై ఇతర భాగాలకూ విస్తరించే అవకాశముంది. ఇది ప్రమాదకరంగానూ పరిణమించొచ్చు. కొందరికి గర్భసంచిలో ఇన్‌ఫెక్షన్ తలెత్తి రక్తంలో కలిసి ఒళ్లంతా వ్యాపించొచ్చు. దీన్ని సకాలంలో గుర్తించి చికిత్స చేయకపోతే ప్రాణాలకూ ముప్పు ముంచుకొస్తుంది.

దీర్ఘకాల సమస్యలు

సిజేరియన్ మూలంగా అప్పటికప్పుడు తలెత్తే సమస్యలతో పాటు దీర్ఘకాల సమస్యల ముప్పూ పొంచి ఉంటుంది కూడా.

● మాయ కిందిభాగాన పెరగటం

సాధారణంగా మాయ గర్భసంచి పైభాగంలో పెరుగుతుంటుంది. అయితే సిజేరియన్ అనంతరం ఇది కిందిభాగంలో పెరిగే అవకాశం ఎక్కువవుతుంది. అసలు మాయ కిందిభాగంలో ఉండటమే (ప్లసెంటా ప్రీవియా) ఒక సమస్య. ఇక అది కుట్లు వేసిన చోట అతుక్కుపోతే మరింత పెద్ద సమస్యగానూ మారుతుంది. అంతేకాదు.. మాయ లోపలి భాగాలకు చొచ్చుకొని వెళ్లటానికి ప్రయత్నిస్తుంటుంది. ఈ క్రమంలో ఇది గర్భసంచిని దాటుకొని మూత్రాశయం వరకూ విస్తరించొచ్చు (ప్లసెంటా అక్రీటా స్పెక్ట్రమ్). గతంలో చాలా అరుదుగా కనిపించే ఈ సమస్య ఇప్పుడు తరచుగానూ కనబడుతోంది. సిజేరియన్ల సంఖ్య పెరుగుతున్నకొద్దీ దీని ముప్పూ పెరుగుతూ వస్తోంది. దీంతో అత్యవసరంగా ఆపరేషన్ చేయాల్సిన పరిస్థితీ తలెత్తుతుంది.

● కుట్లు విచ్చుకుపోవటం

కొందరు సర్జన్లు గర్భసంచికి పైభాగాన కోత పెట్టి (క్లాసికల్) ఆపరేషన్ చేస్తుంటారు. దీంతో కుట్లు సరిగా మానవు. మళ్లీ గర్భం ధరించినపుడు కుట్లు విచ్చుకుపోవచ్చు. ఇది తల్లికీ బిడ్డకూ ప్రమాదకరంగా పరిణమించొచ్చు. అదే గర్భాశయం కిందిభాగంలో కోత పెట్టి (లోయర్ సెగ్మెంట్) ఆపరేషన్ చేస్తే ఇలాంటి సమస్యలకు అవకాశముండదు. ఇలాంటి ఆపరేషన్లను గైనకాలజిస్టులే బాగా చేయగలుగుతారు. మామూలు సర్జన్లకు ఇది అంతగా అలవాటు ఉండదు.

సమస్యల నుంచి బయటపడినా..

కొందరు కాన్పు అనంతరం తీవ్ర దుష్ప్రభావాలతో మరణం అంచుల వరకూ వెళ్లినా అదృష్టం కొద్దీ బయటపడుతుంటారు. దీన్నే సామ్ (సివియర్ ఆక్యూట్ మెటర్నల్ మార్బిడిటీ) అంటారు. ఇదీ ముమ్ముందు సమస్యలు తెచ్చిపెట్టొచ్చు. వీరికి మళ్లీ సంతానం కలగకపోవచ్చు, ఒకవేళ పిల్లలు పుడితే తల్లికి ప్రమాదం తలెత్తొచ్చు, కుట్లు ఊడిపోయి అడ్డదిడ్డంగా చిరిగిపోతే గర్భసంచినే తీసేయాల్సి రావొచ్చు. దీంతో సంతానం కలిగే అవకాశమే ఉండదు.

తాజా పండ్ల కన్నా ఎండు ఫలాలు మంచివా?



తాజావైనా, ఎండువైనా పండ్లు మంచి పోషకాల గనులు. వీటిల్లో పీచు, పొటాషియం, రాగి, ఐరన్, క్యాల్షియం, విటమిన్ల వంటి ఎన్నో పోషకాలుంటాయి. అయితే ఎండు ఫలాలను తయారుచేసే క్రమంలో వేడికి గురిచేసినపుడు కొంతవరకు విటమిన్ సి తగ్గుతుంది. అంతేకాదు నీటి మోతాదు కూడా దాదాపు 80% వరకు తగ్గుతుంది. కాబట్టి ఖర్జూరం, అంజీరా వంటి ఎండుఫలాల్లో కేలరీలు, చక్కెర దండిగా ఉంటాయి. పీచు కూడా ఎక్కువే. మామూలు ద్రాక్ష పండ్లలో 1.4 గ్రాముల పీచు ఉంటే.. ఎండుద్రాక్షలో 5.4 గ్రాములు ఉంటుంది. కేలరీలు ఎక్కువగా ఉండటం వల్ల ఎండుఫలాలను మితంగానే తీసుకోవటం మంచిది. ముఖ్యంగా బరువు తగ్గాలని అనుకునేవారు దీన్ని దృష్టిలో ఉంచుకోవటం మంచిది. రంగు చెడిపోకుండా ఉండటానికి కొన్ని పండ్లకు సల్ఫర్ డయాక్సైడ్ కూడా కలుపుతుంటారు. ఇది ఆస్థమా వంటి జబ్బులు గలవారికి ఇబ్బందులు తీసుకురావొచ్చు. కాబట్టి పూర్తిగా శుభ్రం చేసిన తర్వాతే తినటం మేలు.

సోరియాసిస్‌కు బరువు చేటు



పొలుసులతో వేధించే సోరియాసిస్, అధికబరువు జంట శత్రువులు. సోరియాసిస్ గలవారికి ఊబకాయం వచ్చే అవకాశముంది. అలాగే ఊబకాయులకు సోరియాసిస్ ముప్పు పెరుగుతుంది. వీటిల్లో ముందుగా ఏది మొదలవుతుందో తెలియదు గానీ ఒంట్లో దీర్ఘకాలంగా కొనసాగే వాపు ప్రక్రియ ఈ రెండింటిలోనూ కనబడుతుండటం గమనార్హం. అందువల్ల అధిక బరువును తగ్గించుకోవటం ద్వారా సోరియాసిస్ లక్షణాలనూ తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

పనితోనే ఆనందం



ఆనందంగా ఉండాలని అనుకుంటున్నారా? అయితే పనుల్లో మునిగిపోండి. పనీపాటా లేకుండా ఖాళీగా కూచొని పగటికలలు కనేవారితో పోలిస్తే చేతినిండా పనులతో గడిపేవారు మరింత ఎక్కువ సంతోషంతో ఉంటున్నట్టు అధ్యయనాలు పేర్కొంటున్నాయి. పగటి కలలు కనే సమయంలో మనసు ఉల్లాసకరమైన అంశాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ.. చాలామంది సంతోషాన్ని పొందలేకపోతుండటం గమనార్హం. పనుల్లో నిమగ్నమైనప్పుడు మనసు కుదురుగా ఉంటుంది. ఇది ఆనందం, తృప్తి కలగటానికి దోహదం చేస్తుంది. కాబట్టి పనితో విచారం పని పట్టండి.

కిరకిర కీళ్లా?



లేచి నిలబడినప్పుడు, కూచుంటున్నప్పుడు కొందరికి మోకాలి కీళ్లు 'కిరకిర'మంటూ చప్పుడు చేస్తుంటాయి. చాలామంది భయపడిపోతుంటారు గానీ నిజానికి ఇదేమీ సమస్య కాదు. ప్రమాదకరమైందీ కాదు. తరచుగా చూసేదే. అయితే కొందరిలో మాత్రం ఇది కీళ్లవాపు సమస్య ఆరంభమవుతుందనటానికి సంకేతం కావొచ్చు. ఎందుకంటే తరచుగా కీళ్ల చప్పుడు వస్తున్నట్టు గమనించినవారికి ఏడాదిలోపు మోకీలు అరుగుదల లక్షణాలు మొదలవుతున్నట్టు తాజా అధ్యయనం ఒకటి పేర్కొంటోంది. పరిశోధకులు 45 నుంచి 79 ఏళ్ల వయసువారిని పరిశీలించి ఈ విషయాన్ని గుర్తించారు. అందువల్ల కీళ్లు కదిలినప్పుడు చప్పుడు వచ్చేవారు నొప్పి, వాపు వంటి లక్షణాలేవీ లేకపోయినా సరే. ఒకసారి డాక్టర్‌ను సంప్రతించి ఎక్స్‌రే తీయించుకోవటం మంచిదని పరిశోధకులు సూచిస్తున్నారు. ఎలాంటి సమస్య లేకపోతే.. సైకిల్ తొక్కటం, ఈత కొట్టటం వంటివి చేయటం మంచిది. ఇవి మోకాళ్ల చుట్టూ ఉండే కండరాలను బలోపేతం చేసి.. కీళ్లు కుదురుగా ఉండటానికి తోడ్పడతాయి.



ఈనాడు సినిమా



నాగార్జున

పోలీస్ 'ఆఫీసర్'

నాగార్జున - రాంగోపాల్ వర్మ కలయికలో ఓ చిత్రం రూపుదిద్దుకుంటోంది. ప్రస్తుతం ముంబయిలో చిత్రీకరణ జరుగుతోంది. ఆదివారం ఫస్ట్‌లుక్‌తో పాటు టైటిల్‌నీ విడుదల చేయాల్సివుంది. కానీ శ్రీదేవి మరణంతో... ఈ కార్యక్రమాన్ని వాయిదా వేశారు. అయితే ఈ చిత్రానికి 'ఆఫీసర్' అనే పేరు ఖరారు చేసినట్టు తెలుస్తోంది. ఇందులో నాగ్ ఓ పోలీస్ అధికారిగా కనిపించబోతున్నాడు. ఓ పాపని కాపాడే ప్రయత్నంలో భాగంగా ఆయన చేసే సాహసాల నేపథ్యంలో సాగే చిత్రమిది. 'డిపార్ట్‌మెంట్', 'గన్', 'శపథం'.. ఇలా కొన్ని పేర్లు పరిశీలించిన తరవాత 'ఆఫీసర్'కే ఓటు వేసినట్టు తెలుస్తోంది. ఫస్ట్‌లుక్‌నీ, టైటిల్ లోగోని ఒకేసారి విడుదల చేయడానికి చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.

సావిత్రి.. శ్రీదేవి కోసం!



సావిత్రి



శ్రీదేవి

వైజయంతీ మూవీస్‌కీ శ్రీదేవికి మధ్య మంచి అనుబంధం ఉంది. శ్రీదేవిని 'అతిలోక సుందరి'గా చూపించిన సంస్థ.. వైజయంతీ మూవీస్. ఈ సంస్థ సినీ ప్రయాణంలో 'జగదేక వీరుడు - అతిలోక సుందరి' ఓ మైలు రాయి. నాగార్జున - శ్రీదేవిల 'ఆఖరి పోరాటం' కూడా అశ్వనీదత్ నిర్మించినదే. అందుకే... శ్రీదేవి స్మృతికి చిహ్నంగా తమ తాజా చిత్రం 'మహానటి'ని అంకితం ఇస్తున్నట్టు ఆ సంస్థ ప్రకటించింది. సావిత్రి జీవిత కథ ఆధారంగా తెరకెక్కుతున్న చిత్రం 'మహానటి'. కీర్తి సురేష్ ప్రధాన పాత్రధారి. నాగ అశ్విన్ దర్శకుడు. ఈ వేసవిలో ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఓ మహానటి జీవితంపై తెరకెక్కుతున్న ఓ చిత్రాన్ని మరో నటికి అంకితం ఇవ్వడం ఓ అరుదైన సంగతే!

దండెత్తడానికి సిద్ధం



పూజా గాంధీ

శ్రీనివాసరాజు దర్శకత్వం వహించిన చిత్రం 'దండుపాళ్యం 3'. రవిశంకర్, పూజా గాంధీ, మకరంద్ దేశ్‌పాండే, రవికాలే ప్రధాన పాత్రధారులు. శ్రీనివాస్ మీసాల, సాయికృష్ణ పెండ్యాల నిర్మాతలు. హైదరాబాద్‌లో ఈ చిత్రంలోని పాటలు విడుదలయ్యాయి. ఈ సందర్భంగా రవికాలే మాట్లాడుతూ "తెలుగులో చాలా సినిమాలు చేశాను. కానీ 'దండుపాళ్యం' సిరీస్‌తో వచ్చిన గుర్తింపు దేనికీ రాలేద"న్నారు. "ఇలాంటి కథలు ఎంచుకోవడానికి చాలా ధైర్యం కావాలి. మూడు భాగాలుగా ఈ సినిమా తీయడం శ్రీనివాసరాజు పనితనానికి నిదర్శనం" అన్నారు వి.ఐ ఆనంద్. "దండుపాళ్యం రెండు భాగాలూ తెలుగులో మంచి విజయాన్ని అందుకున్నాయి. ముచ్చటగా మూడో భాగం కూడా ఆకట్టుకుంటుందన్న నమ్మకం ఉంది. త్వరలోనే విడుదల తేదీ ప్రకటిస్తాం" న్నారు నిర్మాతలు. ఈ కార్యక్రమంలో నక్కిన త్రినాథ్, పరుచూరి వెంకటేశ్వర రావు, మల్కాపురం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



వెండితెరపైనే కాదు... బుల్లితెరపైనా తన వాక్చాతుర్యంతో 'వావ్' అనిపించాడు సాయికుమార్. తెలుగుతో పాటు, కన్నడంలోనూ ప్రేక్షకుల్ని అలరించింది ఈటీవీ బుల్లితెర కార్యక్రమం 'వావ్'. ఇప్పుడు 'మనం'తో మరొకసారి బుల్లితెరపై సందడి చేయబోతున్నారు సాయికుమార్. తరతరాల్ని ఒక వేదికపై కలిపి... అనుబంధాల్లోని మధుర్యాన్ని పంచే గేమ్ షో ఇది. ఈ రోజు నుంచి ప్రతి మంగళవారం రాత్రి 9.30కి ఈటీవీలో ప్రసారమవుతుంది. ఈ సందర్భంగా కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న సాయికుమార్‌తో 'ఈనాడు సినిమా' ప్రత్యేకంగా ముచ్చటించింది. ఆ విషయాలివీ...

'మనం'.. ఆ కోరికను కూడా తీర్చింది

'మనం' చేయడానికి మిమ్మల్ని ప్రేరేపించిన విషయాలేంటి?

మనదైన సంస్కృతి, సంప్రదాయాలతో ముడిపడిన కార్యక్రమం ఇది. తెలుగు భాష అన్నా, సంస్కృతి అన్నా, సంప్రదాయాలన్నా నాకు చాలా ఇష్టం. ఈ రోజుల్లో మనం సీరియస్‌గా చెబితే ఎవరూ వినరు. కానీ వాళ్లకి చెప్పాలి. 'మనం' రూపంలో అందమైన వేదికని నా ముందుకు తీసుకొచ్చాయి జ్ఞాపిక ఎంటర్‌టైన్‌మెంట్స్, ఈటీవీ సంస్థలు. 'నేను అంటే ఏకాకి జీవితం, మనం అంటే జగమంత కుటుంబం...' అని చెబుతూ కలిసి ఉండటంలో ఉండే ఆనందానుభూతుల్ని ఈ షో ద్వారా ప్రపంచానికి చాటి చెబుతున్నాం. ఇందులో మొత్తం నాలుగు రౌండ్లు ఉంటాయి. మొదటి రౌండ్ పేరు 'మూడు ముళ్లు'. రెండో రౌండ్ పేరు 'ఏవండోయ్ ఆడండోయ్'. మూడో రౌండ్ 'సూపర్ ఫైవ్ లక్కీ', నాలుగో రౌండ్ 'వాటమ్మా వాటీజ్ దిస్ బొమ్మ'. ప్రతి రౌండ్ ఆసక్తికరంగా ఉంటుంది. ప్రశ్నలు - జవాబులు, ఆటలతో పాటు, ఓ థ్రిల్లింగ్ ఫీల్‌ని కలిగించే విషయాలు ఇందులో ఉంటాయి. మంచి నగదు బహుమతులతో పాటు, బంపర్ బహుమతులున్నాయి. వీటితో పాటు కుటుంబ సమేతంగా అనేటప్పటికి నాలుగు తరాలకి సంబంధించిన కుటుంబాలు కూడా వస్తున్నాయి. మనవరాళ్లు, మనవళ్లు, తాతలు, ముత్తాతల వరకు వాళ్ల మధ్య అనుబంధాలు ఆసక్తికరంగా ఉంటాయి.

'వావ్' తర్వాత చాలా రోజులకి మళ్లీ 'మనం' అంటూ ముందుకొస్తున్నారు. ఇంత విరామం రావడానికి కారణమేమిటి?

సరైన కాన్సెప్టులు దొరక్కపోవడంతోనే. 'వావ్' ఉత్తమ వ్యాఖ్యాతగా, ఉత్తమ షోగా నాకు పురస్కారాల్ని తెచ్చిపెట్టింది. మరొక మంచి కాన్సెప్టు అయితేనే చేద్దాం అనుకొంటున్నప్పుడు జ్ఞాపిక ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్, ప్రవీణ 'మనం' అంటూ ఓ మంచి గేమ్ షోతో వచ్చారు. 'వావ్' చేస్తున్నప్పుడు చాలామంది 'ఏం సార్, సెలెబ్రిటీలతోనే ఆడతారా? మాతో ఆడరా?' అనేవాళ్లు. దాంతో ఈసారి ప్రేక్షకులతో ముడిపడిన కార్యక్రమం చేద్దామని ఉండేది. 'మనం' ఆ కోరికని కూడా తీర్చింది.

కుటుంబం విషయంలో నవతరం ఆలోచనల్ని గమనిస్తున్నప్పుడు మీకేమనిపిస్తుంది?

ఇప్పుడు కలిసి భోజనం చేయడమే గగనం. కుటుంబమంతా కలిసి మాట్లాడుకోవడమనేది అరుదైన విషయంగా మారింది. నవతరం 'సెల్ఫీ' జీవితాలకి అలవాటు పడింది. ఆధునికత అవసరమే కానీ, మనం మన నాగరికత మరిచిపోకూడదు. గొప్ప సంస్కృతికి వారసులం మనం. నా కూతురు బొట్టు పెట్టుకోకపోయినా, నా కోడలు బొట్టు పెట్టుకోకపోయినా నేను గొడవ పెట్టుకొంటా. ఈరోజు నేను వాళ్లకి నేర్పిస్తే, రేపు వాళ్ల పిల్లలకి నేర్పిస్తారు. ఇవన్నీ కుటుంబం నుంచే వస్తాయి.

కుటుంబ ప్రేక్షకులకు చేరువ చేస్తుంది టెలివిజన్. ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకొనే టెలివిజన్ ప్రయాణం మొదలుపెట్టారా?

నా అదృష్టం ఏమిటంటే చిన్నప్పట్నుంచి సినిమా పరిశ్రమలోనే ఉండటంతో ప్రేక్షకులకు చేరువయ్యా. మరింత మంది అభిమానుల్ని సంపాదించుకోవచ్చని టెలివిజన్‌తో అనుబంధం పెంచుకోలేదు. అప్పట్లో వావ్ కాన్సెప్ట్ నచ్చి ఒప్పుకొన్నానంతే. ఇప్పుడు 'మనం' చేస్తుంటే 'నా కుటుంబ జీవితంలో ఇలాంటి విషయాలు మిస్సయ్యానే' అనిపిస్తోంది. వృత్తిపరంగానే కాకుండా, వ్యక్తిగతంగానూ ఎంతో తృప్తినిస్తున్న ప్రయాణమిది. మొన్న షో చేస్తున్నప్పుడు భార్యాభర్తల్ని ఎప్పుడైనా మీరు కలిసి ఇలాంటి ఆటలు ఆడారా? అని అడిగా. పెళ్లిలో ఉంగరాల ఆట ఆడామని, పూలబంతి ఆట ఆడామని చెప్పారు. గెలవాలన్న పట్టుదలతో పాటు, జీవిత భాగస్వామిని గెలిపించాలన్న ప్రేమ, భావన అక్కడ నుంచే మొదలవుతుంది. పెళ్లిలో జీలకర్ర బెల్లం, మూడు ముళ్లు మొదలుకొని మన సంప్రదాయాల్లో ప్రతిదానికీ ఓ బలమైన కారణం ఉంటుంది. 'మనం' షో చూస్తే నవతరానికి అవన్నీ అర్థమయ్యేలా ఉంటాయి.

మీ వ్యక్తిగత జీవితంలో మీ కుటుంబానికి మీరిచ్చే ప్రాధాన్యం ఎంత? 'మనం' తరహాలో మీరంతా ఎప్పుడైనా కలుసుకొంటుంటారా?

ప్రతి పండగకీ అందరూ కలవాల్సిందే. పుట్టినరోజు వేడుకలన్నా సరే అందరం ఒక చోట చేరిపోతుంటాం. మాది ఉమ్మడి కుటుంబం. ఐదుగురం తోబుట్టువులం మేం. ఇంటికి పెద్ద కొడుకుని నేనే.

అలా చూస్తూ ఉండిపోతా!



రాశీ ఖన్నా

రాశీఖన్నా ఏదైనా కొంచెం సృజనాత్మకంగా ఆలోచిస్తుంటుంది. తను స్వతహాగా ఓ రచయిత్రి. తనలో కవితాత్మక భావాలెక్కువ. సూర్యోదయాల్ని, సూర్యాస్తమయాల్ని బాగా ఇష్టపడుతుందట రాశీ. "ఆ ఘడియలంటే నాకు చాలా ఇష్టం. ఉదయం మేల్కొంటున్న సూరీడిని, అస్తమిస్తున్న భాస్కరుడ్ని చూడడం అంటే చాలా ఇష్టం. ఆ సమయంలో మనసు చాలా ప్రశాంతంగా ఉంటుంది" అని చెప్పుకొచ్చింది. ఇబ్బంది పెట్టే అలవాట్ల గురించి మాట్లాడుతూ... "నా చుట్టూ ఉన్న వాతావరణం ఎప్పుడూ శుభ్రంగా ఉండాలని భావిస్తా. ఎక్కడ ఏ చిన్న లోటుపాట్లున్నా సహించలేను. ఆ సమయంలో పక్కన ఎవరున్నా అరిచేస్తా. ఈ అలవాటు మంచిదే.. కానీ నావల్ల ఇతరులు ఇబ్బంది పడుతుంటారు. కానీ మానుకోలేకపోతున్నా" అంది.

పంచ్ డైలాగ్

ఐస్ లాగా కరిగిపోయే ఐశ్వర్యం కన్నా, మాటలా మిగిలిపోయే మంచితనం గొప్పది.

చిత్రం: శివరామరాజు - పంపినవారు: ఎస్. మాధవనాయుడు, బెంగళూరు


చిరునామా: సినిమా డెస్క్, ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, హైదరాబాద్ - 501512
మెయిల్ ఐడీ: cinema@eenadu.net

ఆస్కార్ బరి

అరవైల అనుభవమా? ఇరవైల ఉత్సాహమా?

ప్రపంచ సినిమా ప్రియులకు కన్నుల పండగలాంటి ఆస్కార్ వేడుకకు త్వరలోనే తెరలేవనుంది. మార్చి 4న 90వ ఆస్కార్ పురస్కార సంబరాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఆ రోజే ఆస్కార్ పురస్కార ప్రతిమను గర్వంగా ముద్దాడబోయే విజేతలెవరో తెలుస్తుంది. ఈసారి ఉత్తమ నటుడి విభాగంలో విచిత్రమైన పోటీ నెలకొంది. ఆరు పదులు దాటిన కాకలు తీరిన ముగ్గురు నటులతో, వారి అనుభవమంత వయసు కూడా లేని ఇద్దరు కుర్రాళ్లు పోటీపడబోతున్నారు. అరవైల్లోని అనుభవమా? ఇరవైల్లోని ఉత్సాహమా? ఏది ఆస్కార్‌ను అందుకుంటుందన్న చర్చ ఆసక్తికరంగా మారింది. ఆ నటుల సంగతేంటో చూద్దామా.

గ్యారీ ఓల్డ్ మ్యాన్



గతేడాది 'డార్కెస్ట్ అవర్' విడుదలైనప్పట్నుంచీ ఆ సినిమా కన్నా అందులో ప్రధాన పాత్రలో నటించిన నటుడి గురించే ఎక్కువగా మాట్లాడుకుంటున్నారు. బ్రిటిష్ మాజీ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ పాత్రకు జీవం పోశాడంటూ సినీ అభిమానులు, విమర్శకుల ప్రశంసలు అందుకుంటున్న ఆ నటుడే గ్యారీ ఓల్డ్ మ్యాన్. ఏళ్ల తరబడి చర్చిల్‌పై పరిశోధన చేసి పాత్రలో లీనమవడం వల్లే అంత మంచి ప్రదర్శన ఇవ్వగలిగానని చెప్పాడు ఓల్డ్‌మ్యాన్. 60 ఏళ్ల ఈ బ్రిటిష్ నటుడు తన అభినయంతో 'డార్కెస్ట్ అవర్' చిత్రానికిగానూ ఇప్పటికే ప్రతిష్ఠాత్మక గోల్డెన్ గ్లోబ్, బాఫ్టా, స్క్రీన్ యాక్టర్స్ గిల్డ్ పురస్కారాలు అందుకున్నాడు. దీంతో ఆస్కార్ బరిలో హాట్ ఫేవరట్‌గా నిలిచాడు. ఈయన 2012లో 'టింకర్ టైలర్ సోల్జర్ స్పై' చిత్రంతో తొలిసారి ఆస్కార్ ఉత్తమ నటుడి నామినేషన్ అందుకున్నాడు. అయితే అప్పుడు పురస్కారం దక్కలేదు. ఇప్పుడు రెండో సారి ఆస్కార్ కోసం పోటీపడుతున్న ఓల్డ్ మ్యాన్‌కు పురస్కారం ఖాయమని విమర్శకులు అంటున్నారు.

డేనియల్ కలూయ



ఆస్కార్ బరిలో నిలిచిన హారర్ చిత్రం 'గెటవుట్'తో ఉత్తమ నటుడిగా పోటీపడుతున్నాడు 29 ఏళ్ల ఉగాండా-బ్రిటిష్‌నటుడు డేనియల్ కలూయ. ప్రియురాలి ఇంట్లో భయానకమైన పరిస్థితుల్లో ఇరుక్కుపోయిన ఓ నల్లజాతి యువకుడిగా కలూయ తన నటనతో ప్రేక్షకులతో పాటు విమర్శకులనూ మెప్పించాడు. అందుకే ఆయనకు ఆస్కార్‌తో పాటు గోల్డెన్ గ్లోబ్, బాఫ్టాల్లో ఉత్తమ నటుడిగా నామినేషన్లు దక్కాయి. ఈ ఏడాదికిగానూ ఆయనకు బాఫ్టా రైజింగ్ స్టార్ అవార్డు దక్కింది. బుల్లితెరపై నటుడిగా రచయితగా కెరీర్ మొదలుపెట్టిన కలూయ 'కిక్ యాస్ 2', 'బ్లాక్ పాంథర్' లాంటి చిత్రాల్లో సహాయ నటుడి పాత్రలతో గుర్తింపు తెచ్చుకుని ఇప్పుడు తొలిసారిగా ఆస్కార్ ఉత్తమ నటుడి నామినేషన్ అందుకున్నారు.

టిమోతీ చలమెట్



22 ఏళ్లకే ఆస్కార్ ఉత్తమ నటుడి పురస్కారం కోసం కాకలు తీరిన నటులతో తలపడుతున్నాడు అమెరికన్ నటుడు టిమోతీ చలమెట్. 'కాల్ మీ బై యువర్ నేమ్' చిత్రానికిగానూ టిమోతీకి తొలి ఆస్కార్ నామినేషన్ లభించింది. తనకన్నా వయసులో పెద్దవాడైన వ్యక్తి పట్ల ఆకర్షణకు గురైన టీనేజీ కుర్రాడిగా టిమోతీ నటించాడు. ఆస్కార్ చరిత్రలో నామినేషన్ అందుకున్న మూడో అతి పిన్న వయస్కుడిగా నిలిచాడు టిమోతీ. ఈ చిత్రానికిగానూ గోల్డెన్ గ్లోబ్, బాఫ్టా, స్క్రీన్ యాక్టర్స్ గిల్డ్ నామినేషన్లు అందుకున్నాడు. లఘు చిత్రాలతో కెరీర్ మొదలుపెట్టి ఆ తర్వాత బుల్లితెరపై పేరుతెచ్చుకుని వెండితెరపై 'ఇంటర్‌స్టెల్లార్', 'లేడీ బర్డ్' లాంటి చిత్రాల్లో సహాయ నటుడి పాత్రల్లో ఆకట్టుకున్నాడు టిమోతీ. మరి అతను తొలి ఆస్కార్ అందుకుంటాడా లేదా అన్నది వేచి చూడాలి.

డెంజిల్ వాషింగ్టన్



ఇప్పటికే రెండు ఆస్కార్ పురస్కారాలు ఆయన ఖాతాలో ఉన్నాయి. 'ట్రైనింగ్ డే'లో అవినీతిపరుడైన పోలీస్ అధికారి పాత్రతో ఉత్తమ నటుడిగా, 'గ్లోరీ' చిత్రంతో ఉత్తమ సహాయ నటుడిగా ఆస్కార్ సాధించారు. ఇప్పుడు 'రోమన్ జె. ఇజ్రాయెల్, ఎస్క్' చిత్రంతో 63 ఏళ్ల వయసులో మరోసారి ఆస్కార్ ఉత్తమ నటుడిగా పోటీపడుతున్నాడు. ఆయనే ఆఫ్రికన్ అమెరికన్ నటుడు డెంజిల్ వాషింగ్టన్. ఈ చిత్రంలో ఆదర్శ భావాలతో చిక్కుల్లో పడే ఓ న్యాయవాదిగా డెంజిల్ నటన ఆకట్టుకుంది. నిజ జీవిత పాత్రలు చేయడంతో స్పెషలిస్టుగా పేరుతెచ్చుకున్నాడు డెంజెల్. దక్షిణాఫ్రికాలో వర్ణవివక్షపై పోరాడిన సామాజిక కార్యకర్త స్టీవ్ బికో (క్రై ఫ్రీడం), మానవ హక్కుల కోసం పరితపించిన ముస్లిం మంత్రి మాల్కొల్మ్ ఎక్స్(మాల్‌కొల్మ్ ఎక్స్), బాక్సింగ్ క్రీడాకారుడు రూబిన్ హరికేన్ కార్టర్(ది హరికేన్), కవి, విద్యావేత్త మెల్విన్ బి టాల్సన్(ది గ్రేట్ డిబేటర్స్), డ్రగ్స్ వ్యాపారి ఫ్రాంక్ లూకాస్(అమెరికన్ గ్యాంగ్‌స్టర్)... ఇలా విభిన్నమైన నిజ జీవిత పాత్రలను తనదైన శైలిలో ఆవిష్కరించి మెప్పించాడు డెంజిల్.

డేనియల్ డే లెవిస్



ఇదే నా చివరి చిత్రమంటూ 'ఫాంటమ్ థ్రెడ్' చిత్రీకరణ సమయంలోనే ప్రకటించి ఆశ్చర్యపరిచాడు 60 ఏళ్ల బ్రిటిష్ నటుడు డేనియల్ డే లెవిస్. ఆఖరి చిత్రంతోనూ ఆయన ఆస్కార్ బరిలో పోటీపడనుండటం విశేషం. లేటు వయసులో ప్రేమలో పడిన ఓ ఫ్యాషన్ డిజైనర్‌గా ఆయన అందులో నటించాడు. సినీ చరిత్రలో గొప్ప నటుల్లో ఒకడిగా గుర్తింపు తెచ్చుకున్నారు డేనియల్. ఆస్కార్ చరిత్రలోనూ ఆయనకు అరుదైన రికార్డులున్నాయి. ఉత్తమ నటుడిగా మూడు ఆస్కార్‌లు సాధించి ఆ ఘనత అందుకున్న ఏకైక నటుడిగా నిలిచాడు. 'మై లెఫ్ట్ ఫూట్', 'దేర్ విల్ బి బ్లడ్', 'లింకన్' చిత్రాలతో ఆయన ఉత్తమ నటుడి పురస్కారాలు గెలుచుకున్నారు. మరో రెండు చిత్రాలతోనూ ఉత్తమ నటుడి నామినేషన్లు అందుకున్నారు. పాత్రలను పండించడంలో డేనియల్ శైలే వేరు. సినిమా సినిమాకూ నాలుగైదేళ్లు విరామం తీసుకుని తక్కువ సినిమాలే చేశాడు. దీనికి కారణం ఎంచుకున్న పాత్రల కోసం అన్నివిధాలా సన్నద్ధమవ్వడానికి తగినంత సమయం కోసమే. 2012లో టైమ్ మ్యాగజైన్ డేనియల్‌ను ప్రపంచంలోనే అత్యంత గొప్ప నటుడిగా ఎంపిక చేసింది. ఈసారీ డేనియల్ ఆస్కార్ సాధించి తన రికార్డు బద్దలుకొడతాడేమో చూడాలి.

ఆ రోజుల్లో... సురక్షితంగా!



కార్పొరేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నా... కిరాణాషాపుకెళ్లి శానిటరీ న్యాప్‌కిన్ తెచ్చుకోవాలంటే మొహమాటం... ఇంటి ఆడపిల్లకు నెలసరి వచ్చిందని భర్తతోనూ, కొడుకుతోనూ చెప్పాలంటే ఆ తల్లికి బిడియం... అప్పటివరకూ అల్లారు ముద్దుగా పెరిగిన ఆ చిట్టితల్లికి రుతుస్రావం తెచ్చిన కొత్త ఆంక్షల భయం... వీటికి తోడు పేదరికం... మూఢనమ్మకాలు తెస్తోన్న ముప్పు అమ్మతనానికే శాపం. అలాంటివారికి మనం చెబుదాం. నెలసరి అనేది ఓ మూఢనమ్మకం కాదు... జీవితంలో భాగం. అందుకే అవగాహన పెంచి...ఆరోగ్యం పెంపొందే సురక్షితమైన మార్గాలు మీ కోసం....

- **కావ్య కార్పొరేట్ సంస్థ ఉద్యోగిని. నెలసరి సమయంలో పేరున్న, కాస్త ఖరీదైన శానిటరీ న్యాప్‌కిన్లనే వాడుతుంది. కానీ.. కొన్నాళ్లకు ఇన్‌ఫెక్షన్ వచ్చి చికిత్స తీసుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది.**
- **పదకొండేళ్ల రజితది మరో సమస్య. అబ్బాయిలూ, అమ్మాయిలూ కలిసి చదువుకునే పాఠశాల ఆమెది. అక్కడ నెలసరి సమయంలో తరచూ బాత్రూమ్‌కి వెళ్లాల్సి రావడం ఇబ్బందిగా భావించి రోజంతా కదలకుండా కూర్చునేది. చివరకు ఇన్‌ఫెక్షన్ల బారిన పడి ఆర్నెల్లు మంచానికే పరిమితం అయ్యింది.**
- **లక్ష్మి వయసు ఇరవై ఏళ్లు. ఆమెది విశాఖ మన్యంలోని ఓ మారుమూల గిరిజన గ్రామం... చిరిగిన రెండు జతల దుస్తులే ఆమె శరీరానికి రక్షణ. నెలసరి వస్తే పాత వస్త్రాలు కూడా వాడలేని పరిస్థితి. దాంతో న్యూస్‌పేపర్లూ, ప్లాస్టిక్ కవర్లే ఆమెకు ఆధారం. దాంతో ఇన్‌ఫెక్షన్లు చుట్టుముట్టి గర్భాశయం తీసేయాల్సిన పరిస్థితి వచ్చింది.**

అమ్మాయిలు అంతరిక్షంలోకి దూసుకుపోతున్నారు. కంప్యూటర్లతో కుస్తీపడుతున్నారు. మగవారికి దీటుగా తమ సత్తా చూపుతున్నారు... ఇలా ఎన్ని చెప్పుకున్నా! అదంతా నాణానికి ఒకవైపే. వ్యక్తిగత ఆరోగ్యంపై అవగాహన ఉండటంలేదు. కనీసం నెలసరి సమయంలో శానిటరీ న్యాప్‌కిన్ల వాడకం తెలియక అనారోగ్యాల బారిన పడుతున్నారు. గంటల తరబడి పాతవస్త్రం లేదా ఒకే న్యాప్‌కిన్‌ని వాడేస్తుంటారు.

రంపపుపోటు కూడా...

కౌమార దశలోని హార్మోన్లు మానసికంగానే కాదు, శారీరకంగానూ మార్పు తెస్తాయి. అలాంటి దశలో రుతుస్రావం మొదలయ్యిందంటే ఆ ఆడపిల్లకు పునరుత్పాదక శక్తి వచ్చినట్లే. అంటే అది అమ్మతనానికి సంకేతం. ఇది శారీరకంగా జరిగే మార్పే కావచ్చు కానీ... ఆరోగ్యకరంగా మంది దాన్నో పాపంగా పరిగణిస్తున్నారు. దాంతో అమ్మాయిలు సిగ్గు విడిచి నాతోటి సమస్య అని చెప్పుకోలేరు. చాలా పొదుపుగా శానిటరీ న్యాప్‌కిన్లు వాడేవారు కొందరయితే.. ప్రత్యామ్నాయంగా పాత వస్త్రాలు ఎంచుకుంటూరు మరికొందరు. ఆ స్తోమత కూడా లేక ఆకులూ, కాగితాలూ, రంపపు పొట్టూ, గోనె సంచులూ, న్యూస్‌పేపర్లూ వంటివి ఉపయోగించే అభాగ్యులూ ఇంకా ఉండటం శోచనీయం. ఇదే అనారోగ్యాలకు మూలం. ఈ పద్ధతుల కొనసాగింపు అవగాహన లేకపోవడమా? మూఢనమ్మకమా? మరి ఈ సమస్యకు ఎలా అడ్డుకట్ట వేయాలి?

కొన్నాళ్ల క్రితం ఎ.సి నీల్సన్ సంస్థ, ప్లాన్ ఇండియా రాష్ట్రాల వారీగా నిర్వహించిన ఓ అధ్యయనం ప్రకారం... మనదేశంలో సుమారు మూడువందల మిలియన్ల మహిళలు ప్రతినెలా రుతుస్రావం అవుతోంటే వారిలో కేవలం పన్నెండు శాతం మంది మాత్రమే శానిటరీ న్యాప్‌కిన్లు వాడుతున్నారట. ఓ అంచనా ప్రకారం ఒక్కో ఆడపిల్లకూ నెలసరి సమయంలో ఎనిమిది నుంచి పన్నెండు ప్యాడ్లు అవసరం అవుతాయి. ఆ లెక్కన చూస్తే ఏడాదికి రెండువేల రూపాయల వరకూ ఖర్చుపెట్టాల్సిన పరిస్థితి. ఒక వేళ ఒకే ఇంట్లో నెలసరి వచ్చే మహిళలు ఇద్దరు ముగ్గురు ఉంటే ఆ ఖర్చు మరింత ఎక్కువ. రోజంతా కష్టపడితే కానీ ఇంటిల్లిపాదికీ కడుపునిండని బతుకుల్లో వీటికి అదనంగా ఖర్చుపెట్టే పరిస్థితి ఎలా ఉంటుంది. అందుకే జీవన స్థితిగతులు మారాయని మనమెంతగా చెప్పుకున్నా చాలామంది ఆడపిల్లలు శానిటరీ న్యాప్‌కిన్‌ల వాడకం మీదా దృష్టిపెట్టలేకపోతున్నారు.

– స్వాతి కొరపాటి

భయం వదిలేయండి..!

- విద్యార్థులూ, ఉద్యోగినులూ సరైన మరుగుదొడ్లు లేక, నలుగురి ముందూ లేచి తరచూ బాత్రూమ్‌కి వెళ్లాల్సి వస్తుందనే భయంతో ప్యాడ్‌లను మార్చరు. కానీ కనీసం మూడు నాలుగు గంటలకోసారైనా తప్పనిసరిగా ప్యాడ్ మార్చుకోవాలి.
- శానిటరీ న్యాప్‌కిన్లు కొనలేక చాలామంది పాత వస్త్రాలను వాడుతుంటారు. వాటికి ప్రత్యామ్నాయం క్లాత్ ప్యాడ్స్ అనుకుంటారు. అధికరక్తస్రావం ఉన్నవారికి ఇవి శ్రేయస్కరం కాదు. ఇవి రక్తస్రావాన్ని సరిగా పీల్చుకోలేవు. వీటిని పరిశుభ్రంగా ఉంచుకోవడం కూడా కష్టమే.

అంతేకాదు వీటిని ఎక్కువకాలం వాడితే వైట్ డిశ్చార్జ్ అవుతుంది. పెల్విక్ ఇన్ఫెక్షన్లు వస్తాయి. బ్యాక్టీరియల్ వెజైనోసిస్, పెల్విక్ ఇన్‌ఫ్లమేటరీ డిసీజ్ (పీఐడీ), విపరీతమైన రక్తస్రావం, పునరుత్పత్తి సామర్థ్యం తగ్గిపోవడంలాంటి సమస్యలు వస్తాయి.

- శానిటరీ న్యాప్‌కిన్‌లకు బదులుగా టాంపన్‌లకు ప్రాధాన్యం ఇస్తున్నారు కొందరు. వీటిని బ్యాండేజ్ క్లాత్‌తో తయారు చేస్తారు. వీటి వల్ల టాక్సిక్ షాక్ సిండ్రోమ్ ఏర్పడుతుంది. దీన్ని ఉపయోగించడంలో అవగాహన లేకపోతే పెల్విక్ సంబంధిత సమస్యలు ఎదురవుతాయి.
- మరో ప్రత్యామ్నాయంగా రీయూజబుల్ కప్పులను ఎంచుకుంటున్నారు. కానీ వీటి వాడకంపై పూర్తి అవగాహన ఉండాలి. లేదంటే ఇన్ఫెక్షన్లు ఉన్నప్పుడు అవి గర్భాశయానికీ సోకే ప్రమాదం ఉంది.

ఇవి మార్కెట్లో తక్కువగా లభిస్తున్నప్పటికీ బయోడీగ్రేడబుల్ శానిటరీ న్యాప్‌కిన్లని వాడటమే మేలు. అలానే డయాక్సిన్ లేని డిస్పోజబుల్ ప్యాడ్‌లను చూసి ఎంచుకోవాలి.



డాక్టర్ ఎం. పల్లవి ప్రసాద్, గైనకాలజిస్ట్

ఇవి కూడా నిత్యావసరమే...

ఈ మధ్యకాలంలో శానిటరీ న్యాప్‌కిన్ల వాడకంపై కాస్త అవగాహన పెరిగింది కానీ ఇప్పటికీ సమస్య మూలం అలానే ఉంది. కేవలం అమ్మాయిలు నెలసరి సమయంలో ఇబ్బందులు లేకుండా ఉండాలంటే...స్కూళ్లలో, కాలేజీల్లో శానిటరీ న్యాప్‌కిన్‌లు అందుబాటులో ఉంటే సరిపోదు. మరుగుదొడ్లూ అందుబాటులో ఉండాలి. అవి పరిశుభ్రంగా ఉండాలి. ప్రాథమిక అవసరాల్లో తిండీ, బట్టా ఎంత ముఖ్యమో... శానిటరీ న్యాప్‌కిన్లూ అంతే అవసరం అనే చైతన్యం రావాలి. అంతేకాదు బాలలహక్కుల చట్టం ప్రకారం ప్రొటెక్షన్ ఫ్రమ్ డిసీజెస్ రైట్ ఉంది. దీని ప్రకారం చూసినా పద్దెనిమిదేళ్లలోపు వారికి నెలసరి ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి. వారిని వ్యాధుల నుంచి రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



పి.శ్యామలా దేవి, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్, హైదరాబాద్

గైర్హాజరీకి అదే కారణం...

గ్రామీణ, పట్టణ పేద పిల్లల విద్యకోసం ప్యూర్ ఆన్‌లైన్ అనే సేవా సంస్థను ఏర్పాటు చేశాం. ఆ క్రమంలోనే ప్రభుత్వ పాఠశాలల్లో ఆడపిల్లలు తరచూ గైర్హాజరు అవ్వడానికి కారణం నెలసరి అని అర్థమయ్యింది. ఆ సమస్య నుంచి తప్పించుకోవడానికి పాఠశాలకి రాకపోవడమే కాదు దాన్ని అడ్డుకోవడానికి మందులూ విరివిగా వాడేస్తున్నారని తెలిసింది. అందుకే వారికి అవగాహన అవసరం అనిపించింది. నెలసరి పరిశుభ్రత, శానిటరీ న్యాప్‌కిన్‌ల వాడకంపై రెండు తెలుగు రాష్ట్రాల్లో అవగాహన తీసుకురావాలనుకున్నాం. ప్యూర్‌ఫెమ్మీ పేరుతో విభాగాన్ని ఏర్పాటు చేశాం. తరగతుల వారీగా రుతుస్రావం గురించి, శరీరంలో వచ్చే మార్పులూ, శానిటరీ న్యాప్‌కిన్‌లు వాడకం, మూఢనమ్మకాలూ, పరిశుభ్రత వంటివాటిపై అవగాహన కల్పిస్తాం. అంతేకాదు... ప్యూర్‌ఫెమ్మీ ద్వారా సుమారు ఇరవై ఆరువేల మంది ఆడపిల్లలకు బయోడీగ్రేడబుల్ శానిటరీ ప్యాడ్స్ అందించగలుగుతున్నాం.



-శైల తాళ్లూరి, ప్యూర్‌ఫెమ్మీ నిర్వాహకురాలు

అవగాహన పెరిగింది...

స్కూల్లో ప్రతి ఏడాది మొదట్లో ఆశావర్కర్లు వచ్చి నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చెబుతుంటారు. ఆ తరువాత అమ్మాయిలకు వచ్చే సందేహాలకు కూడా సమాధానాలిస్తారు. అందరి ముందు అడగలేని వారు తమ ప్రశ్నల్ని రాసి స్కూల్లో పెట్టిన డ్రాప్ బాక్సులో వేసేలా చూస్తాం. ఆ తరువాత ఆ సందేహాలకు మేమే సమాధానాలిస్తాం. అమ్మాయిలకు కావాల్సిన ప్యాడ్‌లను స్కూల్‌లో కూడా అందుబాటులో ఉంచుతాం. ఎప్పటికప్పుడు ఆ సమయంలో పాటించాల్సిన వ్యక్తిగత శుభ్రత కోసం తరచూ తరగతులు కూడా తీసుకుంటాం.



- పాలాది శైలజ, టీచర్
పూడూరు, మేడ్చల్ జిల్లా

డెబ్బైరెండు పాఠశాలల్లో...

డీఆర్‌డీఏ సెర్ప్ తరఫున నల్గొండ జిల్లాలో మహిళల ఆరోగ్యం- పోషకాహారం అనే అంశాలపై పనిచేస్తున్న సమయంలో ఆడపిల్లలు నెలసరి సమయంలో పడుతున్న ఇబ్బందులు మా దృష్టికి వచ్చాయి. కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ సాయంతో వివిధ కార్పొరేట్ సంస్థల సీఎస్ఆర్ నిధులతో సుమారు 72 ప్రభుత్వ పాఠశాలలకు అతితక్కువ ధరకు శానిటరీ న్యాప్‌కిన్‌లను అందిస్తున్నాం. వాటితో పాటు స్వచ్ఛభారత్ విభాగం తరఫున మరుగుదొడ్లలో చెత్తబుట్టలూ, న్యాప్‌కిన్‌లను బూడిద చేసే యంత్రాలనూ అందించాం.

- అరుణ్ కుమార్
నల్గొండ డీఆర్‌డీఏ, ప్రాజెక్ట్ మేనేజర్

వసుంధర వంటల పోటీ!



మీరు చక్కగా వంట చేయగలుగుతారా? నోరూరించే పదార్థాలను చకచకా చేయడంలో సమర్థులా... అయితే రానున్న మహిళా దినోత్సవం సందర్భంగా **'ఈనాడు - వసుంధర'** మీకు ఆహ్వానం పలుకుతోంది. తక్కువ నూనె, ఉప్పు వాడుతూ నోరూరించే పదార్థాలు మాకు చేసి పంపండి. చిరుతిళ్లు, అల్పాహారాలు, కూరలూ, జంక్‌ఫుడ్.. ఇలా ఏవయినా సరే మాకు పంపొచ్చు. మీరు చేయాల్సిందల్లా.. వంటను చేసి వీడియో తీసి, మాకు వాట్సాప్ చేయడం, ఆ పదార్థాల వివరాలను తెలియజేయడం. మీ వంటల **వీడియోలను పంపించాల్సిన చివరితేదీ.. 04.3.2018.** ఇక, వీడియోలు పంపించాల్సిన వాట్సాప్ నంబరు **9121167517**.

ఎలా పంపాలంటే..

- మీ పేరు, ఫొటో, ఊరు వివరాలు.
- వంటకం పేరు..
- పదార్థం వీడియో!

మొదటి ఐదుగురు విజేతలకు బహుమతులు ఉంటాయి. ఇంకెందుకాలస్యం! ప్రయత్నించండి మరి.

బంగారం-వెండి

26న ముగింపు-క్రితం

	ముగింపు	క్రితం
హైదరాబాద్		
బంగారం (24క్యా)	31,640	31,500
ఆర్నమెంట్	29,550	29,210
వెండి (కిలో)	39,740	39,500
విజయవాడ		
బంగారం (24క్యా)	31,560	31,400
ఆర్నమెంట్	29,300	29,200
వెండి (కిలో)	40,000	39,700
ప్రొద్దుటూరు		
బంగారం (24క్యా)	31,500	31,450
ఆర్నమెంట్	29,150	29,090
వెండి (కిలో)	39,900	39,600
రాజమండ్రి		
బంగారం (24క్యా)	31,300	31,240
ఆర్నమెంట్	29,270	29,210
వెండి (కిలో)	39,200	38,900
విశాఖపట్నం		
బంగారం (24క్యా)	31,410	31,410
ఆర్నమెంట్	29,210	29,210
వెండి (కిలో)	39,900	39,900
తమిళనాడు		
బంగారం ఆర్నమెంట్ (గ్రా)	2,927	2,921
వెండి (గ్రా)	41.70	41.50

(రూ. లలో)

పొద్దుతిరుగుడు గింజలు ఎందుకంటే!



మన శరీరానికి కావాల్సిన పోషకాల్లో విటమిన్ - ఇ కూడా ఒకటి. ఇది రోగనిరోధక శక్తిని మెరుగుపరచడమే కాదు, గుండె సంబంధిత వ్యాధులు రాకుండా కాపాడుతుంది. రోజుకు కనీసం 15 మిల్లీగ్రాముల విటమిన్- ఇ ను తప్పకుండా తీసుకోవాలి. ఇది ఎక్కువ మోతాదులో లభించే ఆహార పదార్థాలేంటో ఒకసారి చూద్దాం.

- గింజల్లో విటమిన్-ఇ పుష్కలంగా ఉంటుంది. ముఖ్యంగా బాదంలో ఈ పోషకం ఎక్కువ. రోజూ నాలుగైదు బాదం తీసుకుంటే చాలు. అలాగే వంద గ్రాముల టోఫు.. అంటే సోయా పాలతో చేసిన పనీర్‌లో 5 మిల్లీగ్రాముల విటమిన్-ఇ ఉంటుంది. ఇది తినడం ఇష్టం లేని వారు తీపి పదార్థాల్లో దీన్ని చేర్చుకోవచ్చు.
- రోజూ రెండు పూటలా ఆకుకూర తింటే మన శరీరానికి కావల్సిన విటమిన్-ఇ లో 10 నుంచి 15 శాతం అందినట్లే. ఆకుపచ్చ రంగులో ఉండే కూరగాయలూ, ఆకుకూరల్లో ఇది ఎక్కువ మోతాదులో లభిస్తుంది. ముప్పై గ్రాముల పాలకూర నుంచి 0.6 మిల్లీగ్రాముల విటమిన్-ఇ దొరుకుతుంది.
- పావుకప్పు టొమాటో గుజ్జు నుంచి 3 గ్రాముల విటమిన్-ఇ దొరుకుతుంది. పచ్చి టొమాటోలు తినలేకపోతే ఎండిబెట్టిన ఒరుగూ లేదా టొమాటో గుజ్జు... ఇలా ఏదో రకంగా తీసుకోవాలి.
- పొద్దు తిరుగుడు పువ్వు గింజల్లో ఇది మెండుగా ఉంటుంది. 45 గ్రాముల గింజల్లో 15 మిల్లీగ్రాముల విటమిన్-ఇ ఉంటుంది. వీటిలో ఎక్కువగా ఉండే యాంటిఆక్సిడెంట్లు గుండె సంబంధిత వ్యాధులు రాకుండా కాపాడతాయి. ఈ గింజల్ని నేరుగా తినడం ఇష్టం లేకపోతే సలాడ్లూ, సూపుల్లో వేసుకోవచ్చు.


ఉద్యోగం చేయడు... రోజూ కొడతాడు

? మా పిన్ని కూతురికి చిన్నవయసులోనే పెళ్లయ్యింది. ఆమెకు ముగ్గురు అబ్బాయిలు. మా చెల్లి భర్త రోజూ తాగి వచ్చి కొడుతున్నాడట. ఆ బాధ భరించలేక కొన్నాళ్లు పుట్టింటికి వచ్చేసింది. పెద్ద మనుషుల రాజీతో తిరిగి ఇంటికి వెళ్లినా కొన్నాళ్లకు పరిస్థితి మామూలే. పైగా ఈ మధ్య అతడు విపరీతంగా తాగుతుండటంతో షుగర్ స్థాయిలు పెరిగిపోయాయి. దాంతో వారం రోజులు ఆస్పత్రిలో, వారం ఇంట్లో... ఉంటున్నాడు. ఆమె పనిచేస్తేనే కానీ రోజు గడవని పరిస్థితి ఆ కుటుంబానిది. అత్తామామలు వారి కొడుకు చేష్టలకు భయపడి దూరంగా ఉంటున్నారు. ఇప్పుడు ఏం చేయాలో మా చెల్లికి అర్థంకావడంలేదు.

- ఓ సోదరి, హైదరాబాద్

✔ మీ చెల్లి... విడాకులు తీసుకోవచ్చు లేదంటే గృహహింస చట్టం కింద ప్రొటెక్షన్ ఆర్డర్ కూడా ప్రయత్నించొచ్చు. మీ చెల్లి భర్త ఏమీ సంపాదించకుండా బాధపెడుతుంటే ఆయన మీద హిందూ వివాహచట్టం సెక్షన్ 13(1) క్రూరత్వం కింద విడాకులు కోరవచ్చు. అందుకు మీకు దగ్గర్లోని కుటుంబ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసుకోవచ్చు. ఆయన నుంచి వెంటనే రక్షణ కావాలంటే ఆ విడాకుల పిటీషన్‌తో పాటు ఇకపై ఆమె జీవితంలోకి అతడు రాకుండా ఇంజంక్షన్ ఆర్డర్‌ని కోర్టునుంచి కోరవచ్చు. కానీ కోర్టులు భార్యాభర్తల మధ్య ఇంజంక్షన్ ఆర్డరు ఇవ్వడానికి ఆలోచిస్తాయి. దానికి అనుగుణంగా చాలా సాక్ష్యాలు చూపించాల్సి ఉంటుంది. మీ చెల్లి ఆమె భర్త చేతిలో దెబ్బలు తిన్నప్పుడు చేయించుకున్న చికిత్స వివరాలు కావొచ్చు. ఆ సందర్భంలో తీసిన ఫొటోలు, వీడియోలూ, పిల్లలు చెప్పే సాక్ష్యాలు వంటివి ఏమున్నా కోర్టుకి సమర్పించాల్సి ఉంటుంది. అలానే ఆమె అతడి వల్ల భరించలేని హింసకి గురవుతున్నప్పుడు ముందుగా క్రిమినల్ కంప్లయింట్ చేయడం అవసరం. ఆ ఫిర్యాదు ఆధారంగా వారు అతణ్ని పిలిపించి మాట్లాడటానికి అవకాశం ఉంటుంది. లేదా హెచ్చరించొచ్చు కూడా. అయితే విడాకులు తీసుకోకుండా అతన్ని ఇంట్లో నుంచి బయటకి పంపించడానికి అవకాశం లేదు. కాబట్టి విడాకులు తీసుకోవడానికి గట్టి ప్రయత్నం చేయాల్సి ఉంటుంది. అయినా అవేవీ ఫలించనప్పుడు అతను హింసిస్తున్నాడని కోర్టులో ఒక ప్రైవేట్ ఫిర్యాదు కూడా దాఖలు చేయొచ్చు. ఒకవేళ విడాకులు ఇష్టం లేదనుకుంటే గృహహింస చట్టం ప్రకారం రక్షణ కోరుతూ ఉత్తర్వుల కోసం కోర్టుని కోరవచ్చు. అతని హింసాత్మక ప్రవృత్తి గురించి కోర్టువారికి తెలిపి అతనిని అరెస్ట్ చేయించడానికి ప్రయత్నించొచ్చు. వీటిన్నింటికీ మీకు ఆర్థిక స్థోమత లేకపోతే మీ దగ్గరలోని న్యాయసేవా సహాయ అధికారిని సంప్రదించడం ద్వారా న్యాయ సహాయం కూడా పొందవచ్చు.

డియర్ వసుంధర



జి. వరలక్ష్మి
న్యాయవాది

ఒత్తిడిని వదిలేయండి



ఈ రోజుల్లో భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగం చేయడం తప్పనిసరి అయిపోయింది. చేస్తున్న ఉద్యోగాన్నీ, ఇంటిని బ్యాలెన్స్ చేసుకోవడం ఇద్దరికీ కత్తి మీద సాములా తయారైంది. పని వాతావరణంలోని ఒత్తిడి మీ బంధాలను బలహీనపరచకుండా ఉండాలంటే ఏం చేయాలో చూద్దాం!

- ఆఫీస్‌లో పని ఎక్కువైందనో, సహోద్యోగి ఏదో అన్నాడనో, బాస్ తిట్టాడనో... ఇలా కారణాలు ఏవైనా ఆ కోపం, నిర్లిప్తతా, ఆవేశాన్ని భాగస్వామిపై చూపకూడదు. వాటన్నింటికీ తనే కారణం అని అనకూడదు. ఇలా చేస్తుంటే మీ మధ్య దూరం పెరిగే ప్రమాదం ఉంది.
- మీకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు దాని గురించి నేరుగా మీ భాగస్వామితో చర్చించండి. విషయాన్ని వివరించండి. మీరు పడుతున్న ఇబ్బందిని అర్థమయ్యేలా చెప్పండి. అప్పుడే సమస్య గురించి తనకూ తెలుస్తుంది. భావోద్వేగాలను నియంత్రించుకోవడం మంచిదే. అయితే చెప్పాల్సిన సమయంలో చెప్పకుండా మీలో మీరు అదిమిపెట్టుకుంటే అది మీ ఆరోగ్యానికే మంచిది కాదు.
- ఆఫీస్‌నుంచి ఇంటికి వచ్చిన తరువాత మీకంటూ కొంత సమయం కేటాయించుకోండి. ఆ సమయంలో విశ్రాంతి తీసుకోవాలి. లేదా మర్నాటికి అవసరమైన ప్రణాళిక వేసుకోవాలి.
- వారాంతపు సెలవును మొత్తం మీ భాగస్వామికే కేటాయించాలి. అత్యవసరమైన, ముఖ్యమైన మెయిళ్లు తప్ప ఇతర చాటింగ్‌లకు దూరంగా ఉండాలి. బయటి ఫోన్లను కూడా ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిది. కాబట్టి వీలైనంతవరకూ ఫోను వినియోగాన్ని తగ్గించాలనే నియమాన్ని పెట్టుకోవాలి.
- ఈ పని ఒత్తిడి ప్రతికూల ప్రభావం వల్ల మీ బంధం బలహీనపడుతుంటే జాగ్రత్తపడండి. మీ దగ్గర బంధువుల వద్దో లేదా ఫ్యామిలీ కౌన్సెలర్‌నో కలిసి మీ సమస్యకు పరిష్కారాన్ని కనుక్కోండి. దాన్ని మించి తీవ్రత ఉన్నప్పుడు తప్పనిసరిగా సైకాలజిస్టుని కలవడం కూడా మంచిదే.

ఇరవై రూపాయల నుంచి ఏడుకోట్ల దాకా



భర్త ప్రాణం కోసం యముడిని సావిత్రి వెంటాడితే, గ్రామ కామందుకు భయపడి పారిపోయిన భర్తలను తిరిగి రప్పించుకోవడానికి ఈ మహిళలు పెద్ద పోరాటమే చేశారు. అప్పులపాలై, ఛిన్నాభిన్నమైన తమ కుటుంబాలను తిరిగి ఓ చోట చేర్చుకున్నారు. ఉమ్మడి వ్యవసాయంతో కొండలాంటి అప్పును వడ్డీతో సహా తీర్చారు. తమ భూములను సొంతం చేసుకోవడమే కాదు, దూరమైన భర్తలను గ్రామానికి రప్పించుకున్నారు. ఈ పోరాటంలో గ్రామ మహిళలకు నేతృత్వం వహించింది చందా మౌర్య . ఆమె అనుభవాలను వసుంధరతో పంచుకున్నారిలా...



బాగా చదువుకోవడం, ఉన్నతోద్యోగాలు సాధించడం.. వంటివన్నీ విజయాలే. కానీ మేం సాధించిన విజయం మా జీవితాలకో మలుపు. అప్పులు తీర్చలేక ఊరొదిలి వెళ్లిపోయిన మా భర్తల్ని తిరిగి ఊరు రప్పించాలనుకున్నాం. అనుకున్నది సాధించాం. ఇంతకన్నా పెద్ద గెలుపు ఇంకేం ఉంటుంది. దాదాపు ఎనిమిదేళ్ల క్రితం 20 రూపాయల జీతానికి బానిసలుగా బతికిన మేమే, ఇప్పుడు నెలకు తలా 15 వేల రూపాయలు సంపాదించుకుంటున్నాం. ప్రస్తుతం మా గ్రామ మహిళా బృందాల టర్నోవరు ఏడాదికి ఏడు కోట్ల రూపాయలు. మాది ఉత్తరప్రదేశ్, వారణాసి జిల్లా, గోరా గ్రామం. మా అందరికీ చిన్న చిన్న కమతాలుండేవి. అయితే వ్యవసాయానికి పెట్టుబడి కావాలన్నా, ఎవరికైనా జబ్బు చేసినా మా ఊరి కామందు మహాదేవే ఆధారం. వేలిముద్ర వేయించుకుని అప్పు ఇచ్చి, దానికి చక్రవడ్డీ, బారువడ్డీ వేసి, గోరంత అప్పును కొండంత చేసేవాడు. అప్పు ఓ పట్టాన తీరేది కాదు. దాంతో మా భూముల్ని లాక్కునేవాడు. అలా మా పొలాల్లో మేమే కూలీలయ్యాం. ఊరంతా ఇదే పరిస్థితి. నెలకు 20 రూపాయల జీతంతో ఆయన దగ్గరే పనిచేయాల్సిన పరిస్థితి. ఆ డబ్బు తిండికే సరిపోదు. ఇక అప్పెలా తీరుస్తాం. పైగా వడ్డీ అంటే తరచూ వేధింపులు. ఇళ్లు స్వాధీనం చేసుకుంటానని, ప్రాణం తీస్తానని బెదిరింపులు. దాంతో మా ఊళ్లోని మగవాళ్లంతా ఊరు వదిలి పారిపోయారు. మగదిక్కు లేకుండా పిల్లల్ని పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ అనాథలుగా రోజులు గడిపాం.

పదిహేను మంది కలిసి..

ఎన్నాళ్లిలా బానిసల్లా ఉండాలనుకునేదాన్ని. మా ఊళ్లోని మహిళలందరితో మాట్లాడా. అందరం కలిసి ఏదయినా చేద్దామని చెప్పా. 15 మంది మహిళలం కలిసి ఓ బృందంగా ఏర్పడ్డాం. తలా 20 నుంచి 30 రూపాయలు చొప్పున పోగేస్తే మొత్తం వెయ్యి రూపాయలు జమయ్యాయి. మా భూముల్లో ఓ చిన్న భూమిని, ఏడాదికి పదివేల రూపాయలు అద్దె కట్టేలా మహాదేవ్‌ను ఒప్పించాం. ఆ డబ్బులే పెట్టుబడి పెట్టి బంతిపూల పంటను వేశాం. మాతోపాటు మా పిల్లలు కూడా రాత్రీ, పగలూ తేడాలేకుండా పనిచేసేవారు. పంట చేతికొచ్చాక మా దగ్గర్లోని బజారులో అమ్మి, ఆ నగదును ఓ చోట పొదుపు చేశాం. ఆ తరువాత అక్కడితో ఆగిపోలేదు. కూరగాయలూ, పండ్లు కూడా సాగు చేయడం మొదలుపెట్టాం. మాకు వచ్చిన ఆదాయంలో అప్పుడప్పుడూ వెయ్యి, రెండువేల రూపాయల్ని అప్పు తీరిస్తే, వడ్డీ పెరిగిందంటూ భయపెట్టేవాడు. అందుకే ఆలోచించాం. డబ్బు ఎక్కువగా పోగుచేసి, అప్పు తీర్చాలనుకున్నాం. రోజులు గడిచేకొద్దీ బృందాల సంఖ్య పెరిగింది. ఇప్పుడు మొత్తం 40 బృందాలయ్యాయి. పంటలూ పెరిగాయి. ఒక్కో బృందం ఒక్కో పనిచేసేవారు. మేం అమ్మిన ప్రతి పంట తాలూకు డబ్బును జమచేసి, పుస్తకంలో పక్కాగా రాసుకునేవాళ్లం. కడుపు కట్టుకుని ఆరేళ్లు కష్టపడ్డాం. చెప్పానుగా మా లక్ష్యం అదే.

విముక్తిని సాధించాం..

2013 నుంచి కొంచెం కొంచెంగా అప్పు తీర్చడం మొదలుపెట్టి, ఈ మధ్యే పూర్తిచేసాం. మా భూములన్నీ ఇప్పుడు మా సొంతం. ఇప్పటికీ సమష్టిగానే వ్యవసాయం. బృందాల తరఫున నగదును కూడా ఒకే చోట పొదుపు చేస్తాం.. పెళ్లీ, అనారోగ్యం వంటి అదనపు అవసరాలైతే, తక్కువ వడ్డీకి ఆ మొత్తం నుంచే అప్పుగా ఇస్తాం. దీనికోసం ప్రతి బృందం పేరుతో ఆరు నుంచి ఏడు లక్షల రూపాయలు డిపాజిట్ చేశాం. ప్రాణభయంతో పారిపోయిన మా ఊరి మగవాళ్లంతా తిరుగు ముఖం పట్టారు. ఈ మూడేళ్లలో అందరూ వచ్చేశారు. వాళ్లందరికీ మా బృందాల డిపాజిట్ల నుంచి అప్పు ఇచ్చాం. కుట్టు మిషన్లూ, ప్రింటింగ్ మిషన్లు వంటివి ఏర్పాటు చేసిచ్చాం. వాళ్లు కూడా అప్పు తీర్చాలి. ఇప్పుడు ప్రతి మహిళా నెలకు తలా 15 వేల రూపాయలను సంపాదించుకోగలుగుతోంది. పిల్లలను చదివిస్తున్నాం. ప్రస్తుతం మా బృందాల టర్నోవరు ఈ ఏడాది ఏడు కోట్ల రూపాయలకు చేరింది. ఇప్పుడు 230 బృందాలున్నాయి. వాటిలో 42 నేను, మిగతావాటిని మరో ముగ్గురు చూసుకుంటున్నారు. మా ఊరిని ఆదర్శంగా తీసుకుని చుట్టుపక్కలవాళ్లంతా మా దగ్గర శిక్షణ తీసుకుంటున్నారు.

On top of the world అర్థం తెలుసా?

సంతోషంగా, ఆనందంగా ఉన్న పరిస్థితిని ఆంగ్లంలో ఎన్ని రకాలుగానైనా తెలుపవచ్చు. మరి అత్యంత సంతోషంగా ఉన్న స్థితిని ఎలా చెప్పాలి? దాన్ని సమర్థంగా చెప్పే వ్యక్తీకరణ ఒకటి ఉంది. ఉదాహరణల సాయంతో దాన్ని నేర్చుకుందాం!

MODERN ENGLISH USAGE



ఎం. సురేశన్

Govind: Have you met our old class mate Saran? He has been in town for the past two days (మన సహాధ్యాయి శరణ్‌ను కలుసుకున్నావా? గత రెండు రోజులుగా అతను ఊళ్లోనే ఉన్నాడు).

Phaneendra: Yea, I did. He is the same old Saran. No change in him at all, in spite of his being a big cheese (కలుసుకున్నాను. అతను పాత శరణ్‌లాగే ఉన్నాడు. ఇప్పుడతను చాలా ముఖ్యమైన వ్యక్తి అయినా, అతనిలో మార్పేమీ లేదు).

Govind: That is true. He is quite modest. Of course he is on the top of the world because he is now a VIP (అది నిజమే అతను నిగర్వి. అతనిప్పుడు ముఖ్యమైన వ్యక్తిఅవడం వల్ల చాలా సంతోషంగా ఉన్నాడు).

Phaneendra: His brother, however, is on the knife edge. His business is not doing well. Saran is in town specially to help his brother get out of the straits in his business (అతని తమ్ముడు ఇప్పుడు చాలా క్లిష్టపరిస్థితిలో ఉన్నాడు. అతని వ్యాపారంఏమీ బాలేదు. శరణ్ ఇప్పుడు తన తమ్ముడిని క్లిష్టపరిస్థితిలో నుంచి బయట పడేసేందుకే వచ్చాడిక్కడికి).

Govind: Yea. His brother takes too many risks. Last month he escaped from a trying situation by the skin of his teeth. He was very lucky (అవును. అతని తమ్ముడు మరీ ప్రమాదకరమైనపరిస్థితులు తెచ్చుకుంటాడు. క్రితం నెల చాలా ప్రమాదకర పరిస్థితి నుంచి త్రుటిలో తప్పించుకున్నాడు. అదృష్టవంతుడు).

Phaneendra: I am sure Saran will help him get out of the difficult situation. He can use his influence to help his brother (ఈ విపత్కర పరిస్థితి నుంచి తన తమ్ముడు గట్టెక్కడానికి శరణ్ అతనికి సాయం చేస్తాడనుకుంటా. తన పలుకుబడిని ఉపయోగించి తమ్ముడికి సాయం చేస్తాడనుకుంటా).

Govind: They are ideal brothers and help one another in times of difficulty (వాళ్లు ఆదర్శ సోదరులు, కష్టసమయాల్లో ఒకరినొకరు ఆదుకుంటారు).

Phaneendra: That is their good quality (అది వాళ్ల మంచి గుణం).

Now look at the following from the conversation above:

1. A big cheese = An important person (చాలా ముఖ్యమైన వ్యక్తి)

a) Basha: Have you met our class mate Ravindra recently? He occupies an important position in the government (మన సహాధ్యాయి రవీంద్రను కలుసుకున్నావా? ప్రభుత్వంలో అతనికి ప్రముఖమైన స్థితి ఉంది).

Azad: I know that. He is now a big cheese and not easily approachable (నాకు తెలుసది. అయితే ఇప్పుడతను చాలా ప్రముఖ వ్యక్తి. అంత సులభంగా అతన్ని మనం సమీపించలేం).

b) Pandu: Our friend Syam has lost his position, with the fall of his party from power (మన స్నేహితుడు శ్యామ్ పెద్ద పదవిని కోల్పోయాడు, వాళ్ల ప్రభుత్వం అధికారం నుంచి పడిపోవడంతో).

Dasarath: So he is no longer a big cheese then. These things happen you know (అయితే ఇప్పుడతను అంత ప్రముఖ వ్యక్తి కాదన్నమాట. ఇలాంటివి జరుగుతూనే ఉంటాయి.

2. On top of the world = Extremely happy (చాలా ఆనందంతో ఉండటం).

a) Sheriff: Our friend Narendra has got an important position in the company. He is on the board of directors (మన మిత్రుడు నరేంద్ర సంస్థలో ముఖ్యమైన స్థానంలో ఉన్నాడు. అతనిప్పుడు కంపెనీ డైరెక్టర్లలో ఒకడు).

Sasank: Then he must be on top of the world. He has been waiting for the post for a long time (అయితే అతను చాలా సంతోషంగా ఉండి ఉండాలన్నమాట. ఆ పదవి కోసం చాలాకాలంగా వేచిచూస్తున్నాడు).

b) Vinod: Jayanth has lost his position and is now back in town (జయంత్ తన ఉద్యోగాన్ని పోగొట్టుకున్నాడు, ఊళ్లోనే ఉన్నాడు).

Sagar: Yea. I met him yesterday. He feels no longer on the top of the world, having lost his importance (అవును. నేను నిన్న కలుసుకున్నాను. తన ప్రాముఖ్యం కోల్పోవడంతో అసలు సంతోషంగా లేడు).



3. On the knife edge = in a critical / difficult situation (చాలా విపత్కర/ క్లిష్ట పరిస్థితిలో ఉండటం)

Sudheer: My position is very bad now. I don't know how to get out of it (నా పరిస్థితి ఇప్పుడు చాలా చెడ్డగా ఉంది. దాన్నుంచి ఎలా బయటపడాలో తెలీడం లేదు).

Sridhar: Wherever there is a problem, there is always a solution. Think clearly and you will no longer be on the knife edge (సమస్య ఉన్నచోట దానికి పరిష్కారం తప్పక ఉంటుంది. స్పష్టంగా ఆలోచించు, నువ్వా క్లిష్ట పరిస్థితి నుంచి బయట పడవచ్చు).

పట్టాలు, పరిజ్ఞానం కంటే నిర్వహణ నైపుణ్యాలకే కొన్ని సంస్థలు ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఇప్పటికిప్పుడు మేనేజ్‌మెంట్ స్కిల్స్ ఎలా పెంచుకోవాలి, ఎంతో వ్యయంతో కూడుకున్న వ్యవహారమని ఆవేదన చెందాల్సిన అవసరం లేదు. ఆన్‌లైన్‌లో ఎన్నో ప్రముఖ సంస్థలు తక్కువ ఖర్చుతో, స్వల్ప సమయానికి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందిస్తున్నాయి. అందుకే అభ్యర్థులు మేనేజ్‌మెంట్ నైపుణ్యాలను మెరుగుపరుచుకోడానికి ఈ ఆన్‌లైన్ వేదికలను ఆశ్రయించవచ్చు.



నేర్చుకుందాం నిర్వహణ నైపుణ్యాలు!

➡ ఆన్‌లైన్‌లో మేనేజ్‌మెంట్ కోర్సులు ➡ సమయం, ఖర్చు రెండూ తక్కువే

మేనేజ్‌మెంట్ విద్యను కెరియర్‌గా ఎంచుకుంటున్న విద్యార్థులు, నిపుణుల సంఖ్య బాగా పెరుగుతోంది. గ్రాడ్యుయేట్లూ, వివిధ రంగాల్లో అనుభవజ్ఞులైన నిపుణులు కూడా ఎంబీఏలోని మూడు మేజర్ మేనేజ్‌మెంట్ అంశాలైన ఫైనాన్స్, హ్యూమన్ రిసోర్సెస్, మార్కెటింగ్‌ల్లో ఏదో ఒకదానిలో నైపుణ్యాన్ని సాధించాలనుకుంటున్నారు. అందుకు మేనేజ్‌మెంట్ విద్యను ఎంచుకుంటున్నారు.

కానీ మేనేజ్‌మెంట్ ప్రొఫెషనల్ కావడానికి నిజంగా ఎంబీఏ అర్హత అవసరమేనా? అది తప్పనిసరేమీ కాదు. నిశితంగా పరిశీలిస్తే ఎంబీఏ చేయడానికి మనకు రెండు ప్రధాన కారణాలు కనిపిస్తాయి. మొదటిది- ఇదివరకే సంబంధిత రంగంలో పనిచేస్తూ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలనుకోవటం, రెండోది- కెరియర్ మార్చుకోవాలనుకోవటం (ఇంజినీర్లు ఎక్కువగా మేనేజ్‌మెంట్ దారిలో పయనిస్తున్నారు). కానీ ఎంబీఏ అంటే ఖర్చుతో కూడుకున్నది. సమయమూ తీసుకుంటుంది. ఇక్కడ రెండో ఆప్షన్ ఉంది. ఎక్కువ ఖర్చు లేకుండా, సమయం వృథా కాకుండానే పరిజ్ఞానం, కోరుకున్న నైపుణ్యాలను చేజిక్కించుకోవచ్చు.

ఆ అవకాశాన్ని కొన్ని ఆన్‌లైన్ శిక్షణలు అందిస్తున్నాయి! 4 వారాల నుంచి 6 వారాల వ్యవధి ఉండే స్వల్పకాలిక కోర్సులుగా ఇవి అందుబాటులో ఉన్నాయి.

నేటి డిజిటల్ యుగంలో మన చిన్న చిన్న సమస్యలు, సందేహాల పరిష్కారానికి కూడా ఆన్‌లైన్‌ను సంప్రదిస్తుంటాం. అలాంటిది కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడానికి ఎందుకు ప్రయత్నించకూడదు? మేనేజ్‌మెంట్ నైపుణ్యాలను పొందడానికి మనకు ఎన్నో ఆన్‌లైన్ శిక్షణ సంస్థలు అందుబాటులో ఉన్నాయి. బాగా గిరాకీ ఉండి, సంస్థలు అభ్యర్థుల నుంచి ఆశిస్తున్న అంశాలనే ఆన్‌లైన్‌లో చక్కగా నేర్చుకోవచ్చు.



ఎన్నో సబ్జెక్టులు.. మరెంతో శిక్షణ

ప్రముఖ సంస్థలెన్నో ఈ కోర్సులను అందిస్తున్నాయి. **trainings.internshala.com** coursera, khan academy, edX, internshala వాటిలో కొన్ని.

ఇంటర్న్‌శాల శిక్షణ: విద్యార్థులకు అందుబాటులో ఆన్‌లైన్ శిక్షణ ఇవ్వటం దీని లక్ష్యం. విద్యార్థుల కెరియర్‌కు తోడ్పడేలా థియరీ, ప్రాక్టికల్ సమ్మేళనంగా, లోతైన పరిజ్ఞానం అందించేలా శిక్షణ కార్యక్రమాలను రూపొందించారు.

కోర్స్‌ఎరా: ప్రతికోర్సులో రికార్డ్ చేసిన వీడియో లెక్చర్లు, ఆటో గ్రేడెడ్, పీర్ రివ్యూడ్ అసైన్‌మెంట్లు, కమ్యూనిటీ చర్చల ఫోరమ్స్ ఉంటాయి. కోర్సు పూర్తిచేస్తే ఎలక్ట్రానిక్ కోర్స్ సర్టిఫికెట్ లభిస్తుంది.

ఖాన్ అకాడమీ: దీనిలో ప్రాక్టీస్ ఎక్సర్‌సైజులు, ఇన్‌స్ట్రక్షనల్ వీడియోలు ఉంటాయి. విద్యార్థుల అభ్యాసానికి సహాయపడే లెర్నింగ్ డాష్ బోర్డు ఉంటుంది. మ్యాథ్స్, సైన్స్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ మొదలైన ఎన్నో సబ్జెక్టుల్లో కోర్సులు అందిస్తున్నారు.

ఎడెక్స్: 2012లో హార్వర్డ్ యూనివర్సిటీ, ఎంఐటీలు స్థాపించిన ఎడెక్స్ ఆన్‌లైన్ లెర్నింగ్ వేదికగా ప్రాచుర్యం పొందింది. వివిధ యూనివర్సిటీల, విద్యాసంస్థలకు సంబంధించిన వివిధ కోర్సులను అందిస్తోంది.

బిజినెస్ కమ్యూనికేషన్ స్కిల్స్



సర్వేష్ అగర్వాల్
సీఈఓ, ఇంటర్న్‌శాల

మంచి భావవ్యక్తీకరణ (కమ్యూనికేషన్ స్కిల్స్) నైపుణ్యాలుంటే కార్పొరేట్ ప్రపంచంలో ముందంజలో ఉన్నట్లే. చక్కటి బిజినెస్ కమ్యూనికేషన్ స్కిల్స్ అంటే ఆంగ్లభాషా నైపుణ్యం (రాత, మాట్లాడే నైపుణ్యాలు), ఇంటర్‌పర్సనల్ స్కిల్స్‌ను కలిగి ఉండటం. ఇది ఉద్యోగసాధనలోనే కాదు (మంచి రెజ్యూమే, కవర్ లెటర్‌ను రూపొందించడం, మీ అభిప్రాయాన్ని ఇంటర్వ్యూ, గ్రూప్ డిస్కషన్‌ల్లో తెలియజేసే అవకాశం ఉంటుంది) పనిచేసే చోట మంచి భావవ్యక్తీకరణకూ సాయపడుతుంది. బిజినెస్ ఈ-మెయిళ్లను రాయడం, ప్రెజెంటేషన్ల రూపకల్పన, భాగస్వాములు, క్లయింట్లతో వెర్బల్ కమ్యూనికేషన్ మొదలైనవన్నీ దీనిలోని భాగమే. తద్వారా కెరియర్ పురోగతినీ సాధించవచ్చు.

ఎంఎస్ ఎక్సెల్

మేనేజ్‌మెంట్ ప్రొఫెషనల్‌గా విజయం సాధించడానికి కావాల్సిన నైపుణ్యాల్లో ఎంఎస్ ఎక్సెల్ పరిజ్ఞానమూ ఒకటి. ఇప్పుడు దాదాపుగా ప్రతి ఒక్కరికీ దీనికి సంబంధించిన అవగాహన ఉంది. అయితే ప్రాథమిక పరిజ్ఞానం ఇక్కడ సరిపోదు. సమాచార నిర్వహణకు, ఆలోచన రూపకల్పనకు, చివరకు వ్యాపార నిర్ణయాలకు కూడా ఎంఎస్ ఎక్సెల్‌లో అడ్వాన్స్‌డ్ పరిజ్ఞానం అవసరమవుతుంది.

డిజిటల్ మార్కెటింగ్

మీకు ఏ కొత్త వస్తువు గురించైనా తెలిసిందంటే... అది మార్కెటింగ్ కారణంగా అయినా, మేనేజ్‌మెంట్ కెరియర్ నైపుణ్యాలను ఉపయోగించడం ద్వారా అయినా జరిగివుండాలి. డిజిటల్ మార్కెటింగ్ చాలా విస్తృతమైన విభాగం. దీనిలో ఈ-మెయిల్ మార్కెటింగ్, వెబ్ అనలిటిక్స్, సోషల్ మీడియా మార్కెటింగ్, సెర్చ్ ఇంజిన్ మార్కెటింగ్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్, బ్లాగ్ క్రియేషన్, వీడియో, మొబైల్ మార్కెటింగ్ వంటి వివిధ విభాగాలుంటాయి.

డేటా అనలిటిక్స్

తోటివారికి గట్టి పోటీ ఇవ్వాలంటే మీకు బిజినెస్, మార్కెట్ అనలిటిక్స్‌పై పరిజ్ఞానం తప్పనిసరి. బిజినెస్, మార్కెట్ నిర్వహణ, అంతర్ దృష్టిని అంచనా వేయడం, సామర్థ్యాన్ని మెరుగుపరచడం వంటి అంశాలను అంచనా వేయడం, విశ్లేషించడం దీనిలోని భాగం. ఎక్సెల్, స్టాటిస్టిక్స్, మోడలింగ్ (రిగ్రెషన్, డేటా మానిప్యులేషన్, బిజినెస్ మోడలింగ్) మొదలైనవి డేటా అనలిటిక్స్‌లో నేర్చుకోవాల్సిన ముఖ్యమైన అంశాలు.

బేసిక్ ట్రేడింగ్, ఇన్వెస్టింగ్ స్కిల్స్


మేనేజ్‌మెంట్‌లోని ఫైనాన్షియల్ విభాగంపై ఆసక్తి ఉంటే.. మీ సామర్థ్యాలను అంచనా వేసుకోవడానికి ట్రేడింగ్, పెట్టుబడిలో బిగినర్స్ శిక్షణ తీసుకోవడం మేలు. ఈ శిక్షణ స్టాక్‌లు, స్టాక్ ఎక్స్ఛేంజి, స్టాక్ మార్కెట్లు, ఫైనాన్షియల్ రేషియోస్, టెక్నికల్ అనాలిసిస్ మొదలైనవాటిపై పరిజ్ఞానాన్ని అందజేస్తుంది.

ఈ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలను ఆన్‌లైన్‌లో నేర్చుకోవడం ద్వారా సమయం ఆదా అవటంతోపాటు ఆర్థికంగా కూడా ఆదా చేసినట్టవుతుంది. మేనేజ్‌మెంట్ డిగ్రీ కోసం దీర్ఘకాలం చదవడం కంటే నేరుగా ఇంటర్న్‌షిప్‌కు వెళ్లడం లేదా ఉద్యోగంలోకి ప్రవేశించడం ద్వారా మీ తోటివారికంటే పైచేయి సాధించవచ్చు. తద్వారా వారి కంటే ముందుగా మేనేజ్‌మెంట్ కెరియర్‌ను ప్రారంభించవచ్చు కూడా. ఈ శిక్షణ కార్యక్రమాలు లైవ్ ప్రాబ్లమ్స్‌పై పనిచేసే అవకాశాన్ని కల్పిస్తాయి. పుస్తక జ్ఞానం కంటే ప్రాక్టికల్ పరిజ్ఞానం మేలని వేరే చెప్పాల్సిన అవసరం లేదు కదా!

లైబ్రరీ

కాంపిటీటివ్ ఎగ్జామ్స్, అకడమిక్, ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల కోసం ఇటీవల మార్కెట్‌లోకి విడుదలైన పుస్తకాల వివరాలు.


ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ
పేజీలు: 283, రూ. 250
ప్రచురణ: కొల్లభనేని పబ్లికేషన్స్



1) టీఎస్‌పీఎస్సీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ - పేపర్-1, జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్; పేజీలు: 880, ధర: రూ. 499
2) జీఎస్ అండ్ జీఏ పేపర్-1, టాప్ 18 మోడల్ పేపర్స్; పేజీలు: 152, ధర: రూ. 119
3) పేపర్-2, విద్య; పేజీలు: 464, ధర: రూ. 299
ప్రచురణ: విజేత కాంపిటీషన్స్



1) ఆర్‌ఆర్‌బీ గ్రూప్-డి స్టడీ మెటీరియల్
పేజీలు: 136, రూ. 75
2) ఆర్‌ఆర్‌బీ గ్రూప్-డి టాప్ 10 మోడల్ పేపర్స్ (తెలుగు మీడియం)పేజీలు: 104, రూ. 60
3) ఆర్‌ఆర్‌బీ గ్రూప్-డి జనరల్ సైన్స్
పేజీలు: 80; రూ. 48.
ప్రచురణ: ఉద్యోగ సోపానం



హోటల్ మేనేజ్‌మెంట్‌లో ఎమ్మెస్సీ

బీఎస్సీ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తిచేసుకున్న, ప్రస్తుతం ఆఖరి సంవత్సరం కోర్సు చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెస్సీ హాస్పిటాలిటీ అడ్మినిస్ట్రేషన్ కోర్సును ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ (ఐహెచ్‌ఎం) సంస్థలు అందిస్తున్నాయి. హోటల్ మేనేజ్‌మెంట్ రంగంలో అనుభవం ఉన్నవారు నేరుగా, ప్రస్తుత విద్యార్థులైతే పరీక్ష ద్వారా పీజీ కోర్సులోకి చేరిపోవచ్చు. ఆతిథ్య రంగంలో మరింత నైపుణ్యాన్ని పొంది, నిపుణులుగా రాణించాలని కోరుకునేవారికి, హోటల్ మేనేజ్‌మెంట్ రంగంలో ఫ్యాకల్టీగా సేవలందించాలనుకునేవారికి ఈ కోర్సు ఉపయోగపడుతుంది. కోర్సును నేషనల్ కౌన్సిల్ ఫర్ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ క్యాటరింగ్ టెక్నాలజీ (ఎన్‌సీహెచ్‌ఎంసీటీ), ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) సంయుక్తంగా రూపొందించాయి. ఐహెచ్‌ఎం-నోయిడా, న్యూదిల్లీ, బెంగళూరు, చెన్నై, లఖ్‌నవూ, కోల్‌కతా క్యాంపస్‌ల్లో ఎమ్మెస్సీ హాస్పిటాలిటీ అడ్మినిస్ట్రేషన్ కోర్సు బోధిస్తున్నారు.

అర్హత: బీఎస్సీ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులు పూర్తిచేసినవాళ్లు, ప్రస్తుతం ఆఖరు సంవత్సరం కోర్సు చదువుతున్నవారు ఎమ్మెస్సీ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఆతిథ్య రంగంలో అనుభవం ఉన్నవారికి నేరుగా ప్రవేశం కల్పిస్తారు. బీఎస్సీ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు అనంతరం రెండేళ్లు ఆపైన కనీసం మూడు నక్షత్రాల హోటల్‌లో పని అనుభవం ఉన్నవారు దరఖాస్తు చేసుకుని పరీక్ష అవసరం లేకుండా ప్రవేశం పొందవచ్చు.



పరీక్ష ఇలా.. వంద మార్కులకు నిర్వహించే ఈ పరీక్షలో బీఎస్సీ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుకు సంబంధించి 80 ప్రశ్నలు వస్తాయి. వీటితోపాటు న్యూమరికల్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్ కమ్యూనికేషన్ స్కిల్స్ నుంచి 20 ప్రశ్నలు వస్తాయి. ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. తప్పుగా గుర్తించిన సమాధానానికి పావు మార్కు చొప్పున తగ్గిస్తారు. పరీక్ష వ్యవధి 2 గంటలు.

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేదీ: ఏప్రిల్ 25 **దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ అభ్యర్థులకు రూ.900. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.450 **పరీక్ష తేదీ:** మే 19 (ఉదయం 10 నుంచి 12 వరకు)

వెబ్‌సైట్లు: www.thims.gov.in, www.nchm.nic.in

స్టాటిస్టిక్స్‌లో పీజీ

➤ బీఎస్సీ (మేథ్స్, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్) పూర్తిచేశాను. తరువాత ఎంఎస్సీ స్టాటిస్టిక్స్ చేద్దామనుకుంటున్నా. నాకున్న ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగావకాశాలూ, ఎంపిక ప్రక్రియనూ తెలపండి.
- సందీప్, మహబూబ్‌నగర్

జ: ప్రస్తుత సాంకేతిక, డేటా విప్లవంతో స్టాటిస్టిక్స్‌లో పీజీ చేసినవారికి స్టాటిస్టీషియన్, స్టాటిస్టికల్ ఆఫీసర్, రిసెర్చ్ అసిస్టెంట్, యూపీఎస్సీ వారు నిర్వహించే ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్‌లో ఆఫీసర్, డిగ్రీ లెక్చరర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ (యూనివర్సిటీల్లో) వంటి ప్రభుత్వ ఉద్యోగావకాశాలు ఉన్నాయి.

ప్రైవేటు రంగంలో డేటా సైంటిస్ట్, డేటా అనలిస్ట్, రిసెర్చ్ అనలిస్ట్, లెక్చరర్, స్టాటిస్టిక్స్, ట్రైనర్ వంటి అవకాశాలు ఉన్నాయి. అనలిటిక్స్ రంగంలో ఆసక్తి ఉన్నవారు ఆర్ ప్రోగ్రామింగ్, పైథాన్, మెషిన్ లెర్నింగ్ వంటి అదనపు కోర్సులను నేర్చుకోవడం ద్వారా మంచి ఉద్యోగంతోపాటు మంచి వేతనాన్నీ పొందగలరు.



ఫొటోగ్రఫీలో భవిత ఎలా?

➤ ఇంటర్ (బైపీసీ) రెండో సంవత్సరం చదువుతున్నాను. ఫొటోగ్రఫీ అంటే ఆసక్తి. దీనిలో కెరియర్ నిర్మించుకోవాలనుంది. ప్రవేశపరీక్షలు, అందించే కళాశాలలేవి? భవిష్యత్తు ఎలా ఉంటుంది?
- దిపిత, విశాఖపట్నం



జ: వెయ్యి పదాలకంటే ఒక చిత్రం ఎక్కువ మాట్లాడుతుంది. ఫొటోగ్రఫీలో ఆసక్తి ఉన్నవారు వైవిధ్యంగా చిత్రాన్ని చూడగల నేర్పు, సృజనాత్మకత, వృత్తి పట్ల అంకిత భావం కలిగివుండాలి. ఫిలిం అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, పుణె, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజిటల్ ఆర్ట్- కోల్‌కతా, కాలేజ్ ఆఫ్ ఆర్ట్- దిల్లీ, ఉస్మానియా యూనివర్సిటీ- హైదరాబాద్ వారు మూడేళ్ల బ్యాచిలర్ ఇన్ ఫైన్‌ఆర్ట్స్ (ఫొటోగ్రఫీ), బ్యాచిలర్ (ఫొటోగ్రఫీ) కోర్సులను అందిస్తున్నారు.

తమ సొంత ప్రవేశపరీక్షల ద్వారా ఈ కోర్సుల్లోకి ప్రవేశాన్ని కల్పిస్తున్నారు. 10+2 చదివినవారు అర్హులు. ఫొటోగ్రఫీ చేసినవారికి ఫ్యాషన్, టీవీ, సినిమా, ప్రొఫెషనల్ ఫొటోగ్రఫీ రంగాల్లో మంచి ఉపాధి, ఉద్యోగావకాశాలు ఉన్నాయి.

ఇస్రోలో చేరాలంటే...

➤ తొమ్మిదో తరగతి చదువుతున్నాను. స్పేస్‌పై ఆసక్తి. ఇస్రోలో చేరాలనుంది. పై చదువుల్లో ఏ గ్రూపులను ఎంచుకోవాలి? వేటిని చదివితే నా లక్ష్యాన్ని చేరుకోగలను? *- వంశీతేజ*

జ: స్పేస్ సైన్స్‌పై ఆసక్తి, ఇస్రోలో చేరాలనే కోరిక ఉన్న ఔత్సాహికులు/ విద్యార్థులు గణితం, భౌతికశాస్త్రం పట్ల ప్రజ్ఞావంతులై ఉండాలి. అందుకు మీరు ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ ఎంచుకోవడం మంచిది. డిగ్రీలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, బీఎస్సీ ఫిజికల్ సైన్సెస్, జియో ఫిజిక్స్ వంటి సబ్జెక్టులను ఎంచుకుని వాటిలోనే పైచదువులు ఎంఎస్సీ లేదా ఎంటెక్ చేయడం ద్వారా స్పేస్ సైన్సెస్/ ఇస్రో వంటి సంస్థల్లో టెక్నికల్ ఉద్యోగాలను పొందవచ్చు.

ఇస్రోలో నాన్ టెక్నికల్ ఉద్యోగాలకు ఏదైనా డిగ్రీ చేసినవారు అర్హులు. కాబట్టి మీరు టెక్నికల్/ నాన్ టెక్నికల్ రంగాల్లో వేటిలో ఉద్యోగాలను పొందాలనుకుంటున్నారో నిర్ణయించుకుని ముందుకు అడుగు వేయండి.

- ప్రొ. బి. రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

హంసరాజ్ కాలేజ్, యూనివర్సిటీ ఆఫ్ దిల్లీ
పోస్టులు: నాన్ టీచింగ్ పోస్టులు **ఖాళీలు:** 42 **అర్హత, వయసు:** నిబంధనల ప్రకారం. **ఎంపిక:** రాతపరీక్ష, స్కిల్ టెస్ట్/ ప్రాక్టికల్ టెస్ట్ ద్వారా. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ ఆఫ్‌లైన్ **చివరితేదీ:** ఎంప్లాయిమెంట్ న్యూస్ (24 ఫిబ్రవరి -మార్చి 2)లో ఈ ప్రకటన వెలువడిన తేదీ నుంచి 2 వారాల్లోపు. **వెబ్‌సైట్:** http://hansrajcollege.ac.in/

మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్-ఏఎస్‌సీ యూనిట్స్ ఆఫ్ 16 కార్ప్స్
పోస్టులు: ఇండస్ట్రియల్ మజ్దూర్ తదితరాలు **ఖాళీలు:** 23 **అర్హత:** పదోతరగతి, డ్రైవింగ్ లైసెన్స్, నిర్దేశించిన శారీరక ప్రమాణాలు. **వయసు:** 18-25 ఏళ్ల మధ్య ఉండాలి. **ఎంపిక:** రాతపరీక్ష, ఫిజికల్ ఎండ్యూరన్స్ టెస్ట్/ ప్రాక్టికల్ ట్రేడ్ టెస్ట్ ద్వారా. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ **చివరి తేదీ:** ఎంప్లాయిమెంట్ న్యూస్ (ఫిబ్రవరి 17-23)లో ప్రకటన వెలువడిన తేదీ నుంచి 30 రోజుల్లోపు. https://indianarmy.nic.in/

ప్రవేశాలు

ఏపీ ఎంసెట్-2018
కోర్సులు: 1) బీఈ/ బీటెక్ 2) బీఎస్సీ (అగ్రికల్చర్)/ బీఎస్సీ (హార్టికల్చర్)/ బీవీఎస్సీ అండ్ ఏహెచ్/ బీఎఫ్ఎస్సీ 3) బీఫార్మసీ, ఫార్మాడీ
అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత. **ఎంపిక:** ప్రవేశ పరీక్ష (ఎంసెట్) ద్వారా. **ఎంసెట్ తేదీ:** 2018 ఏప్రిల్ 22 నుంచి 26 వరకు. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ **దరఖాస్తు ఫీజు:** రూ.500 **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ:** 28.02.2018 నుంచి 29.03.2018 వరకు (అపరాధ రుసుముతో ఏప్రిల్ 21 వరకు) **వెబ్‌సైట్:** http://sche.ap.gov.in/

తెలంగాణ పీఈసెట్-2018
కోర్సులు: డీపీఈడీ, బీపీఈడీ **కాల వ్యవధి:** 2 సంవత్సరాలు **అర్హత:** ఇంటర్, డిగ్రీ. **ఎంపిక:** ప్రవేశపరీక్ష (పీఈసెట్) ద్వారా. **పీఈసెట్ తేదీ:** 07.05.2018 నుంచి **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ **దరఖాస్తు ఫీజు:** రూ.800 **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ:** 28.02.2018 నుంచి 10.04.2018 వరకు (అపరాధ రుసుముతో ఏప్రిల్ 30 వరకు) **వెబ్‌సైట్:** http://pecet.tsche.ac.in/

ఏఎన్‌యూపీజీసెట్-2018
కోర్సులు: ఎమ్మెస్సీ, ఎంఏ, ఎంకాం, ఎంఈడీ, ఎంపీఈడీ, పీజీ డిప్లొమా, సర్టిఫికెట్ తదితరాలు.
అర్హత: ఇంటర్, డిగ్రీ. **రుసుం:** రూ.600 **దరఖాస్తు ప్రక్రియ:** ఆన్‌లైన్‌లో 26-02-2018 నుంచి 20-04-2018 వరకు. **పరీక్ష తేదీలు:** మే 5 నుంచి 7 వరకు. **వెబ్‌సైట్:** www.anudoa.in

వాక్ - ఇన్స్

డీఆర్‌డీవో - చాందీపూర్ ఐటీఆర్
పోస్టు: టెక్నీషియన్ (డిప్లొమా) అప్రెంటీస్ **ఖాళీలు:** 30 **అర్హత:** సంబంధిత బ్రాంచుల్లో ఇంజినీరింగ్ డిప్లొమా. **స్టైపెండ్:** నెలకు రూ.3542 **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా. **ఇంటర్వ్యూ తేదీ:** 28.03.2018 **వేదిక:** ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్, చాందీపూర్-756025, బాలాసోర్ (ఒడిశా). https://www.drdo.gov.in

పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం www.eenadupratibha.net చూడవచ్చు.

తెరాసను గద్దె దించడమే లక్ష్యం

ఈనాడు– హైదరాబాద్, ఈనాడు డిజిటల్ – వికారాబాద్, న్యూస్‌టుడే – చేవెళ్ల: రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించే శక్తి ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉందని.. వచ్చే ఎన్నికల్లో తెరాసను ఓడించేందుకు కలిసికట్టుగా పని చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి రామచంద్ర కుంతియా పిలుపునిచ్చారు. పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో సోమవారం ప్రజాచైతన్య బస్సు యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా చేవెళ్ల, వికారాబాద్‌ల్లో నిర్వహించిన బహిరంగ సభల్లో కుంతియా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరేందుకు వస్తున్నవారికి స్వాగతం పలుకుతూనే పార్టీని నమ్ముకొని పనిచేసేవారికి న్యాయం చేస్తామన్నారు. తెరాస ఎన్నికల హామీల్లో ఒక్కటీ నెరవేర్చలేదని పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్‌ను రాష్ట్రంలో అధికారంలోకి తీసుకువచ్చేందుకే ప్రజా చైతన్య బస్సుయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేకపోతే ఎకరానికి రూ.5 లక్షల చొప్పున రూ.15 లక్షలు చెల్లించాలని, ఇందుకోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఒకేసారి రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరకు కొంటామని చెప్పారు. మహిళా సంఘాలకు వడ్డీ మాఫీ చేస్తామని, ప్రతి సంఘానికి రూ.లక్ష రివాల్వింగ్ ఫండ్ ఇస్తామని ప్రకటించారు. నిరుద్యోగులకు రూ.3వేలు భృతి చెల్లిస్తామని, కుటుంబంలో అర్హులందరికీ పింఛన్లు ఇస్తామని చెప్పారు.

ఆంధ్రా గుత్తేదారులపైనే ప్రేమ: కేసీఆర్ ప్రభుత్వం పాలన తెలంగాణకు శాపంగా మారిందని, రైతు రుణమాఫీ వల్ల ఎలాంటి ఉపయోగం లేదని, తిరిగి వారిపై వడ్డీ భారం మోపుతున్నారని ఉత్తమ్ ధ్వజమెత్తారు. ఆంధ్రా గుత్తేదారులకు చెల్లించేందుకు రూ.వేల కోట్ల నిధులు ఉంటాయని, రైతులకు ఇచ్చేందుకు మాత్రం ప్రభుత్వానికి మనసు రావడం లేదన్నారు. డిసెంబరులో శాసనసభ, పార్లమెంటు ఎన్నికలొస్తాయని, కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. రైతు సమన్వయ సమితుల్లో తెరాస శ్రేణులు తప్ప రైతులు లేరని విమర్శించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు పూర్తి చేయడంతోపాటు అదనంగా గది నిర్మించుకునేందుకు నిధులు కేటాయిస్తామన్నారు. సీఎల్పీ నేత జానారెడ్డి మాట్లాడుతూ ఏటా పది వేల మంది దళితులకు మూడెకరాల భూమి ఇచ్చినా రాష్ట్రంలోని లబ్ధిదారులందరికీ ఇవ్వాలంటే కనీసం 220 ఏళ్లు పడుతుందని పేర్కొన్నారు. ఈ ఏడాది 3వేల మందికి కూడా భూపంపిణీ జరగలేదన్నారు. అభయహస్తం లబ్ధిదారులకు పింఛను మొత్తాన్ని రూ.వెయ్యికి పెంచుతామన్నారు. టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు సాధించడంలో కేసీఆర్ విఫలమయ్యారన్నారు. ఆయన ప్రధాని మోదీ అంటే భయపడుతున్నారని ఆక్షేపించారు. కేటీఆర్ తమది లోఫర్ పార్టీ అంటున్నారని, కేసీఆర్ కూడా ఆ పార్టీ నుంచే వచ్చారని షబ్బీర్‌అలీ అన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి తర్వాత సీఎం కుర్చీ కోసం ప్రయత్నించాలని సీనియర్ నేత వీహెచ్ హితవు పలికారు. డీసీసీ అధ్యక్షుడు క్యామ మల్లేశ్ సభకు అధ్యక్షత వహించారు. మాజీ మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, సబితాఇంద్రారెడ్డి, జి.ప్రసాద్‌కుమార్, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్, కార్తీక్‌రెడ్డి మాట్లాడారు.



చేవెళ్లలో జరిగిన బహిరంగ సభ వేదికపై అభివాదం చేస్తున్న కాంగ్రెస్ నేతలు దామోదర్‌రెడ్డి, గీతారెడ్డి, భట్టివిక్రమార్క, షబ్బీర్ అలీ, పొన్నాల లక్ష్మయ్య, కుంతియా, జీవన్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, చిన్నారెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి తదితరులు

వాళ్లు కత్తి యుద్ధం చేస్తే మనం కూచిపూడి చేస్తామా?: కాంగ్రెస్ హయాంలో రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, ఆరోగ్యశ్రీలాంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తే తెరాస నాలుగేళ్ల పాలనలో సొంతంగా ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్ని కూడా ప్రారంభించలేకపోయిందని కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. సమగ్ర కుటుంబ సర్వేలో 22 లక్షల మందికి రెండు పడకగదుల ఇళ్లు అవసరమని గుర్తిస్తే ఇప్పటి వరకు 8వేల మందికే ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి 13 నెలలుగా సచివాలయం ముఖమే చూడలేదన్నారు. కేసీఆర్‌కు 2019 ఎన్నికలో చివరి ఎన్నికలని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు కూడా తెరాసపై ఘాటుగానే స్పందించాలన్నారు. అధికార పక్షం కబడ్డీ ఆడదామంటే మనం కేరమ్స్ ఆడితే కుదురుతుందా? వాళ్లు కత్తి యుద్ధం చేస్తుంటే మనం కూచిపూడి చేస్తే ఎలా ఉంటుంది? మాటకు మాట చెప్పాలి.. తొడ కొడితే దవడ పగలకొట్టేలా ఉండాలనడంతో కార్యకర్తలు హర్షధ్వానాలు చేశారు.

అట్టహాసంగా యాత్ర ప్రారంభం: కాంగ్రెస్ తొలి విడత 'ప్రజా చైతన్య బస్సు యాత్ర' సోమవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నాంపల్లి దర్గాలో చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. టీడీపీ నాంపల్లి నియోజకవర్గ బాధ్యుడు ఫిరోజ్‌ఖాన్ కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం ఆరె మైసమ్మ గుడిలో, మొయినాబాద్ చర్చిలో ప్రార్థనలు చేసి చేవెళ్ల సభకు తరలివెళ్లారు.

పురుషోత్తమ్‌రెడ్డిపై ఆబ్కారీ శాఖ కేసు నమోదు

ఈనాడు, హైదరాబాద్: హెచ్‌ఎండీఏ ప్రణాళిక విభాగం డైరెక్టర్‌గా పని చేసిన పురుషోత్తమ్ రెడ్డిపై ఆబ్కారీ శాఖ కేసు నమోదు చేసింది. ఇటీవల ఆయన నివాసంలో సుమారు 70వేల విలువైన విదేశీ మద్యాన్ని గుర్తించారు. ఈ నేపథ్యంలోనే ఆబ్కారీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ కేసుకి సంబంధించి రెండ్రోజుల్లో ఆయనకు తాఖీదులు ఇవ్వనున్నారు. పురుషోత్తమ్ రెడ్డి ఇచ్చిన సమాచారం ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని ఆబ్కారీ శాఖ హైదరాబాద్ జిల్లా అధికారి వివేకానందరెడ్డి తెలిపారు. అనుమతిలేని విదేశీ మద్యం ఆయన ఇంట్లోకి ఎలా వచ్చిందనే అంశంపై ఆరా తీస్తున్నామని వివరించారు.

భూ సేకరణ చట్టం ప్రిసైడింగ్ అధికారి పదవీకాలం పొడిగింపు

ఈనాడు, హైదరాబాద్: భూ సేకరణ-పునరావాస చట్టం 2013 అమలుకు రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ప్రిసైడింగ్ అధికారి, విశ్రాంత జిల్లా జడ్జి బి.నాగమారుతిశర్మ పదవీ కాలాన్ని ప్రభుత్వం మరో రెండేళ్లు పొడిగించింది. గతేడాది ఫిబ్రవరిలో ప్రభుత్వం ఆయనను నియమించింది. వచ్చే నెల 8 నుంచి రెండేళ్ల కాలానికి గాను పదవిని పొడిగిస్తూ సోమవారం ఉత్తర్వులు వెలువరించింది. ఈ మేరకు ప్రభుత్వ గెజిట్‌ను విడుదల చేస్తూ రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ తివారి ఉత్తర్వులిచ్చారు.

కిషన్‌రెడ్డి వెబ్‌సైట్ హ్యాక్

ఈనాడు, హైదరాబాద్ : తన వెబ్‌సైట్ హ్యాక్ చేసిన ఘటనపై దర్యాప్తు జరిపి తగిన చర్యలు తీసుకోవాలని భాజపా శాసనసభ్యులు కిషన్‌రెడ్డి డీజీపీ మహేందర్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి కార్యాలయ కార్యదర్శి సోమవారం డీజీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. తన కార్యకలాపాలను ప్రజలకు తెలిపే ఉద్దేశంతో వెబ్‌సైట్ నిర్వహిస్తున్నానని, యథావిధిగా సోమవారం కార్యాలయ సిబ్బంది వెబ్‌సైట్ తెరవగానే అది హ్యాకింగ్‌కు గురైనట్లు గుర్తించారని కిషన్‌రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. వెబ్‌సైట్ స్థానంలో పాకిస్థాన్ మాన్‌స్టర్స్ అని ప్రత్యక్షమైందని, ఆరు నెలల క్రితం కూడా ఇలానే జరిగిందని, సైబర్ చట్టాల ప్రకారం దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

TELANGANA STATE PUBLIC SERVICE COMMISSION
Prathibha Bhavan, M.J.Road, Nampally, Hyderabad

PRESS ADVERTISEMENT

TRAINED GRADUATE TEACHERS (OPTIONALS) (NOTFN.NO.14/2017) IN VARIOUS RESIDENTIAL EDUCATIONAL INSTITUTIONS SOCIETIES (GENERAL RECRUITMENT)

RESULT NOTIFICATION

It is hereby informed that due to short fall in certain categories i.e., Relinquishment, Absentees and Court Orders in the earlier Certificate Verification process for the Posts of TGT (Optionals) in various REIS, a total 543 Candidates are provisionally picked up for 2nd spell in the ratio of 1:2 for Certificate Verification to be held from 06.03.2018 to 09.03.2018 at TSPSC, Prathibha Bhavan, Nampally, Hyderabad from 10.00 AM onwards. Please visit Commission's website (www.tspsc.gov.in) for the Result, proforma of Verification Material and further details.

Hyderabad
Dt: 24.02.2018
Sd/-
SECRETARY

DIPR 631PP/ CL/ADVT/1/1/2017-18

జైరాం తెలంగాణ ద్రోహి

- ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు స్పందించరే?
- బస్సు యాత్రే ఆ పార్టీకి అంతిమయాత్ర
- మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి ధ్వజం

ఈనాడు, హైదరాబాద్, సిద్దిపేట, న్యూస్‌టుడే: కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా బిల్లుపై తొలి సంతకం చేస్తామని కేంద్ర మాజీ మంత్రి జైరాం రమేశ్ వ్యాఖ్యానించడంపై తెరాస నేతలు మండిపడ్డారు. ఆయన తెలంగాణ ద్రోహి అని ధ్వజమెత్తారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు తీరని అన్యాయం చేసిన జైరాం తన నిజస్వరూపాన్ని మరోసారి బయటపెట్టారన్నారు. ఇంత జరుగుతున్నా రాష్ట్ర కాంగ్రెస్ నేతలు స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. మంత్రులు హరీశ్‌రావు, ఇంద్రకరణ్‌రెడ్డి సిద్దిపేటలో.. జగదీశ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి హైదరాబాద్‌లో విలేకర్లతో మాట్లాడుతూ జైరాం వ్యాఖ్యలను ఖండించారు. మొదటి నుంచి తెలంగాణకు కాంగ్రెస్ అన్యాయం చేస్తోందని.. తాజా వ్యాఖ్యలతో మరోమారు అది నిరూపితమైందని హరీశ్‌రావు అన్నారు. తాము ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేకం కాదని, కానీ వెనకబడ్డ తెలంగాణ గురించి మాట్లాడకుండా ఏకపక్షంగా ఆ రాష్ట్రం గురించి మాట్లాడటం తగదన్నారు. కాంగ్రెస్ నేతలు నోటికి తాళాలు వేసుకున్నారని మండిపడ్డారు. జైరాం రమేశ్ వ్యాఖ్యలను సమర్థిస్తారా? వ్యతిరేకిస్తారా స్పష్టం చేశాకే తెలంగాణ కాంగ్రెస్ నేతలు బస్ యాత్ర చేపట్టాలన్నారు. అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణలోని తొమ్మిది జిల్లాలు వెనుకబడి ఉన్నాయని ప్రణాళిక సంఘం చెప్పిందని పేర్కొన్నారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను కేంద్రం పూర్తి చేయకపోవడంపై జైరాం రమేశ్ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని సీఎం కేసీఆర్ పలుమార్లు ప్రధాని మోదీని కోరారనీ, తాను కేంద్ర మంత్రులను అభ్యర్థించాననీ, ఎంపీలూ పార్లమెంటులో గళమెత్తినా కేంద్రం స్పందించలేదని చెప్పారు. తెలంగాణకు అన్యాయం చేయడంలో కాంగ్రెస్, భాజపా దొందూ దొందే అన్నారు. తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ అగ్రశత్రువని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా కుట్రలు, కుతంత్రాలు కొనసాగిస్తోందని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్, భాజపా ఆంధ్రాకు రక్షగా నిలుస్తూ తెలంగాణపై కక్షతో వ్యవహరిస్తున్నాయన్నారు. ఏడు దశాబ్దాలుగా తెలంగాణను పీల్చిపిప్పిచేసినా విభజన సమయంలో ఆంధ్రాకే అన్యాయం జరిగినట్లు చిత్రీకరించి, తెలంగాణకు మరింత నష్టం చేశారని ఆరోపించారు. తెలంగాణను ముంచేందుకు పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇప్పించారన్నారు. తెలంగాణలోనూ తమకు ఏపీ గతే పడుతుందని కాంగ్రెస్ ఈ రాష్ట్రం గురించి పట్టించుకోవడం మానేసిందని, బస్సు యాత్రే ఆ పార్టీకి అంతిమయాత్ర అవుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు పట్టిన శని అని.. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని నామరూపాల్లేకుండా చేస్తారని వైద్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. పాలమూరు లాంటి కరవు జిల్లాలను సీఎం సస్యశ్యామలం చేసేందుకు కృషి చేస్తుంటే న్యాయస్థానాల్లో పిటిషన్లు వేయడం ఆ పార్టీ దుష్టబుద్ధికి నిదర్శనమన్నారు. రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ పోలవరానికి జాతీయ హోదా ప్రతిపాదించి, నాడు తెలంగాణలోని కాళేశ్వరం (ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు) విస్మరించారన్నారు. త్యాగాల తెలంగాణను కాంగ్రెస్ ఆది నుంచి అవమానిస్తోందని, జైరాం రమేశ్ తాజా ప్రకటనే దీనికి నిదర్శమని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి ధ్వజమెత్తారు.

విభజన కమిటీ సమావేశం వాయిదా

ఈనాడు, హైదరాబాద్: ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని విభజన అంశాలపై మంగళవారం హైదరాబాద్‌లో జరగాల్సిన సమావేశం వాయిదా పడింది. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులు దినేశ్‌కుమార్, ఎస్‌కే జోషీలు ఈ సమావేశం నిర్వహించాల్సి ఉంది. అనివార్య కారణాల వల్ల ఈ సమావేశాన్ని వాయిదా వేశారు. కేంద్ర హోం శాఖ సూచనల మేరకు ఈ సమావేశాన్ని మంగళవారం నిర్వహించాలని తొలుత భావించారు. బడ్జెట్ సమావేశాల దృష్ట్యా ఇద్దరు సీఎస్‌లు ఈ సమావేశం వద్దనుకున్నట్లు తెలిసింది.

పౌరసరఫరాల సిబ్బంది సర్వీసు నిబంధనల పరిశీలనకు కమిటీ

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్ర పౌర సరఫరాల శాఖ సిబ్బంది సర్వీసు నిబంధనలను సమీక్షించేందుకు నలుగురు సభ్యుల కమిటీని నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర విభజన నేపథ్యంలో సిబ్బంది వ్యవహారాలను పర్యవేక్షించాలని నిర్ణయించింది. ఇందుకోసం పౌరసరఫరాల శాఖ ఎక్స్‌అఫీషియో ముఖ్య కార్యదర్శి అధ్యక్షతన ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. డిప్యూటీ కమిషనర్(పెట్రోలియం ప్రోడక్ట్స్, ఎన్ఎఫ్ఎస్ఏ) సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారు. తూనికలు కొలతల సహాయ కార్యదర్శి(పరిపాలన), రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ సహాయ రిజిస్ట్రార్ సభ్యులుగా ఉంటారు.

డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
(U.G.C., న్యూ ఢిల్లీచే గుర్తింపు పొందినది)
ప్రొఫెసర్ G. రాంరెడ్డి మార్గ్, రోడ్ నెం. 46, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033

ఇరవై రెండవ స్నాతకోత్సవ ప్రకటన

డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్ యొక్క ఇరవై రెండవ స్నాతకోత్సవం సఫలీకృతులైన విద్యార్థులకు డిగ్రీ/డిప్లొమాలు/సర్టిఫికెట్లను ప్రదానం చేయుట నిమిత్తం ఏప్రిల్ నెల, 2018లో నిర్వహించబడుతుంది. M.Phil & Ph.D ప్రోగ్రామ్‌లతో సహా UG కోర్సులు, PG /డిప్లొమా/సర్టిఫికెట్ కోర్సుల కొరకు మార్చి, 2017 నుండి ఫిబ్రవరి, 2018 వరకు డిగ్రీల ప్రదానం కొరకు అర్హులుగా ప్రకటించబడిన అభ్యర్థులందరూ ఆన్‌లైన్ దరఖాస్తు ఫారం ద్వారా దరఖాస్తు చేయవలెను.

స్వయంగా స్నాతకోత్సవానికి హాజరవ్వాలనుకుంటున్న అభ్యర్థులందరూ **31–3–2018న లేదా ఆ లోపు రూ. 400/–** ఫీజును చెల్లించడంతోపాటు వెబ్‌సైట్ **www.braou.ac.in** మరియు **www.braouonline.in** నుండి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయవచ్చును.

స్నాతకోత్సవానికి స్వయంగా హాజరుకాలేని అభ్యర్థులు రూ. 500/-ల అవసరమైన ఫీజును చెల్లించడం ద్వారా ఆన్‌లైన్ ద్వారా ఇన్ **ఆబ్‌సెన్షియా** లో కూడా తమ డిగ్రీ కొరకు దరఖాస్తు చేయవచ్చును. ఈ విద్యార్థులకు సర్టిఫికెట్లు స్నాతకోత్సవం ముగిసిన తర్వాత స్పీడ్‌పోస్ట్ ద్వారా వారి సంబంధిత చిరునామాలకు పంపబడతాయి.

చివరి తేది తర్వాత అందిన దరఖాస్తులు మరియు అసంపూర్తి దరఖాస్తులు తిరస్కరించబడతాయి.

Advt. No.17/PR/ BRAOU/2017-18 సం/- **రిజిస్ట్రార్**

జీవకాలువ కానున్న వరదకాలువ

- కాళేశ్వరం పనుల తీరుపై మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం
- రేయింబవళ్లూ పనులు జరగాలని ఆదేశం

రామడుగు, న్యూస్‌టుడే: కాళేశ్వరం నీటి ప్రవాహంతో వరదకాలువ జీవకాలువగా మారనుందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్ సమీపంలోని కాళేశ్వరం ప్రాజెక్టు ఎనిమిదో ప్యాకేజీ, వరద కాలువ పనులను ఆయన మూడున్నర గంటలపాటు పరిశీలించారు. పనులు వేగవంతం చేయించాలని ఇంజినీర్లు, మెయిల్ కంపెనీ మేనేజరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం 'ఈటీవీ'తో మాట్లాడుతూ ఎనిమిదో ప్యాకేజీ పంపుహౌజ్ ద్వారా రెండు టీఎంసీల నీరు ఐదున్నర కిలోమీటర్ల మేర ప్రవహించి వరదకాలువ ద్వారా అక్కడ నుంచి 21 కిలోమీటర్ల దూరంలో ఉన్న మూలవాగులోనుంచి మధ్య మానేరులోకి చేరుతుందన్నారు. మే నెలాఖరులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రస్తుతం ఐదున్నర కిలోమీటర్ల గ్రావిటీ కాలువ పనుల్లో కిలోమీటరు మేర సిమెంటు పనులు పూర్తయ్యాయని మిగతా నాలుగు కిలోమీటర్లను త్వరితంగా పూర్తి చేసేందుకు మంగళవారం నుంచి రేయింబవళ్లు పనులు చేయాలని ఆదేశాలిచ్చామని తెలిపారు. వరద కాలువకు రివర్స్ పంపింగ్ పనులు జరుతున్నాయన్నారు. వరదకాలువ ద్వారా చెరువులు నింపేందుకు 20 తూములు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయన్నారు. గొలుసుకట్టుగా చెరువులు నింపేందుకు పనులు వేగవంతం కానున్నాయన్నారు. ఆయన వెంట జహీరాబాద్ ఎంపీ బిబి పాటిల్, ఇంజినీరింగ్ అధికారులు వెంకట్రాములు, అనిల్, వెంకటేశ్వర్లు ఉన్నారు.



కాళేశ్వరం పనులను పరిశీలిస్తున్న హరీశ్‌రావు

వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ల వేతనాల పెంపు

ఈనాడు, హైదరాబాద్ : వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్లకు గౌరవ వేతనాలను భారీగా పెంచుతూ మార్కెటింగ్ శాఖ సోమవారం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ చట్టం నియమావళిని సవరిస్తూ గెజిట్ నోటిఫికేషన్‌ను జారీచేసింది. దీంతోపాటు పాలకవర్గాల సమావేశాలకు హాజరైనప్పుడు(సభ్యులకు కూడా) రోజుకు రూ.1000 చొప్పున భత్యం ఇవ్వాలని నిర్ణయించారు. మార్కెట్లలో జరిగే వ్యాపారాన్ని (టర్నోవర్) బట్టి మొత్తం 6 స్థాయిల్లో ఉన్నాయి. వేతనాలను మాత్రం 3 రకాలుగా నిర్ణయించారు. గతంలో 16 ఏళ్ల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో వీరి గౌరవ వేతనాలను పెంచగా తిరిగి ఇప్పుడు సవరించినట్లు మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. వ్యవసాయ మార్కెట్లలో సంస్కరణల అమల్లో భాగంగానే సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు వీరి వేతనాలను పెంచామని, ఇకముందు పాలకవర్గాలు మరింత పారదర్శకంగా పనిచేస్తాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మార్కెట్ కమిటీ ఛైర్మన్లకు నెలవారీ వేతనం(రూ.లు)

మార్కెట్ స్థాయి	ప్రస్తుత వేతనం	కొత్త వేతనం
సెలక్షన్ గ్రేడ్	2000	25,000
స్పెషల్ గ్రేడ్	1,500	20,000
గ్రేడ్-1	1,000	15,000
గ్రేడ్-1కన్నా కిందవన్నీ	500	15,000

ప్రభుత్వ చీఫ్ విప్ వాహనాన్ని ఢీకొట్టిన కారు

ఒకరి మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు



దెబ్బతిన్న చీఫ్ విప్ వాహనం

బొమ్మకల్(కరీంనగర్ గ్రామీణం), న్యూస్‌టుడే : ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ ఇన్నోవా కారును వెనక నుంచి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఆ సమయంలో ఈశ్వర్ కారులో లేరు. ఈ ప్రమాదంలో ఢీకొట్టిన కారులోని వ్యక్తి మృతి చెందారు. కరీంనగర్ మండలం బొమ్మకల్ గ్రామంలోని రాజీవ్ రహదారిపై సోమవారం చీఫ్ విప్ డ్రైవర్ పెట్రోల్ బంకులో కారులో డీజిల్ నింపుకొని రోడ్డు దాటేందుకు నిరీక్షిస్తున్నాడు. మంచిర్యాలలోని లక్ష్మీనగర్‌కు చెందిన కుందారపు గోపాల్ కొద్ది రోజుల్లో జరగనున్న తన కుమారుడి పెళ్లి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి దైవదర్శనం కోసం ఇదే మార్గంలో వెళ్తున్నారు. వేగం అదుపుకాక చీఫ్‌విప్ కారును వెనక నుంచి బలంగా ఢీకొట్టడంతో ఇన్నోవాలోని డ్రైవర్ ముందున్న లారీని ఢీకొట్టాడు. చీఫ్ విప్ కారులోని బెలూన్లు విచ్చుకోవడంతో డ్రైవర్‌కు ప్రాణపాయం తప్పింది. ఈ సంఘటనలో గోపాల్ కారులోనే మృతి చెందగా ఆయన భార్య, కుమారుడు, కూతురుకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం వీరు కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరి బంధువులైన మరో ఇద్దరికి కూడా గాయాలయ్యాయి.

ఆర్థిక నేరగాళ్లకు ఉచ్చు

- ఆటంకం లేకుండా వారి ఆస్తుల జప్తు
- వేగవంతమైన విచారణకు ప్రత్యేక న్యాయస్థానం
- సిద్ధమైన 'పరారీలో ఉన్న ఆర్థిక నేరస్థుల బిల్లు'

దిల్లీ: భారీగా సొమ్ములు కొల్లగొట్టి... తర్వాత దేశం విడిచి పారిపోయే నీరవ్ మోదీ వంటి ఆర్థిక నేరగాళ్లను కేంద్ర ప్రభుత్వం ఇక భరతం పట్టనుంది. ఇలాంటివారి ఆస్తులను ఎలాంటి ఆటంకం లేకుండా స్వాధీనం చేసుకోడానికి మార్గం సుగమం చేస్తోంది. ఈ క్రతువులో భాగంగా 'పరారీలో ఉన్న ఆర్థిక నేరస్థుల బిల్లు-2017'ను తెస్తోంది. దీంతోపాటు భారీ ఆర్థిక నేరాలపై సత్వర విచారణకు ప్రత్యేక న్యాయస్థానాన్ని కూడా ఏర్పాటు చేయాలని కేంద్రం భావిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

నిజానికి ఆర్థికశాఖ రూపొందించిన ఈ బిల్లుకు గత సెప్టెంబరులోనే న్యాయశాఖ ఆమోదం తెలిపింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) కుంభకోణం నేపథ్యంలో- ఈ బిల్లు ప్రాధాన్యం సంతరించుకుంది. మార్చి 6 తర్వాత జరిగే మలిదశ బడ్జెట్ సమావేశాలప్పుడు ప్రభుత్వం దీనిని పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశముంది. ఇది చట్టంగా మారి, అమల్లోకి వస్తే... ఆర్థిక నేరస్థులకు సంబంధించిన ఆస్తుల జప్తు, నష్ట నివారణ, వసూళ్ల వేగం అందుకుంటాయి.

ఎవరెవరు వస్తారు?

- ఉద్దేశపూర్వకంగా రుణాలను తీసుకుని, ఎగవేతకు పాల్పడేవారు; మోసగాళ్లు; నకిలీ సంతకాలు పెట్టేవారు; (ఎలక్ట్రానిక్ రూపంలో) నకిలీ పత్రాలను సమర్పించేవారు; డిపాజిట్లను తిరిగి చెల్లించనివారు తదితరులు ఈ బిల్లు పరిధిలోకి వస్తారు.
- ఇలాంటి వ్యక్తులు, సంస్థలకు తమ ఆస్తులపై హక్కులు రద్దవుతాయి. పైగా, వీటి విషయమై వారు ఏ న్యాయస్థానాన్నీ ఆశ్రయించే అవకాశం ఉండదు.
- రూ.100 కోట్లు, అంతకంటే ఎక్కువ మొత్తంతో కూడిన ఆర్థిక నేరాలు మాత్రమే ఈ బిల్లు పరిధిలోకి వస్తాయి.

ఈ తిప్పలు తీరినట్టే

ప్రస్తుతమున్న చట్టాల్లో కొన్ని లోటుపాట్లున్నాయి. వీటిని ఆసరాగా చేసుకుని ఆర్థిక నేరగాళ్లు తప్పించుకుని తిరుగుతున్నారు. ఇలాంటి కేసుల్లో కొన్నిసార్లు న్యాయస్థానాలు విరుద్ధమైన తీర్పులిస్తున్నాయి. విచారణకు అలవిమాలిన జాప్యమవుతోంది. నేరస్థులకు సంబంధించి విదేశాల్లో ఉన్న ఆస్తుల్ని స్వాధీనం చేసుకోవడానికి వీలు కావట్లేదు. పైగా అక్కడి కోర్టుల్లోనూ కొంతకాలం విచారణ నడుస్తోంది. వీటన్నింటికీ 'పరారీలో ఉన్న ఆర్థిక నేరస్థుల బిల్లు-2017' పరిష్కారం చూపనుంది.

పరారీలో ఉన్న ఆర్థిక నేరస్థుడంటే...

"నిర్దిష్ట (ఆర్థిక) నేరం కింద అరెస్టు వారెంటు జారీ అయ్యి; విచారణ నుంచి తప్పించుకునేందుకు భారత్‌ను విడిచి వెళ్లిపోయిన/వెళ్తున్న వ్యక్తి. లేదా.. విదేశాలకు పారిపోయి విచారణ నిమిత్తం భారత్‌కు రాని వ్యక్తి" అని ఈ బిల్లు నిర్వచించింది.

సాగర్ వద్ద రెండో స్పిల్‌వేకు సిఫార్సు

నాగార్జునసాగర్, న్యూస్‌టుడే: నాగార్జునసాగర్ వద్ద రెండో స్పిల్‌వే ఏర్పాటుకు సిఫార్సు చేసినట్లు సాగర్ జలాశయం భద్రత అధ్యయన కమిటీ (డీఎస్ఆర్పీ) ఛైర్మన్ ఎం.ఎస్.రెడ్డి తెలిపారు. కమిటీ ఈనెల 22 నుంచి 26వ తేదీ వరకు డ్యాంలోని వివిధ విభాగాలను పరిశీలించింది. సాగర్‌కు రాబోయే రోజుల్లో భారీగా వరదనీరు వచ్చే అవకాశం ఉందని సోమవారం ఎం.ఎస్. రెడ్డి అన్నారు. ప్రస్తుతం జలాశయం నుంచి 12 లక్షల క్యూసెక్కుల వరదనీరు మాత్రమే విడుదలవుతుందని చెప్పారు. ఖరగ్‌పూర్ ఐఐటీ నిపుణులు రానున్న రోజుల్లో నాగార్జునసాగర్‌కు సుమారు రూ.23 లక్షల క్యూసెక్కుల వరదనీరు వచ్చే అవకాశం ఉందని నివేదికను అందజేసినట్లు తెలిపారు. ఆ ప్రకారం జలాశయానికి రెండో స్పిల్‌వే ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. సాగర్ ఎడమ మట్టికట్ట ప్రాంతంలో రెండో స్పిల్‌వే ఏర్పాటు చేయాలని డీఎస్ఆర్పీ సూచించిందని చెప్పారు. డ్యాం నిర్వహణ విషయంలో డీఎస్ఆర్పీ ఇచ్చిన సూచనలను, సలహాలను ఎన్నెస్పీ అధికారులు పాటించారన్నారు. ముఖ్యంగా క్రస్టుగేట్ల నిర్వహణ, జలాశయం దిగువన కాలినడక వంతెన తదితర అంశాలపై తాము ఇచ్చిన సలహాలను పాటించారన్నారు. ప్రస్తుతం సాగర్‌కు ఎటువంటి సమస్య లేదన్నారు. ఈ సమావేశంలో జలాశయం ఎస్ఈ రమేష్, తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న డీఎస్ఆర్పీ కమిటీ ఛైర్మన్ ఎం.ఎస్.రెడ్డి (కుడి వైపు), పక్కన ఎస్ఈ రమేష్

అప్పుల రాష్ట్రంగా మార్చారు: రమణ

ఈనాడు, హైదరాబాద్: తెరాస ప్రభుత్వం తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిందని తెతెదేపా రాష్ట్ర అధ్యక్షుడు రమణ ఆరోపించారు. రాష్ట్రం ఏర్పాటు నాటికి రూ.68 వేల కోట్ల అప్పులుంటే.. ఇప్పుడవి రూ.2.25 లక్షల కోట్లకు పెరిగాయన్నారు. తెదేపా మండల స్థాయి నేతల ఆరో దఫా శిక్షణ తరగతులను సోమవారం ఎన్టీఆర్ భవన్‌లో ఆయన ప్రారంభించి ప్రసంగించారు. మిషన్ కాకతీయ, భగీరథ, ప్రాజెక్టుల పునరాకృతి పేరుతో ప్రభుత్వం కమీషన్లు దండుకుంటోందని ఆరోపించారు. తెరాస అధికారంలోకి వచ్చిన తరవాత రూ.5 లక్షల కోట్లతో బడ్జెట్లు ప్రవేశపెట్టి... అందులో రూ.4.80 లక్షల కోట్లు ఖర్చుచేసినట్టు సీఎం చెబుతున్నారన్నారు. అదే నిజమైతే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో దాదాపు రూ.4 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాలని, అలా జరిగిన దాఖలాలు ఎక్కడున్నాయో చెప్పాలని ప్రశ్నించారు. పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ..ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అంజయ్యను అవమానించి తెలుగు ప్రజలను అపహాస్యం చేసినట్టే.. కేసీఆర్ కూడా కుటుంబ పాలనలో ప్రజలను అపహాస్యం చేస్తున్నారని అన్నారు.

తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్,
గగన్ విహార్, 4వ అంతస్తు, నాంపల్లి, హైదరాబాద్.

ఆర్.సి.నెం.6/టియస్.ఆర్.జె.సి.–సెట్/2018, తేది: 26–02–2018

తెలంగాణ రాష్ట్ర గురుకుల (రెసిడెన్షియల్) జూనియర్ కాలేజీలలో ప్రవేశం కొరకు TSRJC-CET (టియస్.ఆర్.జె.సి.-సెట్) - 2018

ప్రవేశ పరీక్షా ప్రకటన

తెలంగాణ రాష్ట్ర గురుకుల (రెసిడెన్షియల్) జూనియర్ కాలేజీలలో 2018-19 విద్యా సంవత్సరానికిగాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం **(ఇంగ్లీషు మీడియం– MPC/BPC/MEC)**లో 08 తెలంగాణ గురుకుల జూనియర్ కళాశాలల్లో ప్రవేశం కొరకు తేది. **06–05–2018** నాడు జరుగు **TSRJC-CET-2018** ప్రవేశ పరీక్షకు **మార్చి–2018లో 10వ తరగతి పరీక్షకి** హాజరౌతున్న తెలంగాణ 31 జిల్లాల విద్యార్థుల నుండి ఆన్‌లైన్ (**http://tsrjdc.cgg.gov.in**) ద్వారా దరఖాస్తులు తేది. **06–03–2018 నుండి 09–04–2018** వరకు కోరబడుచున్నవి. **దరఖాస్తు రుసుము: రూ. 150/–.** ప్రవేశ పరీక్షలో ప్రతిభ మరియు రిజర్వేషన్ ద్వారా విద్యార్థుల ఎంపిక జరుగును. ఇతర వివరాల కొరకు **http://tsrjdc.cgg.gov.in** లో పొందుపర్చిన ఇన్ఫర్మేషన్ బుల్లెటిన్ చూడవచ్చును. వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: **040–24734899, 8008904486.**

సం/- **ఎ.సత్యనారాయణ రెడ్డి**
కార్యదర్శి

DIPR 629PP/CL/ADVT/1/1/2017-18

తెలంగాణ ప్రభుత్వము
ఆర్థిక (డి.సి.యం) శాఖ

పత్రికా అధికార వార్త

తేది: 27–02–2018

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక శాఖ నోటిఫికేషన్ నెం.139(ఎల్)/డబ్ల్యు & యమ్./2008 తేది మార్చి 18, 2008 ప్రకారం జారీ అయిన 8.41 శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి రుణం 2018ను తేదీ 26, మార్చి 2018 వరకు అయిన వడ్డీతో మార్చి 27, 2018న తిరిగి చెల్లించడమవుతుందని సమాచారార్థం ప్రకటించడమయింది. ఒకవేళ, ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం, పైన పేర్కొన్న సదరు తేదీన నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంటు చట్టం 1881, క్రింద సెలవు దినంగా ప్రకటించిన పక్షంలో, రుణాన్ని ఆ రోజుకు ముందు పనిరోజున, రాష్ట్రంలోని చెల్లింపు కార్యాలయాలు చెల్లిస్తాయి. **27–03–2018 తేది నుండి, ఆపైన రుణంపై ఎటువంటి వడ్డీ వుండదు.**

2. 2007, ప్రభుత్వ అన్యాక్రాంత హామీపత్రచట్టం రక్షణ నిబంధనలలోని 24(2), 24(3) ఉప నిబంధన ప్రకారం, సబ్సిడరీ జనరల్ లెడ్జర్ లేదా కాన్‌స్టిట్యూట్ సబ్సిడరీ జనరల్ లెడ్జర్ అకౌంట్ లేదా స్టాక్ సర్టిఫికెట్ రూపంలో ప్రభుత్వ సెక్యూరిటీని కలిగివున్న రిజిస్టర్డు హోల్డరుకు పరిపక్వ మొత్తాల చెల్లింపును అతని బ్యాంకు సంబంధ వివరాలను చేర్చుతూ పే ఆర్డరు ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా నిధులను అందుకొనే సదుపాయం కలిగివున్న ఏదేని బ్యాంక్‌లో అకౌంటు హోల్డరు ఖాతాకు జమ చేయడం ద్వారా గాని చేయాలి. సెక్యూరిటీలకు సంబంధించి చెల్లింపు చేసే కార్యం కోసం అట్టి ప్రభుత్వ సెక్యూరిటీల ఒరిజినల్ సబ్‌స్క్రైబరు లేదా తరువాతి హోల్డర్లు ఆయా సందర్భాన్నిబట్టి వడ్డీ చెల్లింపు కోసం వారి బ్యాంకు ఖాతా వివరాల కోసం సంబంధించిన వారు వ్రాయించుకున్న/నమోదు చేసుకున్న బ్యాంకు లేదా ట్రెజరీ/సబ్ ట్రెజరీ లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి లేదా దాని అనుబంధ బ్యాంకులకు ఆయా సందర్భాన్నిబట్టి సమర్పించాలి.

3. ఏమైనప్పటికీ బ్యాంకు ఖాతా సంబంధ వివరాలు లేనప్పుడు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా నిధులను తీసుకోవడం తప్పనిసరి కానప్పుడు 8.41 శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణము 2018 హోల్డర్లకు గడువు తేదీన తిరిగి చెల్లింపును చేయడానికి గాను, వారి సెక్యూరిటీలను పబ్లిక్ ఋణ కార్యాలయంలో 20 రోజుల ముందుగా అందజేయాలి. సెక్యూరిటీల వెనుక వైపున ఈ క్రిందివిధంగా వ్రాసి తిరిగి చెల్లింపు కోసం సెక్యూరిటీలను సమర్పించాలి.
"ధ్రువపత్రాలపై రావలసిన అసలు మొత్తం అందింది."

4. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచి లేదా దానికి చెందిన ఏవైనా అనుబంధ బ్యాంకులు ట్రెజరీ పనిని నిర్వహించే చోట్ల, సెక్యూరిటీలు స్టాకు సర్టిఫికెట్ల రూపంలో వున్నట్లయితే, వాటిని సంబంధిత బ్యాంకు బ్రాంచిలో సమర్పించాలి. ట్రెజరీలో లేదా సబ్-ట్రెజరీలో కాదని ముఖ్యంగా గమనించాలి.

5. చెల్లింపు కోసం సెక్యూరిటీలను వ్రాయించుకున్నచోట కాకుండా ఇతర చోట్ల చెల్లింపు తీసుకోవాలని కోరుకొనే వారు వాటి వెనుక వైపు వ్రాసి, రిజిస్టరు చేసిన, భీమా చేసిన పోస్టు ద్వారా సంబంధిత ప్రజారుణం కార్యాలయానికి వాటిని పంపించాలి. ప్రజారుణ కార్యాలయం ఏదైనా ట్రెజరీ/సబ్ ట్రెజరీ లేదా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ట్రెజరీ పనిని నిర్వహించే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి లేదా దాని అనుబంధ బ్యాంకులలో చెల్లించదగే డ్రాఫ్టును జారీచేయడం ద్వారా చెల్లింపులు చేస్తుంది.

కె.రామకృష్ణారావు
ఆర్థిక ముఖ్య కార్యదర్శి

DIPR 3170/ CL/ADVT/1/1/2017-18

పెద్ద సంఖ్యలో పొంచి ఉన్న ఉగ్రవాదులు

సైనిక ఉన్నతాధికారి వెల్లడి

శ్రీనగర్: నియంత్రణ రేఖ ఆవల ఉన్న ఉగ్రవాద శిబిరాల్లో పెద్ద సంఖ్యలో ముష్కరులు మాటువేసి ఉన్నారని భారత సైన్యం పేర్కొంది. అదనుచూసి కశ్మీర్‌లోకి చొరబడాలని చూస్తున్నారని తెలిపింది. వీరి చొరబాటుకు వీలు కల్పించడం కోసమే పాకిస్థాన్.. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని వివరించింది. శ్రీనగర్ కేంద్రంగా పనిచేసే చినార్ కోర్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ జనరల్ ఎ.కె.భట్.. సోమవారం ఇక్కడ విలేఖరులతో మాట్లాడారు. హిమపాతం తగ్గుముఖం పట్టగానే కశ్మీర్‌లోకి చొరబడాలని ఈ ముష్కరులు ఎత్తులు వేస్తున్నట్లు తమ వద్ద సమాచారం ఉందన్నారు. వీటిని తిప్పికొట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. లీపా లోయ నుంచి మండల్ ప్రాంతం వరకూ విస్తరించిన అనేక ప్రాంతాల్లో ఉగ్రవాదులు 30-40 మందితో కూడిన బృందాలుగా ఏర్పడి, చొరబాటు కోసం కాచుకొని ఉన్నారని చెప్పారు. పాకిస్థాన్ దళాలు జరిపే కాల్పులకు దీటుగా స్పందిస్తున్నామని తెలిపారు. కుప్వారాలో పాక్‌కు చెందిన సరిహద్దు కార్యాచరణ దళం (బ్యాట్) చొరబాటు యత్నాలను భగ్నం చేశామన్నారు.

తెలంగాణ ప్రభుత్వము
పంచాయతీరాజ్ శాఖ, నల్గొండ.
ఇ-ప్రొక్యూర్‌మెంట్ సవరణ టెండరు నోటీసు
T.No. PR/346-348/2017-18 (సవరణ-1), తేది: 15-2-2018.
పి.ఆర్., నల్గొండ నందు 3 రోడ్డు పనులను చేపట్టటానికి దిగువ సంతకందారుచే టెండర్లు కోరబడుతున్నవి. మొత్తం అంచనా కాంట్రాక్టు విలువ: రూ. 446.5 లక్షలు. టెండర్ల డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 26-2-2018. డౌన్‌లోడ్ ముగింపు తేది: 5-3-2018. ఇ-మెయిల్: seprnlgd@gmail.com
www.eprocurement.gov.in
DIPR No. 3166/CL/ADVT/1/1/2017-18.

తెలంగాణ ప్రభుత్వము
పంచాయతీరాజ్ శాఖ, నల్గొండ.
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
PR/123-135/2017-18, తేది: 14-2-2018.
www.eprocurement.gov.in
DIPR No. 3147/CL/ADVT/1/1/2017-18.

తెలంగాణ ప్రభుత్వము
పోలీస్ శాఖ
Rc. No. B2/1040/2017-18 తేది: 24-2-2018
స్వల్పకాలిక టెండరు ప్రకటన (2వ సారి టెండరు)
https://tender.eprocurement.gov.in
DIPR No: 3163/CL/ADVT/1/1/2017-18 TSSP Bns., హైదరాబాద్ తరపున.

తెలంగాణ ప్రభుత్వము
నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్
పంజాగుట్ట, హైదరాబాద్-500082, తెలంగాణ.
ఫోన్: 040-23489000/9244, 040-23396552. ఫ్యాక్స్: 040-23310076.
Rc.No. SGS/657/2018/EDS తేది: 23-2-2018
షార్ట్ టెండరు నోటిఫికేషన్
www.nims.edu.in
DIPR No. 3155/CL/ADVT/1/1/2017-18.

తెలంగాణ ప్రభుత్వము
డైరెక్టర్ కార్యాలయం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ప్రోటోకాల్, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్-004.
టెండరు ప్రకటన
DIPR No. 3151/CL/ADVT/1/1/2017-18.

హైదరాబాద్ మహానగర మంచినీటి సరఫరా మరియు మురుగునీటి పారుదల మండలి
చీఫ్ జనరల్ మేనేజర్ (ఇంజనీరింగ్) కార్యాలయం, ట్రాన్స్‌మిషన్ సర్కిల్, ఖైరతాబాద్, హైదరాబాద్-500004.
చిట్ టెండరు నోటిఫికేషన్
www.hyderabadwater.gov.in

CONTAINER CORPORATION OF INDIA LTD.
CONCOR Bhawan, C-3, Mathura Road, Opposite Apollo Hospital New Delhi - 110 076
www.concorindia.com

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ (నేషనల్ హైవేస్)
టెండరు ఆహ్వాన ప్రకటన
జాతీయ పోటీ బిడ్డింగ్
NIT No. SE (R&B) / NH/VJA/ Tender/13/2017-18, తేది: 23-2-2018
https://tender.eprocurement.gov.in
DIPR NO 641PP/CL/Advt/1/1/2017-18

GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
హైదరాబాద్ మహానగరపాలక సంస్థ
24x7 GHMC 040-21111111

రూ.4,39,765 కోట్ల పెట్టుబడులు

- ఏపీ భాగసామ్య సదస్సులో 734 ఒప్పందాలు
- రిలయన్స్, వేదాంత, గూగుల్, అదానీ వంటి దిగ్గజ సంస్థలతో ఎంఓయూలు

విశాఖ నుంచి ఈనాడు ప్రత్యేక ప్రతినిధి

ఏపీ రాష్ట్ర ప్రభుత్వం మూడు రోజులపాటు విశాఖపట్నంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన భాగస్వామ్య సదస్సుకు అనూహ్య స్పందన లభించింది. ఈ సదస్సులో సుమారు రూ.3 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలు జరుగుతాయని అంచనా వేయగా, 46 శాతం అధికంగా రూ.4,39,765 కోట్ల విలువైన ఒప్పందాలు జరిగాయి.



విశాఖ భాగస్వామ్య సదస్సు ముగింపు కార్యక్రమంలోభాగంగా.. సింగపూర్ మంత్రి ఈశ్వరన్, కేంద్ర మంత్రి సురేష్ ప్రభు, గవర్నర్ నరసింహన్, ఏపీ సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు సమక్షంలో ఎంవోయూ పత్రాలు మార్చుకుంటున్న ప్రతినిధులు

భాగస్వామ్య సదస్సులో వివిధ రంగాల వారీగా జరిగిన ఒప్పందాలు, పెట్టుబడుల విలువ, ఉపాధి అవకాశాల వివరాలు ఇలా ఉన్నాయి.

రంగం	ఒప్పందాలు	పెట్టుబడులు (రూ.కోట్లలో)	ఉపాధి
1. పరిశ్రమల శాఖ	129	58,337	1,31,682
2. గనుల శాఖ	31	12,227	16,225
3. ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్	75	30,050	1,30,343
4. ఈడీబీ	144	1,51,400	1,52,496
5. ఆహారశుద్ధి	165	3,100	47,000
6. నెడ్‌క్యాప్	38	78,935	24,411
7. సీఆర్‌డీఏ	37	49,643	78,680
8. ఐ అండ్ ఐ	22	45,981	3,86,200
9. పర్యాటకం	49	5,002	30,338
10. ఏపీఎస్ఎస్‌డీసీ	19	--	లక్ష మందికి శిక్షణ
11. వైద్య ఆరోగ్యం	25	5,090	4,750

కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ, భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) సంయుక్త భాగస్వామ్యంతో విశాఖలోని హార్బర్ పార్కులోని ఏపీఐఐసీ గ్రౌండ్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన భాగస్వామ్య సదస్సు సోమవారంతో ముగిసింది. సదస్సు ప్రారంభోత్సవానికి ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా హాజరవగా, ముగింపు ఉత్సవంలో తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఇ.ఎస్.ఎల్. నరసింహన్, సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి ఎస్.ఈశ్వరన్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. సోమవారం ఉదయం జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీ రవిశంకర్ పాల్గొన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మూడు రోజుల పాటు జరిగిన పలు ప్లీనరీ సమావేశాల్లో పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు గల సానుకూల వాతావరణం, ప్రభుత్వపరంగా ఇస్తున్న ప్రోత్సాహకాల గురించి అందరికీ వివరించి నిశ్చింతగా పెట్టుబడులు పెట్టాలని కోరారు.

చివరి రోజు రూ.2,20,951 కోట్లు

మూడు రోజుల్లో మొత్తం 734 ఒప్పందాలు జరిగాయి. ఇవన్నీ సాకారమైతే 11,02,125 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. గూగుల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ, వేదాంత వంటి అనేక పారిశ్రామిక దిగ్గజ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. సోమవారం సదస్సు చివరి రోజు రూ.2,20,951 కోట్ల విలువైన 369 ఒప్పందాలు జరిగాయి.

క్రియాశీలకంగా ఏపీఈడీబీ

పెట్టుబడుల్ని ఆకర్షించడంలో ఏపీఈడీబీ, పరిశ్రమలు, ఐటీ వంటి శాఖలు క్రియాశీలకంగా వ్యవహరించాయి. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధిసంస్థ లక్ష మంది నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణనిచ్చేందుకు పలు సంస్థలతో ఒప్పందాలు చేసుకుంది.

'వికాస్ కా నారా ..ఏపీ హమారా' చంద్రబాబుకు గవర్నరు కితాబు

'ఆంధ్రప్రదేశ్‌లో స్నేహపూర్వక వాతావరణం ఉంది. పెట్టుబడుదారులకు, పెట్టే పెట్టుబడులకు పూర్తి భద్రత, భరోసా కల్పిస్తున్నాం. దేశంలోని, ప్రపంచంలోని పారిశ్రామిక, వ్యాపార సంస్థలు రాష్ట్రాన్ని పెట్టుబడులకు గమ్యస్థానంగా ఎంచుకోవాలి' అని తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ విజ్ఞప్తి చేశారు. విశాఖలో పారిశ్రామిక భాగస్వామ్య సదస్సు ముగింపు ఉత్సవంలో సోమవారం గవర్నర్ పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి ప్రసంగించారు. పభుత్వంతో ఒప్పందం చేసుకున్న సంస్థలన్నీ విధిగా పెట్టుబడులు పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో వరుసగా మూడోసారి నిర్వహించిన పెట్టుబడిదారుల సదస్సులతో ప్రపంచ ప్రఖ్యాత పారిశ్రామిక సంస్థలు సైతం ఆంధ్రప్రదేశ్ వైపు చూసే పరిస్థితి తీసుకురావడం ముఖ్యమంత్రి పనితీరుకు నిదర్శనమని గవర్నర్ అన్నారు. 'వికాస్ కా నారా... ఏపీ హమారా' అంటూ చంద్రబాబును ఆయన కొనియాడారు.

ఇంధన రంగంలో 6 బిలియన్ డాలర్లు..!

ఆంధ్రప్రదేశ్‌లో ఇంధన రంగంలో నాలుగు ప్రాజెక్టుల్లో 6 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడతామని సాఫ్ట్ బ్యాంక్ తెలిపింది. బ్యాంకు ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలసి ప్రతిపాదన అందజేశారు.

- రాష్ట్రంలో లాజిస్టిక్స్ యూనిట్ ఏర్పాటుకు యూపీఎస్ ఇండియా సంస్థ ముందుకు వచ్చింది.
- రొబోటిక్స్ మెషినరీ తయారీ బద్వే ఇంజినీరింగ్ లిమిటెడ్ ఎండీ శ్రీకాంత్ బద్వే ప్రభుత్వంతో ఎంఓయూ చేసుకుంది.
- టాటా ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేఆర్ఎస్ జంబాయ్, ఆకాష్ ఇంపెక్స్ సంస్థకు చెందిన చారులత మూర్జానీ ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో దుస్తుల తయారీ కేంద్రాల ఏర్పాటు చేస్తామని మూర్జానీ ప్రతిపాదించారు.

అవినీతిపరులపై ఈడీ కన్ను

ఈనాడు, హైదరాబాద్: అడ్డగోలుగా సంపాదించి అవినీతి నిరోధకశాఖ(అనిశా) అధికారులకు చిక్కుతున్న అక్రమార్కులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కన్నేసింది. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఆర్జించిన మొత్తాన్ని వివిధ రకాలుగా దారిమళ్లించడం, పెట్టుబడులు పెట్టడం, వాటితో ఆస్తులు సమకూర్చుకోవడం మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) పరిధిలోకి వస్తుంది కాబట్టి ఈ కోణంలో ఈడీ అధికారులు కొరడా ఝుళిపించనున్నారు. ఏపీకి చెందిన రెండు కేసులతోపాటు హైదరాబాద్ హెచ్ఎండీఏ సంచాలకులు పురుషోత్తంరెడ్డి కేసులు ఇప్పటికే ఈడీ పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. భవిష్యత్తులో నమోదు చేసే కేసులను కూడా ఈడీ పరిధిలోకి వచ్చేలా చర్యలు తీసుకోబోతున్నారు. అక్రమ నిధుల తాలూకూ ప్రవాహం, వాటి ద్వారా సమకూర్చుకునే ఆస్తులను గుర్తించి సకాలంలో స్వాధీనం చేసుకోగలిగే అధికారం పీఎంఎల్‌ఏ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఈడీకి కట్టబెట్టింది. దీనిద్వారా ఏదైనా కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తిచేసిన వెంటనే గుర్తించిన అక్రమ ఆస్తులను స్వాధీనం చేసుకోవచ్చు. బినామీ ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు ప్రత్యేకంగా బినామీ చట్టం ఉన్నా.. పీఎంఎల్‌ఏ తరహాలో త్వరగా ప్రక్రియ పూర్తికాదు. అక్రమ నిధులు, వాటి ద్వారా సమకూర్చుకున్న ఆస్తులను గుర్తించిన వెంటనే సకాలంలో వాటిని స్వాధీనం చేసుకునే ఉద్దేశంతోనే పీఎంఎల్‌ఏ చట్టాన్ని తీసుకొచ్చారు. అనిశా అధికారులు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అనేక మంది అక్రమార్కులపై దాడులు చేసి పెద్ద మొత్తంలో ఆస్తులు గుర్తిస్తున్నా వాటిని స్వాధీనం చేసుకునే ప్రక్రియకు చాలా సమయం పడుతోంది. ఈ ప్రక్రియను సకాలంలో పూర్తిచేసే ఉద్దేశంతోనే ఇప్పుడు ఈడీ రంగంలోకి దిగనుంది. వాస్తవానికి అనిశా అధికారులు కూడా ముఖ్యమైన కేసులకు సంబంధించిన సమాచారాన్ని ఈడీ అధికారులకు ఇస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఈడీ-అనిశా అధికారుల ఒక సంయుక్త సమావేశం నిర్వహించి.. రూ.25 కోట్లు దాటిన అవినీతి కేసులన్నీ ఈడీకి నివేదించాలని నిర్ణయించారు. కానీ ఆ తర్వాత అది అమలుకు నోచుకోలేదు. ఇప్పుడు అనేకమంది అక్రమార్కులు బయట పడుతుండటంతో ఈడీ ప్రతిపాదన తెరపైకి వస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఏపీలో ప్రజారోగ్యశాఖ ఉన్నతాధికారి పాము పాండురంగారావు, పట్టణ ప్రణాళిక విభాగానికి చెందిన రఘులపై నమోదైన ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు ఇప్పటికే ఈడీ పరిశీలనతో ఉన్నట్లు తెలుస్తోంది. పాండురంగారావు ఆస్తులు అధికారికంగా రూ.35 కోట్లు అని అనిశా అధికారులు చెబుతున్నా మార్కెట్ విలువ ప్రకారం రూ.500 కోట్ల వరకూ ఉండొచ్చని భావిస్తున్నారు. అలాగే రఘు ఆస్తులు అధికారికంగా రూ.45 కోట్లని చెబుతున్నా రూ.800 కోట్ల వరకూ ఉండొచ్చని అంచనా. వీరిద్దరూ తమ అక్రమార్జనను రకరకాల పద్ధతుల్లో మళ్లించారు. వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టడంతో పాటు బినామీల పేర్లతో ఆస్తులు సమకూర్చుకున్నట్లు అనిశా పరిశీలనతో తేలింది. ఈ రెండు కేసులూ పీఎంఎల్ఏ పరిధిలోకి వస్తాయి. ఇటీవల తెలంగాణ అనిశా అధికారులు బట్టబయలు చేసిన హెచ్ఎండీఏ సంచాలకులు పురుషోత్తంరెడ్డి కేసు కూడా ఈడీకి అప్పగించాలని భావిస్తున్నారు. ఇప్పటి వరకూ జరిగిన దర్యాప్తు ప్రకారం పురుషోత్తంరెడ్డి ఆస్తులు మార్కెట్ ధరల ప్రకారం రూ.25 కోట్లు ఉంటాయని అనిశా అధికారులే చెబుతున్నారు. వాస్తవంగా అంతకంటే ఎక్కువగానే ఉంటాయి. దాంతోపాటు పురుషోత్తంరెడ్డి తన బినామీలతో మంచిరేవుల వద్ద రూ.30 కోట్ల విలువైన రియల్ ఎస్టేట్ వెంచర్ వేసినట్లు గుర్తించారు. దర్యాప్తు ఇంకా కొనసాగుతున్నందున ఈ ఆస్తుల విలువ మరింత పెరిగే అవకాశం ఉంది. ఇక్కడ కూడా నిధులను వివిధ మార్గాల్లో మళ్లించినట్లు నిర్ధారణ అయింది. అనిశా అధికారులు ఈ కేసు దర్యాప్తు పూర్తిచేసిన తర్వాత ఈడీకి అప్పగించాలని భావిస్తున్నారు.

ఎక్కువ నిధులు పొందడమే లక్ష్యం

- 15వ ఆర్థిక సంఘం ముందుకు కీలక అంశాలు
- కసరత్తును ముమ్మురం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

ఈనాడు, హైదరాబాద్: పదిహేనో ఆర్థిక సంఘం ద్వారా అత్యధిక నిధులు పొందడంపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. స్థానిక సంస్థలకు నిధులు రాబట్టడంతోపాటు వెనుకబాటుకు, ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు పొందడమే లక్ష్యంగా ఆర్థిక శాఖ, పంచాయతీరాజ్- గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖలు కసరత్తు చేస్తున్నాయి. 2020 నుంచి ఐదేళ్లపాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులకు కీలకం కానున్న ఈ నిధులను పొందడానికి ప్రారంభం నుంచే ప్రభుత్వం దృష్టి సారించింది. రాష్ట్ర ఆర్థిక సలహాదారు జి.ఆర్.రెడ్డి, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి రామకృష్ణారావు సారథ్యంలో ఆర్థిక సంఘానికి నివేదించే అంశాలను పరిశీలిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా చేపట్టిన అనేక కార్యక్రమాలు, కొత్త పథకాల గురించి నీతి ఆయోగ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఒక్క రూపాయి కూడా అదనంగా రాలేదు. పథకాలు బాగున్నాయని ప్రశంసించిన కేంద్రం, నీతి ఆయోగ్ నిధులు ఇవ్వకపోవడంతో 15వ ఆర్థిక సంఘం ద్వారా అధిక నిధులు పొందడమే లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర విస్తీర్ణంతోపాటు అటవీ విస్తీర్ణం, రాష్ట్ర ఆర్థిక విధానాలు, ఆర్థిక నియంత్రణ అంశాలకు వెయిటేజ్ ఇవ్వాలని ప్రభుత్వం కోరనుంది. ద్రవ్య నియంత్రణ, బడ్జెట్ నిర్వహణ (ఎఫ్ఆర్‌బీఎం) పరిమితి ప్రస్తుతం 3.25 శాతం ఉండగా రాష్ట్రాల ఆర్థిక వ్యవహారాలను ప్రాతిపదికగా తీసుకుని దీన్ని 3.5 శాతం వరకూ గరిష్ఠంగా పెంచుతున్నారు. ఎఫ్ఆర్‌బీఎం పరిమితిని పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతూనే ఉంది. దీనివల్ల మౌలిక సదుపాయాలకు నిధులు సమకూర్చుకోవడానికి వెసులుబాటు కలుగుతుందని ప్రభుత్వం ఆర్థిక సంఘానికి వివరించనుంది. ప్రోత్సాహక నిధులను ఎక్కువ మొత్తంలో పొందడంపై దృష్టి సారిస్తోంది. తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, పచ్చదనం పెంపు, నగదు రహిత లావాదేవీలు, జనాభా నియంత్రణ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరనుంది.

తలసరి ఆదాయాన్ని పరిగణలోకి తీసుకునేటప్పుడు రాష్ట్రం యూనిట్‌గా కాకుండా జిల్లాల ఆధారంగా చూడాలని కోరనుంది. పంచాయతీరాజ్, పురపాలక, ఆర్థిక శాఖలు ఆర్థిక సంఘానికి అందించాల్సిన నివేదికలను పకడ్బందీగా రూపొందించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం జరగకుండా అంశాలను ప్రతిపాదించాలని స్పష్టం చేశారు. తెలంగాణలోని వాస్తవ పరిస్థితిని 14వ ఆర్థిక సంఘం పరిగణలోకి తీసుకోలేదని ఉమ్మడి రాష్ట్రంలోని వివరాలతోనే ముందుకు వెళ్లిందనీ, రాష్ట్ర విభజన జరగడంతో అన్ని రాష్ట్రాలకు సాధారణంగా వచ్చినట్లు కేంద్ర పన్నుల వాటా, స్థానిక సంస్థలకు ఇచ్చే నిధులు, విపత్తు నిర్వహణకు ఇచ్చే నిధులు మాత్రమే తెలంగాణకు దక్కాయని వివరించారు. కొత్త రాష్ట్రంలో వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, పేదరిక నిర్మూలన, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులు సమకూర్చాలని రాష్ట్రం కోరనుంది.

పన్నుల వాటా కోసం..

14వ ఆర్థిక సంఘానికి నివేదించిన అంశాలు తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన వెయిటేజీ

అంశం	శాతం
2011 జనాభా	25
రాష్ట్ర విస్తీర్ణం	30
ఆర్థిక క్రమశిక్షణ	27.5
ఆర్థిక అంతరం	17.5

14 ఆర్థిక సంఘం పరిగణనలోకి తీసుకున్న అంశాలు

అంశం	శాతం
ఆర్థిక అంతరం	50
అటవీ విస్తీర్ణం	7.5
రాష్ట్ర విస్తీర్ణం	15
2011 జనాభా	17.5
1971 జనాభా	10

కేంద్ర పన్నుల్లో స్థానిక సంస్థలకు వాటా!

సిఫార్సు చేయనున్న 15వ ఆర్థిక సంఘం

ఈనాడు, హైదరాబాద్: నిధుల లేమితో దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్న జిల్లా, మండల పరిషత్‌లకు 2020 నుంచి మంచి రోజులు రానున్నాయి. అప్పటినుంచి కేంద్ర పన్నుల్లో రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు స్థానిక సంస్థలకూ వాటాలు లభించబోతున్నాయి. కేంద్రం సూచనలతో 15వ ఆర్థిక సంఘం ప్రస్తుతం ఇటువంటి కసరత్తును ప్రారంభించి రాష్ట్రాల నుంచి సలహాలు స్వీకరిస్తోంది. జిల్లా, మండల పరిషత్‌ల ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దాలని పలుమార్లు కేంద్రానికి నివేదించిన రాష్ట్ర సర్కారు.. ఇప్పుడు ఆర్థిక సంఘానికి అందజేసే నివేదికలో ఈ అంశాన్ని ప్రధానంగా పొందుపర్చనుంది. తెలంగాణలోని జిల్లా, మండల పరిషత్‌లకు మూడేళ్లుగా కేంద్రం నుంచి నిధులంటూ ఏవీ అందక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయి. జిల్లా, మండల పరిషత్‌లకు నిధులను రాష్ట్ర ప్రభుత్వాలే ఇవ్వాలంటూ 14వ ఆర్థిక సంఘం తేల్చింది. అయితే తెలంగాణ సర్కారు.. జిల్లా, మండల పరిషత్‌లకు నిధులేవీ ఇవ్వటంలేదు. ఈ నేపథ్యంలో కేంద్రం 15వ ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేసి స్థానిక సంస్థలకు నేరుగా కేంద్ర పన్నుల్లోనే వాటాను ఇచ్చే అంశంపై పరిశీలించాల్సిందిగా సూచించింది. ఈ సిఫార్సులు 2020-25 మధ్య అమలవుతాయి.

కొత్త జిల్లా, మండల పరిషత్‌లకు ప్రయోజనం: రాష్ట్రంలో గ్రామీణ జిల్లాల సంఖ్య 9 నుంచి 30కి పెరిగినందున ప్రస్తుత 9 జిల్లా పరిషత్‌ల సంఖ్య 2019లో 30కి చేరుతుంది. మండల పరిషత్‌ల సంఖ్యా పెరగనుంది. ఆ ఏడాది కొత్త పాలక వర్గాలూ కొలువుతీరతాయి. అనంతరం స్థానిక సంస్థలకూ కేంద్ర పన్నుల్లో వాటా ఇవ్వాలంటూ 15వ ఆర్థిక సంఘం చేసే సిఫార్సులు అమల్లోకి వస్తాయి. ప్రస్తుతం పంచాయతీలకు కేంద్రం తలసరి ఆధారంగా నేరుగా నిధులను ఇచ్చే విధానముంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ ఖజానా నుంచి పంచాయతీలకు నిధులను ఇవ్వటం కోసం అదనపు వనరులను ఏ విధంగా సమీకరించుకోవచ్చో 15వ ఆర్థిక సంఘం చెప్పనుంది.

రైల్వే కొలువులకు వయసు పరిమితి పొడిగింపు

దరఖాస్తు గడువు మార్చి 31 వరకు పెంపు

ఈనాడు, హైదరాబాద్: ప్రపంచంలోనే అతిపెద్ద ఉద్యోగ నియామక ప్రక్రియను చేపట్టిన రైల్వే శాఖ ఎక్కువ మందికి అవకాశం కల్పించేందుకు అభ్యర్థుల వయసు పరిమితిని రెండేళ్లు పొడిగించింది. దక్షిణ మధ్య రైల్వే శాఖ ఈ విషయాన్ని ఒక ప్రకటనలో తెలిపింది. రైల్వేశాఖ మొత్తం 89,409 గ్రూపు సీ, డీ స్థాయి ఉద్యోగాలకు ఇటీవల ప్రకటన జారీ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే విద్యార్హతలను తగ్గించడంతోపాటు పెంచిన రుసుంను పరీక్ష రాసిన వారికి తిరిగి చెల్లిస్తామని ఆ శాఖ ప్రకటించింది. తాజాగా వయసు పరిమితిని కూడా పొడిగించింది. అసిస్టెంట్ లోకో పైలట్, టెక్నీషియన్ ఉద్యోగాలకు జనరల్ కేటగిరీ అభ్యర్థులకు 28 నుంచి 30 ఏళ్లకు, ఓబీసీలకు 31 నుంచి 33కు, ఎస్సీ, ఎస్టీలకు 33 నుంచి 35 ఏళ్లకు పొడిగించారు. గ్రూపు డి ఉద్యోగాలకు అన్ రిజర్వ్‌డ్(జనరల్) అభ్యర్థులకు 31 నుంచి 33, ఓబీసీలకు 34 నుంచి 36, ఎస్సీ, ఎస్టీలకు 36 నుంచి 38కి పెంచారు. తెలుగు సహా మొత్తం 15 భాషల్లో పరీక్షలు నిర్వహిస్తారు. అభ్యర్థి ఏ భాషలోనైనా సంతకం చేయవచ్చు. ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే గడువును మార్చి 31వ తేదీ వరకు పొడిగించారు.

ఖాళీగా మిగిలిన రిజర్వ్‌డ్ బెర్తులు ఇకపై మహిళలకే కేటాయింపు!

రైల్వే బోర్డు స్పష్టీకరణ

దిల్లీ: రైళ్లలో స్త్రీలకు మాత్రమే రిజర్వు చేసిన బెర్తులు ఖాళీగా మిగిలి ఉన్న సందర్భాల్లో వాటిని వెయిటింగ్ జాబితాలో ఉన్న మహిళా ప్రయాణికులకు కేటాయించనున్నారు. ప్రస్తుతం అనుసరిస్తున్న పద్ధతి ప్రకారం ఏరోజుకారోజు వేసే రిజర్వేషన్ చార్టు సిద్ధమయ్యే దాకా ఈ కోటాను అలాగే పెడుతున్నారు. ప్రక్రియ పూర్తయ్యాక వెయిటింగ్ లిస్టులో ఉన్న ప్రయాణికులకు వాటిని కేటాయిస్తున్నారు. ఇక నుంచీ ఈ పద్ధతి మారనుంది. ఇప్పుడిక ఆ కోటాను కేవలం మహిళా ప్రయాణికులకు మాత్రమే పరిమితం చేస్తారు. అంటే, మహిళలకు మాత్రమే కేటాయించిన వాటిలో ఖాళీగా మిగిలి ఉన్న బెర్తులను తొలుత వెయిటింగ్ జాబితాలో ఉన్న స్త్రీలకు...ఆ తర్వాత వయోవృద్ధులకు కేటాయిస్తారు. ఇదే విషయాన్ని ఈ నెల 15న రైల్వే బోర్డు ప్రత్యేకంగా సంబంధిత కమర్షియల్ మేనేజర్లందరికీ లిఖితపూర్వకంగా తెలియచేసింది.

ఏపీ ప్రభుత్వ సలహాదారుగా ఏఐసీటీఈ మాజీ ఛైర్మన్

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

ఈనాడు డిజిటల్, అమరావతి: ఏఐసీటీఈ మాజీ ఛైర్మన్ డాక్టర్ శంకర్ ఎస్ మంత రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులయ్యారు. రాష్ట్రంలో ఇంధన, లాజిస్టిక్స్ విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో ఆయన సేవలను రెండేళ్ల పాటు వినియోగించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

సీమలో ఏపీ హైకోర్టు ఏర్పాటుకు డిమాండ్

ఈనాడు, హైదరాబాద్: రాయలసీమ ప్రాంతంలో ఏపీ హైకోర్టు ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో హైకోర్టులోని రాయలసీమ ప్రాంతానికి చెందిన న్యాయవాదులు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో హైకోర్టు వెలుపల నిరసన తెలిపారు. హైకోర్టును రాయలసీమలో ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. హైకోర్టు ఏర్పాటు డిమాండ్‌తో రాయలసీమ ప్రాంతంలో రిలే దీక్షలు చేస్తున్న న్యాయవాదులను అరెస్టు చేయడాన్ని ఖండించారు.



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఇంట్లో పేలిన తుపాకీ

ఫిలింనగర్, న్యూస్‌టుడే: మజ్లిస్ శాసనసభ పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ ఇంట్లో తుపాకీ పేలింది. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యేకు భద్రతగా ఉన్న గార్డు తుపాకీ నుంచి బుల్లెట్లు దూసుకొచ్చాయి. అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం జరగలేదు. సోమవారం ఉదయం 11.40 గంటలకు పేలుడు శబ్దం రావడంతో పరిసర ప్రాంతాల వారు ఉలికిపడ్డారు. అయితే ఈ విషయాన్ని బంజారాహిల్స్ పోలీసులు గోప్యంగా ఉంచారు. పేలుడు జరిగిన మాట వాస్తవమేనని బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఉదయం ఘటన జరగ్గా రాత్రి సమయంలో పోలీసులు అక్కడికి చేరి విచారించినట్లు తెలిసింది. ఆ గార్డు ఇటీవల విధుల్లో చేరినట్లు సమాచారం.

భూసేకరణపై 'న్యాయవివాదాని'కి పరిష్కారం!

- భిన్నతీర్పులపై సమీక్షకు రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు
- సుప్రీం కోర్టు నిర్ణయం



దిల్లీ: భూసేకరణ కేసుల్లో సుప్రీం కోర్టులోని భిన్న ధర్మాసనాలు భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేయడం వల్ల న్యాయక్రమశిక్షణ దెబ్బతింటుందన్న త్రిసభ్య బెంచీ ఆందోళన వ్యక్తంచేయడంతో ఆ అంశంపై ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటైంది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్ర నేతృత్వంలో ఏర్పాటైన ఈ బెంచీ మార్చి 6 నుంచి వాదనలు వింటుంది.

పరిహారం చెల్లించకపోవడాన్ని కారణంగా చూపుతూ భూసేకరణను రద్దు చేయవచ్చని 2014లో సుప్రీం కోర్టులోని ఓ త్రిసభ్య ధర్మాసనం తీర్పు చెప్పింది. ప్రభుత్వ ఖజానాలో సొమ్మును జమ చేయడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదంది. భూ యజమానికి పరిహారం చెల్లించినట్లుగా దాన్ని భావించలేమని తెలిపింది.

ఆ తీర్పును కొట్టివేస్తూ ఈ నెల 8న మరో త్రిసభ్య ధర్మాసనం 2-1 మెజార్టీతో తీర్పు చెప్పింది. 2014 నాటి తీర్పులో చట్టాన్ని సరిగా పరిగణనలోకి తీసుకోలేదని పేర్కొంది. న్యాయవివాదాలు లేదా మరే ఇతర కారణాలతోనైనా ఐదేళ్లలోగా పరిహారాన్ని అంగీకరించడంలో భూ యజమాని చేసిన జాప్యం వల్ల భూసేకరణను కొట్టివేయడం సరికాదంది. ఒక ప్రభుత్వ సంస్థ సేకరించిన భూమికి పరిహారాన్ని భూ యజమానికి బేషరతుగా అందజేసినప్పుడు దాన్ని అతడు తిరస్కరించినప్పటికీ ప్రభుత్వ సంస్థ బాధ్యత పూర్తయినట్టేనని స్పష్టంచేసింది. పరిహారాన్ని తిరస్కరించిన వ్యక్తి.. ఆ సొమ్మును కోర్టులో జమ చేయలేదని కానీ తనకు చెల్లించలేదని కానీ అభ్యంతరం వ్యక్తంచేయజాలడని పేర్కొంది. భూసేకరణ రద్దును కోరజాలడని తెలిపింది.

క్రమశిక్షణ ఉల్లంఘించారు..

ఈ తీర్పు.. ఈ నెల 21న జస్టిస్ మదన్ బి లోకుర్ నేతృత్వంలోని మరో త్రిసభ్య ధర్మాసనం వద్ద ప్రస్తావనకు వచ్చింది. సదరు తీర్పును వెలువరించే క్రమంలో న్యాయ క్రమశిక్షణను ఉల్లంఘించినట్లయిందని పేర్కొంది. భిన్నాభిప్రాయం వచ్చినప్పుడు ఈ అంశాన్ని విస్తృత ధర్మాసనానికి నివేదించి ఉండాల్సిందని తెలిపింది. 'న్యాయ క్రమశిక్షణ', 'ఔచిత్యాన్ని' పాటించకుంటే ఈ సంస్థ పూర్తిగా 'తెరమరగువుతుంద'ని వ్యాఖ్యానించింది. "ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని.. ఈ అంశాన్ని విస్తృత ధర్మాసనానికి నివేదించడంపై తుది నిర్ణయం వెలువరేవరకూ భూసేకరణ చట్టం-2013లో న్యాయబద్ధమైన పరిహారం, పారదర్శకత అంశాలకు సంబంధించిన సెక్షన్ 24పై ఎలాంటి కేసులనూ విచారించరాదని హైకోర్టులకు సూచించింది. అలా.. ఈ నెల 8 నాటి తీర్పుపై దాదాపుగా స్టే విధించింది. విచారణను మార్చి 7కు వాయిదా వేసింది.

ఈ నెల 22న భూసేకరణకు సంబంధించిన మరో కేసు.. ఓ ద్విసభ్య ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. ఆ ముందురోజే వచ్చిన తీర్పుతో విచిత్ర పరిస్థితిని ఎదుర్కోవడానికి సరైన ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాలంటూ ప్రధాన న్యాయమూర్తిని కోరింది. ఈ నేపథ్యంలో ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలో రాజ్యాంగ ధర్మాసనం ఏర్పడింది. ఇందులో ఆయనతోపాటు జస్టిస్ ఎ.కె.సిక్రి, జస్టిస్ ఎ.ఎం.ఖాన్‌విల్కర్, జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ అశోక్‌భాన్‌లు ఉంటారు.

ఏయే జైళ్లు ఖైదీలతో కిక్కిరిసిపోతున్నాయ్?

సామర్థ్యానికి మించి ఖైదీలతో నిండిపోతున్న కారాగారాలపై దృష్టి సారించాలని జాతీయ న్యాయ సేవా ప్రాధికార సంస్థ (నల్సా)ను సుప్రీంకోర్టు ఆదేశించింది. 150 శాతానికిపైగా మంది ఖైదీలుంటున్న జైళ్ల వివరాలను తమ ముందుంచాలని సూచించింది. ఈ అంశంపై జస్టిస్ మదన్ బి.లోకుర్, జస్టిస్ కురియన్ జోసెఫ్, జస్టిస్ దీపక్ గుప్తలతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. మహిళా ఖైదీలకు పునరావాసం; వారి పిల్లలకు విద్య తదితర సదుపాయాల కల్పనపై ఆరా తీయాలని కోర్టు సహాయకులను కోరింది.

సంస్కరణలపై 27న విచారణ

విచారణ ఖైదీల ప్రామాణిక నిర్వహణ విధానంపై రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల అభిప్రాయాలను మార్చి 27న సమీక్షిస్తామని... విచారణ ఖైదీలపై సమీక్ష సంఘాలకు (యూటీఆర్‌సీలకు) ధర్మాసనం వెల్లడించింది.

న్యాయ నిర్ణయం చేసేటప్పుడు అప్రమత్తత, నిష్పాక్షికత అవసరం

న్యాయపరంగా ఓ నిర్ణయం తీసుకునేటప్పుడు మేజిస్ట్రేట్‌లు అప్రమత్తంగా... ఆచితూచి వ్యవహరించాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. చాలా కేసుల్లో ఈ పద్ధతిని అనుసరించకపోవడం దురదృష్టకరమంది. జస్టిస్.ఎన్.వి.రమణ, జస్టిస్. ఎస్. అబ్దుల్ నజీర్‌లలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. సర్వోన్నత న్యాయస్థానం ముందుకు వచ్చిన ఎన్నో కేసులు ఈ పరిస్థితికి అద్దం పడుతున్నాయనీ... ఇది దురదృష్టకరమని వ్యాఖ్యానించింది. ఓ భూ వివాదంలో మధ్యప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను తోసిపుచ్చుతూ సుప్రీంకోర్టు ధర్మాసనం పై అభిప్రాయాలను వ్యక్తం చేసింది.

పెన్సిళ్లను పట్టుకోలేకపోతున్న చిన్నారులు!

తాకే తెరల మితిమీరిన వినియోగమే కారణమంటున్న బ్రిటన్ వైద్యులు



లండన్: స్మార్ట్‌ఫోన్‌లు, ట్యాబ్‌ల వినియోగం మితిమీరుతుండటంతో ప్రస్తుతం చిన్నారుల చేతివేళ్ల కండరాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతోందని బ్రిటన్ వైద్యులు హెచ్చరిస్తున్నారు. పాఠశాలల్లో చేరే సమయానికి పిల్లలు కనీసం పెన్నులు, పెన్సిళ్లను సరిగ్గా పట్టుకోలేకపోతున్నారని వారు తెలిపారు. అవసరమైన ప్రాథమిక కదలిక నైపుణ్యాలు కొరవడుతుండటమే ఇందుకు కారణమని పేర్కొన్నారు. సాధారణంగా పెన్సిల్‌ను పట్టుకొని కదిలించడానికి వేళ్లలోని సూక్ష్మ కండరాలపై నియంత్రణ అవసరమని చెప్పారు. ఆటబొమ్మలతో, తాళ్లతో ఆడుకోవడం వల్ల పిల్లల్లో ఈ నైపుణ్యం పెరుగుతుందని వెల్లడించారు. నేటితరం చిన్నారులు ఆ ఆటలు ఆడకుండా.. స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌ల తాకేతెరలపైనే ఎక్కువగా వేళ్లను కదిలిస్తున్న సంగతిని గుర్తుచేశారు. దీంతో పదేళ్ల క్రితంతో పోలిస్తే ప్రస్తుత చిన్నారుల కండరాల్లో బలం, నైపుణ్యాలు తక్కువగా ఉంటున్నాయని పేర్కొన్నారు. ఫలితంగా వారు పాఠశాలల్లో చేరినప్పుడు కూడా పెన్సిళ్లను సరిగ్గా పట్టుకోలేకపోతున్నారని వివరించారు.

వ్యర్థ జలాలతో విద్యుత్

కొత్త బ్యాటరీని అభివృద్ధిచేసిన ఐఐటీ ఖరగ్‌పూర్

శోధన

కోల్‌కతా: వ్యర్థ జలాలతో ఇట్టే విద్యుత్‌ను ఉత్పత్తిచేసే పర్యావరణహిత బ్యాటరీని ఐఐటీ ఖరగ్‌పూర్ పరిశోధకులు అభివృద్ధిచేశారు. దీన్ని ఎలా కావాలంటే అలా వంచేసే వీలుంది. కాగితం లాంటి పలుచని తలంపై దీన్ని రూపొందించడం విశేషం. విరివిగా లభించే కర్బన పదార్థాలనే దీనిలో ఆనోడ్‌గా ఉపయోగించారు. బ్యాక్టీరియాలతో కూడిన వ్యర్థ జలాలను పంపితే 10 సెకన్లలోనే దీనిలో విద్యుదుత్పత్తి మొదలవుతుంది. 'సూక్ష్మజీవుల ఆధారంగా తయారుచేసే బ్యాటరీలు విద్యుదుత్పత్తి మొదలుపెట్టేందుకు కొన్ని రోజులు పడుతుంది. బ్యాక్టీరియాలు పర్యావరణానికి అలవాటు పడేందుకు కాస్త సమయం తీసుకోవడమే దీనికి కారణం. కానీ మా బ్యాటరీ వెంటనే పని మొదలుపెడుతుంది'అని బయోటెక్నాలజీ విభాగం పరిశోధకులు రమ్య వీరుభొట్ల తెలిపారు. ప్రస్తుతం కొన్ని మైక్రోవాట్ల పరిమాణంలో విద్యుత్‌ను ఈ బ్యాటరీ ఉత్పత్తి చేయగలుగుతోంది. అయితే ఇలాంటి బ్యాటరీలు కొన్నింటిని వరుసగా జతచేస్తే.. దీని సామర్థ్యం పెరిగే అవకాశముంది. జాతీయ స్థాయి డిజైన్, ఆవిష్కరణల అభివృద్ధి పోటీలో ఈ ఆవిష్కరణకు రూ.10 లక్షల నగదుతోపాటు ప్రథమ బహుమతి దక్కింది. 100 శాతం పర్యావరణంలో కలిసిపోగలిగే పదార్థాలనే ఈ బ్యాటరీలో ఉపయోగించినట్లు అధ్యాపకులు దేబబ్రత దాస్ తెలిపారు.

ఓరియెంటల్ బ్యాంక్ కేసులో సీబీఐ లుక్అవుట్ ఉత్తర్వులు

దిల్లీ: ఓరియెంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ (ఓబీసీ)ని రూ.389.85 కోట్ల రుణం విషయంలో మోసగించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 'ద్వారకా దాస్ సేథ్ ఇంటర్నేషనల్ ప్రై.లి.' డైరెక్టర్లు నలుగురిపైనా కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) 'లుక్ అవుట్' ఉత్తర్వులు జారీ చేసింది. వీరు ఒక చోటు నుంచి మరో చోటుకు వెళ్లిపోకుండా ఆంక్షలు విధించడానికి ఈ చర్య దోహదపడనుంది. నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు సహా ఎక్కడి నుంచి నిందితులు ప్రయాణమవ్వాలని ప్రయత్నించినా అడ్డుకునేలా భద్రత బలగాలు అప్రమత్తమయ్యేందుకు లుక్ అవుట్ ఉత్తర్వులు వీలు కల్పిస్తాయి. వీరు కనిపిస్తే అక్కడి బలగాలు నిర్బంధంలో తీసుకుంటాయి. భరోసా పత్రాలను ఉపయోగించుకుని పొందిన డబ్బును ఇతర రుణాలు తీర్చడానికి ఉపయోగించుకోవడంతో పాటు దేశం వెలుపలకు డబ్బును, బంగారాన్ని అనుమానాస్పద లావాదేవీల ద్వారా తరలించినట్లు ఓబీసీ చేసిన ఫిర్యాదుపై సీబీఐ కేసు నమోదైన విషయం తెలిసిందే.

ద్వారకాదాస్ ఇంటర్నేషనల్‌ను 2014 జూన్‌లోనే ఉద్దేశపూర్వక ఎగవేతదారుగా ప్రకటించి, సీబీఐకి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించింది. బ్యాంకు లాభదాయకతపై ఈ రుణ ప్రభావం ఉండబోదని స్టాక్ ఎక్స్ఛేంజి నియంత్రణ సంస్థలకు బ్యాంకు తెలిపింది. సింభౌలీ షుగర్స్ చాలా కాలం నుంచి నిరర్థక ఆస్తి (ఎన్‌పీఏ)గా ఉందనీ, 2015లోనే దానిపై సీబీఐ వద్ద తొలి కేసు నమోదయిందనీ స్పష్టంచేసింది.

నీరవ్‌మోదీపై ఎల్ఆర్ నోటీసులు

- ఈడీ వినతికి అంగీకరించిన ప్రత్యేక న్యాయస్థానం

ముంబయి, దిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ)ను మోసగించిన కేసులో ప్రధాన నిందితుడు నీరవ్‌మోదీ విదేశీ వ్యాపారాలు, ఆస్తిపాస్తుల సమాచారాన్ని రాబట్టేలా 'లెటర్స్ రాగేటరీ' (ఎల్ఆర్) నోటీసులు జారీ చేయడానికి ప్రత్యేక న్యాయస్థానం అంగీకరించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఈ మేరకు సోమవారం 'అక్రమ నగదు చలామణి నిరోధక చట్ట న్యాయస్థానం' (పీఎంఎల్ఏ కోర్టు)లో దరఖాస్తు సమర్పించింది. హాంకాంగ్, అమెరికా, యూకే, యూఏఈ, దక్షిణాఫ్రికా, సింగపూర్ దేశాల్లో ఉన్న ఆస్తుల జప్తు, ఆధారాల సేకరణ నిమిత్తం ఎల్ఆర్ నోటీసులు జారీ చేయాలని అభ్యర్థించింది. ఒక సార్వభౌమ దేశంలోని న్యాయస్థానం మరో సార్వభౌమ దేశ న్యాయస్థానానికి చేసే అభ్యర్థనను ఎల్ఆర్‌గా వ్యవహరిస్తారు. 'వివిధ సంస్థల్ని నీరవ్‌మోదీ నెలకొల్పి అంతర్జాతీయంగా వజ్రాల వ్యాపారాలను నిర్వహిస్తుంటారు. ముడి వజ్రాలు, సానబెట్టిన వజ్రాలను నీరవ్ మోదీ, ఫైర్‌స్టార్స్ అనే బ్రాండ్ల పేరుతో విక్రయించడమే కాకుండా తృతీయ పక్షాల కోసం ఎలాంటి పేరు ముద్రించని ఆభరణాలనూ అమ్ముతుంటారు. పీఎన్‌బీ ద్వారా అధిక విలువలతో కూడిన భరోసా పత్రాలు (లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్-ఎల్‌వోయూలు) తప్పుడు పద్ధతుల్లో పెద్ద సంఖ్యలో పొందారు. నేరపూరిత చర్య, కుట్రల ద్వారా నిందితుడు రూ.6498 కోట్లు దిగమింగేశాడు. కొంత సొమ్మును విదేశాలకూ తరలించాడ'ని ఈడీ తెలిపింది.

బ్యాంకు ఎండీకి ఈడీ సమన్లు: రూ.11,400 కోట్ల కుంభకోణంలో పీఎన్‌బీ ఎండీ సునీల్ మెహతాకు ఈడీ సమన్లు జారీ చేసింది. నిందితులుగా కాకుండా సమాచారాన్ని రాబట్టుకునేందుకు వారిని ప్రశ్నించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. మరోపక్క- నీరవ్‌మోదీ, అతని భార్య అమీ, మేనమామ ఛోక్సీ సోమవారం కూడా ఈడీ ఎదుట హాజరుకాలేదు. నీరవ్‌మోదీ, అతని మేనమామ మెహుల్ ఛోక్సీలకు పీఎన్‌బీ జారీచేసిన 293 భరోసా పత్రాల ఆధారంగా 'నోస్ట్రో ఖాతాలు' ద్వారా విదేశాల్లో జరిగిన లావాదేవీల వివరాలను సమర్పించాల్సిందిగా 'కేంద్ర దర్యాప్తు సంస్థ' (సీబీఐ) అయిదు బ్యాంకుల ముఖ్య నిఘా అధికారులకు లేఖలు రాసింది. కెనరా బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్‌బీఐ, అలహాబాద్, యాక్సిస్ బ్యాంక్‌లు రూ.11,400 కోట్ల మేర చెల్లింపులు జరిపాయని సీబీఐ తెలిపింది. యాంట్వెర్ప్, ఫ్రాంక్‌ఫర్ట్, మారిషస్, హాంకాంగ్, బెహ్రైన్‌లలో శాఖలున్న ఈ 5 బ్యాంకులకు సీబీఐ లేఖలు పంపిస్తూ- లావాదేవీల వివరాలను సమర్పించాలంది.

ముగ్గురు జీఎంల విచారణ: పీఎన్‌బీకి చెందిన ముగ్గురు జనరల్ మేనేజర్లను సీబీఐ సోమవారం ప్రశ్నించింది. నోస్ట్రో ఖాతాల ద్వారా జరిగే అంతర్జాతీయ లావాదేవీలపై వీరికి రోజువారీ నివేదికలు వస్తుంటాయి. బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్న కె.వి.బ్రహ్మాజీరావును వరసగా మూడో రోజూ సీబీఐ, ఈడీ విచారించాయి.

వివరాలు అడగనున్న పీఏసీ: పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) వ్యవహారంపై ఈడీ, ఆదాయపు పన్ను, కస్టమ్స్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులను పార్లమెంటు ప్రజా పద్దుల సంఘం (పీఏసీ) ప్రశ్నించనుంది. మార్చి ఒకటోతేదీన తమ ఎదుట హాజరుకావాల్సిందిగా వీరందరినీ ఆదేశించింది.

నీరవ్‌మోదీ సంస్థల్లో కొనసాగుతున్న ఈడీ సోదాలు

ఈనాడు, హైదరాబాద్: పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను నిలువునా ముంచిన నీరవ్‌మోదీకి చెందిన హైదరాబాద్ సంస్థల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోదాలు కొనసాగుతున్నాయి. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాల జెమ్స్ సెజ్‌లోని నీరవ్‌మోదీకి చెందిన ఐదు సంస్థల్లోని ఆస్తుల విలువ రికార్డుల ప్రకారం రూ.3,800 కోట్లుగా చెబుతున్నారు. ఈ సంస్థలు విదేశాల నుంచి వజ్రాలు, ముత్యాలు, బంగారం దిగుమతి చేసుకొని వాటితో ఆభరణాలు తయారు చేసి మళ్లీ విదేశాలకు ఎగుమతి చేస్తుంటాయి. బ్యాంకు మోసం బయటపడ్డ తర్వాత కేంద్ర ఆదేశాల మేరకు ఈ సంస్థలో సోదాలు నిర్వహించిన ఈడీ అధికారులు ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.

962 మంది ఎగవేతదారుల గుర్తింపు

ఐటీ చట్టంలోని నిబంధన మేరకు సకాలంలో ఆదాయపన్నును ప్రభుత్వఖాతాలో జమచేయని 962 మంది పన్ను ఎగవేతదారులను గుర్తించామని తెలుగు రాష్ట్రాల ఆదాయపన్ను కమిషనర్ కార్యాలయం తెలిపింది.

విక్రం కొఠారీపై ఐ.టి. అభియోగపత్రాలు

దిల్లీ: పన్ను ఎగవేతకేసులో రోటామాక్ కలాల తయారీ సంస్థ అధినేత విక్రం కొఠారీపై ఆరు అభియోగపత్రాలను లఖ్‌నవూలోని ప్రత్యేక న్యాయస్థానంలో దాఖలు చేసినట్లు ఆదాయపు పన్ను శాఖ సోమవారం తెలిపింది. కొఠారీకి చెందిన 14 బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసినట్లు వెల్లడించింది.

కార్మికులే ఆర్థిక రథచక్రాల సారథులు

ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్య

ఈనాడు, దిల్లీ: దేశ ఆర్థిక వ్యవస్థ రథచక్రాలకు 24గంటలూ పనిచేసే కార్మికులే సారథులని ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. సోమవారమిక్కడ కేంద్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో విశేష కృషి చేసిన 338 మందికి ప్రధానమంత్రి శ్రమ అవార్డులను ఉపరాష్ట్రపతి ప్రదానం చేశారు. 2011 నుంచి 2016 సంవత్సరాలకు గానూ ఈ అవార్డులు అందజేశారు. ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన 232 మందికి, ప్రైవేటు రంగాలకు చెందిన వారికి 106 అవార్డులు లభించాయి. వీరిలో 20 మంది మహిళలు ఉండగా ఇద్దరికి మరణానంతరం అవార్డు దక్కింది. శ్రమ రత్న అవార్డును జంషెడ్‌పూర్‌లోని టాటాస్టీల్ లిమిటెడ్‌కు చెందిన సుబ్రత కుమార్ అందుకున్నారు. 46 మందికి శ్రమ భూషణ్ అవార్డు దక్కగా వీరిలో ఐదుగురు మహిళలున్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన 25 మంది అవార్డులు అందుకున్నారు. 2016 సంవత్సరానికి గానూ విశాఖపట్నం నావల్ డాక్‌యార్డులో పనిచేస్తున్న రమేశన్ పిళ్లయ్, బాలన్ పిళ్లయ్, మిడతాడి జ్యోతిరాజు, వరాహగిరి వెంకట వేణు సాగర్, కట్టెన్ పిళ్లయ్ రాజన్‌లు సంయుక్తంగా శ్రమ వీర్/వీరాంగన అవార్డు అందుకున్నారు. రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (విశాఖపట్నం)కు చెందిన బత్తుల కోటి రెడ్డి, బ్రహ్మోస్ ఎరోస్పేస్ లిమిటెడ్ (హైదరాబాద్)కు చెందిన కె.రాంప్రసాద్ కూడా శ్రమ వీర్/వీరాంగన్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (విశాఖపట్నం)కు చెందిన క్రిపా శ్రమ శ్రీ/దేవి అవార్డు అందుకున్నారు. వీరితోపాటు బీహెచ్ఈఎల్‌కు చెందిన జి.గోవర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, రాజేంద్రప్రసాద్ అవార్డు అందుకున్నవారిలో ఉన్నారు.

భారతీయుల డీఎన్ఏలోనే లౌకికవాదముంది

భారత ప్రజల డీఎన్ఏలోనే లౌకికవాదముందని ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పునరుద్ఘాటించారు. "సాహస్ కా దూసరా నామ్ జిందగీ" పేరిట సంజీవ్ గుప్తా రచించిన పుస్తకాన్ని ఆయన సోమవారమిక్కడ ఆవిష్కరించారు. పిల్లలందరినీ బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన శిక్షణ గురించి ఆయన మాట్లాడారు.

సుప్రీం కోర్టులో ట్రంప్‌నకు మరో ఎదురుదెబ్బ

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు అక్కడి సుప్రీం కోర్టులో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. చిన్నతనంలోనే అమెరికాలోకి అక్రమంగా తీసుకొచ్చిన వేలమంది వలసదారులకు ప్రయోజనం కలిగించే కార్యక్రమాన్ని ఆయన కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి వలసదారులను 'డ్రీమర్స్'గా పేర్కొంటున్నారు. వీరికి ప్రయోజనం కలిగిస్తూ 2012లో నాటి అధ్యక్షుడు ఒబామా ఒక కార్యక్రమాన్ని చేపట్టారు. దీనికి ముగింపు పలికేందుకు ట్రంప్ సర్కారు చేపట్టిన చర్యలను ఓ ఫెడరల్ న్యాయమూర్తి గత నెల 9న నిలిపివేశారు. దీన్ని సవాల్ చేస్తూ ట్రంప్ సర్కారు సుప్రీం కోర్టును ఆశ్రయించింది.

'మహదాయి' వివాదం పరిష్కరిస్తాం: అమిత్‌షా



కలబురగి సభలో ప్రసంగిస్తున్న అమిత్‌షా

ఈనాడు-కలబురగి: కర్ణాటకలో తమ పార్టీ రాజ్యాధికారాన్ని చేపడితే కర్ణాటక-గోవాల మధ్య ఉన్న మహదాయి నదీ జలాల పంపిణీ వివాదాన్ని పరిష్కరిస్తామని భాజపా అధ్యక్షుడు అమిత్‌షా భరోసానిచ్చారు. కలబురగిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వివాద పరిష్కారానికి సానుకూల వాతావరణం అవసరమని, రెండు రాష్ట్రాల్లోనూ ఒకే పార్టీ పాలన ఉన్నపుడే అది సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కంది కొనుగోళ్లపై పరిమితి విధించటాన్ని ప్రశ్నించినపుడు ప్రతి దానికీ కేంద్రాన్ని నిందించటం తగదని అన్నారు. గుజరాత్, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాలు సొంత వనరులతో రైతుల నుంచి కనీస మద్దతు ధరకు ఆహారధాన్యాల్ని కొని ఆ తర్వాత ఆ మొత్తాన్ని కేంద్రంనుంచి పొందాయని వివరించారు. మరి కొన్ని రాష్ట్రాలు పూర్తిగా సొంత నిధులతోనే పంటల్ని కనీస మద్దతు ధరకు కొని రైతులను ఆదుకుంటున్నాయని చెప్పారు. కర్ణాటక ఈ పని చేయకుండా బాధ్యతను కేంద్రంపై నెట్టేస్తోందని ఆరోపించారు. జాతీయ బ్యాంకులు ఇచ్చిన పంట రుణాలను మాఫీ చేయటం అంత సులువైన పని కాదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. పంజాబ్ నేషనల్ బ్యాంకును వంచించిన నీరవ్‌మోదీకి ప్రధాని నరేంద్రమోదీ సాయపడ్డారన్న కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ ఆరోపణలను ఆయన కొట్టివేశారు. ఆర్థిక నేరాలకు పాల్పడిన వారిపై కేంద్రం తీసుకున్న సత్వర నిర్ణయాలు, కఠిన చర్యల్ని ఏ ప్రభుత్వమూ ఇప్పటివరకూ తీసుకోలేదని చెప్పారు.

మోదీజీ.. లోక్‌పాల్ మాటేంటి?

- కర్ణాటక సభలో నిలదీసిన రాహుల్
- అవినీతికి కొమ్ముకాస్తున్నారంటూ విమర్శ

ఈనాడు- రామదుర్గ: అవినీతి అంతమే ధ్యేయమని ప్రచారం చేసుకుంటున్న ప్రధాని మోదీ ఇప్పటివరకూ లోక్‌పాల్ వ్యవస్థను ఎందుకు ప్రారంభించలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. బెళగావి జిలా రామదుర్గ తాలూకాలోని గొడచి గ్రామంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ముందస్తు ప్రచార సభ- జనాశీర్వాద యాత్రలో రాహుల్ ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం పేదల బతుకుల్లో వెలుగులను నింపటాని కంటే నీరవ్‌మోదీ వంటి 'సూపర్‌రిచ్'లను అన్ని విధాలా ఆదుకుంటోందని దుయ్యబట్టారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ రాష్ట్రంలో లోకాయుక్తను ఎందుకు నియమించలేదని తప్పుపట్టారు. ప్రజల ఆస్తి సంరక్షకుడినని చెప్పుకొనే నరేంద్రమోదీ తనకు ఇష్టుడైన భాజపా అధ్యక్షుడు అమిత్‌షా తనయుడు జయ్‌షాకు చెందిన వ్యాపార సంస్థ ఆదాయం లెక్కలేనంత పెరిగినా పెదవి విప్పకుండా ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. పేదల్ని, రైతులను ఆదుకోవటంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ఆదర్శంగా తీసుకోవాలని ప్రధాని నరేంద్రమోదీకి హితవు చెప్పారు. 'శ్రీమంతులు, ప్రసారమాధ్యమాలు, దినపత్రికలు ఎక్కువగా భాజపా కొమ్ము కాస్తున్నాయి. కర్ణాటకలో వచ్చే విధానసభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచి తీరుతుంది. ఎందుకంటే పేదలు, బడుగులు పార్టీకి అండగా నిలిచారు' అని విశ్లేషించారు. 'భాజపా నేతలకు నచ్చినా, నచ్చక పోయినా కాంగ్రెస్ పార్టీతోపాటు సిద్దరామయ్య, నేను- కలసి పేదలు, కార్మికులు, బడుగుజీవుల సంక్షేమానికి పాటుపడతాం. కర్ణాటక వాసులందరూ ప్రగతి సాధించేందుకు కృషి చేస్తాం' అని పేర్కొన్నారు. అంతకుముందు ఆయన గొడచిలోని వీరభద్రేశ్వర స్వామి, సౌదత్తిలోని ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించారు.



బెళగావి సమీపంలోని సావదత్తి ఎల్లమ్మ ఆలయాన్ని దర్శించుకుని వస్తున్న రాహుల్‌గాంధీ

ఝార్ఖండ్‌లో ఎదురుకాల్పులు: నలుగురు మావోయిస్టులు హతం

రాంచీ: ఝార్ఖండ్‌లోని పలామూ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య సోమవారం భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు హతమయ్యారు. మృతుల్లో ఇద్దరు మహిళలున్నారు. లాలాఘటి-నౌదిహా ప్రాంతంలో కేంద్ర రిజర్వు పోలీసు దళం(సీఆర్‌పీఎఫ్), రాష్ట్ర పోలీసులతో కూడిన బృందం గస్తీ తిరుగుతుండగా మావోయిస్టులు తొలుత కాల్పులకు తెగబడ్డారని అధికారవర్గాలు వెల్లడించాయి. దీంతో బలగాలు ప్రతిఘటించాయని తెలిపాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టు సబ్-జోనల్ కమాండర్ రాకేశ్, లల్లూ యాదవ్, రింకీ, రూబీ హతమయ్యారని పేర్కొన్నాయి. రాకేశ్‌పై రూ.5 లక్షల రివార్డు ఉంది.

దంతెవాడలో ముగ్గురు జవాన్లకు గాయాలు

రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మరోసారి ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. బర్సూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని ముంగరి-దులర్ఘఫ ప్రాంతాల మధ్య ఉన్న గుట్టల్లో మావోయిస్టులు సంచరిస్తున్నట్లు సమాచారం అందడంతో ప్రత్యేక కార్యదళం, డీఆర్‌జీ పోలీసుల బృందం సోమవారం గాలింపు చేపట్టింది. దీంతో బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ముగ్గురు జవాన్లు గాయపడ్డారు.

సమ్మె ఆలోచనను విరమించుకున్న బ్యాంకు ఉద్యోగుల సంఘాలు

వడోదరా: పీఎన్‌బీలో భారీ కుంభకోణం అనంతరం బ్యాంకింగ్ రంగంలో ఆందోళనకర పరిస్థితుల నడుమ.. వచ్చే నెల 15న చేపట్టాలనుకున్న సమ్మె ఆలోచనను విరమించుకుంటున్నట్లు బ్యాంకు ఉద్యోగుల సంఘాల ఐక్య వేదిక సోమవారం తెలిపింది. 'గత వారాంతంలో ఐక్య వేదిక ప్రతినిధులు చర్చలు జరిపారు. అనంతరం సమ్మెపై వెనక్కు తగ్గాలని నిర్ణయం తీసుకున్నారు'అని అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం (ఏఐబీఈఏ) ప్రధాన కార్యదర్శి సీహెచ్ వెంకటాచలం తెలిపారు.

రాబోయే సార్వత్రిక ఎన్నికలకూ ప్రశాంత్ కిశోరే భాజపా వ్యూహకర్త!

ఈనాడు, దిల్లీ: ఇప్పుడిక 2019 సార్వత్రిక ఎన్నికలకూ భాజపాతోనే ప్రముఖ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ జట్టుకట్టనున్నారు. పీకేగా ఖ్యాతిగాంచిన ఆయన 2014 ఎన్నికల్లో భాజపాను అద్భుత విజయం దిశగా నడిపించిన విషయం ఈ సందర్భంగా గమనార్హం. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆయన భాజపా ప్రచార బృందంలో భాగస్వామి కానున్నారు. వాస్తవానికి 2014లో ఎన్నికలు పూర్తయిన తర్వాత భాజపాతో ఆయన ఒప్పందం ముగిసింది. ఆ తర్వాత 2015లో బిహారు శాసన సభ ఎన్నికల నేపథ్యంలో నితీష్ కుమార్ జేడీయుకి ఎన్నికల వ్యూహరచన గురుతర బాధ్యతను ఆయన తలకెత్తుకున్నారు. నాటి జేడీయూ విజయానికి ఆయన విజయవంతమైన వ్యూహమే కారణం. ఆ తర్వాత ప్రశాంత్ 2017 ప్రథమార్థంలో యూపీ, పంజాబ్ ఎన్నికల కోసం కాంగ్రెస్ తరఫున పనిచేశారు. పంజాబ్‌లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వచ్చింది. ఆ విజయంలో ప్రశాంత్ కిశోర్ పాత్రను పంజాబ్ సీఎం కెప్టెన్ అమరీందర్‌సింగ్ బహిరంగంగానే ప్రశంసించిన విషయం గమనార్హం. అయితే, యూపీలో మాత్రం కాంగ్రెస్ దారుణంగా దెబ్బతిన్నది. వాస్తవానికి యూపీలో ఒంటరిగా పోటీ చేసేలా కాంగ్రెస్‌కు అప్పట్లో ప్రశాంత్ కిశోర్ వ్యూహరచన చేశారు. అయితే, కాంగ్రెస్ ఆ తర్వాత సమాజ్‌వాది పార్టీతో చేతులు కలిపింది. ఈ నేపథ్యంలో 2017 డిసెంబరు నాటి గుజరాత్ ఎన్నికలప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రశాంత్ కిశోర్‌ను దరిచేరనీయలేదు. ప్రస్తుతం ఆయన ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్నారు.


కార్పొరేట్ ఉద్యోగులకు కునుకు కరవు

- కనీసం ఆరు గంటలైనా నిద్రపోని వైనం
- టార్గెట్ల ఒత్తిడే కారణం
- తాజా నివేదికలో 'అసోచాం' ఆందోళన

దిల్లీ: ***"కునుకు పడితే.. మనసు కాస్త కుదుట పడతది." కానీ... టార్గెట్లు పట్టనివ్వవు. రాత్రీపగలూ ధ్యాసంతా వాటిని చేరుకోవడంపైనే ఉంటే... ఇంకేం నిద్ర పడుతుంది!***

కార్పొరేట్ ఉద్యోగుల్లో సుమారు 56% మంది రోజూ కనీసం ఆరు గంటలపాటైనా నిద్రపోవడంలేదని భారతీయ వాణిజ్య, పారిశ్రామిక మండళ్ల సమాఖ్య (అసోచాం) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వృత్తిపరమైన ఒత్తిళ్లే ఇందుక్కారణమనీ... నిద్ర లేమి కారణంగా వారు అనారోగ్యంబారిన పడుతున్నారని పేర్కొంది. 'అసోచాం హెల్త్‌కేర్ కమిటీ' తన తాజా నివేదికలో వీటన్నింటినీ విశ్లేషించింది.

"చాలా కార్పొరేట్ సంస్థలు తమ ఉద్యోగులకు అసంబద్ధమైన, సత్యదూరమైన లక్ష్యాలను నిర్దేశిస్తున్నాయి. వీటిని చేరుకునే క్రమంలో సిబ్బంది తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. పర్యవసానంగా... వ్యాకులత, నిస్పృహ, అధిక బరువు, అధిక కొవ్వు, జీర్ణక్రియ సంబంధ రోగాలు, పనిలో ప్రతిభ చూపలేకపోవడం వంటి దుష్పరిణామాలను వారు ఎదుర్కొంటున్నారు. నిద్రలేమి కారణంగా ఏటా రూ.150 బిలియన్ డాలర్ల మేర ఉత్పాదకత, ఇతరత్రా నష్టం వాటిల్లుతోంది.



వ్యక్తిగత సమస్యలకు తోడు- వృత్తి నైపుణ్యం, తోటివారితో పోటీ, బాస్‌లతో తలనొప్పులు వంటి అంశాలు వారి శారీరక, మానసిక ఒత్తిళ్లకు కారణమవుతున్నాయి. భారతీయ సంస్థల్లో 46% మంది సిబ్బంది ఏదోరకంగా ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. నిత్యం అలసటగా ఉంటున్నామని 46% మంది; రోజూ తలపోటు వస్తోందని 42% మంది సర్వేలో చెప్పారు. నిద్ర సమస్యల కారణంగా 49% మంది కుంగుబాటుకు గురవుతున్నారు" అని అసోచాం తన నివేదికలో పేర్కొంది.

వైద్యులను సంప్రదించడంలేదు

తీవ్రమైన సమస్యలున్నా, చాలామంది కార్పొరేట్ ఉద్యోగులు వైద్యులను సంప్రదించడం లేదని అసోచాం ఆందోళన వ్యక్తం చేసింది. చాలా సంస్థలు కార్యాలయాల్లోనే వ్యాయామశాలల్ని, ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నా, ఉద్యోగులకు వాటిని ఉపయోగించుకునే సమయం ఉండట్లేదని ఆ సంస్థ పేర్కొంది.

వ్యాయామం తీరిదీ...

వ్యాయామ సమయం (వారానికి)	ఉద్యోగులు
గంటకన్నా తక్కువ	25%
1-3 గంటలు	24%
3-6 గంటలు	9%
6 కంటే ఎక్కువ	5%

ఉద్యోగుల్లో వ్యాధులిలా...

సమస్య	బాధితులు
అధిక బరువు	16%
జీవనశైలి సమస్యలు	11%
అధిక రక్తపోటు	9%
మధుమేహం	8%
వెన్నెముక కండరాల వ్యాధి	5.5%
హృద్రోగులు	4%
మెడనొప్పులు	3%
ఆస్తమా	2.5%
కీళ్లవాతం	1%

ఉద్యోగ అవకాశాలు

WANTED TEACHERS

DEFENCE LABORATORIES SCHOOL, Kanchanbagh, Hyderabad is looking for Teaching and Non-Teaching Staff in its Nursery wing, Primary and High School. Candidates with relevant Qualification and experience may please refer www.dlsk.in for details.

WANTED US BENCH SALES RECRUITERS

Must be able to Good Understanding US Staffing Statutory requirements, HR and Contracting process, Pay rates etc. Experience in W2, C2C, Contract to hire positions. Interested candidate send resumes to resume@hadiamondstar.com Refer if you have any friends or Colleagues.

Exp : 1-5yrs *Flexible to work in Night Shift

Hadiamondstar Software LLC., Begumpet

Contact: 9032120872, 9542116706



సెన్సెక్స్ ▲ 304
34446

నిఫ్టీ ▲ 92
10583

రూపాయి 64.79 ▼ 06 పైసలు (ఒక అమెరికా డాలరుకు)

బంగారం 30,750 ▲ రూ.లలో 180 (ముంబయిలో 10 గ్రా. 99.9 స్వచ్ఛత)

వెండి 38,610 ▲ రూ.లలో 220 (ముంబయిలో కిలో)

ముడి చమురు 67.66 ▲ (బ్రెంట్ ధర డాలర్లలో)



ప్రధాన ప్రపంచ మార్కెట్లు

సూచీ	ముగింపు	లాభం/నష్టం
డోజోన్స్	25,616	+306
నాస్‌డాక్	7,399	+62
నిక్కీ 225 (జపాన్)	22,154	+261
స్ట్రెయిట్స్ టైమ్స్ (సింగపూర్)	3,556	+23
షాంఘై(చైనా)	3,330	+41
ఎఫ్‌టీఎస్ఈ (బ్రిటన్)	7,290	+45
డాక్స్ (జర్మనీ)	12,527	+43

డోజోన్స్, నాస్‌డాక్ సూచీలు అమెరికా కాలమానం ప్రకారం సోమవారం మధ్యాహ్నం 1.00కు (భారత కాలమానం ప్రకారం రాత్రి 11:30 గంటలకు).


విదేశీ మారకపు రేట్లు

(థామస్ కుక్) (రూ.లలో)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
అమెరికా డాలరు	58.83	68.21
పౌండ్ స్టెర్లింగ్	82.38	95.53
యూరో	72.43	84.00
జపనీస్ యెన్/100	55.20	64.01
ఆస్ట్రేలియా డాలరు	46.26	53.51
సింగపూర్ డాలరు	44.63	52.86
థాయ్ బాత్/100	187.55	224.30
బహ్రెయిన్ దీనార్	159.32	182.57
కువైట్ దీనార్	178.44	222.12
సౌదీ రియాల్	15.64	18.54
యూఏఈ దిర్హమ్	16.01	18.71
మలేషియా రింగిట్	14.73	18.11
చైనీస్ యువాన్	7.24	11.74



సోమవారం నిఫ్టీ కదలికలు



అంతర్జాతీయ సానుకూలతలతో..

- **కొనసాగిన మార్కెట్ల జోరు**
- **సెన్సెక్స్‌కు 304 పాయింట్ల లాభం**



సమీక్ష

వరుసగా రెండో రోజూ సూచీల కొనసాగింది. సానుకూల అంతర్జాతీయ సంకేతాలు ఇందుకు దన్నుగా నిలిచాయి. డిసెంబరు త్రైమాసికంలో భారత జీడీపీ వృద్ధి పుంజుకోవచ్చని మోర్గాన్ స్టాన్లీ నివేదిక ఇవ్వడంతో మదుపర్ల సెంటిమెంట్ బలపడింది. ఐటీ, ఔషధ మినహా అన్ని రంగ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. ఆసియా, ఐరోపా మార్కెట్లు మెరుగ్గా ట్రేడయ్యాయి.

సెన్సెక్స్ ఉదయం 34,225.72 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం అదే జోరు కొనసాగించిన సూచీ.. ఇంట్రాడేలో 34,483.39 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని నమోదు చేసింది. చివరకు 303.60 పాయింట్ల లాభంతో 34,445.75 దగ్గర స్థిరపడింది. ఫిబ్రవరి 5 తర్వాత సూచీకిదే గరిష్ఠ స్థాయి కావడం గమనార్హం. ఇక నిఫ్టీ సైతం 91.55 పాయింట్లు పెరిగి 10,582.60 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో ఈ సూచీ 10,520.20-10,592.95 పాయింట్ల వద్ద ముగిసింది.

✦ ఆస్టర్ డీఎం హెల్త్‌కేర్ తొలి రోజున నిరుత్సాహపరచింది. బీఎస్ఈలో ఇష్యూ ధర రూ.190 కంటే 5 శాతానికి పైగా దిగువన ముగిసింది. అటు బీఎస్ఈలో షేరు 4.15 శాతం నష్టంతో రూ.182.15 వద్ద నమోదైంది. ఇంట్రాడేలో 7.13 శాతం కోల్పోయిన షేరు.. చివరకు 5.34 శాతం తగ్గి రూ.179.85 దగ్గర స్థిరపడింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.9,086.51 కోట్లుగా నమోదైంది.

✦ భారత నేవీ నుంచి రూ.3,500 కోట్ల ప్రాజెక్టును అందుకోవడంతో స్టెరిలైట్ టెక్నాలజీస్ షేరు పరుగులు తీసింది. ఒకానొకదశలో 10.22 శాతం దూసుకెళ్లిన షేరు.. చివరకు 5.82 శాతం లాభంతో రూ.363.60 వద్ద ముగిసింది.

✦ రుణాల ఎగవేత ఆరోపణలపై కంపెనీ ఛైర్మన్‌పై సీబీఐ కేసు దాఖలు చేయడంతో సింభౌలి షుగర్స్ షేరు కుప్పకూలింది. ఇంట్రాడేలో 19.88 పతనమైన షేరు రూ.13.50 వద్ద 52 వారాల కనిష్ఠానికి చేరింది. చివరకు 15.73 శాతం నష్టంతో రూ.14.20 దగ్గర స్థిరపడింది. కంపెనీకి రుణాలిచ్చిన ఓబీసీ షేరు 10.02 శాతం నష్టంతో రూ.95.15 వద్ద ముగిసింది.

సెన్సెక్స్ 30 షేర్లలో 23 లాభాలతో ముగిశాయి. మారుతీ సుజుకీ 3.41%, టాటా మోటార్స్ 3.22%, ఇండస్‌ఇండ్ బ్యాంక్ 2.94%, యాక్సిస్ బ్యాంక్ 2.94%, ఎల్ అండ్ టీ 2.83%, కోటక్ మహీంద్రా బ్యాంక్ 2.38%, ఎం అండ్ ఎం 2.27%, అదానీ పోర్ట్స్ 2.19%, ఐసీఐసీఐ బ్యాంక్ 1.77%, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.60%, పవర్‌గ్రిడ్ 1.27%, హీరో మోటోకార్ప్ 1.19% చొప్పున రాణించిన వాటిలో ఉన్నాయి. సన్‌ఫార్మా (2.46%), టీసీఎస్ (1.35%), ఇన్ఫోసిస్ (1.26%), ఐటీసీ (0.93%), విప్రో (0.76%)లు నష్టాలు చవిచూశాయి. రంగాల వారీ సూచీల్లో స్థిరాస్తి, వాహన, యంత్ర పరికరాలు, బ్యాంకింగ్, మౌలిక, లోహ, విద్యుత్, చమురు- గ్యాస్ షేర్లు 3.30 శాతం వరకు రాణించాయి. ఐటీ, ఆరోగ్య సంరక్షణ షేర్లు డీలాపడ్డాయి.

ఆ 9491 ఎన్‌బీఎఫ్‌సీలతో జాగ్రత్త: ఆర్థిక శాఖ

దిల్లీ: అధిక నష్టభయం కలిగిన 9,491 బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల (ఎన్‌బీఎఫ్‌సీ) పేర్లను ఆర్థిక శాఖ విడుదల చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) నిబంధనలకు అనుగుణంగా ఈ సంస్థలు వ్యవహరించడం లేదని ఆర్థికశాఖ పరిశోధనా విభాగం (ఎఫ్ఐయూ) ప్రకటించింది. ఈ ఏడాది జనవరి 31 వరకు గుర్తించిన సంస్థల పేర్లు ఈ జాబితాలో ఉన్నాయి. 2016 నవంబరులో రూ.500, 1000 నోట్లను రద్దు చేసినట్లు ప్రభుత్వం ప్రకటించాక, పలు ఎన్‌బీఎఫ్‌సీలు, గ్రామీణ-పట్టణ సహకార బ్యాంకుల్లో ఆదాయపు పన్ను విభాగం, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు చేశాయి. అప్రకటిత ధనం కలిగిన వ్యక్తులకు పాతనోట్లు అక్రమంగా మార్చిపెట్టడంలో ఈ సంస్థలు సహకరించాయన్నది ఆరోపణ. పీఎంఎల్ఏ చట్టం 12వ సెక్షన్ ప్రకారం బ్యాంకింగ్, ఆర్థిక సంస్థలన్నీ తమ లావాదేవీలన్నీ పూర్తిగా నమోదు చేయాలి. అనుమానాస్పద లావాదేవీలకు సంబంధించి ఖాతాదారుల గుర్తింపును ఈ సంస్థలు తనిఖీ చేయాలి. రూ.10 లక్షలు, అంతకుమించిన అనుమానాస్పద లావాదేవీలను తనిఖీ చేసేందుకు ముఖ్య అధికారిని నియమించాల్సి ఉండగా, ఈ సంస్థలు నియమించలేదని గుర్తించారు. ఆయా లావాదేవీల వల్ల ఎవరికి ప్రయోజనం లభిస్తుందో కూడా చూడాల్సి ఉంది. ఈ వివరాలను ఎఫ్ఐయూకు తెలియ చేయాల్సి వస్తుంది. ఇప్పుడు వెల్లడించిన జాబితాలోని సంస్థలతో లావాదేవీలు నిర్వహించకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్థిక శాఖ సూచించింది.

నిబంధనలు పాటిస్తే ఉపసంహరిస్తాం

దేశంలో 12,000 ఎన్‌బీఎఫ్‌సీలు ఉండగా, 9,491 సంస్థలు పీఎంఎల్ఏ నిబంధనలు పాటించడం లేదని ఆర్థిక శాఖ ప్రకటించింది. అంటే 80 శాతం సంస్థలు రిస్క్‌లో ఉన్నట్లే పరిగణించాలి. రూ.10 లక్షలు, అంతకుమించి మొత్తాల్లో అనుమానాస్పద లావాదేవీలను ముఖ్య అధికారి, ఒక డైరెక్టర్ ఆర్థిక శాఖకు నివేదించాలని ఏడాదిన్నరగా కోరినా, స్పందించని వాటిని ఈ జాబితాలో చేర్చారు. ఒకవేళ ఎన్‌బీఎఫ్‌సీలు కనుక నిబంధనలకు అనుగుణంగా ప్రవర్తిస్తే, వాటి పేర్లు ఈ జాబితా నుంచి తొలగిస్తామని ఒక అధికారి వివరించారు.

సెన్సెక్స్ 30 షేర్లపై లావాదేవీల ఛార్జీలు రద్దు

- **12 నుంచి అమల్లోకి: బీఎస్ఈ**



దిల్లీ: సెన్సెక్స్ సూచీలోని 30 షేర్లపై లావాదేవీ ఛార్జీలను రద్దు చేస్తున్నట్లు అగ్రగామి స్టాక్ ఎక్స్ఛేంజీ బీఎస్ఈ ప్రకటించింది. మార్చి 12 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని తెలిపింది. ఆర్థికంగా బలంగా ఉన్న కంపెనీల్లో చిన్న మదుపర్ల పెట్టుబడులు పెట్టే విధంగా ప్రోత్సహించేందుకు బీఎస్ఈ ఈ నిర్ణయం తీసుకుంది. గ్రూప్ ఏ, బీ, ఇతర ప్రత్యేకేతర స్క్రిప్‌లపై ప్రతి లావాదేవీకి రూ.0.50- 1.50 శ్రేణిలో లావాదేవీ ఛార్జీలను బీఎస్ఈ వసూలు చేస్తోంది. ప్రస్తుతం నెలకు లక్ష వరకు లావాదేవీలు చేసే ట్రేడింగ్ సభ్యులు ఒక్కోదానికి రూ.1.50 చెల్లిస్తున్నారు. ఇక 1,00,001- 3,00,000 లావాదేవీలపై బీఎస్ఈకి ఒక్కోదానికి రూ.1.25 చెల్లిస్తున్నారు. ఒక నెలలో 20 లక్షల లావాదేవీలు దాటితే రూ.0.50 చెల్లిస్తే సరిపోతుంది. మదుపర్లకు అవగాహన అందించడం కోసం ఈక్విటీ షేర్లను బీఎస్ఈ గ్రూప్ ఏ, బీ, టీ ఇతర వర్గాలుగా విభజించింది. ప్రస్తుతం గ్రూప్ ఏలో దాదాపు 300 షేర్లు ఉండగా, గ్రూప్ బీలో 3000కు పైగా షేర్లు ఉన్నాయి.

ప్రస్తుతానికి విలీనం లేదు

- **ఏసీసీ, అంబుజా స్పష్టీకరణ**

దిల్లీ: లఫార్జ్‌హోల్సిమ్‌కు చెందిన రెండు భారత కంపెనీలైన ఏసీసీ, అంబుజా సిమెంట్స్‌లు విలీన ప్రతిపాదనను విరమించుకున్నాయి. 'ప్రత్యేక కమిటీ, కంపెనీ బోర్డు డైరెక్టర్లు విస్తృత స్థాయిలో విశ్లేషించిన అనంతరం.. ప్రస్తుత పరిస్థితుల్లో అంబుజా సిమెంట్స్‌తో విలీనాన్ని అమలు చేస్తే కొన్ని పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుంద'ని ఏసీసీ పేర్కొంది. దీంతో ప్రస్తుతానికి ఈ ప్రతిపాదనను పక్కనపెట్టినట్లు స్టాక్ ఎక్స్ఛేంజీ బీఎస్ఈకి తెలిపిన సమాచారంలో వెల్లడించింది. మరో పక్క, ఏసీసీతో విలీనం అనేది మా అంతిమ లక్ష్యమే అయినప్పటికీ.. ప్రస్తుతానికి పరిశీలించడం లేదని అంబుజా సిమెంట్స్ కూడా ఎక్స్ఛేంజీలకు తెలిపింది. ఆ లోపు కంపెనీల మధ్య ఉన్న అన్ని శక్తి సామర్థ్యాలను ఎలా ఉపయోగించుకోవాలి.. వాటాదార్లకు సరైన విలువ ఎలా దక్కాలి అన్న విషయాలపై దృష్టి సారిస్తామని ఏసీసీ తెలిపింది. స్విట్జర్లాండ్‌కు చెందిన హోల్సిమ్ గ్రూప్‌లో ఈ రెండు కంపెనీలు 2005లో భాగమైన సంగతి తెలిసిందే.



డివిడెండ్‌లు అందుకోండి..

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2017-18) ముగింపు దగ్గర పడుతుండటంతో కొన్ని మ్యూచువల్ ఫండ్ సంస్థలు డివిడెండ్‌లను చెల్లించేందుకు ముందుకు వస్తున్నాయి. అవేంటో చూస్తే..

పథకం	ఆప్షన్	ప్లాన్‌లు	డివిడెండు (యూనిట్‌కు)	రికార్డు తేదీ
రిలయన్స్ మిడ్ అండ్ స్మాల్‌క్యాప్	డివిడెండ్	రెగ్యులర్, డైరెక్ట్	రూ.2.50	మార్చి 1
రిలయన్స్ రెగ్యులర్ సేవింగ్ ఫండ్ (ఈక్విటీ)	డివిడెండ్	రెగ్యులర్, డైరెక్ట్	రూ.2.50	మార్చి 1
రిలయన్స్ ఫార్మా ఫండ్	డివిడెండ్	రెగ్యులర్, డైరెక్ట్	రూ.6	మార్చి 1
టెంపుల్‌టన్ ఇండియా ఈక్విటీ ఇన్‌కమ్	డివిడెండ్	రెగ్యులర్, డైరెక్ట్	రూ.0.70	మార్చి 1
ఫ్రాంక్లిన్ ఇండియా ఫ్లెక్సీ క్యాప్	డివిడెండ్	రెగ్యులర్, డైరెక్ట్	రూ.2	మార్చి 1
ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్	మంత్లీ డివిడెండ్	డైరెక్ట్	రూ.0.25	మార్చి 1
ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ ఈక్విటీ ఇన్‌కమ్	మంత్లీ డివిడెండ్	డైరెక్ట్	రూ.0.15	మార్చి 1
హెచ్‌డీఎఫ్‌సీ లార్జ్ క్యాప్	డివిడెండ్	రెగ్యులర్, డైరెక్ట్	రూ.2.25	మార్చి 1
హెచ్‌డీఎఫ్‌సీ మిడ్‌క్యాప్ ఆపర్చ్యునిటీస్	డివిడెండ్	రెగ్యులర్, డైరెక్ట్	రూ.3	మార్చి 1

ప్రజా రవాణాకు మొబి ఓషన్ సొల్యూషన్

దిల్లీ: మొదటి, రెండో అంచె నగరాలలో ప్రజా రవాణాకు ఉపయోగపడే సొల్యూషన్‌ను అంకుర సంస్థ మొబి ఓషన్ ఆవిష్కరించింది. మహా నగరాలు, మొదటి అంచె నగరాలలో ఓలా, ఉబర్ వంటి సంస్థలు మొబైల్ ఆధారితంగా క్యాబ్ బుకింగ్ సేవలందిస్తున్నాయి. అయితే చిన్న నగరాల్లో స్థానికులే తమ సొంత కారు, బైక్‌లతో ఈ తరహా సేవలు అందించే అవకాశాన్ని మొబి ఓషన్ కల్పిస్తోంది. స్థానిక ట్యాక్సీ సంస్థలు ఈ యాప్‌ను వినియోగించుకుని, ఓలా, ఉబర్ తరహాలో సేవలందించవచ్చు. ఇందుకు సాంకేతిక భారాన్ని మోయాల్సిన అవసరం ఉండదు. చిన్న పట్టణాల్లో అందుబాటులోని ట్యాక్సీలు, వాటి ఛార్జీల వివరాలు ఖాతాదార్లకు, తమ కారు ఎక్కడ ఉందో ట్యాక్సీ సేవల యజమానులకు తెలుస్తుందని సంస్థ పేర్కొంది.

మార్కెట్ కబుర్లు

✦ భారత నావికాదళానికి కమ్యూనికేషన్ల నెట్‌వర్క్ రూపకల్పన, అభివృద్ధి, నిర్వహణ నిమిత్తం **స్టెరిలైట్ టెక్నాలజీస్‌**కు రూ.3,500 కోట్ల విలువైన కాంట్రాక్టు లభించింది.

✦ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి మధ్యంతర డివిడెండు చెల్లించే అంశాన్ని పరిశీలించేందుకు **కోల్ ఇండియా** డైరెక్టర్ల బోర్డు వచ్చే వారం సమావేశం కానుంది.

✦ విద్యుత్ బకాయిలు చెల్లించనందుకు **రిలయన్స్ ఇన్‌ఫ్రా**కు రూ.292 కోట్లు చెల్లించాల్సిందిగా గోవా ప్రభుత్వానికి ఆర్బిట్రేషన్ ట్రైబ్యునల్ ఆదేశించింది.

✦ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రెండో మధ్యంతర డివిడెండు కింద ఒక్కో షేరుకు రూ.1.80 చెల్లించేందుకు **పీఎఫ్‌సీ** డైరెక్టర్ల బోర్డు అనుమతినిచ్చింది.

✦ వాట్సాప్‌లో ఆర్థిక ఫలితాల లీకేజీ వ్యవహారంపై సెబీకి వివరణాత్మక నివేదికను సమర్పించినట్లు **హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్** వెల్లడించింది.

✦ కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్‌లో 6 శాతం వాటాను రూ.405 కోట్లకు విక్రయించినట్లు ప్రైవేట్ ఈక్విటీ సంస్థ **కేకేఆర్** వెల్లడించింది.

✦ **గీతాంజలి జెమ్స్** డైరెక్టర్ల బోర్డు నుంచి స్వతంత్ర డైరెక్టరు అనిల్ ఉమేశ్ హల్దిపూర్ రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాల రీత్యా ఆయన వైదొలిగినట్లు కంపెనీ తెలిపింది. అయితే పీఎన్‌బీలో రూ.11,400 కోట్ల కుంభకోణం అనంతరం గీతాంజలి జెమ్స్ బోర్డు నుంచి వైదొలిగిన రెండో స్వతంత్ర డైరెక్టరు ఈయన.


✦ **హెచ్‌జీ ఇన్‌ఫ్రా** తొలి పబ్లిక్ ఆఫర్ మొదటి రోజున 11 శాతం షేర్లకు బిడ్‌లు దాఖలయ్యాయి. ఇష్యూలో భాగంగా 1,21,37,070 షేర్లను విక్రయించనుండగా, 13,50,360 షేర్లకు బిడ్‌లు వచ్చినట్లు ఎన్ఎస్ఈ వద్ద లభ్యమవుతున్న సమాచారం ఆధారంగా తెలుస్తోంది.

మారుతీ సుజుకీ



రూ.8758 వద్ద ప్రారంభమై రూ.8750.05- 9055 మధ్య కదలాడి క్రితం ముగింపు రూ.8698.80తో పోలిస్తే రూ.306.55 (3.52%) లాభంతో రూ.9005.35 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈలో చేతులు మారిన షేర్లు 8,69,374.

సన్‌ఫార్మా



రూ.570 వద్ద మొదలై రూ.553.35- 571.90 మధ్య చలించి క్రితం ముగింపు రూ.569.65తో పోలిస్తే రూ.13.70 (2.40%) నష్టంతో రూ.555.95 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈలో 80,83,731 షేర్లు చేతులు మారాయి.

52 వారాల గరిష్ఠం (రూ.లలో)


బ్రిటానియా ఇండస్ట్రీస్	4998.00
వెంకీస్	3410.00
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్	1449.55
ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్	1352.40
అవెన్యూ సూపర్‌మార్ట్స్	1327.35
పవర్‌మెక్ ప్రాజెక్ట్స్	978.00
ఒబెరాయ్ రియాల్టీ	574.40
కేఈసీ ఇంటర్నేషనల్	437.85

52 వారాల కనిష్ఠం (రూ.లలో)

ఫ్యూచర్ సప్లై చైన్	643.00
పంజాబ్ నేషనల్ బ్యాంక్	110.15
ఓరియెంటల్ బ్యాంక్	92.60

ఎఫ్ఐఐలు, డీఐఐల లావాదేవీలు (రూ.కోట్లలో)

	విదేశీ మదుపర్లు (ఎఫ్ఐఐలు)			దేశీయ మదుపర్లు (డీఐఐలు)		
తేదీ	కొనుగోళ్లు	అమ్మకాలు	నికరం	కొనుగోళ్లు	అమ్మకాలు	నికరం
26/02	4,274	5,394	–1,120	3,899	2,490	1,409
23/02	5,344	5,831	–487	4,241	2,727	1514
22/02	7,595	9,931	–2,335	6,510	5,451	1,059
21/02	5,860	7,074	–1,214	4,218	2,843	1,375
20/02	3,053	3,903	–850	4,124	2,687	1437



26న ఫారంగేటు అమ్మకం ధరలు (నెక్) — కోడిగుడ్లు (100కు రూపాయలలో)

హైదరాబాద్	355	వరంగల్	357
చిల్లరగా(ఒక గుడ్డు)	4.15	విశాఖపట్నం	350
బెంగళూరు	385	చెన్నై	395
27వ తేదీకి		చిత్తూరు	388
విజయవాడ/గోదావరి	348	నమక్కల్	380

ఎన్ఎస్ఈ

సోమవారం ముగింపు, క్రితం ముగింపు, ట్రేడింగ్ పరిమాణం (వరుసగా)

నిఫ్టీ 50

ADANI PORT & 415.05 (406.50) 2299169
AMBUJA CEMEN 262.95 (260.20) 1668982
ASIAN PAINTS 1104.80 (1101.80) 1170283
AUROBIND PHA 615.05 (601.90) 2658613
AXIS BANK LT 552.30 (536.65) 5297794
BAJAJ AUTO L 3008.70 (2986.40) 203189
BAJAJ FINANC 1674.95 (1633.40) 1036659
BHARTI AIRTE 423.15 (425.55) 3669690
BHARTI INFRA 344.45 (340.40) 11037220
BOSCH LTD 19119.15 (18920.60) 11302
BPCL 433.00 (429.90) 5897086
CIPLA 590.10 (595.65) 1417465
COAL INDIA L 314.05 (310.95) 3171308
DR. REDDYS 2193.80 (2167.05) 1184749
EICHER MOTOR 27185.95 (26724.40) 45025
GAIL 463.20 (458.40) 2110294
HCL TECH 946.05 (955.60) 1056056
HDFC 1843.25 (1824.20) 2253522
HDFC BANK 1911.55 (1880.55) 1197221
HERO MOTOCOR 3537.85 (3494.70) 361326
HINDALCO IND 246.20 (246.55) 6522004
HINDUSTAN UN 1333.30 (1323.15) 1109668
HPCL 391.75 (386.10) 2976219
ICICI BANK 327.05 (322.75) 7133735
INDIABULLS H 1294.35 (1283.65) 1284219
INDIAN OIL 376.70 (368.40) 3474466
INDUSINDBANK 1691.30 (1643.50) 1023854
INFOSYS LTD 1138.60 (1155.65) 2541804
ITC 266.55 (269.05) 8378818
KOTAK MAHIND 1105.15 (1080.85) 1817998
LARSEN & TOU 1344.25 (1301.70) 2239306
LUPIN 821.30 (807.50) 1034951
M&M 735.40 (718.65) 1525511
MARUTI SUZIK 9005.35 (8698.80) 869374
NTPC LTD 162.95 (163.55) 2905593
ONGC 190.35 (189.80) 2721955
POWER GRID C 196.15 (193.25) 4703810
RELIANCE IND 938.70 (934.25) 3856478
SBI 274.45 (276.05) 15306032
SUN PHARMA 555.95 (569.65) 8083731
TATA CONSULT 3031.70 (3075.80) 681941
TATA MOTORS 372.05 (360.20) 10576794
TATA STEEL L 680.20 (677.75) 9199775
TECH MAHINDR 612.45 (621.45) 2923731
ULTRATECH 4140.80 (4116.40) 129762
UPL LIMITED 720.50 (700.55) 2329195
VEDANTA LIMI 343.15 (337.90) 8842289
WIPRO 291.60 (295.00) 5032102
YES BANK LTD 326.15 (323.45) 9225197
ZEE ENTERTAI 585.45 (569.95) 1041351

నిఫ్టీ నెక్స్ట్ 50

ABB 1518.10 (1523.25) 63273
ACC 1661.05 (1651.45) 137471
ASHOK LEYLAN 136.80 (134.40) 12024593
AVENUE SUPER 1291.20 (1300.25) 856069
BAJAJ FINSER 5192.95 (5019.65) 169230
BANK OFBAROD 143.75 (145.55) 12120874
BEL 155.20 (150.95) 6492464
BHEL 93.35 (92.90) 5571950
BRITANNIA 4964.75 (4961.90) 112351
CADILA HEALT 406.90 (406.55) 1225265
COLGATE PALM 1052.85 (1049.80) 185744
CONTAINER 1329.90 (1329.75) 227288
CUMMINS INDI 820.80 (820.30) 93228
DABUR INDIA 331.75 (330.60) 778390
DLF LIMITED 228.15 (225.15) 4593608
EMAMI LIMITE 1104.60 (1072.20) 117550
GLAXOSMI CON 6780.05 (6788.65) 35020
GLAXOSMI PHA 2408.40 (2404.70) 14978
GLENMARK PHA 537.55 (534.30) 548560
GODREJ CONSU 1065.55 (1048.20) 366545
HAVELLS INDI 513.05 (507.70) 570423
HINDUSTAN ZI 332.30 (328.00) 3776145
ICICI PRU LI 415.40 (408.50) 769152
IDEA CELLULR 82.35 (82.15) 9446205
INTERGLOBE A 1337.95 (1285.00) 1796314
JSW STEEL LT 316.10 (306.95) 5314911
LIC HOUS.FIN 515.90 (517.65) 1393235
MARICO LIMIT 307.25 (306.65) 2912742
MCDOWELL 3248.00 (3238.85) 186231
MOTHERSON 327.95 (318.90) 4634083
MRF 72690.80 (72473.40) 4426
NHPC LTD 27.95 (27.60) 5202168
NMDC LTD 131.85 (130.15) 2781877
OIL INDIA 348.95 (344.50) 401920
ORACLE FIN S 4001.35 (4032.30) 117651
P&G HYG&HEAL 9341.20 (9355.05) 737
PETRONET LNG 243.20 (243.55) 2631348
PIDILITE IND 891.50 (900.70) 628820
PIRAMAL ENTE 2644.00 (2623.90) 107655
PNB 112.00 (113.45) 42608524
POWER FIN CO 110.35 (107.80) 8082628
RURAL ELEC C 146.50 (140.30) 9897397
SAIL 86.50 (87.05) 19196570
SHREE CEMENT 16988.40 (17219.50) 12913
SHRIRAM TRAN 1348.90 (1322.85) 422968
SIEMENS 1171.65 (1172.10) 200669
SUN TV LTD 948.10 (928.55) 1210962
TATA POWER 85.90 (85.75) 5083760
TITAN IND 819.70 (814.20) 2438241
TORRENT PHAR 1344.55 (1336.55) 115540

ఇతర ప్రధాన షేర్లు

ABAN OFFSHOR 174.45 (173.00) 757008
ADANI ENTERP 205.60 (204.35) 2916864
ADANI POWER 32.75 (32.15) 8042171
ALL BANK 52.20 (52.20) 2240600
AMARA RAJA 817.30 (814.15) 598794
ANANT RAJIND 58.45 (57.50) 942177
ANDHRA BANK 45.90 (45.85) 1767126
APOLLO HOSPI 1235.55 (1231.60) 484408
APOLLO TYRES 268.45 (268.85) 2201918
APTECH 324.65 (325.10) 541811
BAJAJ ELECT. 529.10 (505.60) 755192
BAJAJ HIND 12.90 (12.95) 1554062
BAJAJ HOLDIN 2736.30 (2737.10) 8308
BALAJI TELE 143.20 (140.90) 47032
BALLARPUR IN 13.85 (13.85) 1034787
BALRAMPUR CH 117.70 (116.40) 1614265
BANK OF MAHA 16.85 (16.75) 855943
BANK OFINDIA 127.25 (128.95) 4317893
BATA INDIA 726.25 (718.20) 418003
BGR ENERGY S 119.30 (118.90) 50076
BHARAT FORGE 767.60 (750.00) 1389478
BHUSHAN STEE 48.80 (50.40) 3287705
BIOCON LTD 628.80 (628.25) 2473373
BOMBAY DYE 273.20 (280.00) 2058678
CANARA BANK 309.90 (313.85) 2551261
CEAT LIMITED 1613.40 (1617.60) 341410
CENTRAL BANK 68.20 (69.40) 380926
CHAMBAL FERT 170.30 (157.50) 2870357
CHENNAI PETR 373.90 (355.35) 680858
CITY UNIBANK 171.80 (170.25) 267804
CORPO BANK 33.05 (33.35) 271782
COX & KINGS 241.80 (239.75) 112260
D B REALTY L 58.95 (58.15) 779375
DELTA CORP L 368.60 (365.90) 2151354
DENA BANK 21.05 (20.90) 1110926
DHANALAKBANK 22.70 (23.10) 402066
DIVIS LAB 1035.35 (1050.10) 240854
EDELWEISS CA 264.30 (260.60) 1645970
EID PARRY 315.85 (319.70) 132233
EIH 167.10 (168.80) 169089
ESSAR SHIPPI 25.65 (25.35) 14898
ESTER INDUST 66.15 (66.70) 193491
EXIDE INDUST 210.80 (210.05) 1118566
FEDERAL BANK 96.35 (94.75) 7792301
FINOLEX CABL 703.55 (704.35) 145612
G E SHIP LTD 371.55 (379.35) 99443
GAMMON INFRA 3.05 (3.10) 2813895
GATI LIMITED 114.35 (113.15) 468267
GAYATRI PROJ 212.55 (212.95) 376724
GITANJALIGEM 23.55 (24.75) 73372
GMR INFRASTR 19.05 (18.75) 31685841
GODREJ IND 551.15 (548.50) 910539
GRASIM IND 1180.60 (1136.70) 815150
GUJ ALK&CHEM 761.00 (748.55) 100491
HCL INFOSYS 63.10 (63.90) 2901250
HEXA TECH 344.85 (352.15) 1386953
HIMACHAL FUT 29.35 (28.20) 8762701
HOUSING DEV 50.85 (49.95) 10161228
IDBI 78.95 (77.15) 55707787
IDFC 53.40 (53.00) 4312482
IFCI 23.35 (23.15) 8466891
IL&FS TRANS 72.20 (71.85) 147751
IND SWIFTLAB 68.50 (70.85) 33444
INDBULLS REL 220.35 (221.70) 3602493
INDIA CEM 160.50 (158.05) 2833669
INDIAN BANK 324.10 (318.00) 1405766
INDO RAMA SY 34.45 (35.40) 153678
INDRAPRASTHA 297.00 (295.50) 1789481
IND-SWIFTLTD 9.00 (9.10) 9090
INGERSOLL-R 721.95 (729.15) 10156
IOB 19.65 (19.60) 748299
IPCA LAB 676.35 (672.75) 434575
IRB INFRA DE 226.90 (227.25) 729215
J&K BANK 67.70 (66.00) 942521
JAI CORP 164.95 (162.20) 1223982
JAIN IRRIGAT 120.05 (118.00) 5633537
JAYPEE INFRA 13.00 (13.65) 10145655
JAYSHREE TEA 102.90 (101.90) 14708
JET AIRWAYS 766.25 (745.45) 3403111
JINDAL SAW 142.20 (138.70) 1471458
JINDAL STEEL 267.45 (265.00) 7464313
JK LAKSHMI C 433.15 (425.80) 72873
JK PAPER LIM 141.95 (139.45) 355004
JM FINANCIAL 150.35 (148.15) 836663
JP ASSOCIATS 18.25 (19.15) 114735851
JSW ENERGY L 81.95 (82.00) 1114194
JUBILANT FOO 2000.60 (2003.30) 831646
JUBILANT ORG 879.50 (883.80) 2561830
JYOTHY LABS 347.65 (346.85) 24382
JYOTI STRUC 10.75 (10.25) 805653
KARNATA BANK 135.90 (133.45) 1795070

ఘనం (+)

నిఫ్టీ	26న	మార్పు %
MARUTI SUZUKI	9005.35	3.52
TATA MOTORS	372.05	3.29
L&T	1344.25	3.27
AXIS BANK	552.30	2.92
INDUSIND BANK	1691.30	2.91
UPL	720.50	2.85
ZEE ENTERTAINMENT	585.45	2.72

గ్రహణం (-)

నిఫ్టీ	26న	మార్పు %
SUN PHARMA	555.95	-2.40
INFOSYS	1138.60	-1.48
TECH MAHINDRA	612.45	-1.45
TCS	3031.70	-1.43
WIPRO	291.60	-1.15
HCL TECH	946.05	-1.00
ITC	266.55	-0.93

KEC INTL LTD 427.60 (401.25) 2988836
KOLTE PATIL 363.75 (337.55) 465946
KPIT CUMMINS 208.20 (206.75) 2672082
L&TFIN.HOLD 168.15 (162.20) 3246682
LAK VIL BANK 114.75 (115.00) 264201
M & M FINANC 447.95 (441.35) 1258107
MANAPPURAM G 109.40 (108.25) 4472555
MMTC LIMITED 52.65 (52.25) 760386
MPHASIS LTD 884.25 (906.80) 242683
MRPL 120.80 (116.60) 1593554
MTNL 22.75 (23.70) 1819407
NAGARJUNA OI 4.15 (4.15) 382617
NCC LIMITED 126.05 (125.30) 2758131
NETWORK18 FI 50.95 (49.90) 477743
NEULAND LAB 709.60 (706.65) 8302
NIIT LTD 92.90 (94.55) 610786
NIIT TECHNOL 830.30 (831.25) 791733
OMAXE LTD 225.60 (225.25) 616122
ONMOBILE GLO 52.25 (51.80) 488172
ORIENT PAPER 40.30 (40.90) 260931
ORIENTALBANK 95.05 (106.10) 50128889
PARSVNATH DE 21.55 (21.30) 44258
PATEL ENGG 73.50 (72.85) 197821
PFIZER 2290.45 (2306.80) 21243
POLARIS SOFT 471.55 (470.55) 94134
POWERTRADING 102.40 (100.10) 1242066
PRAJ IND 90.20 (90.95) 435155
PRISM CEMENT 127.70 (125.85) 724139
PROVOGUE (IN 5.75 (5.85) 127679
PUNJ LLOYD 20.45 (20.65) 834018
PUNJAB & SIN 39.35 (38.95) 40609
PURAVANKARA 149.45 (136.70) 960744
PVP VENTURES 6.90 (7.15) 197225
PVR LIMITED 1361.20 (1370.15) 108127
RADICO KHAIT 352.85 (353.00) 905046
RAJESH EXPOR 801.45 (801.35) 144184
RALLIS INDIA 229.95 (227.85) 123017
RAMCO IND 258.15 (256.75) 80930
RAMCO SYS 460.80 (456.10) 14824
RAMKY INFRA 200.85 (199.95) 220912
RAYMOND 957.65 (950.95) 447446
RELIANCE CAP 485.95 (469.80) 5128294
RELIANCE COM 29.75 (27.60) 146393665
RELIANCE INF 467.65 (454.55) 2796585
RELIANCE POW 45.65 (44.35) 14241507
ROLTA INDIA 71.05 (71.30) 1028498
SAGAR CEMENT 972.75 (971.85) 3217
SAREGAMA 702.20 (695.75) 98659
SHANTHI GEAR 143.90 (143.75) 10588
SHIPPNG CORP 73.90 (73.10) 829801
SHREE RENUKA 15.85 (16.10) 1468379
SINTEX IND 21.20 (21.30) 2763299
SOBHA DEVELO 559.45 (552.85) 276432
SOUTHINDBANK 27.20 (26.90) 7317924
SRS LIMITED 1.25 (1.20) 870195
STERLITE TEC 364.30 (343.30) 3874367
SUJANA METAL 1.40 (1.35) 30630
SUN PHARMA 438.10 (458.00) 546118
SUND FASTNER 562.35 (573.65) 241377
SUZLON ENERG 13.00 (13.00) 20380799
SYND. BANK 60.55 (60.60) 3667037
TATA CHEM 711.05 (706.75) 351249
TATA COFFEE 132.15 (135.35) 605225
TATA COMMUN 635.10 (639.15) 344634
TATA GLOBAL 273.50 (270.70) 3672359
TATA METALIK 818.25 (787.95) 159666
TATA MOT DVR 209.05 (203.75) 1646926
TATA TELESER 6.40 (6.15) 1144689
THE INDIAN H 132.85 (131.45) 1818506
TORRENT POWE 278.15 (263.80) 2107058
TRIVENI ENGG 63.80 (63.85) 323541
TTK PRESTIGE 6999.15 (7107.10) 5926
TV TODAY NET 456.45 (455.15) 37759
TV18 BROADCA 60.10 (58.45) 6783160
TVS MOTOR 680.85 (667.85) 898086
UCO BANK 26.65 (27.15) 528636
UNION BANK 107.60 (108.60) 4445258
UNITECH 7.35 (7.15) 17921181
UNITED BANK 14.00 (13.70) 1246849
UNITED BREWE 1081.60 (1080.30) 392457
USHA MARTIN 23.85 (23.10) 746814
VADILAL INDU 923.75 (887.00) 47731
VENKYS 3383.65 (3198.70) 525258
V-GUARD IND 233.50 (235.65) 706573
VIJAYA BANK 57.10 (57.00) 689578
VIP 354.55 (343.75) 489760
VOLTAS 613.65 (588.90) 3006640
ZEE LEARN LI 41.50 (41.40) 685597
ZUARI GLOBAL 194.65 (190.15) 98771
ZYDUS WELLNE 1240.05 (1250.80) 16018

ALPHAGEO 805.40 (814.05) 2040
AMAR RAJA BA 818.15 (814.45) 26604
ANDHRA BANK 45.85 (45.95) 148670
ANDHRA CEMEN 11.23 (11) 18786
ANDHRA PAPER 316.35 (319) 2400
ANDHRA PETRO 57.80 (58.40) 100500
ANDHRA SUGAR 496.65 (490.15) 1459
ASTRA MICROW 94.95 (93.95) 118735
AUROBINDO PH 615.15 (601.85) 166192
AVANTEL SOFT 538.50 (521.85) 14264
AVANTI FEEDS 2456.05 (2413.45) 10167
BALAJI AMIN 668 (666.70) 10158
BARTRONICS 13.61 (13.57) 22291
BHAGYA NAG 42.10 (41.60) 21529
BRILLIANT SE 11.35 (10.85) 76473
CAMBRIDGE TE 73.80 (72.40) 1754
COMBAT DRUGS 27.40 (27.40) 7399
CONT COFFEE 294 (287.70) 7043
COROMAN FERT 542.65 (552.30) 50717
CYBERMATE 3.32 (3.16) 56929
CYIENT LIMIT 636.30 (622.30) 13712
DECCAN CEMEN 576.80 (585.50) 30
DIVI'S LAB 1036.15 (1049.55) 147387
DR REDDY 2194.15 (2169.25) 91280
GATI CORPN 114.20 (113.30) 74720
GAYATRI PROJ 212 (212.45) 9114
GMR INFRASTR 19.05 (18.75) 2742948
GOLDST INFRA 214.70 (195.85) 184885
GOLDSTONE EN 14.05 (13.40) 5936
GRANULES (I) 119.40 (117.45) 96567

బీఎస్ఈలో రాష్ట్ర కంపెనీలు

GVK POWER 17.15 (17.50) 1081786
HBL NIFE POW 57.25 (57.55) 56389
HERITAGE FOO 678.40 (677.20) 822
HYD INDUS 1743.50 (1733.15) 491
IDL INDUSTRS 559.40 (557.20) 13609
ILFS ENGINEE 44.15 (44.30) 16509
INNAREDY COM 3.30 (3.22) 11339
IVRCL INFRAS 4.46 (4.55) 61442
KAKATIYA CEM 297.05 (292.95) 3315
KAVERI SEED 502.90 (494.20) 60376
KNR CONSTRUC 303.25 (294.90) 11803
LANCO INDUS 358.40 (356.70) 3534
LANCO INFRAT 1.38 (1.32) 544389
LAURUS LABS 521.20 (514.95) 13759
LOKESH MACH 67.80 (67.55) 4997
MADHUCON PRO 27.60 (27.40) 11468
MIC ELECTRON 7.30 (7.25) 29505
MOLD-TEK.TEC 61.05 (60) 402203
MOLDTK PLA 322.10 (321.40) 1458
NAGARJAGRICH 44.20 (43.40) 20235
NATCO PHARMA 775.05 (778.40) 42475
NAVA BH VENT 152 (150.85) 19271
NCC 126.05 (125.30) 281013
NCL IND 228.85 (230.70) 6854
NEHA INTER 7.06 (7.57) 10351
NEULAND LAB 705.50 (706.70) 1911
OIL COUNTRY 43.15 (43.30) 4603
PANYAM CEMEN 47.70 (48.55) 16156
PENNER IND 61.55 (59.40) 78406
PITTI LAMIN 90.75 (92.60) 12012
POKARNA 212.65 (206.85) 2321
PRAJAY ENGS 13 (13.25) 25597
PRISM CEMENT 127.35 (126.10) 74668
PRUDENTL PHA 4.43 (4.58) 220441
RAIN INDUSTR 395.15 (382.90) 453345
RAM INFORMAT 42.75 (40.60) 56404
SAMKRG PIST 304 (302.25) 12598
SATVAH. ISPA 22.35 (21.70) 7083
SMS PHARMA 89.40 (88.85) 6500
SPHERE GLOBA 37.15 (36.95) 4744
SREE RAYAL A 57.75 (58.90) 99873
STEEL EXCHAN 31 (29.55) 39402
SUJANA METAL 1.42 (1.42) 9950
SUJANA TOWER 3.88 (3.95) 5831
SUJANA UNIVE 0.90 (0.94) 29075
SURYALAKSH.C 78.80 (80.50) 47910
SUVEN PHARMA 191.85 (189.70) 25689
TAJ GVK HOTE 168.05 (167.85) 2776
TANLA 32.35 (31.45) 38392
TERA SOFTWAR 59.05 (59.25) 12432
VAMSHI RUBB 52.15 (52.05) 2600
VICEROY HOTE 15.80 (15.80) 39480
VIMTA LABS 205 (209.95) 2796
VISTA PHARMA 44.80 (42.55) 48760
VIVIMED LABS 78.15 (76.75) 216036
YBRANT DIGIT 5.27 (5.37) 147432
ZENTECH 118.50 (117.85) 29464

ఈనాడు బిజినెస్

జీఎస్‌టీ మండలి సమావేశం 10కి వాయిదా

దిల్లీ: కొన్ని రాష్ట్రాలు కోరడం వల్ల, వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ) మండలి సమావేశాన్ని మార్చి 1 నుంచి మార్చి 10కి వాయిదా వేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఈ సమావేశ చర్చనీయాంశాల (అజెండా)ను మాత్రం మార్చలేదని తెలిపింది. రిటర్నుల ప్రక్రియను సరళతరం చేయడం ప్రధానాంశంగా గుర్తించారు. ఇ-వేబిల్లుల ప్రక్రియను వేగవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపైనా చర్చించాలని నిర్ణయించారు. హోలీతో పాటు మరిన్ని పండగల కారణంగా మండలి సమావేశాన్ని వాయిదా వేసినట్లు ప్రభుత్వం తెలిపింది. ప్రధానమంత్రి కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ పద్ధతిలో ఈ సమావేశం జరగనుంది.

ప్రొటీనెక్స్‌కు మహేశ్‌బాబు ప్రచారం



ఈనాడు, హైదరాబాద్: ప్రొటీనెక్స్‌కు సినీ హీరో మహేశ్‌బాబు ప్రచారం చేయనున్నారు. మహేశ్ బాబును ప్రచారకర్తగా నియమించుకున్నట్లు ప్రొటీనెక్స్‌ను విక్రయిస్తున్న డనోన్ ఇండియా మార్కెటింగ్ డైరెక్టర్ హిమాంషు బక్షి తెలిపారు. ప్రొటీనెక్స్ చేపట్టే ప్రచార కార్యక్రమాల్లో మహేశ్ బాబు పాల్గొంటారని వివరించారు. 93 శాతం మంది భారతీయులకు శరీరానికి ఏ మేరకు ప్రొటీన్లు అవసరమో తెలియదని బక్షి వివరించారు.

బీఎమ్‌డబ్ల్యూ చెన్నై ప్లాంట్‌లో 6 సిరీస్ గ్రాన్ టూరిస్మో తయారీ



ముంబయి: దేశంలోని రెండో అతిపెద్ద విలాస కార్ల సంస్థ బీఎండబ్ల్యూ.. తమ చెన్నై ప్లాంట్‌లో మొట్టమొదటి '6 సిరీస్ గ్రాన్ టూరిస్మో' కారును ఉత్పత్తి చేసింది. బీఎండబ్ల్యూ 630ఐ గ్రాన్ టూరిస్మో స్పోర్ట్ లైన్ పెట్రోల్ వేరియంట్‌ను ఇటీవల జరిగిన వాహన ప్రదర్శనలో ఆవిష్కరించారు. 'మొట్టమొదటి బీఎండబ్ల్యూ 6 సిరీస్ గ్రాన్ టూరిస్మోను తయారు చేయడం చెన్నై ప్లాంట్‌కు గర్వకారణం. దేశంలోని విలాస కార్ల విభాగంలో ఇది కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుంది' అని చెన్నై ప్లాంట్ మేనేజింగ్ డైరెక్టర్ జోచెన్ స్టాల్‌క్యాంప్ వెల్లడించారు. ఈ కారు డీజిల్ వేరియంట్‌ను ఏడాది చివర్లో విడుదల చేసేందుకు కంపెనీ సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుతం బీఎండబ్ల్యూ చెన్నై ప్లాంట్‌లో 3 సిరీస్, 3 సిరీస్ గ్రాన్ టూరిస్మో, 5 సిరీస్, 6 సిరీస్ గ్రాన్ టూరిస్మో, 7 సిరీస్, ది ఎక్స్1, ది ఎక్స్3, ది ఎక్స్5 కార్లు తయారవుతున్నాయి. జూన్ నుంచి ఈ ప్లాంట్‌లో మినీ కంట్రీమాన్ మోడల్ ఉత్పత్తిని ప్రారంభిస్తామని కంపెనీ ఇప్పటికే ప్రకటించింది.

మెర్సిడెస్ బెంజ్ బీఎస్-6 ఎస్ క్లాస్

ధర రూ.1.33- 1.37 కోట్లు



ముంబయి: దేశంలోనే మొట్టమొదటి బీఎస్-6 నిబంధనలకు అనుగుణమైన కారును మెర్సిడెస్ బెంజ్ విడుదల చేసింది. పూర్తి స్థానికంగా తయారు చేసిన 'ఎస్ క్లాస్'ను కంపెనీ విపణిలోకి ప్రవేశపెట్టింది. మెర్సిడెస్ బెంజ్ ఎస్ 350 డీజిల్ ధర రూ.1.33 కోట్లు కాగా.. పెట్రోల్ వెర్షన్ ఎస్ 450 ధర రూ.1.37 కోట్లుగా కంపెనీ నిర్ణయించింది. రెండు వేరియంట్లు బీఎస్-6 ఇంధనంతో పనిచేయగలవు. కొత్త 6-సిలిండర్ ఇంజిన్‌ను ఎస్-క్లాస్ 350 డీలో అమర్చారు. కంపెనీ ఉత్పత్తి చేసిన అత్యంత శక్తివంతమైన డీజిల్ ఇంజిన్ ఇదే కావడం గమనార్హం. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు 3 లక్షలకు పైగా ఎస్-క్లాస్‌లు అమ్ముడుపోయాయని కంపెనీ ఎండీ, సీఈఓ రోలాండ్ ఫోల్జర్ తెలిపారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త ఎస్ 350 డీ నుంచి తక్కువ ఉద్గారాలు వెలువడతాయని కంపెనీ తెలిపింది. బీఎస్-6 నిబంధనలకు లోబడిన కార్లను రూపొందించడానికి కంపెనీలకు 2020 ఏప్రిల్ వరకు ప్రభుత్వం గడువు విధించింది. అయితే రెండేళ్ల ముందే మెర్సిడెస్ ఇందుకు అనుగుణమైన కారును విడుదల చేసింది.

అధిక వేడిలోనూ నిల్వ చేయొచ్చు

- కలరా నియంత్రణలో కొత్త మలుపు
- శాంతా బయోటెక్నిక్స్ వ్యాక్సిన్‌కు డబ్ల్యూహెచ్‌ఓ అనుమతి
- ఇప్పటి వరకూ 1.2 కోట్ల దోసుల పంపిణీ

ఈనాడు, హైదరాబాద్: పద్నాలుగు రోజుల వరకూ 40 డిగ్రీల సెల్సియస్ వరకూ ఉష్ణోగ్రతలో ఉన్నా కూడా శాంతా బయోటెక్నిక్స్‌కు చెందిన కలరా వ్యాక్సిన్ 'శాన్‌కాల్'ను వినియోగించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ఆమోదం తెలిపింది. సనోఫి వ్యాక్సిన్ల విభాగమైన సనోఫి పాశ్చర్‌కు శాంతా బయోటెక్ అనుబంధంగా ఉంది. 2-8 సెల్సియస్ ఉష్ణోగ్రత వద్ద వ్యాక్సిన్లను శీతలీకరణ వ్యవస్థలో రవాణా చేయాల్సి ఉంటుంది.



మహేశ్ భల్గట్

అయితే.. 14 రోజుల వరకూ 40 డిగ్రీల సెల్సియస్ వరకూ ఉన్నా.. ఈ వ్యాక్సిన్‌ను వాడేందుకు డబ్ల్యూహెచ్‌ఓ ఆమోదం లభించినందున భారత్‌తో పాటు ఈ టీకాను వినియోగిస్తున్న అనేక ప్రాంతాలు, దేశాల్లో పెద్ద మార్పు తీసుకురావడానికి వీలవుతుందని శాంతా బయోటెక్నిక్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మహేశ్ భల్గట్ తెలిపారు. కలరా నియంత్రణలో ఇదొక కీలక మలుపు అని అన్నారు. సంప్రదాయ శీతలీకరణ వ్యవస్థ లేకుండా నిల్వ, పంపిణీకి అనుమతి పొందిన తొలి కలరా వ్యాక్సిన్ ఇదే అవుతుంది. విద్యుత్ సరఫరా సరిగాలేని.. చేరడానికి కష్టమైన ప్రాంతాలకు కూడా శాన్‌కాల్‌ను సరఫరా చేయడం ఇక సులభం అవుతుందన్నారు.

25 దేశాలకు సరఫరా..: శాన్‌కాల్‌కు 2011లో డబ్ల్యూహెచ్‌ఓ నుంచి 'ప్రీ-క్వాలిఫికేషన్' గుర్తింపు లభించింది. ఇప్పటి వరకూ కాంగో, హైతి, దక్షిణ సూడాన్ వంటి 25 దేశాలకు 1.2 కోట్ల డోసులను సరఫరా చేశారు. నైజీరియాలో కలరా వికృత రూపం దాల్చినపుడు అంతర్జాతీయ సంస్థల విజ్ఞప్తి మేరకు 2017, సెప్టెంబరులో 9 లక్షల శాన్‌కాల్ డోసులను సనోఫి పాశ్చర్ సరఫరా చేసింది. కలరా సులభంగా నివారించగలిగే వ్యాధి అని 21వ శతాబ్దంలో కలరాకు చోటు లేదని వ్యాక్సిన్ అలయన్స్ సంస్థ గవి డిప్యూటీ సీఈఓ అనురాధ గుప్తా తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏడాది 29 లక్షల మంది కలరా వ్యాధి బారిన పడుతున్నారు. 95 వేల మంది చనిపోతున్నారు.

లెక్క మీద సామే!

మరో ఒక రోజులో మార్చి నెలలోకి అడుగుపెట్టబోతున్నాం. అంటే ఈ ఆర్థిక సంవత్సరం (2017-18) ముగియడానికి ఇంకా నెల రోజులే మిగిలి ఉందన్నమాట. వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) విధానం అమల్లోకి రావడం ఈ ఆర్థిక సంవత్సరానికున్న ప్రత్యేకత. అయితే మొదటి త్రైమాసికమేమో జీఎస్‌టీ అమలుకు ముందు కాలంలో ఉండగా.. మిగిలిన మూడు త్రైమాసికాలకు మాత్రమే జీఎస్‌టీతో సంబంధం ఉంది. అందుకే 2017-18 పద్దును (అకౌంట్స్) ఎలా ముగించాలనే విషయంపై వ్యాపారుల్లో, వృత్తి నిపుణుల్లో సందిగ్ధ స్థితి నెలకొంది.

జీఎస్‌టీ అమల్లోకి వచ్చిన కారణంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఇంతకుముందు వాటితో పోలిస్తే భిన్నమైనదని చెప్పాలి. అంతేకాదు ఈసారి అకౌంట్స్ క్లోజింగ్ కూడా కత్తి మీద సామే. ముఖ్యంగా భారత అకౌంటింగ్ ప్రమాణాల ప్రకారం రూపొందించిన పద్దు ఖాతాల (బుక్స్ ఆఫ్ అకౌంట్స్)తో, జీఎస్‌టీ అమలుకు ముందు/ అనంతరం దాఖలు చేసిన రిటర్న్‌లను సరిపోల్చడం (రీకాన్సిలేషన్), సరిదిద్దడం (కరెక్షన్) ఎంతో సవాలుతో కూడిన పని. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జీఎస్‌టీ వార్షిక రిటర్న్‌లను ఈ ఏడాది డిసెంబరు 31న లేదా ఆ లోపు దాఖలు చేయాల్సి ఉంటుంది. అకౌంట్స్ క్లోజింగ్ ప్రక్రియను సాఫీగా పూర్తి చేయాలంటే ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోగా కొన్ని గణాంకాలతో సిద్ధంగా ఉండాలి. అవేమిటో చూద్దాం.



జీఎస్‌టీ



సతీష్ సరాఫ్
చార్టర్డ్ అకౌంటెంట్

టర్నోవరు: కొన్ని సందర్భాలు మినహా చాలా వరకు పద్దు ఖాతాలోని టర్నోవరుకు, జీఎస్‌టీ రిటర్న్‌లో పొందుపరిచిన టర్నోవరుకు లెక్క సరిపోకపోవచ్చు. ఎందుకంటే పద్దు ఖాతాలో విక్రయాలను పరిగణనలోకి తీసుకుంటారు. అదే జీఎస్‌టీలో 'సరఫరా' ఆధారంగా లెక్కిస్తారు. ఇప్పుడు ఈ రెండింటిని సరిపోల్చాల్సి ఉంటుంది. ఈ క్రమంలో లెక్కను ఎక్కువ చూపించినా, తక్కువ చూపించినా ఆ మేరకు జీఎస్‌టీ నిబంధనల ప్రకారం సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. అయితే జీఎస్‌టీ అమల్లోకి వచ్చాక ఇదే మొదటి ఆర్థిక సంవత్సరం అయినందున, పద్దులో ఏవిధమైన సర్దుబాట్లు చేసినా ప్రభుత్వం పెద్దగా పట్టించుకోక పోవచ్చని భావిస్తున్నాం.

సరుకు నిల్వ: సరుకు నిల్వ వివరాలను ప్రతిసారీ వివిధ విభాగాలకు ఇవ్వాల్సిన అవసరం ఉండొచ్చు లేదా ఉండకపోవచ్చు. అయితే జీఎస్‌టీ విధానంలో సరుకును ఎంత బయటకు పంపించాం (అవుట్‌వార్డ్), మనకు ఎంత సరుకు వచ్చింది (ఇన్‌వార్డ్), ఎంత మిగిలి ఉంది అనే వివరాలను నెలావారీ రిటర్న్‌లో పొందుపరిచాలి. ఇలా ప్రతి నెలా చేయాలి. ఈ నెలవారీ వివరాలన్నింటినీ కలిపి వార్షిక రిటర్న్‌లో చూపించాలి.

ఈసారి అకౌంట్స్ క్లోజింగ్‌లో మిగిలి ఉన్న సరకు (ఫిజికల్ స్టాక్) వివరాలకు.. ఆదాయపు పన్ను విభాగానికి ఇచ్చిన నిల్వ వివరాలకు, జీఎస్‌టీ వార్షిక రిటర్న్‌ల్లో పొందుపరిచిన నిల్వ వివరాలకు సరిపోలచ్చాల్సి ఉంటుంది. ఒకవేళ నిల్వల సంఖ్య ఎక్కువైనా లేదా తక్కువైనా చట్టంలో నిబంధనలను సరిగ్గా అర్థం చేసుకొని తదనుగుణంగా ఆ వివరాలు వెల్లడించాలి.

ఐటీసీ: పద్దుల ఖాతాల్లో, జీఎస్‌టీ రిటర్న్‌ల్లో ప్రధాన వ్యాపార కార్యకలాపాలకు సంబంధించి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) వివరాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. టెలిఫోను బిల్లులు, ఇంటర్నెట్ బిల్లులు, బ్యాంకు ఛార్జీలు, స్టేషనరీ ఖర్చులు తదితరాలను పరిగణించడం లేదు. అయితే జీఎస్‌టీఆర్-2ఏ రిటర్న్‌లో ఈ వివరాలు ఉంటాయి. అందువల్ల ఫిబ్రవరి, మార్చి రిటర్న్‌లు దాఖలు చేసే ముందు 2017 జులై నుంచి జీఎస్‌టీఆర్-2ఏ రిటర్న్‌లను ఓసారి పరిశీలించడం మంచిది.

పన్ను చెల్లింపు/ క్రెడిట్: ఈ సంవత్సరం చివరికల్లా చెల్లించాల్సిన పన్ను లేదా పన్ను క్రెడిట్ వివరాలకు పద్దు ఖాతాలోని వివరాలు, వివిధ విభాగాలకు దాఖలు చేసిన వివిధ రిటర్న్‌ల వివరాలు సరిపోవడం లేదనే విషయాన్ని అక్కడక్కడ గమనించాం. అయితే మార్చి నెలకు దాఖలు చేసే నెలవారీ రిటర్న్‌లోని పన్ను చెల్లింపు/ క్రెడిట్‌కు పద్దు ఖాతాల్లోని మొత్తానికి తప్పనిసరిగా సరిపోవాల్సి ఉంటుంది. చిన్న సంస్థలకు ఇది సమస్య కానప్పటికీ, పెద్ద సంస్థల అకౌంట్స్ విభాగాలకు ఇది సవాలుతో కూడుకున్నదే. ఎక్కడైన తేడా కనిపిస్తే, ఆ మేరకు లెక్క సరిపోయేలా సమస్య పరిష్కారానికి ప్రయత్నించాలి.

డెబిట్, క్రెడిట్ పత్రాలు: గతానికి భిన్నంగా జీఎస్‌టీ విధానంలో డెబిట్, క్రెడిట్ పత్రాలను సరఫరాదారే జారీ చేస్తారు. సరఫరాదారు జారీ చేసే ఈ పత్రాల విషయం గ్రహీతకు తెలియదు. అందువల్ల సరఫరాదారు దగ్గర నుంచి ఈ వివరాలను సేకరించి పద్దు ఖాతాలు, ఫిబ్రవరి, మార్చి రిటర్న్‌ల్లో ఆ మేరకు లెక్కలను సర్దుబాటు చేసుకోవాలి.

క్లెయిమ్ బదిలీ: గతేడాది జులై 1 నాటికి కల్గిఉన్న సరకు నిల్వపై జీఎస్‌టీ చట్టంలోని నిబంధనల ప్రకారం ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ కోసం వ్యాపారులు క్లెయిమ్ చేసుకున్నారు. అయితే ఈ క్లెయిమ్ మొత్తాన్ని వినియోగదారులకు బదిలీ చేసి ఉండాలి. తగ్గిన ధరల రూపంలో ఈ పన్ను ప్రయోజనం ధరల్లో కనిపించాలి. లేదంటే యాంటీ ప్రాఫిటరింగ్ నిబంధనల కింద జరిమానా చెల్లించాల్సి వస్తుంది. జీఎస్‌టీ గుర్తింపు కూడా రద్దు అయ్యే అవకాశం ఉంటుంది.

పన్నులపై వడ్డీ: వివిధ కారణాల రీత్యా కొన్ని నెలలుగా చాలా మంది వ్యాపారులు నిర్దిష్ట సమయంలోపు జీఎస్‌టీ చెల్లించలేదని తెలుస్తోంది. పన్ను చెల్లింపులు ఆలస్యం చేస్తే ఆ పన్ను మొత్తంపై వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. ఎన్ని రోజులు ఆలస్యమైతే 18% వార్షిక రేటు ప్రకారం వడ్డీ విధిస్తారు. ఈ మొత్తాన్ని చెల్లిస్తే జరిమానా నుంచి తప్పించుకుంటారు. వార్షిక రిటర్న్‌ల రూపకల్పన సమయంలో వడ్డీ చెల్లించిన వడ్డీ వివరాలను కూడా వార్షిక రిటర్న్‌లో పొందుపరిచాల్సి ఉంటుంది.

180 రోజుల్లోగా తీర్చేయాలి: కొందరు వ్యాపారులు సరఫరాదారు దగ్గర అప్పు తీసుకొని వస్తువులు కొనుగోలు చేస్తుంటారు. జీఎస్‌టీ చట్టం ప్రకారం ఇన్‌వాయిస్ తేదీ నుంచి 180 రోజుల్లోగా జీఎస్‌టీతో కలిపి ఆ మొత్తాన్ని సరఫరాదారుకు వ్యాపారి చెల్లించాలి. లేదంటే ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ క్లెయిమ్‌ను రద్దు చేసుకోవాలి. అంతేకాకుండా ఇన్‌వాయిస్ తేదీ నుంచి వడ్డీ కూడా చెల్లించాల్సి ఉంటుంది. సరఫరాదారుకు బకాయి పడిన మొత్తాన్ని పన్నుతో కలిపి చెల్లిస్తే తిరిగి ఐటీసీ కోసం వ్యాపారి క్లెయిమ్ చేసుకునే వీలుంటుంది.

వార్షిక రిటర్న్‌ల రూపకల్పన: పైన పేర్కొన్న వివిధ అంశాలను సరిపోల్చడం ద్వారా జీఎస్‌టీ వార్షిక రిటర్న్‌ల దాఖలుకు గణాంకాలను సిద్ధం చేసుకోవాలి. స్టాట్యూటరీ ఆడిట్, ఆదాయ పన్ను రిటర్న్‌ల దాఖలు సమయంలోనూ ఇలాంటి గణాంకాలతో సిద్ధంగా ఉండాలి. దీని వల్ల టర్నోవరు వివరాల్లో తేడా రాకుండా ఉంటుంది. అన్ని పన్ను విభాగాలకూ ఒకే రకమైన గణాంకాలను ఇవ్వగలుగుతాం. తద్వారా జరి మానాలు చెల్లించాల్సిన అవసరం రాదు.

మీ చేతుల్లోనే ఆ పని: వార్షిక రిటర్న్‌ల దాఖల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండాలంటే మార్చి 31 లోపే పైన పేర్కొన్న వాటితో పాటు ఇతర సమస్యలను పరిష్కరించుకోవడంపై దృష్టి పెట్టాలి. ఈ ఆర్థిక సంవత్సరం ఇంకా సమయం మిగిలి ఉన్నందున, ఆ పని పూర్తి చేస్తారా? చేయరా? అనేది మీ చేతుల్లోనే ఉంది.



వాలెట్లకు రేపటి వరకే గడువు

- కేవైసీ నిబంధనల పూర్తికి
- ప్రస్తుత నగదు వాడుకోవచ్చు
- మళ్లీ నింపాలంటే నిబంధనలు పూర్తి చేయాల్సిందే

ముంబయి: ప్రీపెయిడ్ వాలెట్లను వినియోగిస్తున్న చందాదార్లు కేవైసీ (మీ ఖాతాదారు గురించి తెలుసుకోండి) నిబంధనలు పూర్తి చేసేందుకు గడువు ఈనెల 28 వరకే ఉందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తెలిపింది. ఈ గడువును పొడిగించేది లేదని స్పష్టం చేసింది. అయితే కేవైసీ నిబంధనలు పూర్తి చేయకపోయినా, వాలెట్లలో నగదు ఉన్న చందాదార్లు కంగారు పడాల్సిన అవసరం లేదని ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ బీపీ కనుంగో పేర్కొన్నారు. ఖాతాలోని నగదుతో వస్తు, సేవలు కొనుగోలు చేసుకోవచ్చని, మళ్లీ నగదు నింపాలన్నా, ఎవరికైనా నగదు బదిలీ చేయాలంటే మాత్రం కేవైసీ పూర్తి చేయాల్సిందే అని స్పష్టం చేశారు. సురక్షిత లావాదేవీల కోసమే కేవైసీ అమలు తప్పనిసరి అని వివరించారు. బ్యాంకులు నిర్వహిస్తున్న 50 వాలెట్లతో పాటు బ్యాంకింగేతర ప్రీపెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్లు (పీపీఐ) మరో 55 దేశంలో కార్యకలాపాలు సాగిస్తున్నాయి. వస్తు సేవల కొనుగోలుకు చెల్లింపులతో పాటు నగదు బదిలీకి వీటిని అధికంగా వినియోగిస్తున్నారు. మొబైల్ నెంబరు ఆధారంగానే ఇవి పనిచేస్తున్నాయి. ఈ ఖాతాలన్నీ కేవైసీ పాటించేందుకు తొలుత 2017 డిసెంబరు 31 వరకు గడువు ఇచ్చారు. అనంతరం 2018 ఫిబ్రవరి 28 వరకు పొడిగించారు. కేవైసీ నిబంధనలన్నీ పాటించాలంటే, 90 శాతం చందాదార్లు దూరమవుతారని, వారంతా కనీస నిబంధనలు మాత్రమే పాటిస్తున్నట్లు పీపీఐ సంస్థలు తెలిపాయి. ఆధార్, వోటరు గుర్తింపు కార్డు వంటి ధ్రువీకరణలు అందించడం ద్వారా కేవైసీ పూర్తి చేయొచ్చు.

జైట్లీ వ్యాఖ్యలతో మాకు ఊరట

పన్ను వివాదంపై వొడాఫోన్

బార్సిలోనా(స్పెయిన్): వెనకటి తేదీకి పన్ను(రెట్రోస్పెక్టివ్ టాక్స్)ను విధించిన పరిణామాన్ని 'తప్పుడు నిర్ణయం'గా ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వ్యాఖ్యానించడం తమకు ఊరట కలగిస్తుందని బ్రిటన్ కంపెనీ వొడాఫోన్ పీఎల్‌సీ పేర్కొంది. ఈ కంపెనీ భారత ప్రభుత్వంతో రూ.22,100 కోట్ల పన్ను కేసులో పోరాడుతున్న సంగతి తెలిసిందే. 'వెనకటి తేదీకి పన్ను వేయడం తప్పు. ఎవరికో వచ్చిన మూలధన లాభాలపైనా మాకు పన్ను వేశారు. ఒకే సారి రెండు తప్పులు చేశారు. ప్రస్తుతానికి మధ్యవర్తిత్వం విషయంలో మేం ధీమాతో ఉన్నాం. వాటి ఫలితాల కోసం వేచిచూస్తున్నామ'ని వొడాఫోన్ గ్రూప్ సీఈఓ విటోరియా కొలావ్ పేర్కొన్నారు. 'వెనకటి తేదీ నుంచి పన్ను విధించడమనేది తప్పుడు నిర్ణయం. 2012 చట్టాన్ని వాడరాదని మా ప్రభుత్వం నిర్ణయించింద'ని శనివారం పేర్కొన్న సంగతి తెలిసిందే. 'జైట్లీ వ్యాఖ్యలు మేం గమనించాం. అవి మాకు బాగా ఉపయోగపడతాయి. ఏళ్లకొద్దీ అదే చెబుతున్నాం. పాత తేదీపై పన్ను అనేది మంచిది కాదు. మంత్రి వ్యాఖ్యలను మేం ఆహ్వానిస్తున్నాం. మా వాదనలు సరైనవని మరింత నమ్మకం కలిగింద'ని కొలావ్ అన్నారు.

రూ.1,099కే గ్లూకోమీటర్: రోషె

ముంబయి: తక్కువ ధరలో గ్లూకోమీటర్‌ను రోషె డయాబెటెస్ కేర్ ఇండియా విపణిలోకి విడుదల చేసింది. స్విట్జర్లాండ్‌కు చెందిన దిగ్గజ ఔషధ సంస్థ దేశీయ విభాగమైన ఈ సంస్థ, అక్యుచెక్ ఇన్‌స్టంట్ ఎస్ పేరిట గ్లూకోమీటర్‌ను రూ.1,099కి విక్రయిస్తామని ప్రకటించింది. రక్తంలో షుగర్ ఎంతస్థాయిలో ఉందో స్వయంగా పరీక్షించుకునేందుకు ఈ పరికరం ఉపయోగపడుతుంది. ప్రపంచంలోనే మధుమేహ రోగులు అత్యధికంగా ఉన్న దేశం భారత్ కనుక, సొంతగా మధుమేహ స్థాయిలను పరీక్షించుకునే పరికరం అందుబాటు ధరలో లభించడం అవసరమని భావించినట్లు సంస్థ తెలిపింది. మధుమేహ రోగులు రోజువారీ సుగర్ స్థాయిలను పరీక్షించుకుని జాగ్రత్తలు తీసుకుంటే, ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని గుర్తించినట్లు రోషె డయాబెటిక్ కేర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సిద్ధార్థ రాయ్ తెలిపారు. దేశంలోని మధుమేహ రోగుల్లో 10 శాతం మంది వద్దే సొంత గ్లూకోమీటర్ ఉందని, అంతర్జాతీయ ప్రమాణాలతో రూ.1,099కి లభించే పరికరం ఎక్కువమందికి చేరుతుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పరికరంతో, 4 సెకన్లలో ఫలితం వెల్లడవుతుందని తెలిపారు.

విమానాల్లో ఎయిర్‌టెల్ నెట్!

- అధికవేగం డేటా.. అంతరాయం లేకుండా
- అంతర్జాతీయ బృందంలో భాగస్వామి
- దేశీయంగా త్వరలో అందుబాటులోకి సేవలు

దిల్లీ: విమానంలో ప్రయాణిస్తున్న సమయంలోనూ, అధిక వేగం డేటాను అంతరాయం లేకుండా అందించేందుకు శాటిలైట్ సాంకేతికతను వినియోగించుకునే అంతర్జాతీయ కూటమిలో చేరినట్లు భారతీ ఎయిర్‌టెల్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) గోపాల్ విత్తల్ ప్రకటించారు. ఇందు వల్ల ఎయిర్‌టెల్‌కు 16 దేశాల్లో ఉన్న 37 కోట్ల మంది చందాదార్లు, విమానాల్లో ప్రయాణిస్తున్నపుడూ అధిక వేగం డేటా సేవలను పొందగలుగుతారని వివరించారు. అయితే వాణిజ్య పద్ధతిలో దేశీయంగా ఎప్పుడు ఈ సేవలు అందుబాటులోకి వస్తాయో వెల్లడించలేదు. సాధ్యమైనంత త్వరగా ఈ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు, సంబంధిత సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకునేందుకు కృషి చేస్తామన్నారు.



గోపాల్ విత్తల్

సరికొత్త అవకాశం

'మొబైల్ ఆపరేటర్లతో పాటు విమానయాన సంస్థలకూ ఇది కొత్త అవకాశం. విమాన క్యాబిన్‌లోకి మొబైల్ నెట్‌వర్క్ సంస్థలు తమ సేవలు విస్తరించేందుకు ఇది ఉపయోగ పడుతుంద'ని ఎయిర్‌టెల్ పేర్కొంది. ఈ అంతర్జాతీయ బృందంలో వన్‌వెబ్, ఎయిర్‌బస్, డెల్టా అండ్ స్ప్రింట్ వంటి సంస్థలున్నాయి. విమానంలో ప్రయాణిస్తున్న మొబైల్ వినియోగదార్లకు అధికవేగం డేటాను, అంతరాయం లేకుండా అందించడమే లక్ష్యంగా శాటిలైట్ సాంకేతికతను సద్వినియోగం చేసుకునేందుకు ఈ బృందం ప్రయత్నిస్తోంది. బార్సిలోనాలో జరుగుతున్న మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ 2018 సందర్భంగా ఈ పథకాన్ని ప్రకటించారు. విమాన ప్రయాణికులు డేటా అందుకునే వ్యవస్థల ఏర్పాటుకు అయ్యే అధిక ఖర్చుల నియంత్రణ, ఇతర అంశాలపై ఈ బృంద సభ్యులంతా కలిసి కృషిచేస్తారు. వ్యవస్థల అనుసంధానం, ధ్రువీకరణతో పాటు సమాచారాన్ని పంచుకోవడం, ప్రయాణికులకు మెరుగ్గా సేవలందించడం, సరళంగా బిల్లింగ్ వంటివి చేసేందుకు వ్యవస్థలను క్రమబద్ధీకరించుకుంటారని ఎయిర్‌టెల్ తెలిపింది.

దేశీయంగా గత నెలలోనే అనుమతులకు సిఫారసు: వైఫై ద్వారా విమానంలో ఇంటర్నెట్ సేవలను పలు దేశాల్లో అనుమతిస్తున్నారు. భారత్‌లో కూడా దేశీయ, అంతర్జాతీయ విమానాల్లో ప్రయాణించే వారికి డేటాను అందుబాటులోకి తేవాలని గత నెలలోనే టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ సూచించిన సంగతి విదితమే. విమానం 3,000 మీటర్ల ఎత్తుకు చేరాక, ఫోన్‌కాల్స్‌ను కూడా అనుమతించాలని ప్రభుత్వానికి ట్రాయ్ సిఫారసు చేసింది. భద్రత కోసం విమాన క్యాబిన్‌లో వైఫై పరిశీలన, చట్టబద్ధ వ్యవస్థలను ఏర్పాటు చేయాలనీ కోరింది. ఈ సిఫారసులను పరిశీలించి, తుది మార్గదర్శకాలను టెలికాం విభాగం జారీ చేయాల్సి ఉంది.

శాంసంగ్ ఎస్9, ఎస్9+ ఆవిష్కరణ

వచ్చే నెలలో భారత్‌లోకి!



బార్సిలోనా: దక్షిణ కొరియా దిగ్గజం శాంసంగ్ తన గెలాక్సీ శ్రేణిలో ఎస్9, ఎస్9+ ఫోన్లను ఆవిష్కరించింది. సోమవారమిక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో వీటి విశేషాలను కంపెనీ పంచుకుంది. గెలాక్సీ ఎస్8 తర్వాత వచ్చిన ఈ ఫోన్లలో ఏఆర్ ఇమోజీలుంటాయి. అంటే వినియోగదార్లు తమ ముఖాలను స్కాన్ చేసుకున్న తర్వాత తమ భావాలను ఇమోజీలుగా మార్చుకోవచ్చు. అలా 18 రకాల ఏఆర్ ఇమోజీలను తయారు చేసుకోవచ్చు. ధరలను ఇంకా అధికారికంగా కంపెనీ వెల్లడించాల్సి ఉన్నప్పటికీ.. అమెజాన్‌లో ముందస్తు బుకింగ్‌లను మొదలుపెట్టింది. మార్చి 16, 2018 కల్లా ఇవి ఇక్కడి మార్కెట్లో లభ్యమవుతాయి. భారత్‌లో ఈ ఫోన్లను వచ్చే నెలలో ఆవిష్కరించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి.

ఇతర విశేషాలు..

- ✦ వీటిలో స్మార్ట్ థింగ్ అనే కొత్త యాప్ ఉంటుంది. శాంసంగ్, శాంసంగేతర ఫోన్లను(ఇంట్లో, కార్యాలయాల్లోని) అనుసంధానించుకునే కేంద్రంగా ఇది పనిచేస్తుంది.
- ✦ యాండ్రాయిడ్ 8(ఓరియో)పై పనిచేసే ఈ ఫోన్లు నాలుగు రంగుల్లో లభ్యం కానున్నాయి.(మిడ్‌నైట్ బ్లాక్, టైటానియం గ్రే, కోరల్ బ్లూ, లిలాక్ పర్పుల్)
- ✦ 5.8 అంగుళాల తెర, 4జీబీ ర్యామ్‌తో వచ్చే గెలాక్సీ ఎస్9లో అంతర్గత మెమొరీ(64 జీబీ, 128 జీబీ, 256 జీబీ)ని ఎంచుకునే వీలుంటుంది.
- ✦ ఎస్9+లో సైతం అంతర్గత మెమొరీ(64 జీబీ, 128 జీబీ, 256 జీబీ)ఎంచుకోవచ్చు. దీని తెర 6.2 అంగుళాలు కాగా, ర్యామ్ సామర్థ్యం 6జీబీ.
- ✦ రెండు ఫోన్లనూ 400 జీబీ వరకు(మైక్రో ఎస్‌డీ) పెంచుకునే సామర్థ్యం ఉంది. అలాగే రెండింటికీ 8 మెగాపిక్సల్ ముందు కెమేరా, 12 మెగాపిక్సల్ వెనక కెమేరా ఉంటాయి.
- ✦ వీటిలో డాల్బీ అట్మోస్ ఉండడంతో ఆడియో వినడంలో వినియోగదార్లకు కొత్త స్థాయి శబ్ద అనుభవం కలుగుతుంది.

శాంసంగ్, జియో జట్టు: దేశవ్యాప్తంగా ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐఓటీ) నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం కోసం కలిసి పనిచేస్తామని రిలయన్స్ జియో ఇన్ఫోకామ్, శాంసంగ్ ఎలక్ట్రానిక్స్‌లు వెల్లడించాయి. అదే సమయంలో లాంగ్ టర్మ్ ఎవల్యూషన్(ఎల్‌టీఈ) కవరేజీని భారత్‌లో 99 శాతం మందికి ఇవ్వడం కోసం తమ భాగస్వామ్యాన్ని కొనసాగిస్తామని ఇరు కంపెనీలు పేర్కొన్నాయి.

శ్రీదేవి అమ్మమ్మ, తాతయ్యలది తిరుపతే..

ఈనాడు, తిరుపతి: అందాల నటి శ్రీదేవి తాతయ్య, అమ్మమ్మలు తిరుపతి వాసులే. వారిది వ్యవసాయ కుటుంబం. 1940 ప్రాంతంలో తిరుపతిలో పట్టణ వాతావరణం లేకపోవడంతో ఊరు మధ్యలోనే సాగుపనులు చేసేవారని.. శ్రీదేవి తాతయ్య వెంకటస్వామిరెడ్డికి అక్కడ మంచి పంట భూమి ఉండేదని ఆమె కుటుంబసభ్యులు చెబుతున్నారు. అమ్మమ్మ వెంకటరత్నమ్మ పొలం పనుల్లో ఆయనకు చేదోడుగా ఉండేది. వీరికి మొత్తం ఆరుగురు సంతానం. మొదటి సంతానం శ్రీదేవి తల్లి రాజేశ్వరమ్మ. ఆమె తర్వాత ఇద్దరు కుమారులు బాలసుబ్రమణ్యం, సుబ్బరామయ్యలు. తర్వాత అనసూయమ్మ, శాంతమ్మ, అమృతమ్మలు పుట్టారు.

సినిమాల ప్రభావంతో చెన్నైకి..

చిన్నప్పటి నుంచి రాజేశ్వరమ్మపై సినిమాల ప్రభావం ఉండటంతో యవ్వనప్రాయంలో చెన్నై వెళ్లారు. కొన్ని సినిమాల్లో చిన్నచిన్న పాత్రల్లో నటించారు. అక్కడే అయ్యప్పన్ అనే సంప్రదాయ తమిళ బ్రాహ్మణ కుటుంబంలోని వ్యక్తిని ప్రేమించి పెళ్లిచేసుకున్నారు. అయ్యప్పన్‌ది శివకాశి. వీరికి ఇద్దరు కుమార్తెలు. పెద్దమ్మాయి శ్రీదేవి, రెండో కుమార్తె శ్రీలత. వీరిద్దరూ శివకాశిలోనే జన్మించారు. ఆ తర్వాత వీరి కుటుంబం చెన్నైకు వచ్చి స్థిరపడింది. శ్రీదేవి చెల్లి శ్రీలత ప్రస్తుతం బెంగళూరులో ఉంటున్నారు. ఈమె సంజయ్ రామస్వామిని వివాహం చేసుకున్నారు. శ్రీదేవికి మేనమామలు అయిన బాలసుబ్రమణ్యం, సుబ్బరామయ్యలు తిరుపతికి సమీపంలోని రంగంపేటలోనే వ్యవసాయం చేసుకుంటూ ఉండేవారు. శ్రీదేవి పలుమార్లు మేనమామల ఇంట్లో శుభకార్యాల నిమిత్తం రంగంపేట వచ్చారు.

పిన్నమ్మ వద్దనే పెరిగి, వెండి తెరకు ఎదిగి..

చిన్నప్పటి నుంచి శ్రీదేవి తన పిన్ని అనసూయమ్మ వద్దనే ఎక్కువకాలం పెరిగారు. వారి ఇంట్లో బిడ్డగానే ఎదిగారు. అనసూయమ్మ అంటే శ్రీదేవికి ప్రాణం. ఆమెకు ఇద్దరు పిల్లలు. పెద్ద కుమార్తె ప్రసన్నలక్ష్మి ప్రస్తుతం స్విమ్స్‌లో అసిస్టెంట్ డైరెక్టరు హోదాలో పనిచేస్తున్నారు. ప్రసన్నలక్ష్మి, శ్రీదేవిలు చిన్నప్పుడు తెగ అల్లరి చేసేవారిని, తిరుపతిలోని ఆకుతోటవీధిలో చాలాకాలం శ్రీదేవి బాల్యం గడిచిందని అనసూయమ్మ గుర్తుచేసుకున్నారు. చెన్నైలోని తల్లి వద్దకు వెళ్లినపుడు ఆమెను ఓ దర్శకుడు చూసి బాలనటిగా ఎంపిక చేశారని, ఆ రోజు కుమార్తెను తెరపై చూసుకొని... తల్లి ఎంతో మురిసిపోయిందని బంధువులు తెలిపారు. తమ కుమార్తె సినిమాల్లో పెద్ద కథానాయికి కావాలని కలలుగన్న ఆమె తల్లి కలను శ్రీదేవి నిజం చేశారని.. కానీ, ఇంత త్వరగా తమను వదిలి వెళ్తారని అనుకోలేదన్నారు. ఏటా తిరుమల శ్రీవారి దర్శనానికి రావడం ఆమెకు ఎంతో ఇష్టం. అలా వచ్చినపుడు కచ్చితంగా తిరుపతిలోని అనసూయమ్మను, చిన్నప్పుడు తనలో పాటు అల్లరి చేసిన ప్రసన్నలక్ష్మిలను పలకరించి వెళ్తుంటారు. ఇక హీరోయిన్ మహేశ్వరి శ్రీదేవికి దగ్గరి బంధువు. మహేశ్వరి గుంటూరుకు చెందిన జయకృష్ణను తిరుమలలో వివాహం చేసుకున్నపుడు ఆ పెళ్లికి శ్రీదేవి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

నీటిలో పడే మృతి

సినీనటి శ్రీదేవి మరణంపై దుబాయ్ ప్రభుత్వ ఫోరెన్సిక్ నివేదిక



దుబాయ్/ముంబయి

సినీనటి శ్రీదేవి మృతికి నీట మునగటమే కారణమని శవపరీక్ష విశ్లేషణల అనంతరం యూఏఈ ప్రభుత్వం ట్విటర్‌లో పోస్ట్ చేసిన నివేదిక వెల్లడిస్తోంది. ఆ సమయంలో అపస్మారక స్థితిలో ఉన్నారని, ఆమె విడిది చేసిన హోటల్‌లోనే శనివారం రాత్రి ఈ ప్రమాదం జరిగిందని పేర్కొంది. ఆ మేరకు వైద్యులు జారీ చేసిన ఫోరెన్సిక్ నివేదికను కుటుంబ సభ్యులకు, భారత రాయబార కార్యాలయ అధికారులకు అందజేసింది. ఈ కేసును తదుపరి చర్యల నిమిత్తం దుబాయ్ పబ్లిక్ ప్రాసిక్యూషన్‌కు బదిలీ చేసినట్లు అక్కడి పోలీసులు తమ అధికారిక ట్విటర్ ఖాతాలో వెల్లడించారు.

శ్రీదేవి వెంట ఎవరున్నారు?

శనివారం రాత్రి శ్రీదేవి ప్రమాదానికి గురయ్యే సమయంలో గదిలో ఆమె భర్త బోనీ కపూర్ ఉన్నారని, స్నానాల గదిలోకి వెళ్లిన ఆమె గుండెపోటు రావటంతో స్నానాల తొట్టిలో పడిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారని యూఏఈ నుంచి వెలువడే ఖలీజ్ టైమ్స్ పేర్కొంది. అయితే, మృతదేహంలో మద్యం ఆనవాళ్లు ఉన్నాయని దుబాయ్ కేంద్రంగా వెలువడే 'గల్ఫ్‌న్యూస్' పేర్కొంది. దుబాయ్ ప్రభుత్వ ఫోరెన్సిక్ నివేదిక ప్రతినీ ట్విటర్‌లో జత చేసింది. ఆ నివేదికపై యూఏఈ ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారిక ముద్ర, దుబాయ్ ప్రివెంటివ్ మెడిసిన్ డైరెక్టర్ డాక్టర్ సమీవాడీ పేరు ఉన్నాయి. 'శ్రీదేవి బోనీ కపూర్ అయ్యప్పన్' అంటూ మృతురాలి పూర్తి పేరును, పాస్‌పోర్టు నంబరు, తేదీ, ప్రమాద కారణాన్ని ఆ నివేదికలో పేర్కొన్నారు. గుండె పోటు గురించిన ప్రస్తావనే లేదు. ప్రమాదం జరగటానికి గల కారణాలను నిర్ధరించేందుకు దర్యాప్తును కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారని 'గల్ఫ్‌న్యూస్' వెల్లడించింది. శ్రీదేవి అపస్మారక స్థితికి చేరుకోవటానికి గల కారణాలు ఏమిటో తెలియరాలేదు. బోనీకపూర్‌ను దుబాయ్ పోలీసులు 3 గంటలపాటు విచారించినట్లు తెలుస్తోంది. ఘటన ఎలా జరిగిందని ఆరా తీసినట్లు సమాచారం.

ముంబయి వెళ్లి తిరిగొచ్చిన బోనీకపూర్!

దుబాయ్‌లో బంధువుల పెళ్లి వేడుక అనంతరం శ్రీదేవి భర్త బోనీకపూర్, చిన్న కుమార్తె ఖుషీ కపూర్ ముంబయికి తిరిగి వెళ్లారు. శ్రీదేవి మాత్రం తన సోదరి శ్రీలతతో మరింత సమయం గడపటం కోసం ఎమిరేట్స్ టవర్స్‌లోని హోటల్ గదిలో ఉండిపోయారని ఖలీజ్ టైమ్స్ కథనం పేర్కొంది. "ముంబయిలో మన్మోహన్ శెట్టి విందుకు హాజరైన అనంతరం బోనీకపూర్... శ్రీదేవికి ఆశ్చర్యపరిచే విందు ఇవ్వాలనే ఉద్దేశంతో దుబాయ్‌కి తిరిగి వెళ్లారు. స్థానిక కాలమానం ప్రకారం శనివారం సాయంత్రం 5.30 గంటల సమయంలో దుబాయ్‌లోని హోటల్‌కు చేరుకున్నారు. నిద్రపోతున్న శ్రీదేవిని లేపి విందుకు వెళ్దాం సిద్ధం కావాలని కోరారు. 15 నిమిషాలు ఇద్దరూ మాట్లాడుకున్న తర్వాత శ్రీదేవి స్నానాల గదిలోకి వెళ్లారు. మరో 15 నిమిషాలు గడిచాక కూడా ఆమె తిరిగిరాకపోవటంతో బోనీకపూర్ తలుపు తట్టినా స్పందన రాలేదు. దీంతో బలవంతంగా తలుపు తెరచుకుని లోపలికి వెళ్లగా స్నానాల తొట్టిలో స్పందనలేని స్థితిలో ఉన్న శ్రీదేవిని చూశారు. వెంటనే ఆమెను బయటకు తీసి ప్రాణాలు కాపాడేందుకు యత్నించారు. ఫలితం లేకపోవటంతో మిత్రుని సహాయంతో రాత్రి 9 గంటల సమయంలో పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు, వైద్యులు వచ్చి శ్రీదేవిని ఆస్పత్రికి తరలించారు. ఆమె మృతిచెందారని ప్రకటించారు" అని ఖలీజ్ టైమ్స్ పేర్కొంది. శ్రీదేవి మృతిపై వస్తున్న భిన్న కథనాలపై బోనీ కపూర్ కుటుంబం నుంచి ఎలాంటి వివరణలూ, ప్రకటనలూ వెలువడలేదు.

చివరి చూపుకోసం తరలివస్తున్న అభిమానులు

అగ్రనటి శ్రీదేవి ఆకస్మిక మృతిపై యావత్తు భారత సినీ పరిశ్రమ దిగ్భ్రాంతి చెందింది. తమ ప్రియతమ నటిని చివరిసారిగా చూసుకొనేందుకు ముంబయిలోని శ్రీదేవి ఇంటి వద్దకు సోమవారం సినీ అభిమానులు తరలివచ్చారు. దివంగత నటికి అంతిమ నివాళులు అర్పించేందుకు పలువురు సినీ ప్రముఖులూ నగరానికి చేరుకుంటున్నారు. రజనీకాంత్, కమలహాసన్, వెంకటేష్ తదితర దక్షిణాది సినీనటులు ముంబయికి బయలుదేరినట్లు తెలిసింది. ఫరా ఖాన్, కరణ్ జోహర్, ఫర్హాన్ అక్తర్, రితేష్ సిధ్వాని, శేఖర్ కపూర్, టబూ, రితేష్ దేశ్‌ముఖ్, జెనీలియా, శ్రుతి హాసన్, అమీషా పటేల్, సారా అలీఖాన్, జయప్రద తదితరులు ముంబయిలోని అనిల్ కపూర్ ఇంట్లో రెండు రోజులుగా ఉంటున్న శ్రీదేవి కుమార్తెలను సోమవారం పరామర్శించారు.





ముంబయిలో అనిల్‌కపూర్ నివాసం వద్దకు చేరుకున్న మాధురీ దీక్షిత్ దంపతులు, జయప్రద

మృతదేహం అప్పగింతలో అనిశ్చితి

శనివారం సాయంత్రం మృతిచెందిన శ్రీదేవి భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించటంలో సోమవారం కూడా అనిశ్చితి నెలకొంది. రెండు రోజులుగా కుటుంబ సభ్యులకు నిరీక్షణ తప్పలేదు. శవపరీక్ష, ఫోరెన్సిక్ నివేదిక సోమవారం పూర్తయినప్పటికీ ఆ రోజు సాయంత్రానికి కూడా పార్థివదేహాన్ని అప్పగించలేదు. ఆస్పత్రిలో కాకుండా బయట మృతిచెందిన కేసుల్లో అధికారికంగా నిర్వహించాల్సిన ప్రక్రియలన్నిటినీ పూర్తిచేయాల్సి ఉన్నందునే జాప్యం జరుగుతోందని దుబాయ్ అధికారులు పేర్కొన్నారు. యూఏఈ ప్రభుత్వం నుంచి మరో క్లియరెన్స్ రావాల్సి ఉందని భారత దౌత్యాధికారి నవ్‌దీప్ సూరీ తెలిపారు. అయితే, అది దేనికి సంబంధించిన క్లియరెన్సో వెల్లడించలేదు. 'అది వారి అంతర్గత ప్రక్రియ. మాకు తెలియదు. ఎప్పటిలోగా ఆ ప్రక్రియను వారు పూర్తి చేస్తారో తెలియటంలేదు'అని సూరీ అన్నారు. సాధారణంగా ఆస్పత్రి వెలుపల జరిగిన మరణాలపై తొలుత పోలీసులు ఫోరెన్సిక్ నివేదికలు తీసుకొని దర్యాప్తు జరుపుతారు. ఆ తర్వాత మృతదేహాన్ని ప్రభుత్వ మార్చురీకి తరలిస్తారు. అనంతరం పబ్లిక్ ప్రాసిక్యూషన్ నుంచి మరణ ధ్రువీకరణ పత్రం పొంది, ఆరోగ్య మంత్రిత్వశాఖకు, విదేశీవ్యవహారాల శాఖకు సంబంధిత పత్రాలను పంపిస్తారు. విదేశీ/అంతర్జాతీయ వ్యవహారాల మంత్రిత్వశాఖ మరణ ధ్రువపత్రాన్ని నిర్ధరించటంతో పాటు నమోదు చేసుకుంటుందని, నిరభ్యంతర పత్రంజారీ, పాస్‌పోర్టు రద్దు, మృతదేహం తరలింపునకు సంబంధిత పత్రాలను భర్తీ చేయటం వంటి ప్రక్రియలన్నీ పూర్తి చేయాల్సి ఉంటుందని ప్రభుత్వ వెబ్‌సైట్‌లోని సమాచారంప్రకారం తెలుస్తోంది.

షూటింగ్‌లు బంద్

శ్రీదేవి ఆకస్మిక మృతితో శోకసంద్రంలో మునిగిపోయిన సినీ పరిశ్రమ కార్యకలాపాలు సోమవారం నిలిచిపోయాయి. పలు ప్రాంతాల్లో సినీ షూటింగ్‌లు బంద్ అయ్యాయి. ముందుగా నిర్ణయించుకున్న పలు కార్యక్రమాలూ వాయిదాపడ్డాయి. తమ ఆధ్వర్యంలో ప్రతియేటా ఘనంగా నిర్వహించే హోలీ వేడుకలను నిలిపివేసినట్లు ప్రముఖ నటి షబానా అజ్మీ, ఆమె భర్త జావెద్ అఖ్తర్ ప్రకటించారు. శ్రీదేవి నటించిన 'ఇంగ్లీష్-వింగ్లీష్' చిత్రాన్ని స్ఫూర్తిగా తీసుకుని పట్నాలో, తర్వాత మరోమూడు నగరాల్లోనూ నిరుపేద బాలికలకు స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణను ప్రారంభించిన 'బ్రిటీష్ లింగ్వా' సంస్థ తమ అభిమాన నటికి నివాళులర్పిస్తూ సోమవారం ప్రత్యే కార్యక్రమాన్ని నిర్వహించింది.


పాకిస్థాన్ నుంచి సంతాప సందేశాలు

పొరుగు దేశమైన పాకిస్థాన్‌కు చెందిన పలువురు సినీ ప్రముఖులూ శ్రీదేవి ఆకస్మిక మృతిపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సంగీత స్రష్ట రహత్ ఫతే అలీఖాన్, నటుడు మహిర్ ఖాన్, నటుడు, గాయకుడు అలీ జఫర్ తదితరులు ట్విటర్‌లో తమ సంతాప సందేశాలను పోస్ట్ చేశారు.

స్నానపు గదుల్లో రాలిన తారలు

సుప్రసిద్ధ నటి శ్రీదేవి స్నానాల గది తొట్టె(బాత్ టబ్)లో మునిగి చనిపోయారన్న వార్త అభిమానుల్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిన సంగతి తెలిసిందే. అయితే ప్రపంచంలోని మరికొందరు ప్రముఖులు కూడా ఇలా స్నానాల గదిలోనే ప్రాణాలు విడిచారు. వీరిలో సుప్రసిద్ధ పాప్ గాయకుడు ఎల్విస్ ప్రెస్లీ, హాలీవుడ్ నటుడు ఆల్బర్ట్ డెకర్ లాంటి వారున్నారు. వీరి మరణాలకు వేర్వేరు కారణాలున్నాయి.

ఆర్విల్లే రెడెన్‌బాచర్




పాప్‌కార్న్ తయారీలో రారాజుగా పేరుగడించిన అమెరికా వ్యాపారవేత్త ఆర్విల్లే రెడెన్‌బాచర్ 1995 సెప్టెంబరు 19వ తేదీన కాలిఫోర్నియాలోని కొలరాడోగల తన ఇంటిలో స్నానాల గది తొట్టెలో పడి మరణించారు. తొట్టెలో స్నానం చేస్తున్నప్పుడు విపరీతంగా గుండెపోటు రావడం వల్లే ఆయన మరణించినట్లు వైద్యులు నిగ్గుతేల్చారు. పాప్‌కార్న్ బ్రాండ్ ఆర్విల్లే రెడెన్‌బాచర్ ఆయన పేరుతోనే స్థిరపడిపోయింది.

ఆల్బర్ట్ డెకర్



అమెరికా నటుడు, రాజకీయ నాయకుడైన ఆల్బర్ట్ డెకర్ 1968 మే 5వ తేదీన తన హాలీవుడ్ ఇంటి స్నానాల గదిలోనే అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఆ సమయంలో ఆయన నగ్నంగా మోకాళ్లపై కూర్చుని ఉన్నారు. మెడకు ఉరి బిగించి ఉంది. చేతులు, కళ్లకు గంతలు కట్టేసి ఉన్నాయి. శరీరంపై ఎర్రటి లిప్‌స్టిక్‌తో అసభ్యమైన రాతలు రాసి ఉన్నాయి. డెకర్ ఊపిరాడక మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు.

ఎల్విస్ ప్రెస్లీ




పాప్ రారాజు ఎల్విస్ ప్రెస్లీ 1977 ఆగస్టు 16వ తేదీన అమెరికాలోని మెంఫిస్‌లో గల తన గ్రేస్‌లాండ్ భవంతిలో స్నానాల గదిలో చనిపోయారు. స్నానాల గది నేలపై విపరీతంగా వాంతి చేసుకోవడంతో పాటు, మలం ఆనవాళ్లు కనిపించాయి. ఆయనకున్న ప్రజాదరణను కాపాడటం కోసం.. ఎల్విస్ గుండెపోటుతో మరణించారని తొలుత ప్రకటించారు. అయితే మత్తు మందుల్ని మోతాదుకు మించి తీసుకోవడం వల్లే ఆయన చనిపోయినట్లు ఆ తర్వాత వార్తలొచ్చాయి.

జిమ్ మోరిసన్



అమెరికా రాక్ బ్యాండ్ 'ది డోర్స్' వ్యవస్థాపకుడైన జిమ్ మోరిసన్ 1971 జులై 3వ తేదీన పారిస్‌లోని అపార్ట్‌మెంట్ స్నానాల గది తొట్టెలో పడి చనిపోయారు. ఆ సమయంలో ఆయన ప్రేయసి పమేలా కర్సన్ కూడా పక్కనే పడి ఉన్నారు. మరణం వెనుక కుట్ర ఉందన్న విషయాన్ని అధికారులు నిగ్గుతేల్చపోయినందువల్ల శవపరీక్ష కూడా చేయలేదు.

క్లాడ్ ఫ్రాంకోయిస్



ఫ్రెంచి పాప్ గాయకుడైన క్లాడ్ ఫ్రాంకోయిస్ 1978 మార్చి 11 వ తేదీన స్నానాల గదిలో చనిపోయారు. పారిస్ అపార్టమెంట్‌లోని స్నానాల తొట్టెలో నిలబడిన ఫ్రాంకోయిస్ వంకరగా ఉన్న బల్బును సరిచేయడానికి ప్రయత్నిస్తున్నప్పుడు విద్యుదాఘాతమమై ప్రాణాలు కోల్పోయారు.

రాబర్ట్ పాస్టొరెల్లి



హాలీవుడ్ నటుడు రాబర్ట్ జోసెఫ్ పాస్టొరెల్లి 2004 మార్చి 8వ తేదీన తన ఇంటిలోనే మరణించారు. స్నానాలగదిలో చనిపోయిన సమయంలో ఆయన కుడిచేతిలో సిరంజి ఉంది. హెరాయిన్ మోతాదుకు మించి తీసుకోవడం వల్లే మరణించినట్లు గుర్తించారు. పాస్టొరెల్లి ప్రియురాలు కారెమోన్ జనోవిచ్ కాల్పుల్లో చనిపోయారు. ఆ వివాదం నుంచి తప్పించుకోవడానికే పాస్టొరెల్లి ఆత్మహత్య చేసుకున్నారని గుర్తించారు.

జూడీ గార్లాండ్



అమెరికా నటి, గాయకురాలైన జూడీ గార్లాండ్ 1969 జూన్ 22వ తేదీన లండన్‌లోని చెల్సియా నివాసంలో స్నానాల గదిలో మరణించారు. మత్తుమందుల అతివినియోగమే కారణం. చాన్నాళ్లుగా ఆమెకు మత్తుమందులు తీసుకునే అలవాటు ఉందని, ఒక్కసారిగా దురుద్దేశంతో వాడలేదని గుర్తించారు.

లెనీ బ్రూస్



హాలీవుడ్‌లో సుప్రసిద్ధ కమెడియన్, సామాజిక విమర్శకుడు లెనీ బ్రూస్(లియోనార్డ్ ఆల్ఫ్రెడ్ షిండర్) 1966 ఆగస్టు 3వ తేదీన తన హాలీవుడ్ హోం స్నానాల గదిలో చనిపోయారు. గదిలో ఆయన నగ్నంగా పడిఉన్నారు. పక్కన సిరంజి, కాలిపోయిన సీసా మూతలు కనిపించాయి. విపరీతంగా మత్తుమందు శరీరాన్ని విషపూరితం చేయడం వల్ల చనిపోయినట్లు తుది పరీక్షల్లో తేలింది.


–ఈనాడు ప్రత్యేక విభాగం



'మునక' నిజం.. మరి కారణం?

కొన్ని అనుమానాలకు తెరపడింది. మరికొన్ని కొత్త అనుమానాలు రంగం మీదికి వచ్చాయి. అందం, అభినయాల కలబోతగా యావత్ భారత హృదయాలనూ కొల్లగొట్టిన శ్రీదేవి హఠాన్మరణంపై రకరకాల ప్రచారాలు జరుగుతూనే ఉన్నాయి. సామాజిక మాధ్యమాల్లో ఈ ప్రచారం మరింత హోరెత్తిపోతోంది. ఏది వాస్తవమో, ఏది కాదో తేల్చుకునే కనీస అవకాశం కూడా లేకుండా చక్కర్లు కొడుతున్న ఈ సందేశాల పరంపరకు అంతూదరీ ఉండటం లేదు. పైగా "ఇదిగో తోక అంటే.. అదిగో పులి" అన్న చందంగా శ్రీదేవి మృతికి సంబంధించిన కేసులో ఏదైనా కొద్దిపాటి సమాచారం బయటకు వచ్చిందంటే చాలు.. వెంటనే దానికి సంబంధించిన రకరకాల ఊహాగానాలు.. పనిలో పనిగా కొన్ని ఉచిత సలహా సందేశాలు కూడా వెల్లువెత్తుతున్నాయి.


1 వికటించిన సౌందర్య సాధన?



శ్రీదేవి మరణించిందన్న వార్త వెలువడుతూనే.. ఆమె ఒళ్లు రాకుండా సన్నగా ఉండేందుకు రకరకాల మందులు వేసుకుంటోందనీ, ముడతలు కనబడని అందం కోసం బొటాక్స్ ఇంజక్షన్ల నుంచి బోలెడన్ని సర్జరీల వరకూ రకరకాల కృత్రిమ విధానాల వెంటపడుతోందని, వీటన్నింటి ఫలితమే హఠాన్మరణమంటూ వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి మాధ్యమాల్లో సందేహ సందేశాలు వెల్లువెత్తాయి. అయితే భారతీయ సినీ సామ్రాజ్యంలో అచిరకాలంగా అందాల రాణి కిరీటాన్ని మోస్తున్న ఆమె దాన్ని కాపాడుకునేందుకు అస్సలే ప్రయత్నమూ చెయ్యటం లేదని భావించలేంగానీ అవే ఆమెను మరణానికి చేరువగా తీసుకువెళ్లి ఉంటాయని చెప్పేందుకు బలమైన ఆధారాలుగానీ, వాదనలుగానీ ఎక్కడా వినిపించలేదు.

2 హఠాత్ గుండెపోటు?

పెళ్లి వేడుకకు వెళ్లి హోటల్ గదికి తిరిగి వచ్చిన ఆమె.. స్నానం చేస్తుండగా హఠాత్తుగా గుండెపోటు రావటం వల్లే మరణించిందన్నది బలంగా వినిపించిన వార్త. ఆమె మరణ వార్తను మీడియాకు వెల్లడిస్తూ సన్నిహిత కుటుంబ సభ్యులు చెప్పిందీ, ప్రాథమికంగా వైద్యులు ధ్రువీకరించింది కూడా ఇదే. ఇప్పటి వరకూ ఆమెకు గుండెకు సంబంధించిన ఎలాంటి అనారోగ్యంగానీ, సమస్యలు కూడా లేవని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. వాస్తవానికి 54 ఏళ్ల మహిళకు సాధారణంగా ముందస్తుగా ఏదో ఒక ముప్పు కారకం లేకుండా.. అంటే బీపీ, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్ వంటి ఇతరత్రా ముప్పులేవీ లేకుండా ఉన్నట్టుండి ఒక్కసారిగా గుండెపోటు ముంచుకు రావటమన్నది తక్కువనే చెప్పాలి. వైద్యపరంగా చాలా అరుదుగానే, కొద్దిమందిలోనే ఎలాంటి ముందస్తు ముప్పులూ లేకుండా హఠాత్తుగా తీవ్రస్థాయి గుండెపోటు ముంచుకు రావచ్చు. దీన్నే 'సడెన్ కార్డియాక్ అరెస్ట్/డెత్' అంటారు. పురుషులతో పోలిస్తే ఇది మహిళల్లో కొంత తక్కువ. సాధారణంగా గుండెలో పుట్టుకతోనే వచ్చిన లోపాల వల్లనో, లేకపోతే గుండెకొట్టుకునే తీరులో తీవ్ర లోపాలు తలెత్తటం వల్లనో ఈ హఠాత్ గుండెపోటు సంప్రాప్తించొచ్చు. కొందరిలో- తీవ్రమైన గాయాలవ్వటం, విపరీతంగా రక్తం పోవటం, మెదడులో రక్తస్రావమైపోవటం, ఊపిరితిత్తుల్లో రక్తపుగడ్డలు అడ్డుపడటం, శ్వాసనాళాలు బిగిసిపోవటం.. వీటితో పాటు దాదాపుగా నీటిలో మునిగిపోయిన పరిస్థితి తలెత్తటం (దీన్నే 'నియర్ డ్రౌనింగ్' అంటారు) వంటి పరిస్థితుల్లో హఠాత్ గుండెపోటు సంభవించి మరణం సంప్రాప్తించొచ్చు. శ్రీదేవి స్నానాల తొట్టెలో స్పృహతప్పి పడిఉన్నారన్న తొలి వార్తల నేపథ్యంలో- ఆమెకు ఉన్నట్టుండి గుండెపోటు రావటంతో స్నానాల తొట్టెలో



కుప్పకూలిపోయి ఉంటారని అంతా భావించారు. అయితే తాజాగా శ్రీదేవి ప్రమాదవశాత్తూ 'స్నానాల తొట్టెలో మునిగిపోవటం' (యాక్సిడెంటల్ డ్రౌనింగ్) వల్లనే మరణించారంటూ దుబాయి పోలీసులు విడుదల చేసిన ఫోరెన్సిక్ నివేదిక స్పష్టం చేయటంతో మిగతా అనుమానాలకు కొంత తెరపడింది. అయితే ఆమె ముందు గుండెపోటు వచ్చి స్పృహతప్పి తొట్టెలో పడిపోయారా? లేక జారి పడటం వంటి ఇతరత్రా మరేదైనా కారణంతో తొట్టెలోపడిపోయి దాదాపుగా మునిగిపోయిన స్థితిలోకి వెళ్లటంతో హఠాత్తుగా గుండెపోటు ముంచుకొచ్చిందా? ఏది ముందన్నది వీడని చిక్కుముడిగానే ఉంది.

3 స్నానాల గదిలో గుండెపోటు?

అప్పటి వరకూ ఆడుతూపాడుతూ తిరిగిన మనిషి.. డిన్నర్ వెళ్లేందుకు తయారవుతూ స్నానాల గదిలో గుండెపోటుకు గురై మరణించిందన్న వార్త రావటంతో... ఇక స్నానాల గదిలో గుండెపోటుల గురించి సామాజిక మాధ్యమాల్లో సందేశాలు చక్కర్లు కొట్టటం మొదలెట్టాయి. స్నానాల గదిలో గుండెపోటు వచ్చే అవకాశం ఎక్కువా? లేకపోతే స్నానం చేసే సమయంలో ముందు తల తడపటం వల్ల ముప్పు పెరుగుతుందా? ఇలాంటి సందేశాలూ జోరందుకున్నాయి. వాస్తవానికి బాత్రూమ్ మరణాల్లో అధికశాతం జారిపడటానికి సంబంధించినవే. ముందుగా తల తడపటం వల్ల గుండెపోటు, పక్షవాతం వస్తాయి కాబట్టి ముందు కాళ్ల నుంచీ శరీరం తడుపుకొంటూ వచ్చి చివరగా తల తడపాలంటూ వాట్సాప్‌లలో ఓ హెచ్చరిక ఎప్పటి నుంచో విపరీతంగా తిరుగుతోందిగానీ వైద్యపరమైన అధ్యయనాలను పరిశీలిస్తే దీనికి ఎలాంటి ఆధారాలూ కనిపించటం లేదు. 78 ఏళ్ల ఓ వృద్ధుడు ఉన్నట్టుండి అమృత్‌సర్‌లోని బంగారుదేవాలయం వద్ద అతి చల్లటి నీళ్లలో స్నానానికి దిగగానే శరీరంలో ఒకవైపు బలహీనం మొదలై పక్షవాతం బారినపడినట్లు ఒక కేసు, అలాగే మరో 48 ఏళ్ల కుర్రవాడు ఉదయాన్నే అతి చల్లటి నీటితో స్నానం చేస్తుండగా కుడివైపు పట్టుతప్పి కింద పడిపోయినట్లు రెండు కేసులు నమోదయ్యాయి. గానీ ఈ పక్షవాతానికీ, చల్లటి నీళ్ల స్నానానికీ సంబంధం ఏమిటో నిర్ధారణ కాలేదు. మరోవైపు ఇప్పటికే గుండెలయ లోపాల వంటివి ఉన్నవాళ్లు తీవ్రమైన వేడి నీటిలో దిగితే రక్తనాళాలు ఆ వేడికి విప్పారి, గుండె మీద భారం పడొచ్చన్న ఒక వాదన ఉంది. తీవ్రమైన శీతాకాలంలో స్నానం చేసేప్పుడు గుండెపోటు ముప్పు కొంత ఎక్కువగా ఉంటున్నట్టు జపాన్‌లోని క్యోటో యూనివర్సిటీ పరిశోధకులు గమనించారు. బహుశా, ఉన్నట్టుండి ఉష్ణోగ్రతలో వస్తున్న మార్పును శరీరం తట్టుకోలేకపోవటం వల్ల హఠాత్తుగా బీపీ అస్తవ్యస్తమైపోయి, ఈ సమస్య ఉత్పన్నం అవుతుండొచ్చని వీరు భావించారు. అయితే ఇవన్నీ ఇప్పటికే ఎంతోకొంత తీవ్రమైన గుండె సమస్యలున్న వారికి సంబంధించిన సూచనలుగానీ సాధారణ ఆరోగ్యవంతుల విషయంలో ఇలాంటి ప్రత్యేక సిఫార్సులేమీ లేవు. అలాగే శరీరంలో ముందుగా ఏ భాగాన్ని తడపాలన్న దానికీ ప్రత్యేకమైన సిఫార్సులేం లేవు. ఇప్పటికే గుండె జబ్బులున్న వారు మాత్రం మరీ వేడి, మరీ చల్లటి నీరు కాకుండా గోరువెచ్చటి నీటితో స్నానం చేయటం మంచిదని వైద్య పరిశోధకులు భావిస్తున్నారు. మొత్తమ్మీద అధ్యయనాలను పరిశీలిస్తే బాత్రూమ్‌లో- జారి పడిపోయి తలెత్తుతున్న సమస్యలే అధికం. ముఖ్యంగా షవర్ కింద స్నానం చేసేప్పుడు, తొట్టెలోంచి లేచేప్పుడు పడిపోవటమన్నది ఎక్కువగా కనబడుతోంది. మరి శ్రీదేవి విషయంలో ఏం జరిగిందన్నది ఇదమిత్థంగా బయటకు రావటానికి సమయం తప్పకపోవచ్చు!

జిన్‌పింగ్ కొనసాగింపుపై వెల్లువెత్తిన విమర్శలు

సమాచారంపై ఆంక్షల విధింపు

బీజింగ్: అధ్యక్ష పీఠంపై షీ జిన్‌పింగ్‌ను నిరవధికంగా కొనసాగించేందుకు చైనా చేస్తున్న ప్రయత్నాలపై ఆన్‌లైన్‌లో విమర్శలు వెల్లువెత్తాయి. కొందరు నెటిజన్లు చైనా పాలకుల్ని ఉత్తర కొరియా నియంతలతో పోల్చారు. దీంతో చైనా వరుసపెట్టి వెబ్‌సైట్లు, వ్యాసాల లింక్‌లను బ్లాక్‌చేస్తూ వచ్చింది. వెయిబో, ట్విటర్ లాంటి సామాజిక అనుసంధాన వేదికలపైనా కత్తెరకు పనిచెప్పింది. అంతేకాదు పార్టీని పొగడ్తలతో ముంచెత్తుతూ ప్రత్యేక ప్రచారానికి తెరతీసింది. 2022 తర్వాతా అధ్యక్షుడిగా జిన్‌పింగ్ కొనసాగేందుకు ఓ రాజ్యాంగ సవరణను అధికారిక కమ్యూనిస్టు పార్టీ ఆదివారం ప్రతిపాదించింది. అధ్యక్షుడిగా ఎవరైనా రెండు దఫాలు మాత్రమే కొనసాగాలన్న నిబంధనను సడలించేందుకు దీన్ని సిద్ధం చేసింది. ప్రస్తుతం జిన్‌పింగ్ రెండో దఫా బాధ్యతలు చేపడుతున్న సంగతి తెలిసిందే. ఆయన పదవీకాలం 2022తో ముగుస్తుంది. వచ్చే నెలలో ఈ రాజ్యాంగ సవరణను నామమాత్రంగా పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించనున్నట్లు సమాచారం. మరోవైపు జిన్‌పింగ్ రాజకీయ దృక్పథానికీ రాజ్యాంగంలో చోటుకల్పించనున్నట్లు తెలుస్తోంది.

ఛాంపియన్స్



అశ్విన్‌కు పంజాబ్ పగ్గాలు

దిల్లీ: అనుకున్నదే అయింది. ఐపీఎల్ కొత్త సీజన్ కోసం కింగ్స్ ఎలెవన్ పంజాబ్ ఫ్రాంఛైజీ తమ జట్టుకు భారత సీనియర్ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌ను సారథిగా నియమించింది. ఈ ఏడాది వేలంలో పంజాబ్.. అశ్విన్‌తో పాటు యువరాజ్ సింగ్, క్రిస్ గేల్ లాంటి సీనియర్లను జట్టులోకి తీసుకుంది. వీరిలో అశ్వినే కెప్టెన్సీ రేసులో ముందు నిలిచాడు. యువరాజ్ పేరు కూడా వినిపించినప్పటికీ అతను గతంలో ఇదే జట్టు కెప్టెన్‌గా విఫలమైన నేపథ్యంలో అశ్విన్‌కే ఓటేసినట్లు తెలుస్తోంది. "ప్రతిభావంతులైన క్రికెటర్ల బృందాన్ని నడిపించే బాధ్యతను నాకివ్వడాన్ని గౌరవంగా భావిస్తున్నా. నా సహచరుల నుంచి అత్యుత్తమ ప్రదర్శనను రాబట్టగలనని విశ్వాసంతో ఉన్నా. నాపై అదనపు ఒత్తిడేమీ ఉండదు. నేను 21 ఏళ్లకే ఫస్ట్‌క్లాస్ క్రికెట్లో రాష్ట్ర జట్టుకు సారథ్యం వహించాను. కెప్టెన్సీ సవాలును ఆస్వాదిస్తా" అని అశ్విన్ అన్నాడు. చెన్నై సూపర్ కింగ్స్‌కు ఎనిమిదేళ్లు ఆడిన అశ్విన్.. ఆ ఫ్రాంఛైజీపై నిషేధం పడటంతో గత రెండేళ్లలో పుణె సూపర్ జెయింట్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఈసారి వేలంలో అతడిని పంజాబ్ రూ.7.6 కోట్లకు కొనుక్కుంది.

యువీ గురించి చర్చ జరిగింది కానీ..: కింగ్స్ ఎలెవన్ కెప్టెన్‌గా యువరాజ్‌ను ఎంపిక చేయడంపైనా చర్చ నడిచిందని ఆ జట్టు మెంటార్ వీరేంద్ర సెహ్వాగ్ తెలిపాడు. "యువీ గురించి చర్చ జరిగిన మాట వాస్తవం. ఐతే మేమిద్దరం మంచి మిత్రులం. ఆట విషయానికి వస్తే ఆ స్నేహాన్ని పక్కన పెట్టాల్సిందే. అందరం కలిసి అశ్వినే కెప్టెన్‌గా తగిన వాడని నిర్ణయించాం" అని వీరూ చెప్పాడు.

అరుణను చూసి గర్వపడుతున్నా



దీపా కర్మాకర్

దిల్లీ: జిమ్నాస్టిక్ ప్రపంచ కప్‌లో కాంస్యం గెలిచి ఆ ఘనత సాధించిన తొలి భారత జిమ్నాస్ట్‌గా చరిత్ర సృష్టించిన బుడ్డా అరుణ రెడ్డిని చూసి గర్వపడుతున్నానని స్టార్ జిమ్నాస్ట్ దీపా కర్మాకర్ తెలిపింది. "అరుణను చూసి గర్విస్తున్నా. జాతీయ శిక్షణ శిబిరంలో మేమిద్దరం ఒకే గదిలో ఉండేవాళ్లం. మేం చాలా సన్నిహితంగా ఉంటాం. కలిసినప్పుడల్లా.. ఎంత కష్టపడ్డా ఫలితం ఉండట్లేదని అరుణ నాతో నిరాశగా చెప్పేది. అయితే నువ్వు ఇలాగే కష్టపడు ఒక రోజు విజయం నీ సొంతం అవుతుందని తనతో అనేదాన్ని. చివరకు అది నిజం అయింది. ఆమె కామన్‌వెల్త్ క్రీడల్లో స్వర్ణం గెలుస్తుందని నమ్ముతున్నా" అని దీపా పేర్కొంది.



సన్నీ, దాల్మియా వద్దన్నారు


అయినా వినిపించుకోలేదు

దిల్లీ: ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ గ్రెగ్ చాపెల్ టీమ్ఇండియా కోచ్‌గా ఉన్న రెండేళ్లు భారత క్రికెట్లోనే ఒక చీకటి అధ్యాయంగా భావిస్తారంతా! ఏరి కోరి అతడిని కోచ్‌గా పెట్టించుకున్న అప్పటి కెప్టెన్ సౌరభ్ గంగూలీనే చివరికి అతడి బాధితుడిగా మారాడు. గ్రెగ్‌తో తీవ్ర విభేదాలు తలెత్తి అతడి వల్ల జట్టులోనే చోటు కోల్పోయాడు. సచిన్ తెందుల్కర్ లాంటి దిగ్గజ ఆటగాడు కూడా చాపెల్ వల్ల ఇబ్బంది పడ్డవాడే. జట్టులో ఇంకా అతడి బాధితులు మరెందరో. అయితే గ్రెగ్ చాపెల్ కోచ్‌గా వద్దని గంగూలీని చాలామందే వారించారట. అందులో గ్రెగ్ తమ్ముడు ఇయాన్ చాపెల్ కూడా ఉన్నాడట. భారత దిగ్గజ బ్యాట్స్‌మన్ సునీల్ గావస్కర్, అప్పటి బీసీసీఐ అధ్యక్షుడు జగ్మోహన్ దాల్మియా సైతం గ్రెగ్‌ను కోచ్‌గా నియమించే విషయంలో అభ్యంతరాలు చెప్పారట. అయినా తాను వినకుండా అతడిని కోచ్‌గా నియమించాలని పట్టుబట్టినట్లు స్వయంగా గంగూలీనే వెల్లడించడం విశేషం. 'ఎ సెంచరీ ఈజ్ నాట్ ఎనఫ్' పేరుతో మరో రచయితతో కలిసి తాను రాసిన ఆత్మకథలో గంగూలీ ఈ సంగతి పేర్కొన్నాడు. "గ్రెగ్ కోచ్ కావడానికి కొంత కాలం కిందటే అతడిని కలిశాను. లోతైన క్రికెట్ పరిజ్ఞానంతో అతను నన్ను ఆకట్టుకున్నాడు. మా జట్టును నంబర్‌వన్ స్థానానికి తీసుకెళ్లడానికి అతనే సరైన వ్యక్తిగా భావించాను. కొత్త కోచ్ కోసం చూస్తున్న దాల్మియాకు ఆ విషయమే చెప్పాను. ఐతే గ్రెగ్‌ను కోచ్‌గా నియమించాలన్న నిర్ణయాన్ని కొందరు వ్యతిరేకించారు. అందులో గావస్కర్ ఒకరు. చాపెల్ ఉంటే జట్టులో సమస్యలు తలెత్తుతాయని.. కోచ్‌గా అతడి గత రికార్డు ఏమంత బాగా లేదని సన్నీ చెప్పాడు. ఆ తర్వాత దాల్మియా కూడా గ్రెగ్ కోచ్‌గా వద్దన్నాడు. నిజానికి గ్రెగ్ భారత జట్టుకు కోచ్ కావడాన్ని అతడి తమ్ముడు ఇయాన్ సైతం వ్యతిరేకించినట్లు చెప్పాడు. కానీ నేను మాత్రం ఈ హెచ్చరికలు వేటినీ పట్టించుకోలేదు. నా ఆత్మ ప్రబోధానుసారం వెళ్లిపోయాను. తర్వాతిదంతా చరిత్రే. జీవితం అంటే అదే. కొన్ని మనకు అనుకూలంగా జరుగుతాయి. కొన్ని జరగవు. నేను ఆస్ట్రేలియాను జయించాను. కానీ అందులో ఒక వ్యక్తిని మాత్రం గెలవలేకపోయాను. గ్రెగ్ కోచ్‌గా ఉన్న 2005 నా జీవితంలోనే అత్యంత కల్లోల సంవత్సరంగా నిలిచిపోతుంది. నన్ను కెప్టెన్సీ నుంచి తప్పించడమే కాక జట్టు నుంచి కూడా తీసేశారు. ఈ విషయం రాస్తున్నపుడు కూడా నాకు కోపం వస్తోంది. అప్పుడు జరిగింది ఊహకందనిది. ఆమోదయోగ్యం, క్షమార్హం కానిది" అని గంగూలీ తన పుస్తకంలో వాపోయాడు.



ఫుట్‌బాలర్ బోల్ట్!

లండన్: బోల్ట్ ఫుట్‌బాలర్ ఏంటి.. అతను స్ప్రింటర్ కదా అంటారా? అయితే గత ఏడాదే పరుగుకు వీడ్కోలు చెప్పేసిన ఉసేన్.. అథ్లెటిక్స్ తర్వాత తనకు అత్యంత ఇష్టమైన ఫుట్‌బాల్‌లో అడుగుపెట్టేస్తున్నాడు. తాజాగా తాను ఒక ఫుట్‌బాల్ క్లబ్‌తో ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడించాడు. క్లబ్ పేరు చెప్పలేదు. ఆటగాడిగా బరిలోకి దిగుతాడా.. ప్రచారకర్తగా వ్యవహరిస్తాడా అన్నదానిపైనా స్పష్టత లేదు.



36... అదే జోరు!

నిరుడు మహిళల వన్డే ప్రపంచకప్ జరుగుతున్నప్పటికి మిథాలీ రాజ్ వయసు 35 ఏళ్లు. అప్పటికే ఆమె 17 ఏళ్లుగా అంతర్జాతీయ క్రికెట్ ఆడుతోంది. ఆమెకది చివరి ప్రపంచకప్ మాత్రమే కాదు.. చివరి అంతర్జాతీయ సిరీస్ కూడా అవుతుందనుకున్నారు చాలామంది. ఆ వయసులోనూ అద్భుత ప్రదర్శనతో జట్టు ఫైనల్ చేరడంలో కీలక పాత్ర పోషించిందీ దిగ్గజ క్రీడాకారిణి. ప్రపంచకప్ గెలవాలన్న మిథాలీ కల నెరవేరనప్పటికీ.. అంతటితో ఆమె ఆటకు టాటా చెప్పేస్తుందనే అనుకున్నారంతా! కానీ ఆకలి తీరని మిథాలీ.. తర్వాత కూడా ఆటను వదల్లేదు. తాజాగా దక్షిణాఫ్రికా పర్యటనలో అదిరే ప్రదర్శనతో వయసు ప్రభావం తన మీద ఎంతమాత్రమూ లేదని చాటిచెప్పింది. తోటి అమ్మాయిలకే కాదు.. పురుష క్రికెటర్లకు సైతం స్ఫూర్తిగా నిలిచింది.

వయసు ప్రభావంతో ఆట గాడి తప్పిన క్రికెటర్లను ఎంతోమందిని చూశాం. టీమ్ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని సైతం మునుపటి వేగం చూపించలేక అప్పుడప్పుడూ ఇబ్బంది పడుతున్నాడు. కానీ మిథాలీ మాత్రం 36 ఏళ్ల వయసులో చెలరేగి ఆడుతున్న తీరు అబ్బుర పరిచేదే. మహిళల క్రికెట్లో మ్యాచ్‌లు తక్కువ. ఒత్తిడీ తక్కువే. అయితే 36 ఏళ్ల వయసులో ఓ మహిళ క్రికెట్ ఆడుతూ.. టీ20 క్రికెట్లో సైతం మెరుపులు మెరిస్తూ.. అత్యుత్తమ స్థాయిలో ఆడుతుండటం.. అలుపు లేకుండా సాగిపోతుండటం ఆశ్చర్యపరిచే విషయమే. దక్షిణాఫ్రికాతో మూడు వన్డేలు, ఐదు టీ20ల్లో కలిపి మిథాలీ 52.20 సగటుతో 261 పరుగులు చేసింది. ఆమె మూడు అర్ధసెంచరీలు సాధించింది. ముఖ్యంగా ఈ వయసులో వేగానికి మారుపేరైన టీ20ల్లో మిథాలీ చెలరేగిన తీరే ఆమె ప్రత్యేకతను చాటిచెబుతుంది. ఆమె ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో మూడు సార్లు 50కి పైగా స్కోర్లు సాధించింది. ఈ మూడు మ్యాచ్‌ల్లోనూ భారతే గెలిచింది. ఈ మూడు సార్లూ ఆమే 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచింది. 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డు కూడా ఆమెనే వరించింది. తొలి టీ20లో 48 బంతుల్లో 54 పరుగులు చేసిన మిథాలీ.. రెండో టీ20లో 61 బంతుల్లో 76 పరుగులతో కెరీర్లోనే అత్యధిక స్కోరు సాధించింది. సిరీస్ ఫలితాన్ని నిర్దేశించిన చివరి టీ20లోనూ మిథాలీ 50 బంతుల్లోనే 62 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. జట్టులో ఎవరికీ తీసిపోని స్థాయిలో దూకుడుగా ఆడుతూ.. నిలకడ కొనసాగిస్తూ.. గొప్ప ఫిట్‌నెస్‌ను చాటుకుంటూ మిథాలీ సాగిపోతున్న తీరు యువ మహిళా క్రికెటర్లకు స్ఫూర్తినిచ్చేదే. మిథాలీ ఊపు చూస్తే ఆమెకు ఇప్పుడే రిటైరయ్యే ఆలోచన లేదనిపిస్తోంది. ఈ స్థాయిలో ఆడుతున్న మిథాలీని దూరం చేసుకోవాలని భారత జట్టు కూడా కోరుకోదు. భారత మహిళల క్రికెట్ ఎదుగుదలలో అత్యంత కీలక పాత్ర పోషించిన మిథాలీ.. ఇప్పుడు మహిళల క్రికెట్లో భారత్ బలీయమైన శక్తిగా నిలబెట్టడంలోనూ తన బాధ్యతను నెరవేరుస్తోంది.

దేశంలో మహిళల క్రికెట్ అంటే ఎవరికీ పట్టని రోజుల్లో.. మ్యాచ్‌లు ఆడితే డబ్బులు రాకపోగా, సొంతంగా ఖర్చు పెట్టుకోవాల్సిన పరిస్థితుల్లో ఆటలోకి అడుగుపెట్టింది మిథాలీ. ఇప్పుడు మహిళల క్రికెట్‌ను కూడా అభిమానులు ఆసక్తిగా చూసే రోజుల్లోనూ ఆమె ఆటలో కొనసాగుతోంది. ఈ మధ్యలో మిథాలీ ఎదుర్కొన్న ఒడుదొడుకులు అన్నీ ఇన్నీ కావు. మిథాలీ తొలిసారి భారత జట్టుకు ఎంపికైతే.. ఆమె తండ్రి పర్యటన ఖర్చుల కోసం బ్యాంకు నుంచి లోన్ తీసుకోవాల్సి రావడం గమనార్హం. బీసీసీఐ గొడుగు కిందికి మహిళల క్రికెట్ వచ్చే వరకు మిథాలీ ఆటలో కొనసాగడానికి ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడింది. ఆ తర్వాత కూడా మ్యాచ్‌లు పరిమితంగా జరిగేవి, ఫీజులూ తక్కువే. అయినప్పటికీ ఆమె స్థైర్యం కోల్పోకుండా ఆటలో కొనసాగింది. మహిళల క్రికెట్లో ఎన్నో రికార్డులు తన ఖాతాలో వేసుకుంది. మహిళల వన్డేల్లో అత్యధిక పరుగులు ఆమెవే. రెండుసార్లు ప్రపంచకప్‌లో భారత జట్టును ఫైనల్ చేర్చిన తొలి కెప్టెన్ ఆమే. ఇంకా ఎన్నెన్నో ఘనతలు మిథాలీ సొంతం. నిరుడు ప్రపంచకప్‌లో మిథాలీ నాయకత్వ పటిమ, బ్యాటింగ్ నైపుణ్యం ఆమెకు గొప్ప పేరు తెచ్చిపెట్టాయి. ఇన్నేళ్ల కష్టానికి తగ్గ గుర్తింపు ఇప్పుడే వచ్చిందామెకు. ఈ ఉత్సాహంలో ఆటను మరింతగా ఆస్వాదిస్తూ, అత్యుత్తమ ప్రదర్శన చేస్తూ సాగిపోతున్నట్లుంది మిథాలీ.

– ఈనాడు క్రీడావిభాగం



ఇంకొక్క సిరీసే

రిటైర్మెంట్ ప్రకటించిన మోర్నీ మోర్కెల్

కేప్‌టౌన్: దక్షిణాఫ్రికా అగ్రశ్రేణి ఫాస్ట్‌బౌలర్ మోర్నీ మోర్కెల్ అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. మార్చి 1న ఆస్ట్రేలియాతో ఆరంభమయ్యే సిరీస్ అనంతరం తాను న్ని ఫార్మాట్లకూ టాటా చెప్పబోతున్నట్లు అతను వెల్లడించాడు. కొన్నేళ్లుగా దక్షిణాఫ్రికా ప్రధాన బౌలర్లలో ఒకడిగా కొనసాగుతున్న మోర్నీ 33 ఏళ్లకే రిటైర్మెంట్ ప్రకటించడం ఆశ్చర్యమే. "ఇది కఠిన నిర్ణయం. నా జీవితంలో కొత్త అధ్యాయం మొదలుపెట్టడానికి ఇదే సరైన సమయమని భావిస్తున్నా. నాకు కుటుంబం ఉంది. నా భార్య విదేశీయురాలు. ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్ వల్ల శ్రమ చాలా ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలో కుటుంబానికే ఎక్కువ ప్రాధాన్యమివ్వాలనుకుంటున్నా" అని మోర్నీ అన్నాడు. 2006లో భారత్‌తో డర్బన్ వేదికగా జరిగిన టెస్టుతో అరంగేట్రం చేసిన మోర్నీ మోర్కెల్.. ఇప్పటిదాకా 83 టెస్టులాడి 294 వికెట్లు పడగొట్టాడు. మోర్నీ 117 వన్డేలాడి 188 వికెట్లు, 44 టీ20లు ఆడి 48 వికెట్లు తీశాడు.



సోమవారం దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో క్రీడల మంత్రి రాజ్యవర్ధన్‌సింగ్ రాఠోర్‌తో కామన్వెల్త్ క్రీడల్లో పాల్గొనబోతున్న క్రీడాకారులు

కర్ణాటక × సౌరాష్ట్ర

విజయ్ హజారే ట్రోఫీ ఫైనల్ నేడు



జడేజా



మయాంక్

దిల్లీ: అఖిల భారత విజయ్ హజారే ట్రోఫీ వన్డే క్రికెట్ టోర్నీలో పతాక పోరు. దేశవాళీ అత్యున్నత వన్డే టోర్నీలో విజేత ఎవరో తేలేది నేడే. మంగళవారం జరిగే ఫైనల్లో కర్ణాటకతో సౌరాష్ట్ర తలపడుతుంది. దేశవాళీ క్రికెట్లో టన్నులకొద్దీ పరుగులు చేస్తున్నా శ్రీలంక పర్యటనకు ఎంపికవ్వని మయాంక్ అగర్వాల్ (కర్ణాటక).. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నా వన్డేలకు పిలుపు రాని రవీంద్ర జడేజా (సౌరాష్ట్ర)లపై అందరి కేంద్రీకృతమైంది. ఈ సీజన్‌లో 3 ఫార్మాట్లలో కలిపి మయాంక్ 2051 పరుగులు రాబట్టాడు. 2004-05లో ప్రారంభమైన విజయ్ హజారేలో మయాంక్ చేసిన పరుగులే ఇప్పటివరకు అత్యధికం. అయినా శ్రీలంకతో వన్డే సిరీస్ కోసం ఎంపికవకపోవడం మయాంక్‌కు నిరాశ కలిగించేదే! మయాంక్‌తో పాటు కెప్టెన్ కరుణ్ నాయర్, సమర్థ్, స్టువర్ట్ బిన్నీ, శ్రేయస్ గోపాల్, కృష్ణ.. కర్ణాటక తరఫున కీలక ఆటగాళ్లు. సౌరాష్ట్రకు పుజారా, అర్పిత్ వాసవదా, వ్యాస్, చిరాగ్ జని, రవీంద్ర జడేజా, ధర్మేంద్ర జడేజాలే పెద్ద దిక్కు.

ఆ మ్యాచే మలుపు తిప్పింది

మొహిందర్ అమర్‌నాథ్

సుదీర్ఘ దక్షిణాఫ్రికా పర్యటనను భారత్ అద్భుత విజయంతో ముగించింది. మూడో టెస్టు విజయం ఇచ్చిన ఆత్మవిశ్వాసమే పరిమిత ఓవర్ల క్రికెట్లో టీమ్ఇండియా ఆధిపత్యానికి కారణం. కెప్టెన్ కోహ్లి జట్టును ముందుండి నడిపించాడు. కోహ్లి మినహా మిగతా భారత ఆటగాళ్లు ఇబ్బంది పడ్డారు. దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్ సైతం విఫలమయ్యారు. తొలి రెండు టెస్టుల నుంచి రహానెను ఎందుకు తప్పించారో అర్థం కాలేదు. అతను మూడో టెస్టులో మంచి ఇన్నింగ్స్ ఆడాడు. తొలి రెండు టెస్టుల్లో అతను జట్టులో ఉంటే ఫలితం మరోలా ఉండేదేమో! పరిమిత ఓవర్ల క్రికెట్లో భారత్ ఎందుకు అత్యుత్తమ జట్టో మరోసారి రుజువైంది. బౌలర్లు అద్భుతంగా రాణించారు. మొదట చెప్పినట్లు.. బౌలర్లు రాణిస్తారని తెలుసు కానీ బ్యాట్స్‌మన్ వైఫల్యమే ఇబ్బందిపెడుతోంది. పరిమిత ఓవర్ల క్రికెట్లో లాగే టెస్టు క్రికెట్లోనూ బుమ్రా మంచి బౌలర్ అని నిరూపించుకున్నాడు. మంచి లైన్ అండ్ లెంగ్త్ వల్ల బుమ్రా ప్రపంచంలో ఎక్కడ ఆడినా అద్భుతంగా బౌలింగ్ చేయగలడని నా నమ్మకం. ఇద్దరు మణికట్టు స్పిన్నర్లు చాహల్, కుల్‌దీప్‌లను వన్డేల్లో ఆడించాలనే ఆలోచన మేలు చేసింది. వాళ్ల బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో ఆతిథ్య జట్టు తడబడింది. కానీ ఈ ఏడాది భారత్.. ఇంగ్లాండ్, ఆస్ట్రేలియాలో పర్యటించనున్న నేపథ్యంలో టెస్టులపై దృష్టి పెట్టాలి. విదేశాల్లో మన బ్యాట్స్‌మన్ సత్తాచాటితేనే టీమ్ఇండియా నిజమైన ప్రపంచ ఛాంపియన్ అవుతుంది.

Officer's Choice BLUE SNACKS

క్రికెట్ మినహా అన్నీ అంతే..



బత్రా

దిల్లీ: భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) సొంత ఖర్చులతో అథ్లెట్లను కామన్‌వెల్త్ క్రీడలకు పంపే పరిస్థితుల్లో లేదని, సంఘం నడవాలంటే ప్రభుత్వ నిధులు కావాల్సిందేనని ఐఓఏ అధ్యక్షుడు నరేందర్ బత్రా స్పష్టం చేశాడు. సోమవారం కామన్‌వెల్త్ క్రీడల స్పాన్సర్లను ప్రకటించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ.. "ఆర్థికంగా బలంగా ఉండడం మంచిదే. కానీ భారత్‌లో క్రికెట్ మినహా ఏ క్రీడా సంఘమైనా ప్రభుత్వం నుంచి నిధులు అందితేనే ముందుకు కదులుతుంది. అందుకే క్రీడా మంత్రిత్వ శాఖ నుంచి నిధులు పొందే ఆనవాయితీని కొనసాగిస్తున్నాం" అని నరేందర్ బత్రా తెలిపాడు. వచ్చే కామన్‌వెల్త్ క్రీడల్లో భారత్ నుంచి 227 మంది అథ్లెట్లు ప్రాతినిధ్యం వహిస్తున్నారని అతను ప్రకటించాడు. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్ర క్రీడల మంత్రి రాజ్యవర్ధన్‌సింగ్ రాఠోర్ మాట్లాడుతూ.. "భారత్‌లో క్రీడలకు అది పెద్ద స్పాన్సర్‌గా ఇప్పటివరకూ ప్రభుత్వమే వ్యవహరిస్తోంది. గత కామన్‌వెల్త్ క్రీడల కంటే ఈ సారి ఎక్కువ పతకాలు గెలవాలి. ఆటగాళ్లతో పాటు అధికారులకు సొంత క్రమశిక్షణ ఉండాలి. దేశాన్ని గర్వపడేలా చేయాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో దీపా కర్మాకర్, హెచ్‌ఎస్ ప్రణయ్, జీతూ రాయ్, మను భాస్కర్, అనురాజ్ సింగ్, మన్‌ప్రీత్ సింగ్, రూపిందర్ సింగ్, రాణి రాంపాల్ తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

అతడు టెస్టులకూ పనికొస్తాడు

సౌరభ్ గంగూలీ

దక్షిణాఫ్రికా పర్యటనను తడబాటుతో ఆరంభించిన టీమ్ఇండియా చివరికి సంతోషంతో తిరిగొచ్చింది. ప్రతికూల పరిస్థితుల్ని తలకిందులు చేసి తలెత్తుకుంది. టెస్టు సిరీస్ కోల్పోయినా.. వన్డే, టీ20 సిరీస్‌లను కైవసం చేసుకుంది. తొలి టెస్టులో ఓడిన కేప్‌టౌన్‌లోనే చివరి మ్యాచ్ నెగ్గడం ప్రత్యేకమే. విరాట్ కోహ్లి లేకుండానే ఆ మ్యాచ్‌లో గెలవడం గొప్ప విషయం. టీ20 సిరీస్‌లో 172 పరుగులు పెద్ద స్కోరేమీ కాకపోయినా టీమ్ఇండియా సమర్థంగా కాపాడుకుంది. దక్షిణాఫ్రికా పర్యటన ఆసాంతం అద్భుతంగా రాణించిన ఆటగాడు కోహ్లినే. బ్యాటింగ్‌తోనే కాకుండా నాయకత్వ పటిమతో ఆకట్టుకున్నాడు. ముఖ్యంగా వాండరర్స్‌లో. జట్టులో స్ఫూర్తినింపడానికి అలాంటి ప్రదర్శనలు దోహదం చేస్తాయి. ఆ పిచ్‌పై కోహ్లి 40 పరుగులే చేసుండొచ్చు. కానీ మ్యాచ్‌లో కోహ్లి శరీర భాష మిగతా పర్యటనకు జట్టు దృక్పథాన్నే మార్చేసింది. అద్వితీయమైన ఆటతో బ్యాటింగ్‌ను కొత్త శిఖరాలకు తీసుకెళ్లాడు కోహ్లి. ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా పర్యటనలకు ముందు అతిపెద్ద సానుకూలాంశమిది. భువనేశ్వర్, బుమ్రా అత్యద్భుతంగా బౌలింగ్ చేశారు. వారిద్దరు భారత పేస్ బౌలింగ్ భవిష్యత్తుగా అవతరించారు. భువి 3 ఫార్మాట్లలో ఆధారపడదగ్గ బౌలర్‌గా ఎదిగాడు. వన్డేల్లో చాహల్, కుల్దీప్ టీమ్ఇండియా చేతికొచ్చారు. వన్డే సిరీస్ ద్వితీయార్ధంలో చాహల్ ప్రదర్శన తగ్గి ఉండొచ్చు. ఐతే చాహల్‌ను మరింతగా సానబెడితే టెస్టులకు పనికిరావొచ్చు. ఇంగ్లాండ్‌లో టెస్టులకు చాహల్, కుల్దీప్ పోటీదారులే అనడంలో ఎలాంటి సందేహం లేదు!

#WhatDrivesYou EXIDE

మార్చి రెండోవారం తర్వాతే పాసుపుస్తకాలు

ఈనాడు, హైదరాబాద్: రైతులకు కొత్తపాసుపుస్తకాలు మార్చి రెండో వారం తర్వాతే అందనున్నాయి. పుస్తకాల ముద్రణ టెండర్ల జాప్యంతో పాటు రైతుల వారీగా అన్ని వివరాలతో పాసుపుస్తకాలను రూపొందించే ప్రక్రియ నెమ్మదించడం కూడా కారణంగా కనిపిస్తోంది. మార్చి 11 నాటికి పంపిణీకి సిద్ధంగా ఉంచాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించినప్పటికీ ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా ఆ తేదీ తర్వాతేగానీ పుస్తకాలు మండలాలకు చేరే అవకాశాలు కనిపించడం లేదు. ముద్రణ టెండర్లు మార్చి రెండోతేదీన తెరవనున్నారు. అప్పటి నుంచి వారం రోజుల్లో ఒప్పందాలు చేసుకుంటారు. ఆ తర్వాత గానీ ముద్రణ ప్రారంభమవ్వదు. వాస్తవానికి మండలాల నుంచి పూర్తిస్థాయిలో సమాచారం కూడా సీసీఎల్ఏకు ఇప్పటికీ చేరనట్లు తెలుస్తోంది. ఎల్ఆర్‌యూపీని పాత వెబ్‌ల్యాండ్ డాటాతో అనుసంధానించి ప్రతి ఖాతాకు సంబంధించి సర్వే నెంబర్ల వారిగా ఆన్‌లైన్‌లో పరిశీలించిన మీదటే తహసీల్దార్లు దస్త్రాలకు అంగీకారం తెలపాల్సి రావడమూ జాప్యానికి కారణంగా తెలుస్తోంది. నవీకరించిన దస్త్రాల సమాచారంతో పాటు పాత సమాచారాన్ని కూడా త్వరత్వరగా పరిశీలించి అంగీకారం తెలుపుతూ ఆన్‌లైన్‌లో పెడుతున్నారు. రైతుల చిత్రాలు, ఇతర అంశాలు కూడా చేర్చమని ప్రభుత్వం ఆదేశించడంతో అప్పటి నుంచి ప్రక్రియ కొంత నెమ్మదించింది. దీంతో పట్టాపాసుపుస్తకాల నమూనాలు కూడా సిద్ధం కాలేదు. చివరికి పుస్తకాల ముద్రణ నిలిచిపోవడం రెవెన్యూ సిబ్బందికి ఊరటనిచ్చినట్లయింది. మార్చి బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ భూమి హక్కులకు చేయాల్సిన (ఆర్ఓఆర్) పలు సవరణలు పూర్తి చేసుకుని మూడోవారంలో పాసుపుస్తకాలు పంపిణీ చేయవచ్చని అధికారులు అంచనావేస్తున్నారు. అసైన్డ్ భూములను కొనుగోలు చేసి సాగుచేసుకుంటున్న వారిలో అర్హులను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో రెవెన్యూ సిబ్బంది మరోసారి పరిశీలించాల్సి ఉంది. ఐదెకరాల లోపు భూములన్న వారికి వారు సాగుచేసుకుంటున్న అసైన్డ్ భూమిపై హక్కులు కల్పించడం సాధ్యమేనా, కాదా అన్నది కూడా తేల్చాల్సి ఉంది. అనంతరం వారికి పట్టాపాసుపుస్తకాలు పంపిణీ చేస్తారు. మరోవైపు మండలానికి ఐదేసి గ్రామాల పూర్తి సమాచారం ముందుగా సిద్ధం చేయమని చెబుతుండటంతో ఆ మేరకు పట్టాపాసుపుస్తకాలు ముద్రించి పంపిణీ ప్రక్రియను ప్రారంభించి, రాష్ట్ర వ్యాప్తంగా ఆ తర్వాత పంపిణీచేసే అవకాశాలు కూడా ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

మే నెల 9న ఈసెట్

మూడేళ్ల పాలిటెక్నిక్ డిప్లొమా, బీఎస్సీ గణితం పూర్తయిన విద్యార్థులు నేరుగా బీటెక్, బీఫార్మసీ రెండో సంవత్సరంలోకి ప్రవేశించేందుకు నిర్వహించనున్న తెలంగాణ ఈసెట్ మే నెల 9న జరగనుంది. మార్చి 5వ తేదీ నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానుంది. పరీక్ష నిర్వహణ బాధ్యతలు తీసుకున్న జేఎన్‌టీయూ మార్చి 1వ తేదీ ప్రకటన జారీ చేయనుంది. ఈసెట్ కమిటీ మొదటి సమావేశం సోమవారం జేఎన్‌టీయూలో జరిగింది. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ తుమ్మల పాపిరెడ్డి, ఈసెట్ ఛైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, కన్వీనర్ గోవర్ధన్ వివరాలను వెల్లడించారు. పరీక్ష ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తామన్నారు. ఓఎంఆర్ ప్రతి, ప్రశ్నపత్రాలను అభ్యర్థులకు అందించడంపై త్వరలో నిర్ణయిస్తామన్నారు. దరఖాస్తు రుసుం ఎస్సీ, ఎస్టీలకు రూ. 400, ఇతరులకు రూ. 800గా నిర్ణయించినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్టణం, విజయవాడ, తిరుపతి, కర్నూలు నగరాల్లో పరీక్ష కేంద్రాలు ఉంటాయన్నారు.

ఇదీ కాలపట్టిక...

- మార్చి 1: ప్రకటన జారీ
- మార్చి 5–ఏప్రిల్ 6: అపరాధ రుసుం లేకుండా దరఖాస్తుల సమర్పణ
- ఏప్రిల్ 6–13: రూ.500 ఆలస్య రుసుంతో దరఖాస్తుల సమర్పణ
- ఏప్రిల్ 14–20: రూ.1000 ఆలస్య రుసుం.
- ఏప్రిల్ 21–27: రూ.5 వేల ఆలస్య రుసుం.
- ఏప్రిల్ 28– మే 3: రూ.10 వేల అపరాధ రుసుంతో దరఖాస్తుకు అవకాశం
- మే 2–7: హాల్‌టికెట్ల పొందే వీలు
- మే 9: ఆన్‌లైన్‌లో పరీక్ష(ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు)



పుష్పాలంకరణలో లక్ష్మీనరసింహస్వామి

యాదాద్రిలో ఘనంగా చక్రతీర్థం


యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే: యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం మహాపూర్ణాహుతి, చక్రతీర్థం, పుష్పయాగం, దేవతోద్వాసన, దోపు ఉత్సవ పర్వాలను ఘనంగా నిర్వహించారు. మహా విష్ణువు ఆయుధం శ్రీచక్ర ఆళ్వారుడికి తీర్థస్నానం జరపడం ఆచారం. ప్రధానాలయ విస్తరణ పనులు జరుగుతున్న దృష్ట్యా ప్రత్యామ్నాయంగా ఏర్పాటైన బాలాలయంలోని మండపంలో గంగాళాన్ని ఏర్పాటు చేసి చక్రస్నానం జరిపారు. ఆ జలాన్ని పుష్కరిణిలో కలిపే పర్వాన్ని తీర్థజనుల మధ్య నిర్వహించారు. 11 రోజుల బ్రహ్మోత్సవాల చివరి పర్వంలో మంగళవారం అష్టోత్తరం శతఘటాభిషేకం జరగనుంది.



చక్ర స్నానం నిర్వహిస్తున్న అర్చకులు

కృష్ణావతారంలో కోనేటిరాయుడు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి వార్షిక తెప్పోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. రెండోరోజు సోమవారం రుక్మిణీదేవి సమేతంగా శ్రీకృష్ణస్వామి అవతారంలో కోనేటిరాయుడు శ్రీవారి పుష్కరిణిలో తెప్పపై ప్రదక్షిణంగా విహరించారు. మూడుసార్లు స్వామివారు ప్రదక్షిణ చేస్తుండగా భక్తకోటి దర్శించుకుంది. వేలాది మంది యాత్రికులు హారతులు పట్టారు. అంతకు ముందు ఉత్సవ మూర్తులు శ్రీవారి ఆలయం నుంచి ఊరేగింపుగా తిరువీధుల మీదుగా పుష్కరిణికి చేరుకున్నారు. విద్యుద్దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరించిన తెప్పను రుక్మిణీ సమేత శ్రీకృష్ణుడు అధిరోహించారు. మూడోరోజు మంగళవారం శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీమలయప్పస్వామి తెప్పపై విహరించనున్నారు. వేడుకల్లో తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, తిరుమల జేఈవో శ్రీనివాసరాజు పాల్గొన్నారు.



తెప్పలో ఆసీనులైన రుక్మిణీ సమేత శ్రీకృష్ణుడు

శ్రీకోదండరామునికి వెండి సింహాసనం



తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: తిరుపతిలోని శ్రీ కోదండ రామస్వామి వారికి వెండి సింహాసనాన్ని తితిదే సోమవారం అందజేసింది. టేకు కొయ్యతో రూపొందించిన ఆకృతిపై వెండి రేకులను అమర్చి సింహాసనాన్ని తయారు చేశారు. ఇందుకోసం రూ. 53 లక్షల విలువైన 127.450కిలోల వెండిని వినియోగించారు. శ్రీ సీతారాముల కల్యాణం, శ్రీరామ పట్టాభిషేకం సందర్భంగా సింహాసనాన్ని వినియోగించనున్నారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో ఝాన్సీరాణి, జ్యువెలరీ విభాగం ఏఈవో రాజేంద్ర, ఆలయ సూపరింటెండెంట్ మునికృష్ణారెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హుస్సేన్‌సాగర్‌కు రేడియల్ గేట్లు!

- నాగార్జునసాగర్ తరహాలో 10గేట్లకు ప్రణాళిక
- రూ.30కోట్లతో ప్రభుత్వానికి టీఎస్ఈఆర్ఎల్ ప్రతిపాదన
- కొత్త సాంకేతికతతో నీటిని శుద్ధి చేస్తామన్న మేయర్ రామ్మోహన్



హుస్సేన్‌సాగర్‌కు ఏర్పాటు చేయనున్న రేడియల్‌గేట్ల నమూనా

ఈనాడు, హైదరాబాద్: రేడియల్ గేట్లతో హుస్సేన్‌సాగర్‌ను పటిష్ఠపరిచేందుకు రంగం సిద్ధమవుతోంది. కుండపోత వర్షాలతో సాగర్‌కు వచ్చే భారీ వరదను వేగంగా దిగువకు పంపడమే లక్ష్యంగా రేడియల్ గేట్లను ఏర్పాటు చేయనున్నట్లు హైదరాబాద్ మేయర్ బొంతు రామ్మోహన్ సోమవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. దాంతో పాటు అత్యాధునిక సాంకేతికతతో సాగర్ జలాలను శుద్ధి చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. అందులో భాగంగా సముద్ర గర్భంలో చమురు బావులు తవ్వే పలు విదేశీ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరుపుతోందన్నారు. ఆయా సాంకేతికత ఫలాలను అధ్యయనం చేశాక సర్కారు నిర్ణయం తీసుకుంటుందన్నారు. హైదరాబాద్ నగరంలో 2001లో భారీ వర్షాలు కురవడంతో సాగర్‌కు 40వేల క్యూసెక్కుల వరద వచ్చింది. సాగర్‌కు ఇతర జలాశయాలకు ఉన్నట్లు గేట్లు లేకపోవడంతో మారియట్ హోటల్ వద్ద 21 తూముల ద్వారానే నీరంతా బయటకు వెళ్లింది. దాని వల్ల కిందనున్న అశోక్‌నగర్, గాంధీనగర్, చిక్కడపల్లి తదితర ప్రాంతాలు నీటమునిగాయి. దీంతో అప్పటి సర్కారు నిపుణుల కమిటీని నియమించి పరిష్కార మార్గాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. వేర్వేరు ప్రతిపాదనలతో వచ్చిన నివేదికలో నాగార్జునసాగర్‌కు ఉన్నట్లు, హుస్సేన్‌సాగర్‌కూ 10 రేడియల్ గేట్లు ఏర్పాట్లు చేయాలనేది ప్రధానమైనది. సెప్టెంబర్, 2016లోనూ 2001 మాదిరి వరద పోటెత్తడంతో ప్రస్తుత సర్కారు అప్పటి నివేదికకు బూజు దులిపిందని మేయర్ రామ్మోహన్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఇంజినీరింగు, పరిశోధన, ప్రయోగశాల(టీఎస్ఈఆర్ఎల్) పేర్కొన్నట్లు రూ.30కోట్లతో గేట్లు నిర్మించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పనులు చేపట్టాలంటే మార్పులు అవసరమా, వ్యయం ఎంత, తదితర అంశాలపై కసరత్తు చేస్తుందన్నారు.

తొలగించకుండానే నిర్మాణం..: మత్తడికి ప్రస్తుతమున్న తూములు అలాగే ఉంటాయి. వాటి లోతు పెంచి, మారియట్ హోటల్‌వైపు గేట్లను ఏర్పాటు చేస్తామని ఇంజినీరింగు విభాగం చెబుతోంది. దాంతోపాటు వరద ప్రవాహ వేగాన్ని తట్టుకునేలా మారియట్ హోటల్ నుంచి మూసీనది వరకు రక్షణగోడ నిర్మిస్తామని తెలిపింది.

అనిశాకు చిక్కిన సర్వశిక్ష అభియాన్ ఈఈ

వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే: ఉమ్మడి వరంగల్ జిల్లా సర్వశిక్ష అభియాన్ (రాజీవ్ విద్యామిషన్) కార్యనిర్వాహక ఇంజినీర్ (ఈఈ) ఎం.రవీందర్‌రావు ఫర్నిచర్ దుకాణం యజమాని నుంచి రూ.3 లక్షలు లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకున్నారు. అనిశా డిప్యూటీ డైరెక్టర్ సుదర్శన్‌గౌడ్ తెలిపిన ప్రకారం.. కేంద్ర ప్రభుత్వ నిధులతో పాఠశాలలో మౌలిక వసతులను కల్పించేందుకు 25 పాఠశాలలో రూ.32 లక్షలతో డ్యూయల్ టేబుల్స్ చేయించారు. హన్మకొండకు చెందిన వన్నాల కన్న అనే వ్యక్తి పని పూర్తి చేసి బిల్లుల కోసం ఈఈ రవీందర్‌రావు వద్దకు వచ్చారు. కొన్నిరోజులుగా రవీందర్‌రావు బిల్లులకు సంబంధించిన చెక్కు విడుదల చేయకుండా ఇబ్బందులకు గురి చేశారు. దీంతో కన్న అనిశాను ఆశ్రయించారు. సోమవారం సాయంత్రం సర్వశిక్ష అభియాన్ కార్యాలయంలో కన్న నుంచి రవీందర్‌రావు రూ.3 లక్షలు లంచం తీసుకుంటుండగా అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

అన్ని జిల్లాల్లో కమాండ్ కంట్రోల్ కేంద్రాలు

ఈనాడు, హైదరాబాద్: అన్ని జిల్లాల్లో కమాండ్ కంట్రోల్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పౌరసరఫరాల శాఖ కమిషనర్ సీవీ ఆనంద్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 'రాష్ట్రంలో ఉన్న 171 గోదాముల్లో 1,700 సీసీ కెమెరాల ఏర్పాటు ప్రక్రియ చురుకుగా సాగుతోంది. క్షేత్రస్థాయిలో తొలి కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సిద్దిపేటలో బుధవారం మంత్రి టి.హరీశ్‌రావు ప్రారంభిస్తారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి అన్ని జిల్లాల్లో కేంద్రాలు పని చేయటం ప్రారంభమవుతాయి' అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఎల్పీసెట్ నిర్వహణకు మార్చి 15 వరకు గడువు

ప్రభుత్వానికి హైకోర్టు ఉత్తర్వులు

ఈనాడు, హైదరాబాద్: భాషా పండితుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష(ఎల్పీసెట్) నిర్వహణకుగాను మార్చి 15 వరకు తెలంగాణ సర్కారుకు గడువు పొడిగిస్తూ హైకోర్టు ధర్మాసనం ఉత్తర్వులు జారీచేసింది. ఆరు వారాల్లో ఎల్పీసెట్ నిర్వహించాలంటూ హైకోర్టు సింగిల్ జడ్జి గతంలో జారీచేసిన తీర్పును సవాలు చేస్తూ తెలంగాణ పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి, పాఠశాల విద్య సంచాలకుడు/ఎల్పీసెట్ ఛైర్మన్ దాఖలు చేసిన అప్పీలును కొట్టేసింది. విద్యా ప్రమాణాలు పెంచడానికి భాషా పండితుల కోర్సు కాల పరిమితిని 9 నెలల నుంచి రెండేళ్లకు పెంచాలని ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం ప్రశంసనీయమైనదే అయినప్పటికీ.. ప్రస్తుతమున్న ఎన్సీటీఈ(నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్) నిబంధనల ప్రకారం ఆ కోర్సుల కాల పరిమితి తొమ్మిది మాసాలేనని గుర్తుచేసింది. తెలంగాణ విద్యాశాఖ తరపు న్యాయవాది అభ్యర్థన మేరకు..ఎల్పీసెట్ నిర్వహించే విషయంలో సింగిల్ జడ్జి ఉత్తర్వుల అమలుకు మార్చి 15 వరకు గడువిచ్చింది. ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ కె.విజయలక్ష్మితో కూడిన ధర్మాసనం ఇటీవల ఈమేరకు తీర్పు ఇచ్చింది.

ఎల్పీసెట్ నిర్వహించకపోవడాన్ని సవాలు చేస్తూ.. వీటీపీ శిక్షణ కళాశాల 2016లో హైకోర్టును ఆశ్రయించింది. విచారణ జరిపిన న్యాయమూర్తి ఆరు వారాల్లో తెలుగు, హిందీ ఇతర భాషా పండితుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించాలని ఆదేశించారు. ఆ తీర్పును సవాలు చేస్తూ తెలంగాణ పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, ఎల్పీసెట్ ఛైర్మన్ తదితరులు 2017 ఏప్రిల్‌లో అప్పీలు దాఖలు చేశారు. దానిపై ధర్మాసనం విచారణ జరిపి ఈ మేరకు తీర్పు ఇచ్చింది.

TRUE VALUE

MARUTI SUZUKI

QUALITY PRE-OWNED కార్లు కోసం ఉత్తమమైన గమ్యస్థానాన్ని సమర్పిస్తున్నాము

కొంపల్లి మరియు B N రెడ్డి నగర్‌లో సరికొత్త TRUE VALUE



మధాపూర్ మరియు ఓల్డ్ అల్వాల్‌లో కూడా త్వరలోనే ప్రారంభం కానుంది.

నాణ్యతతో కూడిన pre-owned కార్లు ఉత్తమమైన కొనుగోలు అనుభవాన్ని కలిగించే గమ్యస్థానానికి సుస్వాగతం. కారుని సొంతం చేసుకునే ఆనందాన్ని కొత్త స్థాయికి తీసుకువెళ్లే సాటిలేని ఆదరణ మరియు అత్యంత వృత్తి ధర్మంతో నిరంతరమైన ఆన్‌లైన్-ఆఫ్‌లైన్ సమైక్యతని చూడగలరు.

ఏవైనా సందేహాల కోసం TRUE అని 53636కి SMS చేయండి | 1800 102 1800కి కాల్ చేయండి

Download on the App Store | ANDROID APP ON Google play

www.marutisuzukitruevalue.comని సందర్శించండి.

TRUE VALUEలో కొత్తదనం ఏమిటి

TRUE VALUE CERTIFIED

376 తనిఖీ పాయింట్లలో కార్లు మూల్యాంకనం చేయబడినవి*

కారుని ప్రదర్శించే పెద్ద యార్డ్ | ప్రత్యేకమైన రిలేషన్‌షిప్ అధికారి | 1-సంవత్సరం వరకు వారంటీ* మరియు 3 ఉచిత సర్వీస్‌లు

*షరతులు వర్తిస్తాయి. చిత్రంలో చూపించిన పోరూంకి భిన్నంగా అసలు పోరూం ఉండవచ్చు.

True Value కొంపల్లి: RKS మోటార్స్, సర్వే నం. 42, PET బషీరాబాద్, HP పెట్రోలు పంపు ప్రక్కన, మేడ్చల్, టెలి నం. 9553395533

True Value B N రెడ్డి నగర్: వరుణ్ మోటార్స్, బ్లాక్ నం. 7, వాటర్ రిజర్వాయర్ ఎదురుగా, నాగార్జున సాగర్ రోడ్డు, R R జిల్లా, టెలి నం. 9052434999

True Value మాధాపూర్: జెమ్ మోటార్స్, పల్లవి లేఅవుట్, ప్లాట్ నం. 250 A&B, 100 ఫీట్ రోడ్డు (త్వరలోనే ఆరంభం కానుంది)

True Value ఓల్డ్ అల్వాల్: ఆదర్శ ఆటోమోటివ్స్, సర్వే నం. 220/A, మేడ్చల్ మండలం, R R జిల్లా (త్వరలోనే ఆరంభం కానుంది)

Editor: Ramoji Rao, Printed and Published by him on behalf of Ushodaya Publications. a division of Ushodaya Enterprises Private Limited and Printed at Eenadu Press, Plot No. 95 & 96. Phase-II, CIE, Gandhinagar, Quthubullapur Village & Mandal, Medchal District- 500 037, Telangana. Published at Eenadu Corporate Office, Ramoji filmcity, Anajpur Village, Abdullapurmet Mandal, Ranga Reddy Dist. 501512, Telangana State, Phone : 040 - 22232223, RNI No. 27656/75. Regd No. HSE/1009/2018-20, Eenadu, Hyderabad. Licensed to Post without Pre-payment. Air surcharge extra. Mumbai, Kolkata, Goa. Re. 1.00, Portblair Rs. 10.00.